**77 చెరువులకు జలకళ..**

లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం

డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లోని 77 చెరువులకు హంద్రీనీవా నీటిని మళ్లించి కరువు సీమ దాహార్తి తీర్చడంతో పాటు కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లక్కసాగరం వద్ద రూ. 224.31 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని రేపు ప్రారంభించి అనంతరం నంద్యాల జిల్లా, డోన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



**77 చెరువులకు జలకళ..**

లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం

గత ప్రభుత్వంలో ఐదేళ్లలో కేవలం జీవో ఇచ్చి, టెంకాయ కొట్టి వదిలేస్తే...

...మన ప్రభుత్వం ఏకంగా ప్రాజెక్ట్ పూర్తి చేసి నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలకు అంకితం చేస్తోంది..

గత ప్రభుత్వానికి, మన జగనన్న ప్రభుత్వానికి ఇదీ తేడా..!!



epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 230, పేజీలు : 10+6 వెల : 6.50


రక్షిత మంచినీరు - సాగునీటి కల నిజం చేసి, చెరువులను పునరుద్ధరించి, జలకళను తీసుకు రావాలన్న లక్ష్యంతో..
వర్షం పడితేనే పంటలు పండే నేలలో కృష్ణా జలాలు పరుగులు పెట్టేలా..
కృష్ణమ్మ జల స్పర్శతో రాయలసీమ అన్నదాతల సాగు కష్టాలకు ఉపశమనం కలిగించేలా..

10, 394 ఎకరాలకు సాగునీరు, డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజక వర్గాల్లోని ప్రజలకు త్రాగునీరు అందిస్తూ..

# 77 చెరువులకు జలకళ..

## లక్కసాగరం వద్ద పంప్ హౌస్ ప్రారంభోత్సవం


డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లోని 77 చెరువులకు హంద్రీ-నీవా నీటిని మళ్లించి కరువు సీమ దాహార్తి తీర్చడంతో పాటు కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేసే సంకల్పంతో.. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లక్క సాగరం వద్ద రూ. 224.31 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని రేపు (19 సెప్టెంబర్, 2023న) ప్రారంభించి అనంతరం నంద్యాల జిల్లా, డోన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



**గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం జీవో ఇచ్చి, టెంకాయ కొట్టి వదిలేస్తే...**


...మన ప్రభుత్వం ఏకంగా ప్రాజెక్ట్ పూర్తి చేసి నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలకు అంకితం చేస్తోంది..

**గత ప్రభుత్వానికి, మన జగనన్న ప్రభుత్వానికి ఇదీ తేడా..!!**




### లక్కసాగరం వద్ద ఎత్తిపోతల పథకంతో రైతులకు కలిగే ప్రయోజనాలు..

- డోన్ నియోజకవర్గంలో 36 చెరువుల క్రింద 4,260 ఎకరాలు..
- పత్తికొండ నియోజకవర్గంలో 36 చెరువుల క్రింద 5,784 ఎకరాలు..
- ఆలూరు నియోజకవర్గంలో 3 చెరువుల క్రింద 197 ఎకరాలు..
- పాణ్యం నియోజకవర్గంలోని 2 చెరువుల క్రింద 153 ఎకరాలు.. మొత్తం 77 చెరువుల క్రింద 10,394 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- పై 4 నియోజక వర్గాలలోని ప్రజలకు త్రాగు నీరు..
- భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు పుష్కలంగా పంటలు పండే అవకాశం..
- వర్షాధారం మీద ఆధారపడిన కర్నూలు జిల్లా పశ్చిమ కరవు ప్రాంతంలోని రైతులకు చెరువులు నింపే కార్యక్రమం ఓ వరం..



### గ్రావిటీ ద్వారా నీటి సరఫరా..

- హంద్రీ-నీవా ప్రధాన కాలువపై కృష్ణగిరి మండలం, లక్కసాగరం వద్ద పంప్ హౌస్ నిర్మాణం..
- 3X3,800 HP మోటార్ల ద్వారా 1.24 టి.ఎం.సి నీటిని 90 రోజులలో పంప్ చేసి 5.6 కి. మీ. ప్రెషర్ మెయిన్ ద్వారా కటారుకొండపై ఉన్న డెలివరి ఛాంబర్ కు నీటి మళ్లింపు..
- మూడు గ్రావిటీ పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా..
- గ్రావిటీ పైప్ లైన్-1 ద్వారా 22 చెరువుల క్రింద 4,217 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- గ్రావిటీ పైప్ లైన్-2 ద్వారా16 చెరువుల క్రింద 3,018 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- గ్రావిటీ పైప్‌లైన్-3 ద్వారా ప్యాపిలీ బ్రాంచ్ ద్వారా 23 చెరువుల క్రింద 2,065 ఎకరాల ఆయకట్టుకు, జొన్నగిరి బ్రాంచ్ ద్వారా 7 చెరువుల క్రింద 830 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు..
- మొదట నిర్దేశించిన 68 చెరువులతో పాటు డోన్ నియోజకవర్గంలో 8, పత్తికొండ నియోజకవర్గంలో ఒకటి.. మొత్తం 9 చెరువులకు పైప్ లైన్ ద్వారా అదనంగా నీరు అందించే ఏర్పాటు..

**శ్రీ. అంబటి రాంబాబు,** జలవనరుల శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం లక్కసాగరం వద్ద 'పంప్ హౌస్' ను రేపు (19 సెప్టెంబర్ 2023న) ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

18-09Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:11 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలో మెట్రో రైలు కొత్త మార్గాన్ని ప్రారంభించిన అనంతరం కొంతసేపు రైల్లో ప్రయాణించి ప్రయాణికులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# సంఘీభావ యాత్రలు

≫ లోని విండ్మేల్ ప్రెసిడెంట్ పార్కులో శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. సుమారు 400 మంది అభిమానులు, కార్యకర్తలు కొన్ని గంటలసేపు ధర్నా చేశారు. సుమారు 400 కార్లతో టిడిపి, జనసేన జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కార్యకర్తలు బాబు అక్రమ అరెస్టుకు బాధ్యులైనవారందరిని తీవ్రంగా హెచ్చరిస్తూ పైకోర్టు ఇక సహించేది లేదన్నారు.. ధర్నాలోటిడిపి,జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున నినదించారు.. రాబోయే విజయానికి నాందిగా, ఈ రెండు పార్టీల కలయిక పునాది అన్నిఅంచిందని అన్నారు. ర్యాలీ అనంతరం జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో టిడిపి నాయకులు ఆలపాటిరాజా, జివి ఆంజనేయులు, నన్నపనేని రాజకుమారి, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ అసాధారణ పరిస్థితులను ఎదుర్కొంటూ రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించగలని దిశానిర్దేశం చేశారు.. కార్యక్రమాన్ని తన సహచర బృందంతో ఘనంగా నిర్వహించిన లగడపాటి సుబ్బారావు కార్యకర్తలను అభినందించారు. అదేవిధంగాయుఎస్‌లోని కనెక్టికట్, ఫిలడెల్ఫియా ప్రాంతాల్లో పెద్దఎత్తున జరిగిన ప్రదర్శనల్లో టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

**మలేసియాలో..**

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మలేసియాలో ప్రవాసాంధ్రులు శనివారం సాయంత్రం లేక్ గార్డెన్, కౌలాలంపూర్‌లో బాబుకు సంఘీభావం తెలిపారు.. తుంగా బాలసుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్ కనపర్తి, రావి రాందాస్, తన్నీరు శ్రీనివాసు, హరికృష్ణ నాదెండ్ల, ప్రదీప్, ఫణీంద్ర, నెమలిపురి శ్రీకాంత్, జొన్నలగడ్డ శ్రీనాథ్, పోతూరి శ్రీనివాసరావు,దుగ్గినేని రాజేష్, సుధాకర్ తేళ్ల, రావి కృష్ణ, అంబటి శ్రీనివాస్, సోమేపల్లి శ్రీనివాస్, మగయ్య,మాకినేని ఉమ, అశోక్, ఆలపాటి సాయిక్రిష్ణ, కొల్లా సుధీర్‌బాబు, దుద్దుకూరి రమణ, వెంకట్, పగడి సుబ్బారావు, పరిటాల హర్ష, గడిపూడి మధు తదితరులు పాల్గొన్నారు. లండన్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో చంద్రబాబుకు మద్దతుగా 500 మంది తెలుగు ప్రజలు పాల్గొన్నారు. భారత సంతతి పిన్నవానికి మూలస్తంభాల్లో చంద్రబాబు ఒకరని అన్నారు.. ఈస్ట్ ఆఫ్రికాలోని టాంజానియాలో తెలుగు ప్రజలు శనివారం ప్రదర్శన చేపట్టారు. దేశ ఆర్థిక నగరం దారుస్సలాంలో జింఖానా గ్రౌండ్స్ నుంచి ప్రారంభించి ఘన గ్రౌండ్స్ మీదుగా ఓషన్‌రోడ్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈయాత్రలో ఎపికి చెందిన ప్రవాసాంధ్రులతో పాటు తెలంగాణ, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలకు చెందిన ప్రవాసులు సైతం యాత్రలో పాల్గొన్నారు. అమెరికాలోని బేఏరియాలో తెలుగు ప్రజలు పెద్దఎత్తున ప్రదర్శన చేపట్టారు. చంద్రబాబును జైలు నుంచి వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. సైకో పోవాలి..సైకిల్ రావాలంటూ నినాదాలతో బే ఏరియా వీధుల్లో హోరెత్తించారు..వియ్ వాంట్ జస్టిస్, వియ్ ఆర్ విత్ సిబిఎన్ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేశారు.చంద్రబాబును విడుదల చేసేదాకా ఉద్యమిస్తామని అన్నారు. ఎన్నారై టిడిపి, జనసేన స్థానిక నాయకులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'నవరత్నాల'తో సమన్యాయం

≫ త్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రూ.ఐదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు.రేషన్ బియ్యంతో సహా నిత్యావసర వస్తువులు డోర్‌డెలివరీ చేస్తున్నామన్నారు.ఈ పథకం అమలుకు తాత్కలిక ప్రతిబంధకం వచ్చినా,ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు.రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిటింగ్ ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీ అవకాశం కల్పిస్తున్నామన్నారు.అర్హత వుండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్నిరకాల పెన్షన్ కానుకలు ఇంటివద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు. బడుగు, బలహీన వర్గాల, సామాన్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి,.పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు.ఇంగ్లీషుల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు.కచ్చితంగా తెలుగు పాఠ్యంశంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాభిప్రాయినికి అనుగుణంగా ఒక హక్కుగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు.మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు.వారికి పాఠశాలలకు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు..పాఠశాలల్లో ఉన్నపరిస్థితులను "మనబడి,నాడు,నేడు"తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు. అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యాదీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సుమెంటుగా జమచేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా, పింఛనుకానుక,సున్నావడ్డీ,లానేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన, చోదుడు, చేయూత, కాపు నేస్తం, గోరుముద్ద, 32లక్షల ఇళ్ల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోను "నాడు,నేడు" ,వైఎస్సార్ చేదోడు,జగనన్నతోడు,వైఎస్సార్ ఆసరా,బడుగు వికాసం.జగనన్న కాలనీల నిర్మాణం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికంనుంచి,సామాజిక తారతమా ్యల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు.

# అభయ 'హాస్తం'

≫ ప్రకటించారు. తెలంగాణ సోదరసోదరీ మణులకు నమస్కారాలు అంటూ సోనియాగాంధీ ప్రసంగాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్‌కు అండగా తెలంగాణ ప్రజలు ఉండాలని ఆమె కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణను దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలుపుతామని ఆమె తెలిపారు. రైతుభరోసా పథకం కింద రైతులకు,కౌలు రైతుకు 15వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందిస్తామని వివరించారు. భూమిలేని నిరుపేదలైన వ్యవసాయకూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందిస్తామని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తెలిపారు. వరిపంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేశానికి అన్నంపెట్టే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, వారి సంక్షేమం కోసం రైతుభరోసాను ప్రకటిస్తున్నామని అన్నారు. సోనియాగాంధీ ఓట్ల కోసం తెలంగాణ ఇవ్వలేదని తెలంగాణ ప్రజల చిరకాలపు స్వప్నం నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాహూల్ గాంధీ మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు చివరి రోజులు వచ్చాయని మాప్రభుత్వం రాగానే గృహజ్యోతి పథకం ఇందిరమ్మ ఇళ్ళు యువవికాసం చేయుత పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు. గృహజ్యోతి పథకం కింద గృహఅవసరాలకు 200 యూనిట్ల ఉచితవిద్యుత్ సరఫరా చేస్తామని తెలంగాణ కోసం పోరాడిన వారికి 200 గజాల ఇంటిస్థలం ఇస్తామని రాహూల్‌గాంధీ ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లపథకం కింద గృహనిర్మాణంకు ఐదు లక్షల రూపాయలు సాయం అందిస్తామని రాహూల్ తెలిపారు. యువవికాసం కింద కళాశాల విద్య పూర్తి చేసినవారికి ఐదులక్షల రూపాయలు చెల్లిస్తామని తెలిపారు. కోచింగ్‌ఫీజులు కూడా చెల్లిస్తాం అదేవిధంగా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని రాహూల్ హామి ఇచ్చారు. వితంతువులకు మహిళలకు చేనేత కార్మికులకు వికలాంగులకు వృద్దులకు ఆసరా పథకం కింద నెలకు నాలుగువేల రూపాయల ఫించను అందజేస్తామని తెలిపారు. దళితబంధు గిరిజన బంధుకింద 12లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వనున్నామమని తెలిపారు. ఆరోగ్యభీమా కింద రూ.10లక్షలు అందజేస్తామని తెలిపారు. తెలంగాణ ఫలాలు కేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తున్నదని ఆవేదన చెందారు. తెలంగాణను రైతులు, మహిళలు,విద్యార్థుల కోసం సోనియా గాంధీ ఇచ్చారని తొమ్మిదేళపాలనలో పేదలకు ఏ మేలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని రాహూల్ నిందించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆరు హామిలను ఇస్తోంది అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తాం వందరోజుల్లో బిఆర్ఎస్ సర్కార్ గద్దెదిగడం ఖాయం అని రాహూల్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ విజయభేరి సభకు ఆటంకం కల్పించేందుకు బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం ప్రయత్నించాయి.



బ్రహ్మోత్సవాల సందర్భంగా కలియుగవైకుంఠం తిరుమలలో శంఖుచక్రనామాలతో కాంతులీనుతున్న విద్యుద్దీపాలంకరణలు

# 'ప్రత్యేక పార్లమెంటు'

≫ కావడంతో ఆరోజునుంచే కొత్తపార్లమెంటు భవనంలోకి మారేందుకు ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది అందువల్లనే ఈ ఐదురోజుల సమావేశాలను కొత్తపార్లమెంటుభవనంలో నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పార్లమెంటు సిబ్బంది, అధికారులు వివిధ వివిధ కేడర్‌లలో ఉన్నవారికి డ్రెస్‌కోడ్‌ను కూడా తీసుకువచ్చారు. కేడర్‌ల వారీగా ఉన్న యూనిఫామ్‌ను ఇప్పటికే అందచేసారు. గడచిన 75 ఏళ్లలో ఎన్నో చట్టాలు, చర్చలు, కీలక నిర్ణయాలకు వేదికగా నిలిచిన పార్లమెంటరీ చరిత్రనను నెమరువేసుకునేంటుకు ఈ అమృత్‌కాల్ సమావేశాలు వేదిక అవుతున్నాయి. లోక్‌సభ సభాపతితోపాటు ఉప బాపతి ఉండటం సాంప్రదాయం. కానీ చరిత్రలో తొలిసారి ఈసభలో ఆపదవి ఇప్పటివరకూ ఖాళీగానే ఉంది. డిప్యూటి స్పీకర్‌గా ఎవ్వరినీ ఎన్నుకోలేదు. ఏటా వందరోజులకు తక్కువ కాకుండా సమావేశం అయ్యే పరాక్మలెంటు 1956లో అత్యధికంగా 151 రోజులుపనిచేసింది. అదే ఇప్పటికీ రికార్డు. 2020లో అత్యల్పంగా 33 రోజులేపనిచేసాయి. ప్రస్తుతం ఏటా సగటున 58 రోజులే సమావేశం అవుతోంది. తొలిలోక్‌సభ గడువు పూర్తయ్యేలోపు 677 సార్లుభేటీకాగా 16వ లోక్‌సభ అత్యల్పంగా 331రోజులే భేటీ అయింది.వచ్చే మేతో పూర్తవుతున్న 17వ లోక్‌సభ 331 మార్కును కూడా దాటేలాలేదు. ప్రస్తుతం కొనసాగే అమృత్‌కాల్ సమావేశాల్లో ముఖ్యంగా పార్లమెంటరీప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టిపైనే చర్చిస్తారని తెలుస్తోంది.

# ప్రధాని మోడీ లక్ష్యం

≫ కంగా ఎదుగుతుందన్నారు. భారతదేశాన్ని విశ్వగురు అవ్వకుండా ఎవరు ఆపలేరన్నారు. విశ్వకర్మ సమాజం చేసే వస్తువుల డిమాండ్ తగ్గిపోయి బలహీనం కావడంతో వారికి చేయూత నివ్వాలని మోడీ ఆలోచించారన్నారు.ఈ కార్యక్రమ ద్వారా వృత్తినిపుణలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ప్రజలకు మంచి చేయాలన్నదే ప్రధాని ఆలోచన అన్నారు.ఆ క్రమంలోనే ప్రతి అడుగు వేస్తారన్నారు.వృతి నైపుణ్యతను పెంచడం ద్వారా దేశీయ పౌరశక్తిని వృద్ధి చేయాలన్నది ఆలోచనా విధానం అన్నారు.2047 విజన్ లక్ష్యం కూడా జాతీయ జనభా ప్రపంచం ఆశ్చర్యపోయే రీతిలో ఆర్థిక,సామాజిక,వృత్తి నిపుణతరంగంలో అభ్యున్నతిని సాధించేందుకు ప్రధాని ఒక స్థిరచిత్తంతో ముందడుగులు వేస్తున్నారన్నారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. తాను ముందే చెప్పినట్లు భారతదేశం ప్రపంచానికే తలమానికంగా కానన్నదన్నారు.అన్ని దిశలో దేశం సమాభివృద్దిని సాధించి,శక్తివంతంగా ఎదుగుతుందన్నారు.దేశంలోని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ మల్లాది విష్ణు,విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర నరేంద్ర పాటిల్, ఎపి ప్రభుత్వకార్యదర్శి ఎన్,యువరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:17/09/23

| DAY - SINGAM SERIES Dr No:204 | DAY - KUIL SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 235271 | 1st Prize Rs.100000/- 528438 |
| 2nd Prize Rs.7000/- 54142 | 2nd Prize Rs.7000/- 17629 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01437 16941 17014 19854 36090 | 01386 07834 33884 34750 36038 |
| 52664 67702 71389 73076 85324 | 52902 56644 88343 90336 99168 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0468 0908 3612 4065 4718 5554 6301 | 0962 1727 1883 2649 4637 5081 5672 |
| 7778 8225 8774 | 5694 9611 9943 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1468 1806 2786 3918 5791 6334 8279 | 3486 4025 4383 5045 6024 8567 8702 |
| 8566 8691 9815 | 8792 8943 9256 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0116 0878 2088 3672 4810 6998 8686 | 0131 1116 2352 3637 4994 6505 8516 |
| 0143 0896 2155 3695 4964 7011 8826 | 0170 1121 2378 4231 5047 6726 8538 |
| 0220 0983 2239 3782 5013 7184 8873 | 0219 1182 2406 4330 5151 7191 9026 |
| 0225 1097 2408 3839 5094 7286 9011 | 0239 1302 2520 4354 5423 7280 9122 |
| 0463 1108 2456 3909 5146 7414 9293 | 0287 1340 2539 4371 5503 7436 9187 |
| 0557 1114 2565 4044 5300 7533 9592 | 0293 1498 2563 4444 5533 7506 9486 |
| 0602 1125 2602 4125 5418 7686 9664 | 0435 1564 2652 4465 5652 7669 9562 |
| 0634 1280 2695 4158 5666 7864 9799 | 0509 1591 2710 4511 5809 7757 9732 |
| 0650 1331 2700 4311 5699 7910 9841 | 0511 1814 2944 4617 6042 7797 9736 |
| 0687 1449 2847 4364 5902 7919 9986 | 0567 1817 2994 4666 6097 7855 9941 |
| 0739 1477 2882 4396 5939 8127 | 0598 1881 3253 4705 6209 7866 |
| 0801 1635 3012 4439 6262 8196 | 0603 1917 3268 4790 6273 8177 |
| 0820 1724 3160 4625 6302 8302 | 0701 1972 3282 4885 6306 8212 |
| 0838 1893 3196 4630 6775 8313 | 0874 2250 3326 4913 6352 8441 |
| 0841 1929 3327 4659 6821 8407 | 0920 2340 3606 4955 6395 8465 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:17/09/23

| DAY - ROSA SERIES Dr No:204 | DAY - DEAR SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 946619 | 1st Prize Rs.100000/- 792980 |
| 2nd Prize Rs.7000/- 69958 | 2nd Prize Rs.7000/- 28396 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00199 04381 06411 19001 38473 | 02901 17741 20277 40443 47908 |
| 57761 63601 78054 80297 98508 | 48596 54392 55155 63498 69772 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1489 2134 2502 2846 3316 4504 6721 | 2366 2938 4198 4856 4875 4993 5896 |
| 6839 8695 8710 | 7391 7432 8349 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0883 1405 4090 4337 5041 6279 6556 | 1306 1321 3441 3940 4642 6495 7245 |
| 8433 8563 8829 | 7843 7917 9049 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 1842 3242 4570 6434 8230 9332 | 0209 2063 3521 4731 6468 7919 9144 |
| 0124 1920 3340 4627 6537 8292 9446 | 0650 2076 3656 4771 6527 7925 9323 |
| 0140 1994 3377 4788 6592 8351 9475 | 0967 2217 3673 4777 6631 7973 9324 |
| 0148 2000 3391 4818 6604 8474 9639 | 1035 2225 3679 5080 6661 8128 9347 |
| 0259 2159 3549 4824 6614 8479 9709 | 1345 2321 3834 5083 6945 8288 9455 |
| 0306 2166 3554 4931 6651 8619 9787 | 1355 2391 3839 5312 7052 8436 9465 |
| 0832 2312 3607 5444 6739 8712 9861 | 1372 2462 3840 5341 7315 8447 9752 |
| 0979 2313 3779 5469 6815 8752 9868 | 1401 2508 3879 5422 7595 8658 9796 |
| 1132 2476 3861 5704 6908 8790 9886 | 1448 2605 4075 5520 7633 8800 9840 |
| 1179 2504 3957 5795 7127 8869 9918 | 1603 2684 4088 5587 7686 8894 9845 |
| 1195 2556 3999 5863 7179 8986 | 1619 2750 4121 5621 7762 8915 |
| 1288 2654 4135 6117 7437 9073 | 1628 2774 4224 5739 7809 8929 |
| 1637 2702 4292 6188 7526 9113 | 1766 3120 4274 5808 7829 8957 |
| 1663 2985 4300 6263 7764 9121 | 1981 3162 4497 6024 7833 8997 |
| 1772 3170 4518 6346 8041 9253 | 2045 3395 4507 6328 7871 9140 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:17/09/23

| DAY - THANGAM SERIES Dr No:204 | DAY - VAIRAM SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.100000/- 461407 | 1st Prize Rs.50000/- 153314 |
| 2nd Prize Rs.7000/- 99632 | 2nd Prize Rs.7000/- 79771 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09007 27217 27238 38495 43453 | 02233 02462 04942 09780 40108 |
| 56736 75348 78126 85024 96686 | 40571 52955 59058 65668 94710 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1700 1736 3564 3570 4860 6130 6174 | 0081 0912 0981 1759 3611 4695 5225 |
| 7733 9046 9678 | 6023 6664 7518 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0062 0534 1246 1890 3412 4420 6965 | 1024 1292 1321 1919 2901 4554 6343 |
| 8035 9085 9179 | 6986 7350 8089 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0130 1880 3367 5048 5994 7455 8923 | 0307 1362 2794 4505 6164 7429 9346 |
| 0152 2080 3373 5088 6107 7508 8932 | 0398 1381 2837 4623 6172 7450 9484 |
| 0181 2198 3546 5118 6123 7540 9087 | 0403 1398 2964 4716 6190 7583 9485 |
| 0191 2289 3588 5139 6164 7768 9119 | 0415 1657 3018 4896 6256 7586 9555 |
| 0204 2336 3680 5161 6575 7816 9207 | 0464 1711 3078 4936 6403 7664 9623 |
| 0408 2396 3811 5246 6607 7843 9269 | 0546 1834 3129 4976 6416 7689 9636 |
| 0546 2548 3842 5251 6619 7884 9547 | 0679 2190 3152 5012 6635 7785 9677 |
| 0825 2635 3933 5401 6628 7973 9594 | 0683 2250 3315 5061 6684 8007 9776 |
| 0935 2803 4241 5424 6721 8309 9597 | 0762 2407 3358 5227 6806 8115 9810 |
| 1058 2918 4351 5492 6790 8375 9857 | 0778 2417 3447 5248 6847 8638 9976 |
| 1191 2943 4365 5524 6831 8567 | 0780 2508 3563 5295 7000 8743 |
| 1273 2993 4377 5793 6912 8783 | 0842 2541 3789 5753 7109 8764 |
| 1430 3054 4526 5825 7046 8811 | 1075 2670 3803 5931 7171 8920 |
| 1681 3283 4693 5891 7214 8817 | 1200 2745 3980 6064 7229 9082 |
| 1830 3332 4857 5955 7314 8916 | 1342 2752 4171 6163 7239 9242 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:17/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:204 | DAY - MANI SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 472441 | 1st Prize Rs.50000/- 386452 |
| 2nd Prize Rs.7000/- 53342 | 2nd Prize Rs.7000/- 11514 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09260 34105 51875 52165 58861 | 03394 19762 47624 47676 49756 |
| 64696 67894 72224 88536 98722 | 65190 79831 89828 93083 97234 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0636 0688 0858 1043 1202 3404 3790 | 1769 1789 2078 2628 3120 4475 5088 |
| 3992 5557 6061 | 6396 8962 8990 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0925 1078 1862 2600 2627 2822 3649 | 1368 1673 2851 3769 5702 6563 7344 |
| 4810 7723 8807 | 9140 9150 9681 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0072 1726 3409 4935 6555 7430 8512 | 0007 1062 2391 4672 5754 7346 9143 |
| 0403 1819 3475 4999 6564 7446 8586 | 0048 1322 2558 4780 5773 7714 9248 |
| 0446 1932 3529 5070 6573 7473 8673 | 0109 1445 2619 4787 5823 7835 9350 |
| 0462 1947 3568 5150 6751 7550 8922 | 0278 1489 2818 4946 5985 7851 9356 |
| 0575 1986 3578 5538 6771 7572 8965 | 0373 1576 2885 4992 6131 7901 9409 |
| 0584 2329 3689 5631 6909 7640 9048 | 0406 1618 2932 5056 6152 7965 9477 |
| 0667 2581 3702 5672 6953 7684 9300 | 0476 1649 2984 5061 6205 8005 9528 |
| 0728 2759 3912 5931 7056 7690 9303 | 0529 1705 3284 5076 6361 8162 9557 |
| 0867 3051 4252 5974 7112 7838 9416 | 0591 1730 3561 5142 6483 8302 9822 |
| 0935 3088 4347 6045 7155 7922 9898 | 0630 1980 3692 5334 6554 8339 9948 |
| 1114 3089 4416 6101 7157 7927 | 0707 2012 3763 5417 6568 8414 |
| 1239 3162 4420 6121 7225 8211 | 0766 2021 3818 5470 6995 8427 |
| 1382 3201 4485 6231 7292 8316 | 0771 2110 4022 5480 7118 8640 |
| 1437 3316 4919 6348 7368 8365 | 0774 2269 4362 5577 7281 8757 |
| 1499 3373 4921 6387 7427 8402 | 0964 2322 4548 5671 7335 8873 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:17/09/23

| DAY - KUMARAN SERIES Dr No:204 | DAY - VISHNU SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.50000/- 227111 | 1st Prize Rs.50000/- 837703 |
| 2nd Prize Rs.7000/- 38912 | 2nd Prize Rs.7000/- 57129 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07821 27674 33815 37493 43519 | 13237 14402 23690 69301 70389 |
| 58099 73622 77189 80198 99785 | 76042 78300 79006 83579 92668 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0536 2739 3107 3277 5661 7098 7268 | 1152 3580 3657 5656 7278 7293 7968 |
| 7712 8527 8614 | 8469 8529 9651 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2709 3142 5136 5858 7240 8202 8211 | 0764 0951 2339 2750 3204 5050 6496 |
| 8218 8232 8762 | 6737 6932 7767 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0129 1712 3385 4421 5659 6919 8822 | 0037 1437 2440 4784 6185 7212 8874 |
| 0572 1871 3463 4587 5710 6932 8825 | 0169 1444 2454 4937 6188 7440 8882 |
| 0844 1993 3649 4603 5811 6998 8861 | 0193 1474 3262 4994 6377 7522 9197 |
| 0894 2005 3726 4615 5857 7109 8933 | 0194 1501 3341 5028 6402 7610 9547 |
| 0907 2043 3735 4702 6039 7172 9181 | 0470 1505 3432 5092 6468 7802 9720 |
| 0979 2189 3751 4713 6101 7290 9244 | 0550 1616 3462 5393 6603 7836 9741 |
| 1106 2309 3833 4769 6133 7345 9354 | 0555 1636 3532 5416 6656 7962 9749 |
| 1160 2565 3953 4841 6488 7377 9654 | 0573 1873 3802 5733 6697 8003 9788 |
| 1191 2592 4053 4896 6537 7478 9868 | 0649 1898 3846 5769 6821 8093 9811 |
| 1223 2758 4072 5189 6652 8158 9876 | 0860 1913 4002 5780 6868 8124 9855 |
| 1288 2759 4090 5254 6687 8179 | 0997 1971 4120 5856 6884 8293 |
| 1291 2790 4125 5322 6711 8369 | 1074 1972 4240 5914 6896 8388 |
| 1507 3093 4149 5512 6775 8416 | 1187 2190 4542 5935 7056 8659 |
| 1625 3208 4326 5516 6810 8573 | 1277 2394 4608 5997 7079 8810 |
| 1705 3254 4417 5636 6893 8751 | 1380 2397 4610 6096 7193 8867 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:17/09/23

| SWARNALAXMI SERIES Dr No:204 | DAY - LION SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 965925 | 1st Prize Rs.50000/- 564326 |
| 2nd Prize Rs.7000/- 98481 | 2nd Prize Rs.7000/- 64566 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19535 21312 32280 32617 43227 | 18703 29633 31642 42312 42826 |
| 54749 54997 65609 76431 87420 | 53472 75370 75670 86170 97228 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4003 4952 6447 6618 7519 7710 8865 | 0840 1788 1989 2465 6635 7877 8734 |
| 9037 9099 9465 | 8985 9193 9877 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0674 2400 5202 5447 5662 5778 5983 | 1061 2008 2161 3675 5958 6016 6328 |
| 7687 7734 7804 | 7551 7876 8684 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0040 1270 2512 4055 5980 7212 8638 | 0040 1372 2747 4204 5832 7520 9156 |
| 0069 1280 2569 4113 6035 7230 8640 | 0078 1376 2865 4227 5845 7544 9198 |
| 0095 1297 2574 4174 6084 7345 8851 | 0092 1472 3095 4278 5917 7728 9285 |
| 0134 1408 2675 4293 6144 7348 8892 | 0228 1543 3281 4348 6003 7758 9351 |
| 0359 1541 2713 4407 6161 7450 8902 | 0359 1701 3284 4691 6399 7784 9446 |
| 0414 1723 2729 4504 6243 7463 9125 | 0400 1758 3380 4775 6417 7821 9472 |
| 0459 1755 3094 4969 6278 7498 9409 | 0487 1791 3445 4789 6700 7851 9615 |
| 0564 1811 3387 5033 6328 7543 9429 | 0744 1947 3473 4839 6968 7863 9832 |
| 0660 2037 3476 5420 6771 7575 9741 | 0771 1982 3492 5109 7018 8519 9883 |
| 0759 2041 3540 5433 6827 7898 9974 | 0785 2006 3867 5201 7090 8595 9964 |
| 0792 2089 3607 5505 6844 8105 | 0800 2097 3883 5281 7098 8653 |
| 0899 2099 3694 5536 6944 8253 | 1123 2158 3935 5384 7244 8705 |
| 1073 2296 3711 5865 6946 8279 | 1126 2463 4010 5424 7247 8996 |
| 1087 2334 3788 5939 6960 8585 | 1266 2509 4075 5628 7319 9047 |
| 1187 2339 4024 5947 6965 8618 | 1277 2559 4090 5637 7360 9106 |

# తిరుమలకు సిఎం జగన్

≫ వతి అతిథి గృహం చేరుకొంటారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. పద్మావతి విశ్రాంతి భవనం నుంచి రాత్రి 7.05 గంటలకు బయలుదేరి పెద్దజీయ్యంగారు మఠంకు చేరుకుని బేడి ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి శ్రీవారి ఆలయం చేరుకుని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. రంగనాయకుల మండపంలో 2024కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు. ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్న తరువాత రాత్రి 9గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహన సేవలో పాల్గొని అతిథిగృహం చేరుకుంటారు. నేటి రాత్రికి తిరుమలలోనే బసచేస్తున్న సిఎం జగన్ మంగళవారం ఉదయం తిరుమల పద్మావతి అతిథిగృహం వద్దనుంచి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళతారు. ముఖ్యమంత్రి తిరుమల,తిరుపతి రాకసందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి గట్టి భద్రతా ఏర్పాట్లు,చేపట్టింది.తిరుమలలో స్వయంగా రాష్ట్ర డిజిపి కె.రాజేంద్రనాధరెడ్డి, పోలీసు హెడ్‌క్వార్టర్స్ డిఐజిలు ఎస్‌వి రాజశేఖరబాబు, డిఐజి రవిప్రకాష్, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,తిరుమల సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. తిరుమల పద్మావతి అతిథిగృహం వద్ద ప్రముఖులకు తప్ప మిగిలిన వారికి ఎవరికీ అనుమతివుండదు. భద్రతా పరంగా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

# ఏం సంబంధం?

≫ నానికి వివరిస్తామన్నారు. జనసేన పార్టీ ఎన్డీఏ కూటమిలో కొనసాగుతుందని పవన్ తెలిపిన మాటలను పురందేశ్వరి గుర్తు చేసారు. చంద్రబాబును ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడాన్ని తమ పార్టీ స్పష్టంగా ఖండించిందన్నారు. ఆధారాలు లేకుండా నేరాభియోగాలు చేయడం సరికాదన్నారు.ఆయన రిమాండ్ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తుందన్నారు.ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వంపై పోరాడుతుందన్నారు.

## వారం - వర్జ్యం

**19-9-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
చవితి మ.1.14; స్వాతి మ.1.48
వర్జ్యం: రా.7.40-9.21
దుర్ముహూర్తం: ఉ.8.22-9.11
మరల రా.10.50-11.37
శుభ సమయం: ఉ.7.30-8.15
రాహుకాలం: మ.3.00-4.30 వరకు

## వారం - వర్జ్యం

**18-9-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
తదియ మ.12.39; చిత్త మ.12.07
వర్జ్యం: సా.6.07-7.49
దుర్ముహూర్తం: మ.12.26-1.14
మరల మ.2.51-3.40
శుభ సమయం: ఉ.6.30-7.10
రాహుకాలం: ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** మాటల నైపుణ్యంతో పలువురి ప్రశంసలు అందుకుంటారు. చెల్లింపులకు వత్తిడి అధికమవుతుంది.

**వృషభం:** చిన్నపాటి అవరోధాలను అవలీలగా అధిరోహిస్తారు. తనఖాలో వున్న వస్తువులను విడిపిస్తారు.

**మిథునం:** ప్రయోజనాలను పరిరక్షించుకోవడం కష్టసాధ్యమవుతుంది. కొనుగోలు, అమ్మకాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** సహోద్యోగులతో సఖ్యత పెంచుకుంటారు. విహార యాత్రలు చేయాలని భావిస్తారు.

**సింహం:** సాధారణమైన విషయాల గురించి కూడా దీర్ఘంగా ఆలోచిస్తారు. రహస్య రుణాలు చేస్తారు.

**కన్య:** ఆరోగ్యం నలతగా ఉంటుంది. నిష్ణాతుల సలహాలు తీసుకోండి. బంధువులకు సహాయం చేస్తారు.

**తుల:** డాక్యుమెంట్స్ లో అవసరమైన మార్పులు చేస్తారు. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం:** ఆంతరంగిక చర్చలు జరిగే చోట కొత్తవారికి ప్రవేశం కల్పించకండి. పార్ట్ టైం జాబ్ వర్కులు కలిసివస్తాయి.

**ధనుస్సు:** ఇతరుల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటారు. ముక్కుసూటితనంగా వ్యవహరిస్తారు.

**మకరం:** ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కుటుంబ అవసరాల పైన ఎక్కువగా దృష్టి సారిస్తారు.

**కుంభం:** వ్యక్తిగత సమస్యల గురించి శ్రేయోభిలాషులతో చర్చలు సాగిస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**మీనం:** స్థిరాస్తులను పెంపొందించుకుంటారు. ప్రతి విషయాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం:** పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటారు. సంతానానికి సంగీత, సాహిత్యాలలో ప్రవేశం కల్పించాలని నిశ్చయం.

**వృషభం:** భవిష్యత్తు గురించి ఆలోచనలు చేస్తారు. సమిష్టి నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. పాత రుణాలు వసూలవుతాయి.

**కర్కాటకం:** ధన వ్యయం అధికం. వ్యాపారులకు అనుకూలం. జీవితాన్ని కొత్త కోణంలో చూస్తారు.

**సింహం:** స్థిరాస్తులకు సంబంధించిన అంశాలు సానుకూలం. రాజకీయాల పట్ల ఆసక్తి కనబరుస్తారు.కార్యక్రమాలు పూర్తి.

**కన్య:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. సాంకేతిక కారణాల వల్ల అపార్థాలు చోటు చేసుకుంటాయి.

**తుల:** సమాజంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. కొనుగోలు-అమ్మకాల వల్ల లాభపడతారు.

**వృశ్చికం:** ఆర్థికంగా ఇబ్బందులేమీ ఉండవు. ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**ధనుస్సు:** పెరుగుతున్న నిత్యావసర ధరలు ఆలోచింపచేస్తాయి. సుదీర్ఘమైన ఫోన్ సంభాషణలు సాగిస్తారు.

**మకరం:** గతంలో దూరమైన ఒక వర్గంతో తిరిగి సఖ్యత ఏర్పడుతుంది. ఆర్థిక క్రమశిక్షణ ప్రాధాన్యతనిస్తారు.

**కుంభం:** దురభ్యాసాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. విదేశీ వ్యవహారాలు లాభిస్తాయి.

**మీనం:** మానసిక వత్తిడి నుండి బయట పడతారు. క్రీడా రంగంలోని వారికి అనుకూలం. ప్రణాళికలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-09Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:09 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



ఆటలో
శ్రీలంకపై భారత్ ఘన విజయం

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
18-9-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 230, పేజీలు : 10+6 వెల : 6.50

## శుభాకాంక్షలు



వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

- డా. గిరీష్ కుమార్ సంఘి
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 20వ తేదీ బుధవారం.

# 'నవరత్నాల'తో సమన్యాయం

## ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అనుసరించి వ్యవస్థలు నడవాలి

### ప్రభుత్వానికి ఆదాయం తేవడంలో జిల్లా కలెక్టర్లు కీలకం: సిఎం జగన్



**విజయవాడ.సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవరత్నాల కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలులో అందరికి న్యాయం జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.జగన్నకు చెబుదాం,గడప గడపకు, జగనన్న సురక్ష కార్యక్రమాలతో అర్హత ఉండి పథకాలను అందని వారిని గుర్తించి, లబ్ధిచేకూర్చామన్నారు.ప్రత్యేక క్యాంపులద్వారా పలు ధృవీకరణ పథకాలను జగనన్న సురక్షలో ఒక ప్రణాళిక ప్రకారం అందజేసామన్నారు. ఇంకా లబ్ధి లబించని వారుంటే వారు నిరంతర ప్రక్రియ ద్వారా పథకాలకు అర్జీపెట్టుకోవచ్చునన్నారు.నిర్దిష్ట వ్యవధిలో అవి పరిష్కారమవుతాయన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతంగా అమలు చేయాలన్నారు.సంక్షేమ పథకాలన్ని విజయవంతంగా లబ్ధిదారులకు అందాలన్నారు. సమాచార, పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి నవరత్నాలు,సంక్షేమ పథకాలు అమలుపై సీఎం జగన్ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని అధికారులను ఆదేశిస్తున్నారు.ఈ క్రమంలో ఆయన అధికారులకు పలు కీలకాదేశాలను జారీ చేస్తూ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికి అందించాలన్నారు.

ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని అనుసరించి వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం, చట్ట ప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్థిక భరోసాను రాజ్యాంగం కల్పించింది.ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్నలక్ష్యంతో తమపార్టీ అధికారంలోకి వచ్చిందన్న విషయం గుర్తుంచుకోవాలి.ప్రజలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతను మనం అంకిత భావంతో నిర్వహిస్తున్నాం,అవినీతిలేని పారదర్శక విధానాలు అవలంభిస్తున్నామన్నారు.పేదరికంలేని వ్యవస్థ రావాలన్నారు.రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా పథకాలు తీసుకొచ్చామన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసామన్నారు.ఇందులో చైర్మన్లు.డైరెక్టర్లు వరకు స్త్రీలకు 50శాతం అవకాశం కల్పించామన్నారు.

మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం, నవరత్నాలు,సంక్షేమ పథకాలు అమలుకు సంబంధించి ప్రతి హామీని నేరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అవినీతి రహిత పారదర్శక పాలనను అందించే దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎక్కడ అవినీతి జరిగినట్లు సమాచారం అందినా ఆ దిశలో స్పందించి ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావులేకుండా పారదర్శకతతో అమలు చేస్తున్నామన్నారు,అవినీతి తలెత్తకుండా ప్రత్యేక కాల్ సెంటరును ఏర్పాటు చేసి. బాధితులు నేరుగా ఫిర్యాదు చేసేఅవకాశం కల్పించామన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు. వైద్య రంగంలోకి విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు, వైద్య రంగంలో విప్లవా

≫2



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ విజయభేరీలో సోనియాగాంధీ, రాహుల్, ఠాక్రే తదితరులు

## ఆరు గ్యారెంటీల అభయ 'హస్తం'

**● మహిళలకు మహాలక్ష్మీపథకం కింద రూ.2500లబ్ధి ● రూ. 500కే గ్యాస్ సిలిండర్ ● విజయభేరి బహిరంగసభలో 6 గ్యారెంటీలు ప్రకటించిన సోనియాగాంధీ ● దేశంలో మోడీని ప్రశ్నించేవారిపై కేసులు, కెసిఆర్ ఒవైసిపై ఎలాంటి కేసులు లేవు : రాహుల్**

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమంటూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలను 'అభయహస్తం' పేరుతో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించారు. ఆదివారం తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి బహిరంగసభలో సోనియాగాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడితేనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేశామని అభివృద్ధి పరచడం మా భాద్యత అని సోనియా గాంధీ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు 'మహాలక్ష్మీపథకం'తో ప్రతినెల 2500 రూపాయలు ఆర్థిక సహాయం అదిస్తామని ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయడానికి వీలు కలిపిస్తామని తెలిపారు. రూ.500కు గ్యాస్ సిలెండర్ ఇస్తామని

≫2



కొత్త పార్లమెంటువద్ద పతాకావిష్కరణ చేస్తున్న సిఆర్‌పిఎఫ్ సిబ్బంది

# నేటి నుంచి 'ప్రత్యేక పార్లమెంటు'

## ఐదు రోజులు జరుగనున్న సమావేశాలు

### మహిళాబిల్లు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** పార్లమెంట్ అమృత్‌కాల్ సమావేశాలుగా చెపుతున్న ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు సోమవారంనుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇప్పటికే ఉభయసభల అధినేతలు అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్నిపార్టీల నేతలను ఈ సమావేశాలను విజయవంతంచేయాలనికోరారు. ఇదిలా ఉంటే ఈ సమావేశాలు కేవలం వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుకోసమేనని కొంత, మహిళా బిల్లు రిజర్వేషన్, ఉమ్మడిపౌరస్మృతి బిల్లుకు ఆమోదింపచేసుకునేందుకేనని మరికొంత ప్రచారం జరిగింది.అయితే వన్‌ఎలక్షన్‌కోసం నియమించిన ప్రత్యేక కమిటీ సమావేశం ఈనెల 23న జరుగుతుండటంతో వన్‌ఎలక్షన్ బిల్లు రాకపోవచ్చున్న భావన నెలకొంది. వీటితోపాటు ఇపుడు మణిపూర్ హింసతోపాటు రిజర్వేషన్ బిల్లులు, గతసమావేశాల్లో ఆమోదానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదింపచేసుకునేందుకే ఈ ప్రత్యేక సమావేశాలని తెలుస్తోంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రయాణానికి గుర్తుగానే ఈసమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే ఉభయసభల సెక్రటరీజనరల్స్ ఆధ్వర్యంలో బుక్‌లెట్లు అందరికీ పంపిణీచేసారు. పార్లమెంటు కొత్తభవనంలో జరిగే ఈ సమావేశాలకు ముందుగా ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ జాతీయ పతాకావిష్కరణచేస్తారు. అనంతరం సభలు ప్రారంభం అవుతాయి అంతకుముందే పార్లమెంటు ఉభయసభల సభ్యులందరూ రావాలని గ్రూప్‌ఫోటో సెషన్‌కు హాజరుకావాలని కూడా ఎంపిలకు ఆహ్వానాలు వెళ్లాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటం ఈలోపే రిఫరెండమ్‌గా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నందున ప్రత్యేకసమావేశాల అజెండాపై ఇపుడు అన్ని పార్టీల్లోను ఉత్కంఠ నెలకొంది.

ముందు మొత్తం గోప్యంగా ఉంచినా విపక్షాలు ధనుమాడటంతో పార్లమెంటరీ అమృత్‌కాల్ ప్రజాస్వామ్య వ్యవస్థను పునఃస్మరించుకోడానికే ఈ సమావేశం అన్నట్లు ఎన్డీయే ప్రకటించింది. బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలన్నీకూడా తమతమ ఎంపిలకు విప్ జారీచేసి ఐదురోజులపాటు క్రమం తప్పకుండా హాజరుకావాలని ఆదేశాలిచ్చాయి. వినాయక చతుర్థిరోజు అత్యంత పవిత్ర దినం

≫2

పట్టువస్త్రాల సమర్పణకోసం

## నేడు తిరుమలకు సిఎం జగన్

### శ్రీనివాససేతు వారధి ప్రారంభం

**తిరుమల, సెప్టెంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రారంభమయ్యే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు మలయప్పకు అలంకరించే పట్టువస్త్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం (నేటి) సాయంత్రం తిరుమలకు చేరుకొంటున్నారు. ముఖ్యమంత్రి హోదాలో దేవదేవునికి ఐదవసారి జగన్‌మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని సందర్శించుకుని అమ్మవారిని దర్శించుకోనున్నారు. అలాగే నిర్మాణం పూర్తయిన శ్రీనివాససేతు వారధిని ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి తిరుమల,తిరుపతి పర్యటనలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంది.

2019వ సంవత్సరంనుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తిపూర్వకంగా వైఎస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారు. తిరుపతి జిల్లాపర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం 4గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకోనున్న సిఎం జగన్ రోడ్డుమార్గంలో తిరుపతి నగరంలో పూర్తయిన ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అక్కడ నుండి తాతయ్యగుంట గంగమ్మదర్శనానికి విచ్చేస్తారు. అనంతరం రోడ్డుమార్గంలో సాయంత్రం 5.30గంటలకు తిరుమల ఘాట్‌లో అత్యంత భద్రత నడుమ తిరుమల పద్మా

≫2



## చంద్రబాబు అరెస్టుతో బిజెపికి ఏం సంబంధం?

### పొత్తులపై నిర్ణయం అధిష్ఠానానిదే
### పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అరెస్ట్ వెనుక భారతీయ జనతా పార్టీ అధిష్టానం,కేంద్రం ఉన్నాయనడం నిజం కాదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇవన్ని ఉహాజనిత ప్రచారాలన్నారు. టిడిపితో పొత్తు పెట్టుకుంటానని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తీసుకోమన్నారు.ఆయన ఈ విషయంలో తన వైఖరిని తెలిపారన్నారు. జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో టిడిపి,జనసేన పొత్తుపై తీర్మానం చేసిన అంశం తమ దృష్టికి వచ్చిందన్నారు.రాష్ట్రంలో పార్టీల పొత్తుల అంశం అనేది తమ అధిష్టానం తీసుకుంటుందన్నారు. తమ పార్టీకి కొన్ని విధాన నిర్ణయాలున్నాయన్నారు. వాటిని అనుసరించి సార్వత్రిక ఎన్నికల్లో ఎవ్వరితో పొత్తులుపెట్టుకోవాలి,ఎన్నికలను ఎదుర్కొవాలనే విషయంలో అదిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. టిడిపితో పొత్తుఅంశంపై పవన్ కల్యాణ్ ప్రతిపాదనను తాము అధిష్ట

≫2

## పేదరికం లేని భారత్ ప్రధాని మోడీ లక్ష్యం

### - కేంద్ర మంత్రి భగవంత్ కుబా

పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి భగవంత్ కుబా



ఆదివారం విజయవాడ రైల్వే ఆడిటోరియంలో పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి భగవంత్‌కుబా

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని భారతదేశం ఏర్పాడాలన్నదే ప్రధాని మోడీ లక్ష్యమని కేంద్రమంత్రి భగవంత్ కుబా అన్నారు.అన్ని వర్గాలు సమాంతరంగా అభివృద్ధి చెందేందుకు ఆయన నిరంతరం తపిస్తున్నారన్నారు. దారిద్ర్యరేఖకు ఎగువకు దేశంలోని పేద ప్రజలను తీసుకుని వచ్చిన ఘనత ప్రధానిదేనన్నారు. విజయవాడ రైల్వే ఆడిటోరియంలో పిఎం విశ్వకర్మ యోజనపథకం ప్రారంభం కార్యక్రమంలో కేంద్రమంత్రి భగవంత్ కుబా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రధాని మోడీ తీసుకుని వచ్చినపథకాలతోనే భారత ప్రజలందరు లబ్ధిపొందుతున్నారన్నారు.గతంలో దేశంలో ప్రజల తలసరి ఆదాయం 1,5లక్షలకు పెంచేదిశలో ప్రధాని మోడీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతంలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 10వ స్థానంలో ఉందన్నారు.గత తొమ్మిది సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను గమనిస్తే 5వ స్థానానికి వచ్చిందన్నారు. ప్రపంచంలో మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రతిష్టాత్మ

≫2



చంద్రబాబుకు న్యాయం జరగాలని కోరుతూ వాషింగ్టన్ డిసిలో ప్రదర్శన నిర్వహించిన ఎన్నారైలు

## చంద్రబాబుకు మద్దతుగా సంఘీభావ యాత్రలు

### వెంటనే విడుదల చేయాలని నినదించిన ఎన్నారై టిడిపి, జనసేన శ్రేణులు

**అమరావతి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ఎన్నారై తెలుగుదేశం ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో నిరసన ప్రదర్శనలను శనివారంనిర్వహించారు.. సౌత్ ఆఫ్రికా మిడ్రాండ్‌ని హాఫ్‌వే హౌస్78 లారెన్స్ స్ట్రీట్‌లో జరిగిన కార్యక్రమలో ఎన్నారై తెలుగుదేశం సౌత్‌ఆఫ్రికా సభ్యులతోపాటు పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు. సైకో ప్రభుత్వం పోయి ప్రజా ప్రభుత్వం వచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆకాంక్ష వ్యక్తంచేశారు. అదేవిధంగా దుబాయ్‌లోని జెబెల్ ఆలీ హిందూ టెంపుల్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఎన్నారై తెలుగుదేశం దుబాయ్ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు. అంతేకాకుండా మెల్‌బోర్న్‌లో కూడ చంద్రబాబుకు మద్దతుగా కార్ల ర్యాలీ జరిపారు. మలేసియాలో తెదేపా అభిమానులు పెద్దఎత్తున నిరసన ర్యాలీలు నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఎన్నారై టిడిపి బెల్గామ్ ఆధ్వర్యంలో 'మేము సైతం బాబుగారికి తోడుగా' కార్యక్రమం నిర్వహించారు.. శనివారం సాయంత్రం అక్కడ జరిగిన కార్యరకమంలో జనసేన నాయకులు కూడ పాల్గొని సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు కలిసి చేద్దామని అన్నారు. టాంజానియాలో శనివారం తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి చంద్రబాబు అరెస్టును ఖండించారు. అమెరికాలోని ఫిలడల్ఫియాలో తెలుగు అసోసియేషన్ సభ్యులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ ధ్వజమెత్తారు.. సాఫ్ట్‌వేర్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి, ప్రపంచ దిగ్గజ ఐటికంపెనీలను ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చి హైదరాబాద్‌ను సాఫ్ట్‌వేర్ హబ్‌గా మార్చిన విజనరీ లీడర్ చంద్రబాబు అని అన్నారు.

**చంద్రబాబు అరెస్టును ఖండించిన ఎన్నారై బ్రిస్బేన్ టిడిపి**

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయటాన్ని తాము ఖండిస్తున్నామంటూ ఎన్నారై బ్రిస్బేన్ టిడిపి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.. ప్రజా సమస్యలన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజల్లోకి వెళ్తున్న చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయించి సిఎం జగన్ ప్రజాస్వామ్యాన్నిఖూనీ చేశారన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబును అరెస్టు చేస్తారా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ నిరసన కార్యక్రమంలో రవిచలసాని, రాజీవ్ పుచ్చకాయల, విశ్వ దాసరి, మాధవ్, నాగార్జున, యడ్ల హారిక కోనేరు, కార్తీక జనగామ, మణికంత, రామకృష్ణ గూడూరు, హరి వైట్ల, మురళి చావా, నరేష్, అశోక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. మెల్బోర్న్

≫2

## బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'

6లో

వార్త


రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

-రూసో

# వాణిజ్యబంధానికి 'వేర్పాటు' నిరసనలే అడ్డంకి!

ఉత్తర అమెరికా కూటమిలో ప్రధాన దేశంగా భాసిల్లుతున్న కెనడాకు భారత్‌తో సంబంధాలు సన్నగిల్లుతున్నాయి. ప్రత్యేకించి సిక్కుజనాభా పరంగా భారత్ తర్వాతఅత్యంత ఎక్కువ సంఖ్యలో ఉన్న ఈ జనాభాలో ఖలిస్తానీవాదం బలపడుతుండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. పశ్చిమ, దక్షిణ దిక్కుల్లో అమెరికాకు చేరువగా ఉన్న ఈ దేశం ఉత్తరఅమెరికా కూటమిలో భాగంగానే ఉంటున్నది. అభివృద్ధిచెందిన దేశంగా కొనసాగుతున్న కెనడా ఎన్నికల వ్యవస్థలో కూడా బలంగా కొనసాగుతోంది. ఆదేశంలో పెరుగుతున్న వేర్పాటువాద కార్యకలాపాలకు తోడు నిషేధిత ఖలిస్తానీవాదులు అక్కడ బలమైన ప్రచారానికి పునాదులు వేయడం, ఇటీవలికాలంలో నిర్వహిస్తున్న దాడులు భారత్‌కు సుతరాము నచ్చడంలేదు. అంతేకాకుండా వాణిజ్య, దౌత్యబంధాలకు సైతం బ్రేకులు వేసేదిశగా ఈ సంబంధాలు సడలిపోతున్నాయి. జి20 కూటమి సమావేశాలకు వచ్చిన జస్టిన్‌ట్రుడావుకు అందిన సాంప్రదాయబద్ధ ఆతిథ్యంకూడా చెప్పుకోదగిన స్థాయిలో లేదన్నది కెనడా వాసుల వాదనగా తెరపైకి వచ్చింది. దీనికితోడు ట్రుడావు ప్రయాణించనున్న విమానం మరమ్మతుల పాలవడంతో రెండురోజులపాటు భారత్‌లోనే నిలిచిపోయారు. ఇక ఆ సంగతి పక్కనపెడితే ఈ ఏడాదిలోనే జరగాల్సిన ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంసైతం వాయిదాపడింది. కెనడా వాణిజ్యమిషన్ అనేది కెనడా వ్యవస్థీకృత విధానాల్లో ఇండోపసిఫిక్ వ్యూహంతో ముడిపడి ఉంది. టీమ్ కెనడా ట్రేడ్‌మిషన్‌కుభారత్ గమ్యస్థానం అని కూడా నిర్ణయించుకుంది. అందువల్లనే జి20 కూటమి సమావేశాల సందర్భంగానే ఈ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందానికి దారులు వేసారు. అగ్రరాజ్యాల కూటమి సమావేశాల రోజుల్లోనే కెనడాలో ఖలిస్తానీవాదుల నినాదలు నిరసనలు, కెనడా రాయబార కార్యాలయంపై దాడులువంటివి ఎంతమాత్రం భారత్ సహించలేనిపరిస్థితిని తెచ్చిపెట్టాయి. జి20లో కెనడా ప్రధానితో భేటీ తర్వాత కెనడాలో ఉధృతం అవుతున్న ఖలిస్తానీ ఆందోళనలు ఇపుడు భారత్‌కు మింగుడుపడటంలేదు. ఈ ఖలిస్తానీవాదంపట్ల మెతక వైఖరివల్లనే భారత దౌత్యవేత్తలపై తీవ్రవాద ఒత్తిళ్లు, దౌర్జన్యాలుపెరుగుతున్నాయని, ఈ వ్యవస్థలు దౌత్యపరమైన సంబంధాలను దెబ్బతీస్తున్నట్లు భారత్ వాదిస్తోంది. ఇక వ్యవస్థీకృత నేరాలు, మాదకద్రవ్యాల సిండికేట్ల నిర్మూలన, మానవ అక్రమరవాణా వంటి వాటితో ఈ సమాజవ్యతిరేక శక్తులు అనుబంధం కెనడాకు సైతం సుతరాము నచ్చడంలేదు. ఇలాంటి బెదిరింపులు ఎదుర్కొనడంలో కెనడా కొన్ని సమస్యలనే ఎదుర్కొంటున్నదని నిస్సందేహంగా చెప్పాలి. కెనడా చట్టసభల్లో కూడా సిక్కులప్రాతినిధ్యం ఎక్కువగా ఉంది. అయితేకెనడా ప్రధాని జస్టిన్‌ట్రుడావు ఇదే అంశంపై స్పందిస్తూ భావ వ్యక్తీకరణస్వేచ్ఛ, మనస్సాక్షి స్వేచ్ఛ, శాంతియుత నిరసన తెలిపే స్వేచ్ఛను కెనడా ఎప్పుడూ గౌరవిస్తుందని బదులిచ్చారు. అదేసమయంలో హింసను నిరోధించడానికి మతవిద్వేషానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కెనడా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని సమర్థించుకున్నారు. ఈ ఖలిస్తానీ నినాదాలకారణంగానే రెండుదేశాలమధ్య జరగాల్సిన వ్యూహాత్మక స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం వాయిదాపడుతూ వస్తోంది. ఇప్పటివరకూ అరడజను సార్లకుపైగా చర్చలు జరిగినా ఇప్పటికీ ఒక కొలిక్కిరాలేదు. వాణిజ్యంలో సత్వర ప్రగతిఒప్పందం 2022మార్చిలో జరగాల్సి ఉంది. రెండు దేశాలు తిరిగిచర్చలనుకూడా ప్రారంభించాయి. ఈ ఒప్పందం అంటూ జరిగితే రెండుదేశాలమధ్య వాణిజ్యరంగంలో అత్యంత ఎక్కువసంఖ్యలో ఉత్పత్తులపై సుంకాలు తగ్గుతాయి లేదా మినహాయింపులు లభిస్తాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు సేవల్లో వాణిజ్యం ప్రోత్సహించడానికి కూడా ఈ వాణిజ్య ఒప్పందం నిబంధనలు సడలింపులు దోహదంచేస్తాయి. రెండుదేశాలమధ్య ఇపుడు వాణిజ్య దౌత్యబంధం బలపడేందుకు ఈ ఖలిస్తానీ సానుకూల వైఖరే అడ్డంకిగా మారుతున్నదన్న భావనఉంది. ఖలిస్తానీ నినాదాలపై భారత్ ఇప్పటికే తన ఆందోళనను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కెనడాలోని భారత రాయబార కార్యాలయంపైనా దౌర్జన్యాలకు దిగినసంఘటనను భారత్ తీవ్రంగాపరిగణించింది. ఈపరిస్థితులు పునరావృతం కాకుండా చూడనిపక్షంలో రెండుదేశాలమధ్య వాణిజ్య,దౌత్య బంధాలకు సైతం విఘాతం కలిగిస్తుందని విదేశాంగశాఖ ఇప్పటికే స్పష్టంచేసింది. ఈ ఏడాదిప్రారం భంనుంచికూడా కెనడాలో సిక్కుజనాభా అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఖలిస్తానీ వేర్పాటువాదుల ప్రాబల్యం పెరుగుతూ వస్తున్నదనడానికి ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలే బలం చేకూరుస్తున్నాయి. ఖలిస్తాన్ జెండాలు ఎగరవేయడంతో పాటు, నినాదాలుచేయడం, ప్రత్యేకఖలిస్తాన్ ఆవిర్భావం వైపు కదిలిరండి అంటూ ఆసంస్థ చేస్తున్న కార్యకలాపాలు భారత్ ఓ కంటకనిపెడుతూనే ఉంది. గతంలో కూడా ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రుడావు భారత పర్యటనకువచ్చారు. ప్రత్యేకించి పంజాబ్‌లో పర్యటించారు. ఆసందర్భంగానే ఖలిస్తాన్ సిక్కునేతకు కెనడా రాయబారకార్యాలయంలో విందుకు ఆహ్వానించడంపై అప్పట్లో భారత్‌తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాకుండా వేర్పాటువాదానికి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తులు కూడాచేసింది. గడచిన రెండేళ్లుగా కెనడాలో ఈవాదం ప్రభలుతుండటంతోభారత్ తనదైన శైలిలో స్పందిస్తూనేఉంది. రెండుదేశాల మధ్యవ్యవస్థీకృత వాణిజ్య, దౌత్యబంధం మరింత బలపడాలంటే ఇపుడు ఖలిస్తానీ సానుకూల వాదానికి జస్టిన్‌ట్రుడావు ప్రభుత్వం స్వస్తిచెప్పాల్సి ఉంది. అయితే భావప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు లను గౌరవిస్తుందనిచేసిన ట్రుడావు వ్యాఖ్యలను పరిశీలిస్తే చట్టవ్యతిరేకశక్తులను అణిచివేస్తామని, 'స్వేచ్ఛ'ను మాత్రం గౌరవిస్తామనిచెప్పడం సందిగ్ధధోరణులను స్పష్టంచేస్తున్నదని నిస్సందేహంగా చెప్పగలం.

రాజకీయంగా రూపొందించే పథకాలు చాలావరకు హాస్యాస్పదమైనవే.



శామ్యూల్ జాన్సన్

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు

### వైద్య విద్యలో కొత్త చరిత్ర

రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యవిద్యకు పెద్దపీట వేస్తున్నాయి. ఒకే రోజున తెలంగాణలో తొమ్మిది, ఎపిలో ఐదు ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రారంభమయ్యాయి. కొత్త కాలేజీలు అందుబాటులోకి రావడంతో తెలంగాణలో మెడికల్ సీట్లు 8,515కు చేరుకున్నాయి. ఎపిలో మెడికల్ సీట్లు 4,735 పెరుగుతాయి. నేటి యువతలో డాక్టర్ చదవాలని కోరిక ఎక్కువగా కనిపిస్తుంది. తగినన్ని కళాశాలలు లేకపోవడంతో తెలుగు విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించడానికి బెంగళూరు, చెన్నై, కోల్‌కోతా వంటి దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఖరీదైన వైద్యవిద్యను చదవాలనే కోరిక కలిగిన పిల్లల ఆకాంక్షను చేర్చడానికి తల్లిదండ్రులు తమ ఆస్తులను అమ్ముకొని కూడా విదేశాలకు పంపేవారు. ప్రభుత్వాలు వైద్యవిద్యకు ప్రాధాన్యత కల్పించడంతో నేడు పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు కూడా వైద్యవిద్యను చదివేందుకు అవకాశాలు మెరుగుపడ్డాయి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సహ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

సమాచర హక్కుచట్టాన్ని రాష్ట్రంలోపక్కాగా అమలు చేయాలి. అందుకు అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర కార్యాలయాల్లో పిఐఒలు దరఖాస్తుదారునకు సకాలంలో సమాచారం ఇవ్వనందున సెక్షన్ 19(1) సెక్షన్ 19(') ప్రకారం ప్రథమ, ద్వితీయ అప్పీలు చేసుకోవలసి వస్తోంది. ఫలితంగా దరఖాస్తుదారునకు అవస్థలు తప్పడంలేదు. సమాచార హక్కు చట్టం 2005, అమలు తీరు తెన్నులపై ప్రతినెలలో ఒక రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష, సమావేశాలు నిర్వహించి సమాచారహక్కు చట్టాన్ని అమలు పరచని వారిపై తగు చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 అమలవుతున్నది లేనిది అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు జరపాలి.

-శ్రీరాపు శ్రీనివాసరావు, విజయనగరం

### దళారుల చేతుల్లో నిరుద్యోగులు

వివిధ ప్రభుత్వశాఖల్లో విద్యాలయాల్లోఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్దమొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

### డ్రగ్స్ కలకలం!

ఇటీవల తెలంగాణ స్టేట్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులకు గత నెల 31న అక్కడి సర్వీస్ ప్లాట్‌లో డ్రగ్స్‌ను వినియోగిస్తూ చిక్కిన వారిలో ఫిల్మ్ ఫైనాన్షియర్ కె. వెంకటరమణారెడ్డి చిత్ర దర్శకుడు అనుగు సుశాంత్‌రెడ్డి ఉండటం యావత్ టాలీవుడ్ ఇండస్ట్రీనే ఒక కుదుపు కుదిపింది. అంతకాదు ఈ డ్రగ్స్‌వాడిన వారిలో హీరో నవదీప్ 'షాడో' చిత్ర నిర్మాతరవి ఉప్పలపాటి తదితరులు ఉండటం. అయితే వీరిరువురు పరారీలో ఉన్నట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ చెప్పడాన్నిబట్టి వీరు డ్రగ్స్‌కు అలవాటుపడి ఎంతగా తమ జీవితాలను అధోగతిపాలు, సర్వనాశనం చేసుకున్నారో మనకు స్పష్టంగా బోధపడుతున్నది. ఏదిఏమైన మానవాళి జీవితాలతో ఆటలాడుకునే, వారి అమూల్యమైన జీవి తాలను అటు ఆర్థికంగా, ఇటు ఆరోగ్యకరంగాఅధోగతిపాలు చేసే ఈడ్రగ్స్ దందా వ్యవహారాన్ని ఏమాత్రం ఉపేక్షించకుండా, ఎంతటిపెద్దవారున్నా వారి భరతం పట్టాలి. వారిపై చట్టరీత్యా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటేనే మరోమారు ఇలాంటి చట్టవిరుద్ధమైన వ్యవహారాలు జరగకుండా పూర్తిస్థాయిలో నియంత్రించగలరు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకుఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్, జ్వరం, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది. వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికి నీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశంఇచ్చినా అవిదోమలకు ఆనవాలుగా మారడంతో పాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### బిసిలు మేల్కొనాలి

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు బిసిల పట్ల ఎప్పుడు లేని ప్రేమను కనబరుస్తున్నాయి. దశాబ్దాలుగా బిసిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50-60 సీట్లు కేటాయించాలి.

-రంగు శవిగౌడ్, సిద్ధిపేటజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఖైదీలకు 'ఉచిత న్యాయ' సేవలు అందాలి

**ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఎంతోమంది ఖైదీలు జైలునుంచి బెయిల్ మీద విడుదల కావడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. వీటన్నింటికి పరిష్కారం లభించాలంటేనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 'ఉచిత న్యాయసేవల సౌకర్యాలను' విస్తృతపరచాలి. అలాగే పెండింగ్‌లోఉన్న కేసుల విచారణ ప్రక్రియను సంవత్సరాల తరబడి సాగదీయకుండా కాలయాపన జరగకుండా ఉండాలంటేకింది స్థాయి న్యాయస్థానాల్లో మౌలిక వసతులు, సాంకేతిక వనరులను పెంచాలి. పెరుగుతున్న నేరాలు, నేరస్తుల సంఖ్యలకు అనుగుణంగా న్యాయమూర్తుల నియామక సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది.**

కూరపాటి శ్రవణ్

వందమంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక నిర్దోషికి మాత్రం శిక్షపడకూడదు అని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన మాట. కానీ ప్రభుత్వం మనదేశంలో నేరం చేసినవాళ్లు, వారికున్న ధనబలం, రాజకీయ అండదండలతో సాక్ష్యాలను తారుమారు చేసి తప్పించుకుని సమాజంలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అసలు నేరం చేశారో లేదో తేలకుండానే విచారణ పేరుతో కొన్ని దశాబ్దాల నుంచి కారాగారాల్లో జైలు జీవితం అనుభవిస్తూ కృంగిపోతున్నవారు కొన్నివేల మంది ఉన్నారు. అలాగే సామర్థ్యానికి మించి ఖైదీలతో జైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. అనవసర అరెస్టులు, సకాలంలో జరగని దర్యాప్తులు, విచారణలు వంటి వాటితో అవాంఛనీయ పరిస్థితులు నెలకొంటున్నాయని ఇటీవలే జస్టిస్ అమితవరాయ్ సంఘం తాజాగా తమ పరిశీలనలో ఈ విషయాలను వెల్లడించింది. ప్రస్తుతం మన భారత దేశంలో ధనవంతుల దగ్గరి నుంచి మొదలు రాజకీయనాయకుల దాకా ఎంతో మంది నేరాలు, అక్రమాలు చేసి అవినీతికి పాల్పడినా, వారి మీద కేసులున్నా వాటికి సంబంధించి బలమైన ఆధారాలు లేక బయట తిరుగుతూ రాజ్యాలను ఏలుతున్నారు. అసలు తప్పు చేశారో లేదో రుజువు కాకుండానే విచారణ ఖైదీలుగా జైలు గోడల మధ్య నిత్యనరకం అనుభవిస్తున్నారు. దేశంలోని కొన్ని కారాగారాల్లో నలుగురు మాత్రమే ఉండడానికి సౌకర్యమున్న జైళ్లలో పదిమందిని అందులోనే పెడితే వారందరీ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పదమూడు వందలకు పైబడిన స్థానిక జైళ్లలో 4,25,609 మంది ఉండాల్సిన దగ్గర 2021వ సంవత్సరానికి 5,54,034 మందిని నిర్బంధించినట్లు జాతీయ నేర గణాంక సంస్థ నివేదికలో తేలిన విషయాలివి. దీన్ని బట్టి సమాజంలో నేరాలు చేసేవారి సంఖ్య పెరుగుతున్న కొద్దీ అదనపు జైళ్లను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపై ఉంది. అలాగే విచారణ పేరుతో ఖైదీలు కొన్నేళ్లపాటు కారాగారాల్లో మగ్గిపోయాక ఎప్పటికో ఆ వ్యక్తులు నిర్దోషులుగా తేలి వారు విడుదలై బయటికి వస్తే ఇన్ని రోజులు వారు కోల్పోయిన జీవితక్షణాలు ఎవరు తిరిగివస్తారు? అసలు ఇది జరిగే పనికాదు. కొన్ని ఏళ్లపాటు జైలులో ఉండి మళ్లీ సమాజంలోకి వచ్చాక వారిని చూసి ప్రస్తుతం సొసైటీలో జీవిస్తున్న మనుషులందరూ వారిని నేరం చేసిన వాడిలాగే చూస్తారు. కానీ మంచి వ్యక్తిగా మాత్రం అంగీకరించరు. అలాగే వారికి ఏదైనా అవసరం వచ్చినాలేదా ఎక్కడైనా పనికోసం వెళ్లినా వారికి అవకాశం ఇవ్వరు. ఒక దొంగలాగా, నేరస్థుడిగా వారిపై చెరగని ముద్ర పడిపోతుంది. కావున నేర విచారణలో జాప్యం చేయకుండా విచారణ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా 'ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను' ఏర్పాటు చేయాలి. అలాగే ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఎంతోమంది వారు జైలు నుంచి బెయిల్ మీద విడుదల కావడానికి బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. వీటన్నింటికి పరిష్కారం లభించాలంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఉచిత న్యాయ సేవల సౌకర్యాలను' విస్తృతపరచాలి. అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ ప్రక్రియను సంవత్సరాల తరబడి సాగదీయకుండా కాలయాపన జరగకుండా ఉండాలంటే కిందిస్థాయి న్యాయస్థానాల్లో మౌలిక వసతులు, సాంకేతిక వనరులను పెంచాలి. పెరుగుతున్న నేరాలు,



నేరస్తుల సంఖ్యలకు అనుగుణంగా న్యాయమూర్తుల నియామక సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది. జైళ్లలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీల్లో చాలా మంది శారీరక సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్నవారున్నారు. వీరికి కూడా అందరిలాగే మానవ హక్కులు ఉంటాయి. ఈ విషయాన్నీ పాలకులు, అధికారులు గుర్తుంచుకోవాలి. ఖైదీలకు ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారికి సరైన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించాలి. వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంతో మమేకమై ఉత్తమ పౌరులుగా వారిలో మార్పును తీసుకురావాలి. దీనితో పాటు వారుసామాజికంగా పునరావాసం పొందగలిగేలా చేయూతనందించాలి. ఇవే అంతిమ లక్ష్యాలుగా కారాగారాల నిర్వహణఅనేది ఉండాలని 1920లో 'భారతీయ జైళ్లసంఘం' స్పష్టంగా చెప్పిన మాట. కానీ ప్రస్తుతం మనదేశంలో ఉన్న జైళ్లలో ఇటువంటి నియమ నిబంధనలు ఎక్కడా సరిగా అమలుకు నోచుకోవడం లేదు. కారాగారాల్లో ఉంటున్న ఖైదీల హక్కులను కాలరాజేసివిగా ఉన్నాయి. ప్రభుత్వం మనదేశం మొత్తం మీద సుమారు నాలుగు లక్షల మందికిపైగా కొన్నిదశాబ్దాలనుంచి విచారణ ఖైదీలుగానేజైలు జీవితాన్ని అనుభవిస్తున్నారని పలుసర్వేలు చెబుతున్న మాట. ప్రపంచంలో ఉన్నదేశాలతో పోలిస్తే మన భారతదేశంలో ప్రస్తుతం 5,54,034 మంది ఖైదీలు ఉన్నారు. అమెరికాలో 15,80,00, చైనాలో 16,90,000, బ్రెజిల్‌లో 8,35,643 మంది నేరాలు చేసిన ఖైదీలు ఉన్నారు. దీని ప్రకారం మనదేశం 4వస్థానంలో నిలిచింది. అతి తక్కువ ఖైదీలుగా ఉన్న దేశం పోలాండ్ 78,102 మంది ఉన్నారు. కాబట్టి నేరాలు తగ్గే దిశగా మనం దగ్గర కూడా తగిన చర్యలు చేపట్టాలి. అనవసర అరెస్టులు, విచారణ పేరుతో ఖైదీలను జైళ్లల్లో ఏళ్ల తరబడి బంధించకుండా సత్వరమే న్యాయ విచారణ చేసి నేరం చేసిన వారికి తగిన శిక్షపడేలా చర్యలు చేపట్టాలి. నేరం చేసిన వారు వారికున్న ధనబలం రాజకీయ అండదండలతో తప్పించుకోకుండా చూడాలి. జైళ్లలో ఉంటున్న ఖైదీలతో కొన్ని పనులు చేయిస్తారు. అలా చేసిన వారికి కొంత డబ్బులను చెల్లిస్తారు. ఇతర రాష్ట్రాల్లోని జైళ్లశాఖ అధికారులు వంద రూపాయలకుపైగా ఇస్తుంటే మన రాష్ట్రంలో కారాగారాల్లో పనిచేస్తున్న ఖైదీలకు మాత్రం 30నుంచి 50 రూపాయలే ఇస్తున్నారని ఇటీవలే పలు సర్వేలు వెల్లడించాయి. ఇలా వీరు చెల్లించే డబ్బులకు బయట అల్పాహారం చేయడానికే సరిపోతుంది. జైళ్లలోని పరిసరాలను శుభ్రం చేయడం, ఇతర పనులకు 50 నుంచి 70 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంటే ఇవే పనులు చేసే ఖైదీలకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 300 రూపాయలు ఇస్తున్నారు. ఢిల్లీలో 194 రూపాయలు, కర్ణాటకలో 175 రూపాయలు, తమిళనాడు రాష్ట్రంలో 160 రూపాయలు చెల్లిస్తున్నారు. కానీ కేవలం మన రాష్ట్రంలోనే చాలా తక్కువ వేతనం ఇస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఖైదీలకు కూడా ఉంటుంది అనే విషయాన్ని జైళ్లశాఖ అధికారులు మరిచిపోతున్నారు. మనదేశంలో ఖైదీలు తయారు చేసిన వస్తువుల నుంచి పొందే ఆదాయంలో మనదేశం రెండవస్థానంలో ఉంది. కానీ ఇలా అధిక ఆదాయాలు వచ్చేలా పనులు చేస్తున్న ఖైదీలా పరిస్థితి మాత్రం చాలా దుర్భరంగా మారింది. 'కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్' కాగ్ వారు పేర్కొన్న నిబంధనల ప్రకారం ఖైదీలు చేసే పనులకి సరైన వేతనాన్ని ఇవ్వాలని, ఇతర రాష్ట్రాలలోని జైళ్లలో పనులు చేస్తున్న వారికి చెల్లించే విధంగానే తెలంగాణలో కూడా ఖైదీలు చేసే పనులకు అంతేమొత్తంలో డబ్బులివ్వాలని చెప్పినా ఆ నియమాలు మాత్రం మన దగ్గర అమలు కావడంలేదు. కాగ్ సూచించిన నియమాలను అన్ని పూర్తిగా కనుమరుగైపోయాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాగ్‌సూచించిన విషయాలను విస్మరించకుండా దేశంలోని అన్ని జైళ్లశాఖ అధికారులు పాటించేలా సరైన చర్యలు చేపట్టాలి. లేకపోతే కారాగారాల్లో ఉంటున్న ఖైదీలు వారికి విధించినశిక్ష కంటే ముందే మానసిక బాధలతోనే చనిపోయే అవకాశం ఉంది. ●

# ధరల దరువు బతుకు బరువు!



మేకిరి దామోదర్

మనదేశంలో మొన్నటివరకు టమాటాల ధరలు కిలో రూ. 200లకుపైగా నింగినెక్కి కూర్చున్నాయి. ఆ ధరల మంటకు సామాన్య, మధ్యతరగతి వారినోట మాటరాలేదు. వంట గదిలో టమాటా లేకుండా వంటకాలు చేసిన రోజులు చాలా ఉన్నాయి. కానీ నేడు ఆ టమాట ధరలు తగ్గిపోయి కిలో రూ.3 పడిపోయింది. రోడ్లపై టమాట పంటను పారబోసే పరిస్థితులు చూస్తున్నాం. మరోవైపు ఉల్లి తన ఘాటుకు తోడు ధరలు పెరుగుదలతో వినియోగదారులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వీటికి తోడు కొన్ని నిత్యావసరాల ధరలు 50 శాతంపైగా పెరిగిపోయాయి. వీటి ధరల నియంత్రణకై ప్రభుత్వాల వద్ద ఉత్పత్తి, సప్లయి డిమాండ్లను నియంత్రణా ప్రణాళికలు, విధానాలు లేకపోవడంతో రైతులు, వినియోగదారులు నష్టపోతున్నది నిజం కాదా! ప్రజలు కూరగాయలు పప్పులు, బియ్యం, జీలకర్ర, పాలు వంటి నిత్యావసరాల ధరలు చూసి హడలెత్తిపోతున్నారు. ఇలాంటివేళ బుక్కెడు బువ్వ నోట్లోకి వెళ్లడం ఎలా? బతుకు బండి సాగేదెలా అని ప్రజలు దిగులు చెందుతున్నారు. వేసవికాలంలో అకాల వర్షాలు, ఆ తర్వాత వర్షాభావం మరికొన్ని రోజులకు భారీ వర్షాలు ఇలా విభిన్న వాతావరణ పరిస్థితులతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. ప్రోటీన్లు అధికంగా లభించే కందిపప్పును తెలుగు ప్రజలు నిత్యంభోజనంలో వినియోగిస్తుంటారు. కందిపప్పు కిలో ధర ఆరు నెలల్లోనే దాదాపు యాభై శాతం పెరిగిపోయింది. ప్రస్తుతం దీని ధర 170కి చేరింది. మన రాష్ట్రానికి కందిపప్పు మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తుంది. అక్కడ కూడా వర్షాలు లేక దిగుబడి తగ్గిందని తెలుస్తుంది. దీనితో సామాన్య, మధ్యతరగతి వారు కందిపప్పు ప్రత్యామ్నాయంగా పెసరు(ఎర్ర) పప్పు వాడుతున్నారు. అలాగే బియ్యం ధరలు కూడా భారీగా రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. సన్నబియ్యం ఎగుమతులపై నిషేధం విధించకపోతే మరింత పెరిగేవని వ్యాపారులు అంటున్నారు. జీలకర్ర లేకుండానే పోపుచేసుకునే పరిస్థితులు చూస్తున్నాం. ఐదారు నెలల క్రితం జీలకర్ర ధర కిలోకి రూ.300లోపేఉండేది. నేడు జీలకర్ర ధర రూ.700పైగా పలుకుతుంది. అంతేకాదు రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికమంత్రి తన నెలవారి రిపోర్టులో తెలిపారు. దీంతో సామాన్య, మధ్యతరగతి వర్గాల్లో మరింత ఆందోళన పెరిగింది. ద్రవ్యోల్బణ ఒత్తిడి కొనసాగే అవకాశం ఉంది. ఈ పరిస్థితులు తాత్కాలికమేనని ప్రభుత్వం అంటున్నప్పటికీ ధరల నియంత్రణ చర్యల్లో చిత్తశుద్ధి లోపించింది. గత కొన్నేళ్లుగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి తప్ప తగ్గింది లేదు. చేరువలో ఎన్నికలున్న దృష్ట్యా ప్రజల్లో ఆందోళనలు తగ్గించేందుకు ధైర్యంకల్పించే మాటలు చెబుతున్నారు. కానీ ఆకాశాన్ని తాకుతున్న నిత్యవసరాల ధరలతో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందేమోనని భయపడుతున్నారు. ధరలు నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలతో అదుపు చేస్తామని ప్రత్యామ్నయ ప్రయత్నాలకు ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలుస్తుంది. మనదేశంలో సుమారు 22శాతం మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. వీరిరోజువారి ఆదాయం చాలా తక్కువగా ఉన్నట్లు అధికార గణాంకాలు చెప్తున్నారు. దీన్ని బట్టి 40కోట్ల మంది ప్రజలు నిత్యవసర సరుకులు కొనలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రజల ఆదాయానికి అనుగుణంగా ధరలను ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ ద్రవ్యోల్బణాన్నిఅరికట్టాలి. మనదేశంలో గత దశాబ్ద కాలంలో పెరిగినంతగా నిత్యావసరాల ధరలు అంతకుముందు ఎన్నడూ పెరగలేదు. ఉప్పు, పప్పులతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుదల కొనసాగుతూనే ఉంది. పోనీ ప్రభుత్వాలు ప్రజల ఆదాయాన్ని, ఉపాధి, ఉద్యోగ కల్పనలో ఏమైనా పెరిగినాయంటే పెరగడం కాదు కదా ఉన్న ఆదాయం తెగ్గోసుకపోయాయి. నేడు ఒకవైపు ఆదాయం తగ్గడంతోపాటు మరోవైపు ధరల దరువును (భారాన్ని) భరించలేక సామాన్య, మధ్యతరగతి వారు దయనీయంగా జీవనాన్ని గడుపుతున్నారు. ఉద్యోగ వర్గాల వారికి ఐదు శాతం జీతాలు పెంచితే, 20 శాతం ధరలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆరు నెలలకోసారి మార్కెట్ ధరలను అనుసరించి డిఎలు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ మన పాలకులు అవి కూడా ఇవ్వడం లేదు. కానీ ధనవంతులు, కార్పొరేట్ల సంస్థలకు 25 శాతం మాత్రమే సంపద పన్ను వేస్తున్నారు. అదే అమెరికా, జర్మనీ, జపాన్ లాంటి తదితర దేశాల్లో సంపదపై పన్ను 35శాతం వేస్తున్నారు. పేదలపై పన్నులు, సెస్సుల రూపంలో నిర్దాక్షిణ్యంగా రక్తాన్ని పీల్చే జలగల్లా వసూలుచేస్తూ ప్రభుత్వ ఖజానాను నింపుకుంటున్నారు. మన ప్రభుత్వాలు పేదల కడుపు కాల్చి బడా వ్యాపార కార్పొరేట్ వర్గాలకు రాయితీలిస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నది వాస్తవం కాదా! ఇన్నాళ్లు ధరల పెరుగుదల మీద నిర్లక్ష్యంగా ఉండి ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ధరల పెరుగుదల ప్రభావంతో ప్రజలు గతంలో పాలక పార్టీలను అధికార పీఠం నుంచి దించిన దాఖలాలు ఉన్నాయని తాత్కాలిక చర్యలకు పూనుకుంటున్నారు. ఎన్నికలు వస్తుంటాయి. ప్రభుత్వాలు ఏర్పడుతుంటాయి. కానీ నికరంగా ప్రజలకు మేలు జరిగే విధానపరమైన ప్రణాళికబద్ధమైన ధరల నియంత్రణ నిర్ణయాలను తీసుకోవాలి. మనదేశంలోని కేరళ రాష్ట్రంలో మాదిరిగా అన్ని రాష్ట్రాల్లో చౌక డిపోల ద్వారా అన్ని రకాల నిత్యావసర సరుకులు ప్రజలకు అందించేలా స్థిరమైన విధానాలు చేపట్టాలి. పండించే రైతుకు, వినియోగదారులకు నష్టం జరగకుండా చూడాలి. మధ్యదళారీ వ్యవస్థను నియంత్రించాలి. ప్రజల తలసరిఆదాయం పెంచాలి. ఉద్యోగ, ఉపాధికల్పనతోపాటు అసంఘటిత కార్మికుల ఆదాయం పెంచేస్తూ మెరుగైన జీవనాన్ని అందించే విధానాలు రూపొందించాలి. ●

# బిసి విద్యార్థులపై ప్రభుత్వానికి వివక్ష ఎందుకు?

డాక్టర్ తిరునవారి శేషు

ఒక జాతి చీకటి నుండి వెలుగువైపునకు పయనించాలంటే ఆజాతి విద్యాపరంగా ముందడుగు వేయాలి. మనిషిని మహోన్నతుడుగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే. అంతేకాదు అన్ని అనర్థాలకు మూలం అవిద్యే అనిమహాత్మా జ్యోతిబాపూలే చెప్పింది అక్షరసత్యం. దశాబ్దాలుగా భారతదేశంలో వెనుకబడిన తరగతులు ముఖ్యంగా బలహీనవర్గాలు సంచార జాతులు కులవృత్తులను సంప్రదాయక వృత్తులను నమ్ముకుని జీవిస్తున్నారు. ఏ నివేదిక ఏ సర్వే చేసినా వీరి వెనుకబాటుతనానికి ప్రధాన కారణం విద్యలో వెనుకబడి ఉండటమే అని చెప్తున్నాయి. 77 సంవత్సరాల స్వతంత్ర దేశంలో సామాజికంగా ఆర్థికంగా బలహీనవర్గాలు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వాల సహకారం లేకపోవడం వలన మరింత వెనుకపడుతున్నాయి. సాధారణ అభివృద్ధిలో భాగంగానే బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలి. కానీ బలహీనవర్గాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు నిధులు, పథకాలు అవసరం లేదని ప్రభుత్వాలు భావించడం వలన బలహీనవర్గాల స్థితిగతులలో ఏ మార్పురాలేదు. మెజార్టీ ప్రజల జీవన ప్రమాణాలు మారకుండా దేశ గమనాన్ని మార్చలేమనే సత్యాన్ని పాలకులు గ్రహించి ఉంటే బలహీనవర్గాల నేటి స్థితి మరొక విధంగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో విద్యావిధానాలు రూపొందించినా విద్యాహక్కు చట్టాలు వచ్చినా లక్షిత వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు నాణ్యమైన విద్య అందకపోగా విద్య ఖరీదైన విక్రయ వస్తువుగా మారిపోయిందనేది వాస్తవం. ఈ పరిణామాల క్రమంలోనే ఉత్పత్తి సేవా కులాలైన బలహీనవర్గాల విద్యార్థులు ఇంజినీరింగ్ మెడిసిన్ ఫార్మసీ కంప్యూటర్ బిజినెస్ సైన్స్ లాంటి కోర్సులను అభ్యసించలేక సంప్రదాయక కోర్సులు చదవడం వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందటంలో వెనుకబడిపోతున్నారు. అత్యంత ఖరీదైన ఇంజినీరింగ్ మెడిసిన్ కంప్యూటర్ సైన్స్ లాంటి విద్యను ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులకు కూడా అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థులతోపాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలలోని పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ప్రభుత్వ ఫీజులు చెల్లించేది కానీ తెలంగాణరాష్ట్రంఏర్పాటు అయిన తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం స్థానంలో ఫాస్ట్ (ఫైనాన్షియల్ అసిస్టెన్సీ స్టూడెంట్స్ ఆఫ్ తెలంగాణ) అనేపథకాన్ని



తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాన్ని విరమించుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం మొగ్గుచూపింది. కానీ పథకం అమలులో నిబంధనలు ఆంక్షలు పరిమితులను తీసుకొచ్చింది ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లిస్తూ బిసి విద్యార్థులకు చెల్లిస్తున్న ఫీజులపై మాత్రం ఆంక్షలు పెట్టింది. ఈ ఆంక్షలు ఫలితంగా బిసి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పూర్తిస్థాయిలో ఫీజులు పొందలేకపోతున్నారు. ఎంసెట్‌లో 10వేల కంటే తక్కువ ర్యాంకు వచ్చిన బిసివిద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పూర్తిగా ఫీజులు చెల్లిస్తుంది. కానీ 10వేల కంటే ఎక్కువ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మాత్రం కేవలం 35వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించడం ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు కేవలం 27వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించటం వలన బిసి విద్యార్థులకు ఫీజు చెల్లింపు ఆర్థిక భారంగా మారటమే కాదు. ఫీజు చెల్లించలేక మధ్యలోనే చదువులను మానేస్తున్నారు. బిసి విద్యార్థులకు ఇచ్చే ఫీజులపై పరిమితిపెడుతున్న ప్రభుత్వం మరొకవైపు ఇంజినీరింగ్ కాలేజీలకు ఇతర ప్రొఫెషనల్ కాలేజీలకు ఫీజులు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వడం వలన ఫీజు చెల్లింపు బిసి విద్యార్థులకు తీవ్ర ఆర్థికభారంగా మారి చదువులు కొనసాగించలేకపోవడం ఒక సమస్య అయితే ఫీజులు చెల్లించలేని బిసి విద్యార్థులు సంప్రదాయ కోర్సులవైపుకి మళ్లటంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందలేకపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలో వసూలు చేస్తున్న గరిష్ట ఫీజు 1,60,000గా ఉంటే కనిష్ట ఫీజు40వేల రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం బిసి విద్యార్థులకు 35వేల రూపాయల ఫీజులను మాత్రమే చెల్లించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని 66ఇంజినీరింగ్ కళాశాలలో 45వేల నుండి 75వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తుంటే 38 కళా శాలలు 75 వేలకుపైగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అలాగే 40 కళాశాలలు లక్షకుపైగానే ఫీజులు వసూలు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే ఫీజులపై ఆంక్షలు పెట్టడం వలన ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్‌లో 30వేలకుపైగా బిసి విద్యార్థులు అడ్మిషన్ పొందుతుంటే వారిలో 25వేలకుపైగా బిసి విద్యార్థులు పూర్తి ఫీజులు పొందలేకపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది నుండి 25 ఎకరాలకుపైగా ఉన్న భూమి, రైతులు లక్షా 30వేల మంది ఉన్నారు. వారందరూ ఎలాంటి ఆంక్షలు లేకుండా పంటలు పండించినా పండించకపోయినా ప్రభుత్వం నుంచి రైతుబంధు పొందుతున్నారు. అలాగే ప్రభుత్వం ఉద్యోగాలు చేస్తున్న దళితులు కూడా 10 లక్షల రూపాయల దళిత బంధు ద్వారా ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం పొందుతున్నారు. కానీ బిసి విద్యార్థుల చదువులకు ఇచ్చే ఫీజులపై మాత్రం ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం అంటే బిసి విద్యార్థులపట్ల వివక్ష చూపుతున్నట్లుగానే భావించాలి. ●

18-09Pg5:Layout 1 1/1/02 6:13 AM Page 1



# నవీన భారతావని రూపశిల్పి నరేంద్ర మోడీ

## 73వ యేట అడుగిడిన ప్రధాని మోడీ

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురి శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ 73వ వసంతం లోకి అడుగుపెట్టారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మునుంచి కేంద్ర మంత్రులు, పార్టీ నేతలు అందరూ ఈసందర్భంగా ప్రధానిమోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతాపార్టీ సేవా పఖ్వారా కార్యక్రమాన్ని అక్టోబరు రెండవ తేదీవరకూ అమలుచేస్తోంది. సమాజంలోని విభిన్న వర్గాలను కలుసుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమం జరుగుతుంది. అంతేకాకుండా పుట్టినరోజు సందర్భంగా ప్రధానిమోడీ చేతులమీదుగానే విశ్వకర్మయోజన పథకాన్ని 13 వేల కోట్లతోప్రారంభించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ ప్రధానిమోడీ భారత్‌కు కొత్తరూపు గుర్తింపు తెచ్చారని, ప్రపంచదేశాల్లో భారత ప్రతిష్టను ఇను మడింప చేసారన్నారు. నవీన భారతావని రూపశిల్పి ప్రధానిమోడీ అని హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. దేశప్రాచీన సంస్కృతిని అనుసరించి ఆత్మనిర్భర్ భార త్‌కు పునాదులు వేసిన గొప్ప నాయకుడని ఆయన కొని యాడారు. పార్టీపరంగా కానీ, ప్రభుత్వపరంగా అయినా కూడా మోడీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళతా మని ఆయనన్నారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా కూడా ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత సంస్కృతిని ప్రపంచవేదికపై ఇనుమడింపచేసారన్నారు. అన్నిరంగాల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న మోడీ భావితరాలకు స్ఫూర్తినిస్తారన్నారు. బిజెపి అంత్యోదయ లక్ష్యం ఇపుడు ప్రతి గ్రామానికిచేరుకుందని,సమాజంలోని ప్రతి వర్గానికి చేరిందని అన్నారు. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ నవీనభారత శిల్పి అని అన్నారు. అంకిత భావం, భవిష్యత్తుపై దూరదృష్టి కలిగిన వ్యక్తివల్లనే అభి వృద్ధిచెందిన భారత్‌గా మారుతున్నదన్నారు. న్యూ ఇం డియా డెస్టినేషన్ అంటే ప్రధానిమోడీ అని తెలిపారు. భారత అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు మరింత ఆరోగ్యప్రదాతగా ఆయన జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

విశ్వకర్మ జయంతి కూడా ఆదివారం రోజురావడంతో ప్రధాన మోడీ జన్మదినం కూడా ఆది వారమే వచ్చింది. చేతివృత్తుల కళాకారులకు ప్రయోజనం రూపొం దించిన ఈస్కీం తొలిదశలోనే 13వేల కోట్లతో ప్రారం భించారు.అలాగే ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ప్రపంచంలోనే అతిపెద్ద ఐఐసిసిని ప్రారంభించారు. ఈ సెంటర్‌కు యశోభూమి అని పేరుపెట్టారు. అలాగే ఢిల్లీ ఎయిర్ పోర్టుమెట్రో ఎక్స్‌ప్రెస్‌లైన్‌ను ద్వారకా సెక్టార్‌నుంచి కొత్తగా నిర్మించిన ద్వారకా సెక్టార్ 25 స్టేషన్ కారిడార్‌ను ఆయన ప్రారంభించారు.



## ఇటలీ టోరినోలో కూలిన యుద్ధవిమానం

**రోమ్, సెప్టెంబరు 17:** ఇటలీలో అనూహ్య ప్రమాదం జరిగింది. టోరినోలో మిలి టరీ శిక్షణ విన్యాసాల్లో పాల్గొన్న ఒక యుద్ధవిమానం ప్రమాదవశాత్తూ కుప్పకూ లింది. ఈక్రమంలోనే రోడ్డుపై దూసుకెళ్లిన ఆ జెట్ అక్కడున్న ఒకారుని ఢీకొ డంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో కారులో ఉన్న ఐదేళ్ల బాలిక మృతిచెందింది. ప్రమాదానికి క్షణాలముందు యుద్ధవిమానంలోని పైలట్ పారాషూట్ సాయంతో బయటకు వచ్చారు. ఈ ఘటనకుసంబంధించిన వీడియో ఇపుడు నెట్టింట వైరల్‌అవుతోంది. గాల్లో ఓ పక్షుల గుంపు యుద్ధవిమానాన్ని ఢీకొట్టి దాని ఇంజిన్‌లోకి ప్రవేశించడం, ఇంజన్ వైఫల్యానికి దారితీసి ఉండవ చ్చని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ఈ ఘటనలో కారులోని ఐదేళ్లబాలిక మృతిచెందగా ఆమె తమ్ముడైన సోదరుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమె తల్లి తండ్రులు పైలట్‌ప్రాణాపాయంనుంచి బయటపడ్డారు. ఇదొక భయంకర విషాద ఘటనలని ఇటలీఉపప్రధానమంత్రి మాటియోసాల్విని దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మృతురాలికుటుంబానికి రక్షణమంత్రి గైడోక్రో సెట్టో సంతాపం ప్రకటించారు.




## లంచం తీసుకుంటూ పట్టుబడిన బ్రిడ్జిరూఫ్ కంపెనీ అధికారి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ ఏడుగురు వ్యక్తులను అవినీతికి పాల్పడ్డా రన్న అభియోగాలపై అరెస్టులుచేసింది. ప్రభుత్వరంగ సంస్థ బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ఇండియా సంసన తకార్యనిర్వాహక కార్యదర్శి కూడా వీరిలో ఉన్నారు. 20 లక్షలరూపాయల అవినీతికేసులో ఈ అరెస్టులుచేసింది. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు టెండరు కేటాయింపునకు సంబంధించి గుజరాత్ కేంద్రంగా ఉన్న సంస్థకు అప్పగించేందుకు 20 లక్షలు లంచం తీసుకున్నట్లు సిబిఐ నిర్ధారిం చింది. కార్యనిర్వాహక కార్యదర్శి అశీష్ రజ్దాన్, ఒకప్రైవేటు కంపెనీ యజమాని హేతల్‌కుమార్; రవిచంద్ర రాజ్యగురులను కూడా అరెస్టులు చేసింది. అంతేకాకుండా వీరి ఇళ్లు ఆఫీసులపై కోల్‌కత్తా, ఢిల్లీ, నోయిడా, ముంబయి, నాగ్ పూర్, గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లలో ఏకకాలంలో సోదాలునిర్వహించి 19.96 లక్షల అవినీతి సొమ్మును స్వాధీనంచేసుకుంది. అలాగే రో 26.60 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకుంది. ఈ సొమ్ము బ్రిడ్జిరూఫ్ కంపెనీ సీఎండి కోసం ఆయన కార్యదర్శి తీసుకున్నట్లు తేలింది. లంచం తీసుకుంటున్న సమయంలోనే కార్యదర్శితోపాటు మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను కూడా స్పాట్‌లోనే పట్టుకున్నారు.

## నేను ఎన్నికైతే.. హెచ్1బివీసా వ్యవస్థ రద్దుచేస్తా: వివేక్ రామస్వామి




**న్యూయార్క్, సెప్టెంబరు 17:** అమెరికాలో పనిచేసే ఐటి ఉద్యోగులకు ఆదేశం ఇచ్చే ప్రత్యేకవీసాలు హెచ్‌వన్‌బీ వీసాలు. ఇప్పటివరకూ ప్రతి ఏటా ఇస్తున్న హెచ్‌వన్‌బి వీసాలు సరిపోవడంలేదని వాటిసంఖ్యను పెంచాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉన్నా వీలు కావడంలేదు. ఇపుడు అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న భారత సంతతి వ్యక్తి వివేక్‌రామస్వామి సంచలన వ్యాఖ్యలుచేసారు. తాను అధికారంలోకి వస్తే హెచ్‌వన్‌బి వీసాలకు స్వస్తిచెపుతానని ప్రకటించారు. దీనితో హెచ్‌వన్‌బీ వీసాలపై ఆధారపడే భారతీయుల్లో కొత్త ఆందోళన మొదలయింది. రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్నవారిలో భారత సంతతికి చెందిన ఇద్దరు వ్యక్తులున్నారు. ఒకరు వివేక్ రామస్వామి కాగా మరొకరు నిక్కీ హేలీ. అయితే వివేక్‌రామస్వామి తన డిబేట్ల, ఇంటర్వ్యూలలో సంచలన కామెంట్లు అధికారంలోకి వచ్చాచక చేసే పనులగురించి సంచలనాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను పలుపర్యాయాలు పొగిడిన వివేక్‌రామస్వామి తాను అధ్యక్షుడయితే 2020లో అమెరికాక్యాపిటల్‌హిల్ భవనంపై దాడులకు పాల్పడిన ట్రంప్ మద్దతుదారులందరికీ క్షమాబిక్ష పెడతానని ప్రకటించారు. దీనితోపాటు తాజాగా 16 లక్షలమందికిపైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తానని, ఎఫ్‌బిఐ సహా వివిధ సంస్థలను రద్దుచేస్తానని ప్రకటించారు. ఇపుడు తాజాగా హెచ్1బి వీసాలను రద్దుచేస్తానని ప్రకటించి సంచలనం సృష్టించారు. భారతీయులకే హెచ్‌వన్‌బీ వీసాలు అత్యధిక ఉపయోగంగా ఉన్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే వీసా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తానన్నారు. హెచ్‌వన్‌బీ వీసాల వ్యవస్థను రద్దుచేయాలనిచ ఊస్తున్నట్లు తెలిపారు. హెచ్‌వన్‌బీ వీసామీద అమెరికాకువెళ్లిన వివేక్‌రామస్వామి ఇలాంటి వ్యాఖ్యలుచేయడం ఆశ్చర్యం కలిగించంది. వివేక్ 29 సార్లు హెచ్‌వన్‌బీ బీసాను ఉపయోగించారు. ఇక వీసా లాటరీ వ్యవస్థస్థానంలో మెకరిటోక్రాటిక్ ప్రవేశంగా మారు స్తానన్నారు. ఈ హెచ్‌వన్‌బీ వ్యవస్థ మంచిది కాదన్నారు. హెచ్‌వన్‌బీవీసాలవల్ల కేవలం ఆ ఉద్యోగిని స్పాన్సర్‌చేసిన కంపెనీకి మాత్రమే మేలు జరుగుతుందన్నారు. అలాగే అమెరికా సరిహద్దుల పరిరక్షణకు సైనికబలగాలు ఉపయోగి స్తామన్నారు. అమెరికాలో పుట్టినా పత్రాలులేని వలస దారుల పిల్లలను కూడా దేశం నుంచి బహిష్కరిస్తానని వివేక్ తెలిపారు.




## బార్సిలోన్‌లో కుప్పకూలిన ప్రయాణీకుల విమానం: 14 మంది మృతి

**బ్రాసిలియా, సెప్టెంబరు 17:** ప్రయాణీకులతో వెళుతున్న విమానం కూలిపోయి 14 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన బ్రెజిల్‌లో శనివారం చోటుచేసు కుంది. అమెజాన్ అడవులకు సమీపంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బార్సి లోన్‌లో ఈ దుర్ఘటన జరిగింది.ప్రమాదంలో 12 మందిప్రయాణీకులు ఇద్దరు సిబ్బంది మృతిచెందినట్లు బార్సిలోన్ గవర్నర్ విల్సన్ లిమా ట్వీట్‌చేసారు. వబిమానప్రమాదంనుంచి ఎవ్వరూ ప్రాణాలతో బయటపడలేదని తేలింది. మరోవైపు దుర్ఘటనపై తక్షణమే స్పందించడానికి అధికారులు తిరస్కరించారు. బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రాయిర్ తయారీ రెండు ఇంజన్ల టర్బోప్రాప్ 110 విమానం అమెజానోస్ రాష్ట్ర రాజధాని మనౌస్‌నుంచి ఉత్తర అమెజాన్‌ప్రావిన్సు బార్సిలోన్‌కు 18 మందితో బయలుదేరింది.రెండునగరాల మధ్య ప్రయాణానికి గంటన్నరపడుతుందని వెల్లడించింది. ఈ విమానం అమెజాన్ ఉపనది రియో నెగ్రో సమీపానికి చేరుకున్న సమయంలోప్రమాదవశాత్తూ కూలిపోయింది. ఈ ప్రదేశానికి సమీపంలో పలు జాతీయ పార్కులు ఇతర రక్షణ ప్రాంతాలు ఉన్నా యని తెలిపింది. మనౌస్ ఏరోటాక్సీ విమానం ప్రమాదంలో మృతులంతా స్పోర్ట్స్ ఫిషింగ్‌కోసం ఈప్రాంతానికి వెళుతున్న బ్రెజిలియన్లు అని రాష్ట్ర భద్రతా కార్యదర్శి వినిసియస్ ఆల్మేడా పేర్కొన్నారు. బాధితుల్లో అమెరికా పౌరులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సాంకేతికలోపం వల్లే ప్రమాదం జరిగినట్లు భావన.

## కొత్తపార్లమెంటు భవనం వద్ద జాతీయపతాకం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** పార్లమెంటు ప్రత్యేక సమావేశాల సందర్భంగా ఆదివారం ఉపరాష్ట్రపతి జగ్‌దీప్‌ధన్‌కర్ కొత్త పార్లమెంటుభవనం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఉపరాష్ట్రపతితోపాటు లోక్‌సభ స్పీకర్‌ఓం బిర్లా కూడా పాల్గొన్నారు. రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లి ఖార్జున్‌ఖర్గే ఈ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఈనెల 15వ తేదీ మాత్రమే తనకు ఈ ఆహ్వానం అందిందని, ముందు గా ఏర్పాటయిన కార్యక్రమాల దృష్ట్యా హాజరుకా లేకపోతు న్నట్లు రాజ్యసభ ఛైర్మన్‌కులేఖ రాసారు. జాతీయ పతా కాన్ని ఎగురవేసిన తర్వాత ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ మాట్లా డుతూ ఈ సందర్భాన్ని ఒక కొత్త ప్రారంభం అని పేర్కొ న్నారు. ఒక ప్రస్తుత వైభవం నుంచి భారత్ అమృత్‌కాల్ లోకి ప్రవేశిస్తున్నామని, 25ఏళ్లపార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయాణం 2047లో స్వాతంత్ర్యం సిద్ధించిన వందసం వత్సరాల చరిత్రకు చేరువవుతున్నదని అన్నారు. గజద్వార్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దీనితో కొత్త పార్లమెంటుభవనంకార్యకలాపాలుప్రారంభించినట్లయింది.



అభివృద్ధిలో ఇదొక మైలురాయిు వంటిదని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. కేంద్రమంత్రులు, పార్లమెంటునభ్యులు రాజ్యసభ, లోక్‌సభ సెక్రటరీ జనరల్స్ ఇతర ఉన్నతాధి కారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## అక్టోబరు 4నుంచి యుకె వీసాల ఫీజులు పెంపు

**లండన్, సెప్టెంబరు 17:** విదేశీయులకు తమ దేశ వీసా ఫీజులనుబ్రిటన్‌ప్రభుత్వం పెంచింది. వచ్చేనెల నాల్గవ తేదీనుంచి అమలుకు వస్తుందని బ్రిటన్ ప్రకటించింది. ఆరునెలలు, అంతకంటే తక్కువ వ్యవధికల పర్యాటక వీసాలపై ఇకనుంచి 15 జిబిపి అంటే బ్రిటిష్ పౌండ్‌స్టెర్లింగ్‌లు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. విద్యార్థి వీసాలఫీజు అదనంగా 127 పౌండ్లు పెంచు తున్నట్లు వివరించింది.అయితే ఈ పెంపునకు పార్లమెంటు ఆమోదం లభిం చాల్సి ఉంది. అయితే ఈప్రక్రియ లాంఛనమే. భారత్‌స హా ప్రపంచదేశాల పౌరులకు ఇకపై బ్రిటన్‌కు వెళ్లడం భారం అవుతుందనే చెప్పాలి. ఈపెంపు తర్వాత ఆరునెలల పర్యాటక వీసా ఫీజు 115 జిబిపిలు, విద్యార్థి వీసా ఫీజు 490 జిబిపిలకు చేరుతుంది. విదేశీయుల వీసా ఫీజులతోపాటు జాతీయ ఆరోగ్యసేవకు వారు చెల్లించే సర్‌ఛార్జిని పెంచుతున్నట్లు బ్రిటన్‌ప్రధాని రిషి సునక్ జులైలోనే ప్రకటించారు. దేశంలోఎప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు వేతనాల పెంపుకారణంగా పడేభారాన్ని దీనిద్వారా భర్తీచేయాలనినిర్ణయించినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, పోలీసులు జూనియర్ డాక్టర్లు ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు ఐదుశాతంనుంచి ఏడుశాతం వరకూ వేతనాలను పెం చాలని స్వతంత్ర రివ్యూకమిటీ సిఫారసులకు తలొగ్గిన సునక్ ఆభారాన్ని విదేశీయులపై వేయాలనినిర్ణయించడంపట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజలనుంచి పన్నులరూపంలోవచ్చే సొమ్మును వేతనాలకు ఖర్చుచేయడం తనకు ఇష్టంలేదని అందుకే వీసా ఫీజులను ఇమిగ్రేషన్ హెల్త్ సర్‌ఛార్జిని పెంచాలని నిర్ణయించినట్లు సునక్ తెలిపారు ఈ పెంపుతో బ్రిటన్ ఖజానాకు వందకోట్ల జిబిపిల ఆదాయం సమకూరుతుందన్న అంచనాలున్నాయి.



## ప్రపంచంలోనే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ యశోభూమి

### మోడీ చేతులమీదుగా ప్రారంభోత్సవం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద కన్వెన్షన్ కేంద్రాన్ని న్యూఢిల్లీలో ప్రధానిమోడీ ప్రారంభించారు. సుమారు 5,400కోట్ల భారీ బడ్జెట్‌తోనిర్మించిన తొలిదశ ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రధాని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కేంద్రానికి యశోభూమి అని నామకరణంచేసారు. అంతకుముందు యశోభూమివరకూ చేరుకునేందుకు వీలుగా ఢిల్లీ ఎయిర్‌పోర్టు మెట్రోరైలు ఎక్స్‌టెన్షన్‌ను ప్రధాని ప్రారంభించారు. అదే మెట్రోలో ద్వారక స్టేషన్‌కు చేరుకున్నారు. మెట్రోలోనే అందరితో ప్రయాణించి ముచ్చటించారు. 73వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ప్రధాన ఆడిటోరియం సహా 15 కన్వెన్షన్‌రూమ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఒకగ్రాండ్ బాల్‌రూమ్, 13 సమావేశ మందిరాలుకూడా ఉన్నాయి. దీనికంటే ముందురోజు యశోభూమిని ప్రధానిమెచ్చుకున్నారు. వ్యర్థజలాల శుద్ధికి సంబంధించి గొప్ప ఆధునిక విధానం ఉందని వర్షపునీరుపొదుపుకోసం చర్యలు తీసుకున్న ఈక ఆంప్లెక్స్‌కు గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌నుంచి ప్లాటినమ్ సర్టిఫికేషన్ వచ్చిందని అన్నారు. అంతకుముందు విశ్వకర్మ జయంతి సందర్భంగా చేతివృత్తి పనివారి ఆరాధ్యదైవనం విశ్వకర్మ మహర్షికి ప్రధాని నివాళి అర్పించారు. పాదరక్షల కార్మికులతోముచ్చటించారు.

## ఒడిశా సిఎం సోదరి గీతామెహతా కన్నుమూత



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రముఖ రచయిత్రి ఒడిశాముఖ్యమంత్రి నవీన్‌పట్నా యక్ పెద్దక్క గీతా మెహతా వయసు మళ్లిన ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని తన నివాసంలో ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 80 సంవ త్సరాలు. ఆమెకు కుమారుడు ఉన్నాడు. గీతామెహతా భర్త అమెకంటే ముందే కాలంచేసారు. గొప్పరచయిత్రిగా డాక్యుమెంటరీ ఫిలిమేకర్‌గా జర్నలిస్ట్‌గా గీతా సుపరిచితం. 1943లో బిజూపట్నాయక్ దంపతులకు ఆమె ఢిల్లీలో జన్మిం చారు. భారత్‌లోనూ అనంతరం ఉన్నత విద్యను యుకెలోని కేంబ్రిడ్జి యూని వర్సిటీలోనూ పూర్తిచేసారు. కర్మకోలా, స్నేక్ అండ్ లాడార్స్, ఏ రివర్‌సూత్ర, రాజ్‌ది ఎటర్నల్ గణేశ తదితరప్రముఖ రచనలు ఆమెకు మంచిపేరు తెచ్చిపె ట్టాయి. నవీన్ పట్నాయక్‌తో ఆమకు ఆత్మీయ అనుబంధమే ఉంది. ముఖ్య మంత్రిగా నవీన్ పట్నాయక్ ఉన్నందుకు ఒడిశా ప్రజలు అదృష్టవంతులని ఆమె లోగడ భువనేశ్వర్ పర్యటనలో వ్యాఖ్యానించారు. గీతామెహతా మృతి పట్ల ప్రధానిమోడీ సంతాపం వ్యక్తం చేసారు. ప్రముఖరచయిత్రి గీతా మెహతాజీ మరణించడం ఎంతోబాధ కలిగిం చిందని, ఆమె బహుముఖ వ్యక్తిత్వం, ఆమె మేధస్సు రచన చిత్రనిర్మాణం పట్ల ఆమెకు ఉన్న అందరికీ పరి చయం ప్రకృతి నీటిసంరక్షణ అంటే కూడా ఆమెకు ఇష్టం అని ఈదుఃఖ సమయంలో నా ఆలోచనలు అన్నీ నవీన్‌జీ కుటుంబం చుట్టూనే ఉన్నాయని ఓంశాంతి అని ప్రధాని ట్వీట్‌చేసారు.

## చేతివృత్తులను ప్రోత్సహించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

### విశ్వకర్మ పథకం ప్రారంభించిన ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** సాంప్రదాయ వృత్తులనుప్రోత్సహించడమే లక్ష్యం గా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పిఎం విశ్వకర్మ పథకం ప్రధాని నరేం ద్రమోడీ ఆదివారం లాంఛనంగా ప్రనారంభించారు. కొత్తగాప్రారంభించిన కన్వెన్షన్ సెంటర్ యశోభూమిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకోసమే తమ ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. ఈపథకానికి రూ.13వేల కోట్లను ప్రభుత్వం ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. పిఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం కోసం 13 వేల కోట్లను ఖర్చుచేస్తామని, తద్వారా లక్షలమంది చేతివృత్తుల కళాకారులకు లబ్దిచే కూరనుందని అన్నారు. జి20 అతిథులకు విశ్వకర్మ కళాకారులు తయారు చేసిన ఆకృతులను అందచేసామని, స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఐఐసిసి కీలక పాత్రపోషిస్తుందని మోడీ పేర్కొన్నారు. సమావేశాల పర్యాటక రంగం విలువ రూ.25 లక్షలకోట్లుగా ఉందని భారత్‌కు ఎన్నో అవకాశాలు న్నాయని,అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు, బహుళ ప్రదర్శనలు ఇలాంటి కన్వెన్షన్ సెంటర్లలోనే జరుగుతున్నాయని దేశ రాజధాని కేంద్రంగా ఏర్పాటయిన ఈ కేంద్రం వల్ల పర్యాటకరంగం మరింత వృద్ధిలోకి వస్తుం దన్నారు. అలాగే మెట్రోరైల్లు ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ లైన్‌నుంచి గంటకు 90 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో యశోభూమికి చేరతాయని, న్యూఢిల్లీ నుంచి యశోభూమి నిర్మించిన ద్వారక సెక్టార్25 స్టేషన్‌కు కేవలం 21 నిమిషాల్లోనే చేరతాయని మోడీ అన్నారు.యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌తో జరిగే సదస్సులు సమావేశాలవల్ల లక్షలాది యువతకు ఉపాధి లభిస్తుందని ప్రధానిపేర్కొన్నారు. కళాకారులు చేతివృత్తులవారు జీఎస్టీ నమోదిత దుకాణాలనుంచే టూల్ కిట్లను కొనుగోలు చేయాల న్నారు. వినాయక చవితి దీపావళి ధంతేరస్ వంటి పండుగలవేళ స్థానిక ఉత్ప త్తులనే కొనాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. ముందు స్థానికతకే ప్రాధాన్య తనివ్వాలని, ఆతర్వా తనే గ్లోబల్‌స్థాయికి వెళ్లాలని మోడీ పిలుపు నిచ్చారు. విశ్వకరమ్మ పథకం ద్వారా ఒబిసి సామాజిక వర్గానికి సంబంధించిన 18 వర్గాలప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఐదేళ్లకాలంలో 13వేల కోట్లు అందుతాయని, వడ్డీరాయితీ తోరుణాలు మంజూరుచేస్తున్న ఈపథకం ద్వారా 30 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. తొలిసంవత్సరం లక్ష వరకూ రుణ సదుపాయం ఉంటుంది. 18 నెలల్లో చెల్లించేవిధంగా ఏర్పాటుచేసారు. ఆ తర్వాత రెండు లక్షలరూపాయలు 30 నెలల పాటు చెల్లించేవిధంగా ఐదు శాతం వడ్డీతో అమలు చేస్తారు. విశ్వకర్మ యోజన అమలుతో వృత్తినైపుణ్యం మెరుగుపరుచుకోవడం, టూల్‌కిట్ ప్రోత్సాహకం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకంతోపాటు మార్కెటింగ్ మద్దతు కూడా లభిస్తుందని అన్నారు. మొత్తం 18 కులవృత్తుల కార్మికులకు ఈపథకం ప్రయోజనాలు వర్తింపచేస్తు న్నట్లు తెలిపారు. అలాగే ఈసందర్భంగా కొందరు చేతివృత్తుల కళాకారులతో మోడీ ముచ్చటించారు.పాదరక్షల తయారీ కార్మికులు, పూలదండల తయారీ, కమ్మరి, కుమ్మరి స్వర్ణకారులతోకూడా ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ సంభాషించి వృత్తిలోని మెళుకువలను అడిగి తెలుసుకున్నారు.

## స్కిల్‌డెవలప్‌మెంట్‌పై నిరాధార ఆరోపణలు

### సీమెన్స్ కంపెనీ మాజీ ఎండి సుమన్‌బోస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** స్కిల్‌డెవలప్‌మెంట్‌కేసు నిరాధారమైనదని సీమెన్స్ కంపెనీ మాజీ ఎండి సుమన్‌బోస్ వెల్లడించారు. ఈప్రాజెక్టు నూరుశాతం విజయవంతం అయిందని దీనితో ఎంతమాత్రం అవినీతి జరగలేదని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు కావడం అనంతర పరిణామాల తర్వాత ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. 2021లోనే ప్రాజెక్టుకు సంబంధించిన శిక్షణ కేంద్రాలను రాష్ట్రప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినపుడు ఐటి అభివృద్ధికోసం రాష్ట్రప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌కోసం ముందుకొచ్చిందని, 40ప్రాంతాల్లో 200 ల్యాబ్‌లను ఏర్పాటుచేసామన్నారు. 2021 నాటికి 2.32 లక్షలమంది నైపుణ్యతను సాధించారని, వారికి సర్టిఫికేషన్ ఇవ్వడంతో ఉద్యోగాలుచేస్తున్నారన్నారు. 2021 తర్వాత అనూహ్యపరిణామాలు చోటుచేసుకున్నాయి. గతంలో మెచ్చుకున్న ఎపిఎస్ఎస్‌డిసి ఈ ప్రాజెక్టు బోగస్ అని ఆరోపించింది. ఒక్క కేంద్రాన్ని సం దర్శించలేదని ఎక్కడా తనిఖీ చేయకుండా అక్రమాలు జరిగాయంటున్నారు. ఇలా ఎందుకు జరిగిందన్నది పెద్ద మిస్టరీ, ప్రాజెక్టులోఏమాత్రం అవినీతి మనీలాం డరింగ్ జరగలేదన్నారు. సీమెన్స్ కంపెనీతో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్‌కి మధ్య ఒప్పందంఉందని, అన్నీ అధ్యయ నం చేసిన తర్వాతనే ఈప్రాజెక్టు ప్రారం భించామన్నారు. అది విజయవంతం అయిందని, ఒక సాఫ్ట్‌వేర్‌పై యువతకి అవగాహన కల్పించినపుడు దానికి డిమాండ్ పెరుగుతుందని, మార్కె టింగ్‌లో భాగంగానే 90:10 నిష్పత్తికింద ఒప్పందంజరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా ఐటి కంపెనీలు ఒప్పందాలు చేసు కుంటున్నాయని, సీమెన్స్‌పై చేస్తున్న ఆరోపణలన్నీ బోగస్ ఇప్పటివరకూ ఒక్క ఆధారం కూడా చూపించలేదన్నారు. ఇదే తరహా ప్రాజెక్టును చాలా రాష్ట్రాల్లో అమలు చేసామని, ఈ వ్యవహారం న్యాయ స్థానాల పరిధిలో ఉన్నందున అన్ని విషయాలు అక్కడే చెపుతామని సుమన్ బోస్ అన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-55, మరొకరి మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 55 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,162కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,583మంది కోలుకోగా 549 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,030కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,276కి చేరగా, 80,22,447మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,263కి చేరింది. అందులో 68,35,197 మంది కోలుకున్నారు. 72,042మంది మరణించారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు విజయంతంగా సాగాలి

### ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగుతాయని ఆశిస్తున్నానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు , రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు సంబంధించిన ఎజెండా అంశాలకు చరి ్చంచేందుకు ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నూతన భవనం గజ్‌ద్వార్‌పై జాతీయ జెండానే ఎగురవేసే ప్రత్యేక కార్యక్రమం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ లోకసభస్పీకర్ ఓంబిర్లా సమక్షంలో జరిగిందని, ఇదీ ఎప్పటికీ గుర్తుం డిపోయే చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు.

సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవడంతో అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి దయాకా శాంతికి ఉచితంగా 16 కోట్ల ఇంజక్షన్ ఇచ్చేందుకు ఢిల్లీ ఎయిమ్స్ ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చిన్నారికి లక్ష రూపా యలు ఆర్థిక సహాయం, తల్లికి ఉద్యోగం, ఇతరత్రా సాయం అందజేస్తున్నారన్నారు. స్కిల్ స్కాం సూత్రధారి , పాత్రధారి చంద్రబాబేనని , ప్రజాధనం దోచేసిన వాళ్లను జైళ్లోకాక మరెక్కడ పెట్టాలని ఆయన ప్రశ్నించారు.

371 కోట్ల ప్రజా ధనం ఎక్కడికి పోయిందని సీఎం జగన్ ప్రశ్నించారని ఆయన తెలిపారు. లేని కంపెనీ ఉన్నట్లు ఫేక్ అగ్రిమెంట్లతో దోపిడికి పాల్పడ్డారని సీఎం జగన్ మండిపడ్డారన్నారు.

అడ్డంగా దొరికిపోయినా అడ్డంగా వాదిస్తున్నారని అన్నారు. మరోవైపు ప్రశ్నిస్తా అన్నవడు ములాఖత్‌లో మిలాఖత్ పొత్తు పెట్టుకున్నారని సీఎం జగన్ అన్నారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇదీ ఇలా ఉండగా , రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలకు అధిపతి వినాయకుడి చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన అన్నారు.

18-09Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:13 AM Page 1



# వేంకటనాధుడి బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'

## నేడు ధ్వజారోహణం

## ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు



**పి.పద్మనాభమ్/తిరుమల:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన నాటినుంచి స్వయంగా బ్రహ్మదేవుడు నిర్వహించే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏడుకొండలు అత్యంత వైభవంగా సిద్ధమయ్యాయి. సప్తగిరులపై అంగరంగవైభవంగా తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు తొలి ఘట్టంగా ఆదివారంరాత్రి "అంకురార్పణ" కార్యక్రమం ఆలయ అర్చకులు వేదోక్తంగా జరిపించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తయిన తరువాత మలయప్పస్వామి సేనాధిపతి విశ్వక్సేనులవారు ఆలయం నుండి వెలుపలకు వచ్చి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి నైరుతివైపు ఉన్న వసంతోత్సవమండపంకు చేరుకున్నారు. ఇక్కడ సర్వసేనాధిపతి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పుట్టమన్నుసేకరించి, దాంతో నవధాన్యాలు మొలకెత్తించే కార్యక్రమం శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలకు కంకణభట్టాచార్యులుగా రామకృష్ణదీక్షితులు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయపేష్కారు శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

**నేటి నుంచి స్వామివారి వాహనసేవలు:** ఏడుకొండలవాని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామికి సోమవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరాలు తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల ప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం 6.15గంటల నుంచి 6.30గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఈ గరుడపటం ధ్వజారోహణంతో వెంకన్న బ్రహ్మోత్సవ వాహనసేవలు మొదలవుతాయి. తొలివాహనంగా నేటి రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. 25వతేదీ సోమవారం రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం, రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజురాత్రి 22న శుక్రవారం జరిగే గరుడసేవకు అదనపు భద్రత కల్పిస్తున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సుప్రభాతం మినహా మిగిలిన అన్ని ప్రత్యేక ప్రవేశదర్శనాలు రద్దుచేశారు. పూర్తిగా సర్వదర్శనంలో మాత్రమే భక్తులకు దర్శనం కల్పిస్తారు. ముందస్తు గదుల బుకింగ్ రద్దు చేశారు. కాలినడక మార్గాల్లో ప్రస్తుతం అమలవుతున్న నిబంధనలు కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికరంగా వాహనసేవలతోబాటు మూలవిరాట్టు దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. స్వయంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తుల సౌకర్యాలపై ప్రతిరోజూ సమీక్షిస్తున్నారు.

## నేటి నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు



**కాణిపాకం, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో సోమవారం నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా సెప్టెంబర్ 18న వినాయకచవితి, 19న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు 27న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి.

అలాగే 28న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు అక్టోబర్ 8న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు 18న వినాయక చవితి, 19న ధ్వజారోహణం, హంసవాహనసేవ, 20న బంగారు నెమలివాహన సేవ, 21న మూషికవాహన సేవ, 22న బంగారు చిన్నశేషవాహనం, బంగారు పెద్ద శేశవాహనసేవ, 23న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ రాత్రి, 24న గజవాహన (ఏనుగు)సేవ, 25న రథోత్సవం, 26న బిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 27న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది.

అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 28న అధికార నందివాహనసేవ, 29న రావణ బ్రహ్మ వాహనసేవ, 30న యాళివాహనసేవ, అక్టోబర్ 1న విమానోత్సవం, 2న సూర్యప్రభ వాహనసేవ, 3న చంద్రప్రభ వాహనసేవ, 4న కామధేను వాహనసేవ, 5న కల్పవృక్ష వాహనసేవ, 6న పూలంగిసేవ, 7న పుష్పపల్లకి సేవ, 8న తెప్పోత్సవం జరుగనుంది.

## రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ వినాయకచవితి శుభాకాంక్షలు



**విజయవాడ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వినాయకచవితిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుగు ఎదురవుతున్న ఆటంకాలు, విఘ్నాలన్నీ తొలగిపోవాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రాభ్యున్నతికి ఆ దేవుని ఆశీస్సులు మెండుగా లభించాలని ప్రజలు ఆకాంక్షించాలన్నారు. రాష్ట్రంలో పండుగ నిర్వహణకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని స్పష్టం చేసారు.

## ప్రధాని మోడీకి సిఎం జగన్ జన్మదిన శుభాకాంక్షలు

**విజయవాడ.సెప్టెంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీకి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ సామాజిక మాధ్యమం(ట్విటరు)వేదికగా ఆదివారం సిఎం జగన్ ప్రధాని మోడీకి శుభాభి నందనలను తెలుపుతూ ఆయన ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. దేశ అభ్యున్నతికి అంకిత భావంతో మోడీ చేస్తున్న కృషిని అభినందించారు. భారత దేశానికి అంత ర్జాతీయ కీర్తిని ఆపాదించే అనేక శక్తివంతమైన కార్యక్రమాలను ఆయన సమర్ధవంతంగా అమలుచేస్తున్నారన్నారు. దేశంలో ఇటీవల జీ20 సదస్సు ఆయన నిర్వహించిన తీరు ప్రశంసనీయమన్నారు. అంతరీక్షరంగంలో భారత్ అగ్రదేశాల నడుమ నిలి చేందుకు ప్రధాని ఇస్తున్న ప్రోత్సహం ప్రశంస నీయమన్నారు. దేశంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకుంటున్న చర్యలు అభినందనీయ మన్నారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆశించారు.

## తెలుగు సాహిత్యంలో బోయి భీమన్నది ప్రత్యేక స్థానం

### ఘనంగా భీమన్న 112వ జయంతి ఉత్సవాలు

### భీమన్న సతీమణికి సత్కారం, ఇద్దరికి భీమన్న స్మారక రూ. 2 లక్షల పురస్కారం



బోయిభీమన్న సతీమణి హైమావతిని సన్మానిస్తున్న మంత్రి రోజా

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సాహిత్యచరిత్రలో తమకంటూ ప్రత్యేక పుటను ఏర్పాటు చేసుకున్న మహాకవి, పద్మభూషణ్ బోయి భీమన్న అని పలువురు వక్తలు ప్రశంసించారు. 112వ జయంతి ఉత్సవాలను విజయవాడ కృష్ణానది తీరంలోని ఉద్యానంలో ఏపీ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక. సంస్కృతి సమితి ఘనంగా నిర్వహించింది, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంత్రి ఆర్కేరోజా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ఆణిముత్యాల్లో బోయిభీమన్న మరవలేరన్నారు. ఆయన రచించిన మతసామరస్యను ప్రభోదించే మతసామరస్య గేయం ఎన్నిటికి మరువలేని జాగృత గీతమన్నారు.. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందిన గుడిసెలు కాలిపోతున్నాయి కవితా సంపుటి చారిత్రాత్మకమన్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు మాట్లాడుతూ మన తెలుగు సాహిత్యరత్నాల్లో భీమన్న గారు చిరస్థాయిలో నిలిచి ఉండి పోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సాహిత్య ప్రక్రియను గౌరవిస్తుందన్నారు. కవులు, కళాకారులకు ప్రోత్సహకంగా ఉగాది, భాషాసేవ పురస్కారాలను అందిస్తోందన్నారు. భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక, సంస్కృతి సమితి సంచాలకులు ఆర్.మల్లిఖార్జునరావు మాట్లాడుతూ తమ సంస్థ అన్ని విధాలుగా కవులు, రచయితలకు, కళాకారులకు అండగా ఉంటుందన్నారు. ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక. సంస్కృతి సమితి ఛైర్మన్ వంగపండు ఉషా, అధికార భాషా సంఘం సభ్యులు జి,రామచంద్రారెడ్డి, పిల్లంగ్రోల శ్రీలక్ష్మి తదితరలు ఈ సందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బోయిభీమన్న సతీమణి, రచయిత్రి బోయిహైమావతిని ఘనంగా సత్కరించారు. ఆమె చిత్రపటాన్ని భాషా సాంస్కృతిక శాఖ, సృజనాత్మక, సంస్కృతి సమితి సంచాలకులు ఆర్.మల్లిఖార్జునరావు స్వయంగా చిత్రీకరించి బహుకరించారు. మంత్రి రోజాను ఈ సభలో సన్మానించారు. మల్లిఖార్జునరావు స్వయంగా చిత్రీకరించిన బోయి భీమన్న చిత్రపటాన్ని అందించారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధిపతి విస్తలి శంకరరావు, ఏపీ సాహిత్య అకాడమీ పూర్వపు సంచాలకులు కత్తిమండ ప్రతాప్‌కు బోయిభీమన్న స్మారక నగదు పురస్కారాలు రూ.రెండు లక్షలు చొప్పున అందించారు.

## ప్రజలకు గవర్నర్ వినాయకచవితి శుభాకాంక్షలు



**విజయవాడ,సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి :** వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో భక్తి ప్రపత్తులతో జరుపుకుంటారన్నారు. యువత పెద్దసంఖ్యలో ఉత్సాహకంగా వినాయకున్ని ఆరాధించడం ప్రత్యేకమని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. భక్తులు తమ ఆకాంక్షలకు అనుగుణంగా చేసే ప్రయత్నాలను సఫలం చేసుకునే క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌వివరించారు. ఈ పర్వదినాన ప్రజలు తమ భవిష్యత్ కార్యక్రమాల విజయవంతాన్ని ఆకాంక్షిస్తూ గణేశుడికి ప్రార్ధనలు చేయడం ఆచారంగా వస్తుందని గవర్నర్ జస్టిస్ నజీర్ తెలిపారు.

## 'ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం'



**విశాఖపట్నం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణార్థం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయ్యంగా మేయర్ గొలగాని హరివెంటకుమారి నేతృత్వంలో వైజాగ్ ఆర్కే బీచ్‌లో ఆదివారం టీం ఎకో నిర్వహించిన ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా బీజ్ క్లీనింగ్ కార్యక్రమంలో వందలాది పర్యావరణ పరిరక్షణ ప్రకృతి ప్రేమికులు మధ్యన అత్యంత ఘనంగా ప్రారంభమయింది. ప్రముఖ ఇండియన్ వెయిట్ లిఫ్టర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వచ్ఛ విశాఖ గ్రాండ్ అంబాసిడర్ కరణం మల్లేశ్వరి జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ డా.ఎం మల్లికార్జున జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఫ్లీట్ ఆపరేషన్స్ ఆఫీసర్ కె ప్రకాష్‌గోపాలన్ ఈస్టర్న్ ఫ్లీట్ నావల్ కమాండింగ్ కెప్టెన్ రిషిరాజ్ కోఫ్లీ కమాండింగ్ ఆఫీసర్ ఊఎన్ఎస్ జలశ్వ, కమాండర్ వై.ప్రసాద్ కమాండింగ్ ఆఫీసర్ ఐఎన్ఎస్ కుత్తర్ మాజీ విసి బాలమోహన్ దాస్ వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్‌పర్సన్ చింతలపాటి వంశీకృష్ణవర్మ, మాస్టర్ ఇ కె జనకులం, శ్రీహరి సేవా బృందం కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్‌రాజు తదితర నగర ప్రముఖులు జివిఎంసి వాలంటీర్స్ పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఈబీచ్‌క్లీనింగ్ కార్యమంలో పాల్గొన్నారు.

## చిన్నపిల్లలు, వృద్ధుల కోసం జియోట్యాగ్ కౌంటర్లు

### తిరుపతి ఎస్పి పరమేశ్వరరెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సోమవారం నుండి మొదలవుతున్న దేవుని బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసుశాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా జియోట్యాగ్ వేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేయడం జరిగిందని తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి తెలిపారు. తప్పనిసరిగా పోలీసు సిబ్బంది ఈ కౌంటర్లలో ఉండి జియోట్యాగ్ వేస్తారన్నారు. ఆదివారం జియోట్యాగ్ కౌంటర్లను ఎస్పి ప్రారంభించారు. భక్తుల భద్రతే ధ్యేయంగా సాలకట్ల బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐదువేలమంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు విధులు నిర్వహించేలా చూస్తున్నామన్నారు. ఆలయ మాఢవీధుల్లో వివిధ గ్యాలరీలలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద తోపులాట జరగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిన్నారులకు జియోట్యాగింగ్, భక్తుల రద్దీ క్రమబద్దీకరణ, ట్రాఫిక్ నిర్వహణ, విఐపిలు, భక్తుల భద్రత పోలీసుశాఖ ప్రధాన ధ్యేయమన్నారు. భక్తులతో గౌరవప్రదంగా నడచుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. నడకమార్గంలో వన్యప్రాణులు సంచారం ఉన్నందున హైఅలెర్ట్ జోన్‌ప్రాంతంలో మరింతమంది సిబ్బంది భద్రత విధుల్లో పాల్గొంటారన్నారు. గరుడసేవ రోజు తిరుమలకు ద్విచక్రవాహనాల అనుమతిని నిలిపివేయడం జరిగిందన్నారు. 24గంటలూ ఘాట్ రోడ్లపై వాహనాల రాకపోకలు అనుమతి ఉంటుందన్నారు.

## చంద్రబాబును పరామర్శిద్దామనుకున్నా, కుదరలేదు: రజనీకాంత్



**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉన్న తన ఆత్మీయ మిత్రుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును పరామర్శిద్దామనుకున్నానని సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పష్టం చేసారు. వ్యక్తిగత పనుల కారణంగా ఆయన కలుసుకోవడం కుదరలేదన్నారు. చంద్రబాబు ప్రపంచం గర్వనించదగ్గ ప్రజానాయకుడన్నారు. రజనీకాంత్ చెన్నయి విమానాశ్రయంలో కొయంబత్తూరు నుంచి వస్తుండగా మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ములాఖత్ అంశంపై రజనీకాంత్‌ను మీడియా ప్రశ్నించిన సందర్భంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేసారు. రాజకీయ మేధావి చంద్రబాబు తనకు సన్నిహిత మిత్రుడన్నారు. ఆయనను అన్యాయంగానే తప్పుడు కేసులతో రిమాండ్‌కు పంపారన్నారు. చంద్రబాబు చేసిన మంచి పనులే ఆయనను రిమాండ్ నుంచి బయటకు తీసుకుని వస్తాయన్నారు.

## పురాతన ఆలయాలకు మహర్దశ

### ఐదు ఆలయాలకు బాలాలయాలు

### చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



బాలాలయ స్థాపన పూజల్లో చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీకాళహస్తీశ్వరునికి అనుబంధంగా ఉన్న పురాతన ఆలయాలకు మహర్దశ కల్పించుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఈ నేపధ్యంలలో ఆదివారం ఐదు ఆలయాలకు కుంభాభిషేకాలు నిర్వహించుటకు బాలాలయాలను స్థాపించారు. భక్తి శ్రద్ధలతో పూజా కార్యాక్రమాలు, హోమాలు నిర్వహిం చారు. అనుబంధంగా ఉన్న దుర్గా మల్లేశ్వరాలయం, మార్కండేయ స్వామి, కాశీ విశ్వనాథస్వామి, సుబ్రమణ్యంస్వామి, విఘ్నేశ్వరుడు, దుర్గమ్మ ఆలయాలకు శాస్రోక్తంగా బాలాలయ పూజలు నిర్వహించారు. పురాతనమైన ఆలయాలకు పూర్వ వైభవం కల్పిస్తామన్నారు. ఈ ఆలయాలను ఆధునీకరించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయాలను పూర్వ వైభవం కల్పించుటకు కృషి చేస్తున్నామని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని పలు గ్రామాల్లోనూ, కైలాసగిరి పర్వత పంక్తుల్లోనూ దేవాలయాలు ఉన్నాయన్నారు. కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన పలు ఆలయాలకు సంబంధించి ఇక్కడకు వచ్చే తమిళనాడు, కర్నాటక భక్తులకు అవగాహన ఉందన్నారు.

**వేయి లింగాల కోనకు మహర్దశ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన వెలసిన సహస్రలింగేశ్వరుని ఆలయం మహిమాన్వితంగా ఉందన్నారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో పూజలు జరిపించుకునే తమిళనాడు భక్తులు తప్పని సరిగా సహస్రలింగేశ్వరుని దర్శించుకుంటున్నారన్నారు. ఈ ప్రాధాననయతను గుర్తించి ఆలయాభివృద్దికి చర్యలు తీసుకున్నామన్నారు. కొండపై గల గోపురాన్ని ఆధునీకరించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తీర్థం దిగువన వెలసిన మార్కండేయుని ఆలయం వద్ద ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. ఇందుకు బాలాల యాన్ని ఏర్పాటు చేసామన్నారు. దుర్గమ్మ కొండ వద్ద వెలసిన దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయం అతి పురాతనమైనది. కానీ పట్టించుకునే దిక్కులేక శిధిలావస్థకు చేరుకుందని ఈ దుస్థితిని గుర్తించి మరమ్మత్తులు చేసి భక్తుల దర్శనానికి అనుకూలంగా చేసామన్నారు. ఈటిసి కేంద్రం వద్ద శ్రీకాళహస్తిని పరిపాలించిన రాజులు ఆలయాన్ని నిర్మించుకొని పూజలు జరిపే వారన్నారు. ఈ ఆలయాన్ని కాశీవిశ్వేశ్వరస్వామి అంటారన్నారు. కానీ రాజుల పరిపాలన పోవటంతో ఈ ఆలయాన్ని పట్టించుకునే దిక్కులేదన్నారు. ఈ ఆలయాన్ని బాగు చేయటానికి చరనయలు తీసుకున్నామన్నారు. కాగా కైలాసగిరుల్లో వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయ జీర్ణోద్ధారణ కు బాలాలయం ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలతో ఆలయ ఆవరణలో బాలాలయాలు ఏర్పాటు చేసి స్వామి వార్లను పటాల్లో ఆవాహన చేసామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఒ లోకేష్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, దక్షిణామూర్తి అర్చకులు రాంనగర్ గురుకుల్, శ్రీనివాసులు గురుకుల్, వేదపండితులు సంగమయ్యశాస్త్రి, శ్రీనివాస శర్మ, విష్ణుభట్ల శర్మ, పరిచారకులు గోవింద్‌శర్మ, తిరుమల శర్మ, రాజేష్‌శర్మ, మారుతి శర్మ, చందూశర్మ, ఆలయాధికారులు సుదర్శనం రెడ్డి, పట్టణ ప్రముఖులు చింతామణి పాండు, పసల కుమారస్వామి, పసల భార్గవ్, బాలాగౌడ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ బాగోతమంతా ప్రజలకు తెలుసు: మంత్రి రోజా



**విజయవాడ.సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు పవన్ కల్యాణ్ స్థాయి, ఆయన బతుకు బాగోతమంతా తెలుసునని రాష్ట్ర మంత్రి ఆర్కె రోజా వ్యాఖ్యానించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ రాజకీయ వ్యవహార సరళిపై టిడిపిలో అంతర్మథనం ప్రారంభమైందన్నారు. జనసేన పార్టీపై పలు ఆశలు పెట్టుకున్న పలువురు అభిమానులు, కార్యకర్తలు తమ నేత వైఖరితో అయోమయంలో పడ్డారన్నారు. బతుకులు గురించి మాట్లాడే పవన్ తన స్థాయి ఎంటీ, ఎలా ఎందరిని మోసగించింది, ఎన్ని నీచపు పనులు చేసింది తెలుసుకోవాలన్నారు. ఎవ్వరిని పడితే వాళ్ళను పిచ్చివాళ్లని వ్యాఖ్యానిస్తున్న పవన్ ప్యాకేజీ పిచ్చితో ఇష్టం వచ్చినట్లు స్పృహ లేకుండా మాట్లాడుతున్నాడన్నారు, సిఎం జగన్‌ను నీ బతుకెంత అని అడిగిన పవన్‌కు సిగ్గుండాలన్నారు. ఆయన దత్తతండ్రిలాగా వెన్నుపోటుతో జగన్ రాజకీయాల్లోకి రాలేదని, సిఎం కాలేదన్నారు. 13 ఏళ్లపైబడిన రాజకీయజీవితం జగన్‌దన్నారు. రెండు సార్లు ఎంపీ, రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యార న్నారు. ఒక సారి ప్రతిపక్షనేతగా, 151 మంది ఎమ్మెల్యేల బలంతో ముఖ్యమంత్రి అయ్యారన్నారు. పవన్ కల్యాణ్ బతుకు ఎంత అని ప్రశ్నించారు. 2009 నుంచి రాజకీయాల్లో ఉన్న పవన్ కనీసం వార్డు మెంబర్‌గాకూడా గెలవలేకపోయారన్నారు. ఇతర పార్టీల జెండాలుమోసే కూలీ పవన్ అని ధ్వజమెత్తారు. నీస్థాయికి మించి మాట్లాడితే ఊరుకోమన్నారు.

గతంలో పవన్ ఇలాగే మాట్లాడితే ఎలాంటి గతి పట్టిందో ప్రత్యేకంగా గుర్తుచేయ నవసరం లేదన్నారు. నారా లోకేష్ భార్య బ్రహ్మణి తన మామ అవినీతిని తెలుసుకోవాలన్నారు. ఆమె మాట్లాడు తున్న తీరును బట్టి చూస్తే తమ మామ దేశానికి ప్రధాని అనుకుంటున్నట్లు ఉందన్నారు. తన తాత గారి ఆఖరి క్షణాల్లో మాటలు వింటే చంద్రబాబు గురించి తెలుస్తుందన్నారు.

## ధనుష్‌రెడ్డి లాంటి పట్టుదల క్రీడాకారులలో ఉండాలి: సుమతిరెడ్డి



ధనుష్‌రెడ్డిని సత్కరిస్తున్న విహెచ్‌పి సుమతిరెడ్డి

**పుంగనూరు,సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** ఇటీవల కురుక్షేత్రలో జరిగిన అఖిల భారత కరాటే పోటీలలో కుమితే అండర్ 12 విభాగంలో దేశస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన ధనుష్‌రెడ్డి పట్టుదల అభినందనీయమని విశ్వహిందూ పరిషత్తు నాయకురాలు సుమతిరెడ్డి ప్రశంసించారు. తిరుపతి యూత్‌హాస్టల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ధనుష్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో అభినందన సభ నిర్వహించారు. రాష్ట్ర కరాటేసంఘ అధ్యక్షుడు ప్రతాప్, తిరుపతి సంఘ అధ్యక్షుడు నాయుడుల అధ్వర్యంలో జరిగిన ఈసభలోనే తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణ ఫోన్ ద్వారా బాలుడిని అభినందించారు. ఈసందర్భంగా కోచ్ మాస్టర్ రెడ్డి మహేష్, విజేత ధనుష్ రెడ్డిలను జ్ఞాపికలు, ప్రసంసాపత్రాలతో సత్కరించారు. పిల్లలలో నైపుణ్యాలు రాబట్టగలిగే గొప్పదనం కోచ్‌లు, మాష్టర్‌లదే అన్నారు. పిల్లలకు మానసిక, శారీరక ధృడత్వాలను పెంపుదల చేస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు.

## ఛత్రపతిశివాజి పాలన గుర్తుకు వస్తోంది

### బిజెపి కన్వీనర్ మదన్



పుంగనూరులో సంబరాలు నిర్వహిస్తున్న బిజెపి కన్వీనర్ మదన్‌మోహన్

**పుంగనూరు,సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** అఖండభారతావనిని అజేయంగా పరిపాలించి ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఛత్రపతి శివాజీను ప్రధాని మోదీ గుర్తుకు తెస్తున్నారని బిజెపి కన్వీనర్ గన్నామదన్‌మోహన్ అన్నారు. మోడీ 73వ జన్మదినం సంబరాలను ఆయన అధ్వర్యంలో జరిగాయి. పట్టణంలోని గోకుల్ సర్కిల్‌లో కేక్‌ను కట్‌చేశారు. కోనేరు వద్ద గల శ్రీకాశీవిశ్వేశ్వరాలయంతో పాటూ పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపరిపాలన భారతదేశానికే స్వంతమని, నేడు ప్రపంచంలో పలు దేశాలు భారత ధర్మనిరతిని అనుసరిస్తున్నాయన్నారు. భారతదేశంలో జన్మించి ఇతర దేశాల మతాలను అనుకరించే ప్రయత్నంచేసే వారు దేశద్రోహులన్నారు. మాజీ ఎమ్మెల్యే బగ్గిడిగోపాల్ మాట్లాడుతూ మోడీ మన దేశాన్ని సాంకేతిక రంగంతో పాటూ శస్త్రరంగంలో కూడా ఉన్నతిలో ఉంచారన్న విషయాన్ని గుర్తుచేశారు. నాలుగేళ్ళుగా సరిహద్దుల్లో పాక్‌కుట్రలు సద్దుమణిగాయని, కాశ్మీర్‌లో అల్లర్లు తగ్గాయన్నారు.

నోట్లరద్దుతో మనపై కుట్రలకు పాల్పడుతున్న నకిలీనోట్ల దేశాల గుట్టు రట్టయిందన్నారు. మోదీ ఒక్కరే భారతదేశాన్ని ముందుకు నడిపించే నాయకుడున్నారు. ఏబివిపి సీనియర్ నాయకుడు జిఆర్. విజయశంకర్, టివిఎస్ షోరూం అధినేత వెంకటప్రసాద్‌బాబు, పట్టణాధ్యక్షుడు మఠం బాబు, నానబాలకుమార్, నర్సింహులు తదితరులు ప్రసంగించారు.

## నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కమిషనర్‌లు



విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

విశాఖనగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఘనములకు అధిపతి శ్రీ వినాయకుడిని పూజించి పని మొదలుపెడితే ఎటువంటి కార్యక్రమాలైనా సిద్ధస్తాయని ఈసందర్భంగా వారి ఇరువురు తెలిపారు.

## గంటా నివాసం వద్ద రిలే నిరాహారదీక్షలు




## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు విజయంతంగా సాగాలి

### ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగుతాయని ఆశిస్తున్నానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు సంబంధించిన ఎజెండా అంశాలకు చర్చించేం దుకు ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నూతన భవనం గజ్‌ద్వార్‌పై జాతీయ జెండానే ఎగురవేసే ప్రత్యేక కార్యక్రమం భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర లోకసభస్పీకర్ శ్రీ ఓం బిర్లా సమక్షంలో జరిగిందని, ఇదీ ఎప్పటికీ గుర్తుండిపోయే చారిత్రక ఘట్టమని ఆయన అభివర్ణించారు. సీఎం జగన్మో హన్ రెడ్డి చొరవ తీసుకోవడంతో అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి దయాకా శాంతికి ఉచితంగా 16 కోట్ల ఇంజక్షన్ ఇచ్చేందుకు ఢిల్లీ ఎయిమ్స్ ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చిన్నారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం, తల్లికి ఉద్యోగం, ఇతరత్రా సాయం అందజేస్తున్నారన్నారు. స్కిల్ స్కాం సూత్రధారి, పాత్రధారి చంద్రబాబేనని, ప్రజా ధనం దోచేసిన వాళ్లను జైల్లో కాక మరెక్కడ పెట్టాలని ఆయన ప్రశ్నించారు. 371 కోట్ల ప్రజా ధనం ఎక్కడికి పోయిం దని సీఎం జగన్ ప్రశ్నించారని ఆయన తెలిపారు. లేని కంపెనీ ఉన్నట్లు ఫేక్ అగ్రిమెంట్లతో దోపిడికి పాల్పడ్డారని సీఎం జగన్ మండిపడ్డారన్నారు. అడ్డంగా దొరికిపోయినా అడ్డంగా వాదిస్తున్నారని అన్నారు. మరో వైపు ప్రశ్నిస్తా అన్నవడు ములాఖత్ లో మిలాఖత్ పొత్తు పెట్టుకున్నారని సీఎం జగన్ అన్నారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఇదీ ఇలా ఉండగా, రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలకు అధిపతి వినాయకుడి చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన అన్నారు.

## పొత్తులపై జనసేన దూకుడు..టీడీపీ జోష్...!!

### బీసీ వర్గాల్లో ఆందోళన ...? -టిక్కెట్లు కోసం కాపు సామాజిక వర్గంలో పోటా పోటీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

రానున్న ఎన్నికలలో పొత్తుపై జనసేన అన్యూహంగా ప్రకటించడంతో టీడీపీ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. టీడీపీతో కలిసే పోటీచేస్తామని పవన్ కల్యాణ్ ప్రకటించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశానికి దారితీసింది. ముఖ్యంగా టీడీపీ అగ్రశ్రేణి నాయకత్వానికి కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. రాజమండ్రి జైలులోఉన్న చంద్రబాబుతో ములాఖత్‌కు వెళ్లిన పవన్ కల్యాణ్ తోపాటు సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, టీడీపీ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు వెళ్లారు. ములాఖత్ తర్వాత మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ టీడీపీతో పొత్తుపై ప్రకటించడంతో ఒక్కసారిగా అక్కడే ఉన్న టీడీపీ నాయకులు ఆశ్చర్యానికి గురియ్యారని సమాచారం. టీడీపీలో సీనియర్లును పక్కను పెట్టి పొత్తుల ప్రకటన జనసేనతో చేయించడం ఏమిటినీ వర్గాలు గుసగుసలాడుకున్నాయని సమాచారం. చంద్రబాబుతో పొత్తులపై చర్చలు జరిగి ఉంటే, ఆ విషయం పార్టీ సీనియర్లుతో పోలీట్‌బ్యూరోలో చర్చించాల్సి ఉంది. సీనియర్ల అభిప్రాయం, సూచనలు తీసుకోవాలి. ఆ తర్వాత టీడీపీ, జనసేనలు సంయుక్తంగా పొత్తులపై అంశంపై ప్రకటించాలని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.కానీ జనసేన నేత పవన్ కళ్యాణ్, ఒక్కరే మాత్రమే పొత్తులపై ఆకస్మాత్తుగా ప్రకటించడంతో అక్కడ ఉన్న టీడీపీ నాయకులు విస్మయానికి గురయ్యారని పార్టీ వర్గాలు అంటున్నాయి. చాలా మంది సీనియర్లు సైతం పవన్ మిగతా 11లో

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం!





విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణార్థం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధేయ్యంగా మేయర్ గొలగాని హరివెంటకుమారి నేతృత్వంలో వైజాగ్ ఆర్కే బీచ్‌లో ఆదివారం టీం ఎకో నిర్వహించిన ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా బీజ్ క్లీనింగ్ కార్యక్రమంలో వందలాది పర్యావరణ పరిరక్షణ ప్రకృతి ప్రేమికలు మద్యన అత్యంత ఘనంగా ప్రారంభమయింది. ప్రముఖ ఇండియన్ వెయిట్ లిఫ్టర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వచ్ఛ విశాఖ గ్రాండ అంబాసిడర్ కరణం మల్లేశ్వరి జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ డా.ఎం.మల్లికార్జున జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఫ్లీట్ ఆపరేషన్న ఆఫీసర్ కె.ప్రకాష్‌గోపాలన్ ఈస్టర్న్ ఫ్లీట్ మిగతా 11లో

## సందడిగా టిఎస్సార్ జన్మదిన వేడుకలు








## 19 నుండి గోల్ఫ్‌లో పిజిటిఐ టోర్నమెంట్




ఆరిలోవ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ప్రపంచ పటంలో మరింత ఖ్యాతిని సముపార్జించే దిశగా ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌లో మొదటి సారిగా పిజిటిఐ (ప్రొఫెషనల్స్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా) అంతర్జాతీయ స్థాయి గోల్ఫ్ పోటీలు ఈ నెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గౌరవ కార్యదర్శి ఎం ఎస్ఎం రాజు తెలిపారు. ఈ మేరకు ఆదివారం క్లబ్ కార్యవర్గం మిగతా 11లో

## అమర్నాథ్ నువ్వు శాశ్వత మంత్రివి కాదు

### టీడీపీ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ది అనంతలక్ష్మి




## పిఎం విశ్వకర్మ పథకం ప్రారంభం

### -హాజరైన పలువురు ప్రముఖులు




## ఘనంగా విశ్వకర్మ పూజ వేడుకలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పెద్దగంట్యడలో నెల్లిముక్కు రామాలయం వద్ద విశ్వకర్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన గాజువాక నియోజకవర్గం ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, గ్రామ పెద్దలు గొందేశీ మహేష్‌రెడ్డి అప్పలరెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, పెంటారావు, వంశీ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట సంజీవిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అంటున్న ముత్తంశెట్టి



విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ఆరోగ్య ఏపీగా తీర్చిదిద్ది పేదలు అందరికి మెరుగైన వైద్యం అందించాలన్నదే జగనన్న లక్ష్యం అని మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండలం నిధులు 50లక్షలు రపాయలు వ్యయంతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు భవనంకి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈసందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్మిగతా 11లో

## పర్యావరణహితమైన మట్టి వినాయకునే పూజిద్దాం






## చంద్రబాబుకు మద్దతుగా ఉంటాం... చిరు అభిమానులు




నక్కపల్లి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ వారి పోరాటాలకు మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సమక్షంలో తోడుగా ఉంటామంటూ ఆదివారం కలిసిన సందర్భంలో తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి అభిమానులు ఆయనతో సమావేశమై మాట్లాడారు. గంట శ్రీనివాసరావును కలిసిన వారిలో చిరంజీవి అభిమానులు మీగడ సత్యనారాయణ మూర్తి, లంక శ్రీనివాసరావు, రాజా రమేష్, అయ్యన్నమూర్తి, వెలగా సుధాకర్, గల్లా కొండలరావు, వాసుపల్లి ఎల్లాజీ, వెంకటరమణ, క్యాసెట్ శ్రీను, జాజుల రమణబాబు, అభిమానులు ఉన్నారు.

## బలవంతపు వసూళ్లకు పాల్పడితే తాట తీస్తాం

### వినాయక చవితి పేరిట చందాలకు పాల్పడితే చర్యలే -రౌడీ షీటర్లకు టాస్క్‌ఫోర్స్ ఏసిపి త్రినాథరావు కౌన్సిలింగ్




## వైశాఖీ నృత్యోత్సవానికి ప్రేక్షకులు ఫిదా

### ఉత్సవంలో 16 సంప్రదాయ భారతీయ నాట్యరీతుల ప్రదర్శన -కళాకృష్ణ, పరిష్టన్ నుగాన్, క్రాంతీ నారాయణ్, రమణారావులకు అవార్డుల ప్రదానం



విశాఖపట్నం, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

నాట్య ములురుమంత్ర ముగ్ధం చేసయి. నృత్య ప్రదర్శనలు రసజ్ఞ హృదయలను శృతిచేసాయి. నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి ఆధ్వ్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియలో జరుగుతున్న మూఉరోజుల వైశాఖీ నృత్యోత్సవ్ తెలుగు నేల సాంస్కృతిక చరిత్రలోఓ సువర్ణాధ్యాయంగా మిగిలిపోతుంది. ఈ 15వ అఖిల భారత శాస్త్రీయ నృత్యోత్సం ప్రేక్షక హృదయలను హత్తుకుంది. ఉత్వం మూడో రోజైన ఆదివారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో ఆంధ్ర నాట్యం, మిగతా 11లో

## బాబులుకిస్తే రెండోసారి బయటపడక తప్పదుమరి



కొయ్యూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త

మండలవైసిపి అధ్యక్షపదవి మండల వైసిపినేతల్లో చిచ్చురేపినట్టు కనబడుతోంది. ఇంతవరకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి నిర్ణయాలకు కట్టుబడుతూ వస్తున్న కొంతమంది మండలవైసిపినేతలు ఈసారి తీవ్రస్థాయిలో విభేధించడానికి సిద్ధమవుతున్నారు. ఇటీవల వరకు మండలవైసిపి అధ్యక్షుడుగా పనిచేసిన జల్లిబాబులు పదవీకాలం పూర్తవడంతో రెండోదఫాకూడా మండలపార్టీ అధ్యక్షుడుగా కొనసాగించడానికి పాడేరుఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నిర్ణయించుకున్నట్టు ప్రచారం సాగడంతో ఇది మండలంలోని ఒకవర్గ వైసిపినేతలను తీవ్రాగ్రహావేశాలకు గురిచేసినట్టు కనబడుతోంది. మండలంలోని చెప్పుకోదగ్గ పదవులన్నీ రెండుసామాజిక వర్గాలకే కట్టబెడుతున్నారంటూ, భగత సామాజికవర్గం తరువాత అతిపెద్ద సామాజికవర్గంగా ఉన్న కొండదొర సామాజికవర్గనేతలపట్ల చిన్నచూపు చూస్తున్నారంటూ మండలంలోని డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు ఆగ్రహం వ్యక్తంచేయకనే చేస్తున్నారు. ఈమేరకు ఎంపిటిసి బిడిజనఅప్పారావు మండలంలోని అసమ్మతివర్గ వైసిపినేతలందరినీ ఒకతాటిపైకి తెచ్చేందుకు సమాయత్తమవుతున్నట్టు కనబడుతోంది. మండలవైసిపి అధ్యక్షుడుగా ఇంతవరకు పనిచేసిన జల్లిబాబులు పార్టీకి చేసిన సేవలేంటని, ఇతర పార్టీలకు చెందిన ఏ ఒక్కరినైనా పార్టీలో చేర్చారా? పార్టీబలోపేతానికి ఎటువంటికృషి చేసారు?అంటూ వైసిపి అసమ్మతివర్గనేతలు ప్రశ్నిస్తున్నారు. బాబులును రెండోదఫా మండలాధ్యక్షుడుగా ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించేదిలేదంటూ, ఈ విషయమై తాడోపేడో తేల్చుకోవడానికి తాము రెడీ అంటున్నారు. ఈ విషయమై ఇప్పటికే అసమ్మతివర్గనేతలంతా ఒకరికొకరు ఫోన్లద్వారా టచ్లో ఉన్నట్టు కనబడుతోంది. వీరంతా ప్రత్యేకంగా సమావేశమై ఈ విషయమై చర్చించుకునేందుకు, తమవర్గానికి ప్రాధాన్యత కల్పించేలా ఒత్తిడిచేసి, ఎంతకైనా తెగించేందుకు సమాయత్తమవుతున్నట్టు సమాచారం. మరి ఎన్నికలు సమీపిస్తున్నవేళ ఈ అసమ్మతిగళం మండలవైసిపిలో ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో? వేచిచూడాల్సిందే.

## ఉమ్మడివిశాఖ జిల్లా అంతర్ పాఠశాల హాకీ పోటీలు

### జిల్లా హాకీ బాలబాలికల అండర్-14, అండర్-17 టీమ్‌లు ఎంపిక



నక్కపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖపట్నంజిల్లా స్కూల్గేమ్స్ ఆధ్వర్యంలో నక్కపల్లిజిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో అంతర్పాఠశాల హాకీపోటీలు అలాగే జిల్లాజట్లు ఎంపిక కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయస్థానాలకు ఎంపికచేసి ఈపోటీలలో పాల్గొన్న క్రీడాకారులలో మంచిప్రతిభకనపరచిన క్రీడాకారులను ఉమ్మడి విశాఖజిల్లా టీమ్కు ఎంపిక చేసారు. ఈపోటీలలో విజేతలకు డిఈఓ విజయవెంకటలక్ష్మి, నక్కపల్లిమండల ఎంపిపిరత్నకుమారి వీరి చేతులమీదుగా బహుమతి ప్రధానం చేసారు. ఇక్కడ ఎంపిక చేసిన బాలబాలికల టీమ్లో జిల్లాఆంధ్రప్రదేశ్ అంతర్జిల్లాల హాకీపోటీలలో పాల్గొంటారని విశాఖ, అనకాపల్లి జిల్లాస్కూల్గేమ్స్ కార్యదర్శి టినాగేశ్వరరావు, ఎంవినాగేశ్వరరావు, హైస్కూలు హెచ్ఎం రాణిలలిత వీరంతా తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి విశాఖజిల్లాస్కూల్ పీడీలు ఈపోటీలను ఆర్గనైజేషన్ చేసిన బిఎస్హాకీఫౌండర్ బలిరెడ్డిసూరిబాబు, మాజీసర్పంచ్ కల్పన, కోచ్రాంబాబు, కోచ్పీటర్, రామచంద్రరావు, నానాజీ, లోవకన్నా, రంజిత్,ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డిమెట్ట శ్రీలక్ష్మీగణపతి దేవస్థానంలో నవరాత్రి పూజాకార్యక్రమాలు



నక్కపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రాభక్తుల ఆరాధ్యదైవం ఒడ్డిమెట్ట శ్రీలక్ష్మీగణపతి దేవస్థానంలో ఈనెల 18నుండి 26వతేదీ వరకూ జరగనున్న వినాయకనవరాత్రుల మహోత్సవాలకు భక్తులు స్వామిని దర్శించుకుని కృపాకటాక్షాలు పొందవలసిందిగా దేవస్థానం ఇవో నరిశేవెంకటాద్రి విజ్ఞప్తి చేసారు. ఆదివారం ఈసంధర్భంగా ఇవో నరిశేవెంకటాద్రి తెలియచేస్తూ 18వతేదీ సోమవారం వినాయకచవితి ఉత్సవములో భాగంగా ఉదయం 5గంటల30నిమిషాలకు శ్రీస్వామివారి అభిషేకం, అష్టోత్తరపూజ పూజఅనంతరం దర్శనం ఉంటుందన్నారు. మరుసటిరోజు 19వతేదీ ఉదయం పత్రిపూజ, 20వతేదీన ఉదయం పంచామృతఅభిషేకం, 21వతేదీ ఉదయం సహస్రార్చన 22వ తేదీన ఉదయం కుంకుమపూజ, 23వ తేదీన ఉదయం బిల్వార్చన, 24వతేదీన ఉదయం సరస్వతిపూజ 25వతేదీ ఉదయం ఏకాహం, 26వ తేదీ శ్రీస్వామివారికి ఊరేగింపు జరగనున్నట్లు తెలిపారు. అర్చకులు జయంతిగోపాలకృష్ణ వారిచే భక్తులు తమగోత్రనామాలతో పూజలు చేయించుకోవలసిందిగా తెలిపారు. గ్రామపెద్దలు సహకారంతో నిర్వహిస్తున్న వినాయకనవరాత్రుల మహోత్సవాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమకోర్కెలు ఈడేర్చుకోవలసిందిగా ఇవో నరిశేవెంకటాద్రి ఈసంధర్భంగా తెలియచేసారు.

## జనసేన, టిడిపి పొత్తు మరిఎవరికో టిక్కెట్



కొయ్యూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త

ప్రస్తుత రాష్ట్రరాజకీయపరిస్థితులను బట్టి జనసేన, టిడిపిపొత్తు చారిత్రాత్మక అవసరమని అంతాభావిస్తున్న సమయంలో పాడేరుటిడిపి టికెట్ ఆశావహులకు మాత్రం ఇది మింగుడుపడని పరిస్థితిలా తయారైనట్టు ప్రచారం సాగుతుంది. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారవైసిపి అభ్యర్థిగా దాదాపు ప్రస్తుత సిటింగ్ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి పేరు దాదాపుగా ఖరారైనట్లు ఆ పార్టీవర్గాల్లో గట్టిప్రచారం సాగుతోంది. ఇటీవల పాడేరు పర్యటనకు వచ్చిన వైసిపిఅధినేత వైయస్జగన్రెడ్డి కూడా భాగ్యలక్ష్మి పాడేరు వైసిపిటికెట్ అంటూ నొక్కివక్కాణించి చెప్పినవిషయం తెలిసిందే. ఇక టిడిపిలో టికెట్టే మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి పేరుప్రచారంలో ఉండగా జికెవీధిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్తో పాటు పార్టీలోని ఒకరిద్దరికన్నే, అలాగే ఒక రిటైర్డ్ ఉన్నతోద్యోగి పేరు పరిశీలనలో ఉన్నాయంటూ పార్టీలో గుసగుసలు వినబడుతున్నాయి. తమకే టికెట్టు వస్తుందంటే, కాదు తమకే టికెట్ వస్తుందంటూ రెండువర్గాలు పోటీపడుతూ, పరోక్షంగా విమర్శలు చేసుకుంటూ ఇంటిపోరుకు తెరతీసారు. ఈ పరిణామం కార్యకర్తలకు మింగుడుపడక పోయినప్పటికీ నేతలతీరును బాహాటంగా ఎండగట్టే ధైర్యంచేయలేక ఊరుకుండిపోయారు. పొత్తులోభాగంగా పాడేరు జనసేనకే కేటాయిస్తే, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి వంపూరుగంగులయ్యకే టికెట్ వరిస్తుందని భావిస్తున్నారు. దీనితో పొత్తులో పాడేరు నియోజకవర్గం ఏపార్టీకి కేటాయించబడుతుందోనంటూ అంచనాలు వేస్తున్నారు. పొత్తులో పాడేరు జనసేనకు కేటాయిస్తే, ఇంతవరకు టిడిపిలో టికెట్కోసం పోటీపడిన నేతలుకూడా పొత్తు ధర్మాన్నిపాటించి జనసేన అభ్యర్థి గెలుపుకు కృషిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తంమీద టిడిపి,జనసేన పొత్తు ఈ రెండుపార్టీలకు ఎన్నికలలో లబ్ధిచేకూర్చేలా కనబడుతుంటే, పాడేరు టిడిపి ఆశావహులకు మాత్రం నిరాశ మిగల్చనుందా?అన్న చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా పాడేరును పొత్తులో టిడిపికే కేటాయించవచ్చునేమో?నన్న చర్చకూడా లేకపోలేదు. ఇది జరిగితే జనసేన ఆశావహులకు నిరాశ తప్పదు.

## మట్టివినాయక ప్రతిమలతోనే పర్యావరణ హితం:ఎమ్మెల్యే గణేష్



మాకవరపాలెం సెప్టెంబరు 17 ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతనతోపాటు ప్రతీ వ్యక్తి పర్యావరణ సమతుల్యత భావనతో ఉండాలని స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ అన్నారు.ఈమేరకు ఆదివారం మండలంలోని కొండల అగ్రహారం సమీపంలో ఉన్న శ్రీశారదాంబ ఫిల్లింగ్ సెంటర్(పెట్రోల్బంకు) యజమాని కన్నూరినాయుడు(బంకునాయుడు)ఆధ్వర్యంలో మట్టివినాయక ప్రతిమలను ఉచితంగా అందజేసారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా వినియోగదారులకు ఈసందర్భంగా ఎమ్మెల్యే పర్యావరణ హితంకోరి ఇటువంటి మట్టివినాయక ప్రతిమలను పలువురు అందజేయడం అభినందనీయమన్నారు. శ్రీశారదాంబ ఫిలింగ్సెంటర్ యజమాని కన్నూరినాయుడు(బంకునాయుడు)కుటుంబం నభ్యులతో ప్రతీ ఏటా ఈమట్టివంపిణీ కార్యక్రమం చేపట్టడం పలువురికి ఆదర్శనీయమూ నిలుస్తారన్నారు. వినాయక నిమర్జన సమయంలో మట్టివినాయక ప్రతిమలు నీటికరిగిపోయి ఎటువంటి హాని జరగదన్నారు. అదే రసాయనాలతో తయారుచేసిన వినాయక ప్రతిమలు వలన నీటి కలిషితమవడంతో నీరు కలుషితమై తద్వారా పర్యావరణం పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో శారదాంబ ఫిల్లింగ్ సెంటర్(బంకు) యజమాని కన్నూరినాయుడు మాట్లాడుతూ ఈ పెట్రోల్బంకు పరిధిలో గత కొన్నేళ్లుగా మట్టివినాయక ప్రతిమలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.శారదాంబ ఫిల్లింగ్ సెంటర్(పెట్రోల్బంకు) పరిధిలో 5వందల మట్టివినాయక ప్రతిమలు అందజేసినట్లు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండలవైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు సెంట్రల్బ్యాంక్ మాజీ డైరెక్టర్ పెట్ల బధ్రాచలం వైసిపి జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్వాకం.. గ్రామాలమధ్య వివాదం



కొయ్యూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త

ఓ రోడ్డు కాంట్రాక్టర్ చేసిన నిర్వాకం, రెండుగ్రామాల మధ్య వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఇటీవల మండలంలోని డౌనూరుపంచాయితీ, జోడుమామిడి గ్రామానికి నిమ్మలపాలెం గ్రామంనుండి గ్రావెల్రోడ్డు నిర్మించడం జరిగింది. అయితే కాంట్రాక్టర్ ఈ రోడ్డుపై ఉపయోగించవలసిన తూరలు (కల్వర్టు) నిర్మించకపోవడంతో నిమ్మలపాలెం గ్రామానికిచెందిన రైతులసాగుభూమికి సాగునీరు కాలువనుండి అందడానికి ఈ గ్రావెల్రోడ్డు అడ్డుగా ఉంది. దీనితో ఈ రెండు గ్రామాలమధ్య వివాదం నెలకొంది. అయితే జోడుమామిడి గ్రామస్థులు చొరవతీసుకుని నిమ్మలపాలెం రైతులు తమ సొంతఖర్చులతో తూరలు వేయడం జరిగింది. దీనితో తాత్కాలికంగా వివాదం పరిష్కారమైనప్పటికీ కాంట్రాక్టరు కలుగజేసుకుని అసంపూర్తిగా ఉన్న గ్రావెల్రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఇరుగ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

## చిక్కాలకు వైసిపి పెద్దపీట

### చిక్కాలకు మండల అధ్యక్ష పదవి ఇవ్వడంపై అభిమానుల ఆనందోత్సవాలు



పాయకరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలవైసిపి నూతనఅధ్యక్షులు చిక్కాలరామారావు అనకాపల్లిజిల్లా పాయకరావుపేట మండలం గ్రామానికి చెందినవారు. చిక్కాలరామారావుకు వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ ఆదినుంచి అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే ఉంది. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిక్కాలరామారావుకు అనకాపల్లి విశాఖ ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహామండలి అభివృద్ధి కమిటీ చైర్మన్ పదవితోపాటు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా నియమించి రామారావుకు పార్టీలో పెద్దస్థానం కల్పించారు. 2014 తర్వాత జరిగిన జెడ్పీటిసి ఎన్నికల్లో వైసిపి చిక్కాలరామారావు జెడ్పీటిసిగా టికెట్ ఇచ్చింది. ఈయనపట్ల మండలంలో ఎవరికీ వ్యతిరేకభావాలు లేవు, గతంలో కొద్దిరోజులు ఎమ్మెల్యే గొల్లబాబూరావుతో విభేదించినప్పటికీ మళ్ళీవీరిమధ్య ఉన్న అపోహలు తొలగిపోయి కలసికట్టుగా కార్యక్రమాలు చేస్తున్నారు. కాపుసామాజిక వర్గానికి చెందిన రామారావుకు నియోజకవర్గంలోని కాపులతో పాటు ఎస్సీ, బిసి సామాజిక వర్గాలతోకూడా తత్సంబంధాలు ఉన్నాయి. ప్రస్తుత రాజకీయసమీకరణల నేపధ్యంలో పాయకరావుపేట మండలానికి సమర్ధుడైన నాయకుడు రామారావు అని వైసిపి ప్రభుత్వం గుర్తించి ఈయనకు రెండుపదవులు ఉన్నప్పటికీ అదనంగా పాయకరావుపేట మండల అధ్యక్షపదవిని కూడా ప్రభుత్వం ఎంతో నమ్మకంతో కట్టబెట్టింది. మండలంలో అరట్లకోట, మంగవరం, సత్యవరం, ఎంఎస్పేట, గుంటపల్లి, పిఎల్పురం, శ్రీరాంపురం, పాల్తేరు తదితర గ్రామాల్లో కాపుసామాజికవర్గం ఓటర్లు ఎన్నికల్లో ఎక్కువ ప్రభావితం చేస్తారు. అయితే పవన్కళ్యాణ్ సియం అభ్యర్థి అయితే ఈగ్రామాల్లో భారీగా జనసేనకు ఓటింగ్పడే అవకాశాలు ఉన్నాయి. పాయకరావుపేట టికెట్ జనసేన, టిడిపి ఎవరికి ఇస్తారన్న దానిపై కూడా కాపు సామాజికవర్గం ఓటింగ్ డిసైడ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో పేటవైకాపా అభ్యర్థి గొల్లబాబూరావు 39వేల ఓట్లతో ప్రత్యర్థులపై సాధించిన విజయంలో చిక్కాల రామారావుకీలకపాత్ర ఎంతో ఉంది. సౌమ్యుడుగా పేరుపొందిన చిక్కాలరామారావుకు గ్రామీణప్రాంతాలలో మంచి పట్టుఉంది. ఈనేఫధ్యంలో చిక్కాలరామారావు అయితేనే వైసిపికి మంచి ఓటింగ్సాధించే అవకాశాలు ఉన్నాయని పార్టీ అధిష్టానం భావించి ఆయనకు మండలఅధ్యక్షపదవి ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుంది.

## భారత్ కోజానో క్విజ్‌పోటీలలో ప్రతిభసాధించిన శ్రీప్రకాష్ విద్యార్థులు



పాయకరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

భారత్ కోజానో క్విజ్ బ్రాంచి పోటీలలో సీనియర్సు అలాగే జూనియర్సు విభాగాలలో శ్రీప్రకాష్ విద్యార్థులు తమ సత్తాచాటారు. భారత్వికాశ్ తుని వారిచే రెడ్క్రాస్ భవనంనందు నిర్వహించిన ఈపోటీలలో పాయకరావుపేట, తుని పరిసరప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 60మంది విద్యార్థులు సీనియర్సు, జూనియర్సు విభాగాలలో పోటీపడగా సీనియర్సు విభాగంలో 10వ తరగతి విద్యార్థినులు ఇ.హర్షిత, ఆర్లలితశరణ్య, ప్రధమస్థానాన్ని అలాగే జూనియర్సు విభాగంలో 8వతరగతి విద్యార్థి అజితేష్ త్రిపాఠి,7వతరగతి విద్యార్థి కెఎన్ఎస్ జిగణేష్పార్ధు ప్రధమస్థానాన్ని సాధించి విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హతసాధించారు. ఈసంధర్భంగా జరిగిన కార్యక్రమంలో భారత్వికాశ్ పరిషత్ కార్యదర్శి మాట్లాడుతూ భారత్కోజాన్ క్విజ్పోటీలలో గతేడాది కూడా ఎంతోమంది పాల్గొన్నారని శ్రీప్రకాష్ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారని ఈఏడాదికూడా నిర్వహించిన పోటీలలో శ్రీప్రకాష్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను శ్రీప్రకాష్ సంస్థ యాజమాన్యం సిహెచ్వికె నరసింహారావు,సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ప్రిన్సిపాల్ మూర్తి అభినందించారు.

## వినాయక మట్టివిగ్రహాలను ప్రోత్సహించేవారికి ప్రభుత్వం అవార్డులు ఇవ్వాలి:తోటనగేష్



పాయకరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

కాలుష్యరహిత మట్టివిగ్రహాలను తయారుచేసి వాటిని ప్రజలకు ఉచితంగా అందచేస్తున్న వారిలో మంచివారిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం వారికి అవార్డులు ఇవ్వాలని బిజెపిరాష్ట్రనాయకులు తోటనగేష్ కొత్తప్రతిపాదన తీసుకువచ్చారు. ఆగష్టు 15వతేదీ రిపబ్లిక్ సంధర్భంగా మంచిసేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్రప్రభుత్వం గుర్తించి వారికి ఉత్తమసేవల అవార్డులను అందచేస్తుందని అదేవిధంగా రాష్ట్రాన్ని కాలుష్యకోరలనుంచి రక్షించే ప్రయత్నంలో భాగంగా మట్టివిగ్రహాలను అందిస్తున్న వారందరిని ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం స్థానిక గ్రంధాలయం వద్ద శ్రీనివాస్ అనే యువకుడు ఏర్పాటుచేసిన మట్టివిగ్రహాలను జిల్లా గ్రంధాలయమాజీ చైర్మన్ తోటనగేష్, వైఎస్సార్ సిపి జిల్లాప్రచారవింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా పంపిణీచేసారు. ఈకార్యక్రమంలో మజ్జూరినారాయణరావు, యాళ్ళవరహాలబాబు, కర్రిశ్రీను తదితరులు ఉన్నారు.

## నిభందనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవ్ :పేట సిఐ అప్పలరాజు



పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

వినాయకచవితి వేడుకలను భక్తిశ్రద్దలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పాయకరావుపేట సిఐఅప్పలరాజు సూచించారు. నిభందనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. చవితి సంధర్భంగా పేట మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అలాగే గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను పెడితే సంఘం ,అధ్యక్షులకు చెందిన చిరునామా ఫోన్నెంబర్ సంఘంలోగల సభ్యులపేర్లు, వాలంటరీ వివరాలు విగ్రహప్రతిష్ట జరుపువిగ్రహం యొక్క ఎత్తు, సాంస్కృతిక కార్యక్రమాలు వివరాలు నిమజ్జనం తేదీ ప్రాంతం విగ్రహం తీసుకువెళ్ళే దారిపై అధికారుల అనుమతి పత్రం విద్యుత్అధికారుల అనుమతి మైక్పర్మిషన్లు, చలానాపత్రంతో పాటుగా గ్రామ సర్పంచ్ల ద్వారా గ్రామస్తులకు పైవిషయాలన్నీ ముఖ్యంగా సిఐ అప్పలరాజు ఈసంధర్భంగా తెలియచేసారు.

## బ్రహ్మకడిగిన పాదం

### ఉపమాక క్షేత్రంలో వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నక్కపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

జిల్లాలో ఏకైక ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక కల్కి వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయంనుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఆచార వ్యవహారాలు సంప్రదాయాల మేరకు దాతలు భక్తులు భాగస్వామ్యంతో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ప్రారంభసూచికంగా మాఢవీదులలో కావడి ఊరేగింపు ఉత్సవం జరిగింది. అనంతరం ఆలయంలో ఉన్న క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిత్యహోమాలు చేపట్టారు. ఈనెల 26వతేదీ వరకూ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని అన్నారు. 26వతేదీన పూర్ణాహుతి, వినోదోత్సవం, కంకణ విసర్జన. చూర్ణోత్సం, అవబృందంస్నానంవంటి కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని చెప్పారు. బ్రహ్మోత్సవాలు పదిరోజులూ పగలు రాత్రి సమయాలలో స్వామివారి తిరువీదిసేవలు జరుగుతాయని అన్నారు.బ్రహ్మోత్సవాలలో స్వామి దర్శనంతో విశేషఫలితం సాక్షాత్తూ బ్రహ్మదేవుడే స్వామి వారికి నిర్వహించే ఉత్సవాలనే బ్రహ్మోత్సవాలు స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన బ్రహ్మోత్సవాలలో ఉపమాక కల్కివేంకటేశ్వరస్వామివారిని దర్శించుకోవడం వలన ఎన్నోవిశేషఫలితాలు వస్తాయని ఆలయ ప్రధానఅర్చకులు ప్రసాదాచార్యులు చెప్పారు. ఈ బ్రహ్మోత్సవాలలో ఉపమాక వెంకన్నను దర్శించుకోవడం వలన గ్రహదోషాలు నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు.

## జీపు డ్రైవర్లు ఖచ్చితంగా యూనిఫాంలు వాడాలి


### శ్రీ మోదమాంబ మోటార్ జీపు ఓనర్స్,వర్కర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు : ఎల్ చిన్ని



పాడేరు, సెప్టెంబర్ 17, ప్రబాతవార్త

ప్రైవేటు జీపులు నడిపే డ్రైవర్లు ఇక మీదట ఖచ్చితంగా యూనిఫాంలు వేసుకొని జీపులనునడపాలని శ్రీ మోదమాంబమోటార్ జీపుఓనర్స్ ,వర్కర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్,చిన్ని స్పష్టం చేసారు. ఆదివారం పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు ఆవరణలో అల్లూరి జిల్లా శ్రీ మోదమాంబమోటార్ జీపుఓనర్స్, వర్కర్స్ అసోషియేషన్ సమావేశం అధ్యక్షులు చిన్ని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చిన్ని ప్రైవేటు జీపు డ్రైవర్లు,యజమానులను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో పాడేరు,అరకు ప్రాంతాలు గ్రామీణ ప్రాంతంలో ఉండేవని దీంతో ప్రైవేటు జీపుల టిక్కెట్ సర్వీసులు పరిస్థితి వేనేగా ఉండేదని అయితే పాడేరు జిల్లా కేంద్రం కావడంతో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,జడ్జి,ఎఎస్పీ,డిఎస్పి,ప్రాజెక్టు అధికారి, సబ్కలెక్టర్ ఇతర జిల్లా స్థాయి అధికారులు ఉండటం వలన దీంతో ప్రైవేటు జీపు టిక్కెట్ సర్వీసుల్లో మార్పులు అవసరం ఉందన్నారు. టిక్కెట్ సర్వీసులు చేసే డ్రైవర్లు ప్రమాణికుల పట్ల అధికారుల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తున్నట్టు ఫిర్యాధులు వసు_న్నాయని టిక్కెట్ సర్వీసులు చేస్తున్న డ్రైవర్లు ప్రవర్తన మార్చుకోవాలసిన అవసరం ఉందన్నారు.ప్రతీ ఒక్కరితో గౌరవ పధంగా ప్రవర్తివంచాలని చిన్ని సూచించారు. అలాగే ఎవరితో మాటలు పడకుండా నిబందనలు ప్రకారమే సర్వీసులు చేసి అందరి మన్ననలు పొందుతూ అధికారులు,ప్రయాణికుల ప్రశంసంలు అందుకోవాలన్నారు. ఈసమావేశంలో యూనియన్ ప్రతినిధులు అప్పారావు,వెంకట్,నాగరాజు, నాయుడు,గోవింద్,మత్స్యలింగం, రాజు,తిరుమలనాయుడు,కె.రవి,మోహన్,సురేష్,రామారావు,బలరాము,పెంటారావు,అచ్చుతరావు,ఆర్. కార్తిక్,ఎస్.లక్ష్మణరావు,సతీష్ పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న జీపు యజమానులు,డ్రైవర్లు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కొలువు దీరనున్న భారీ ఎత్తు గణనాధులు



గాజువాక,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన భారీ గణపతి విగ్రహాలు సోమవారం వినాయక చవితి సందర్భంగా గాజువాకలో కొలువు దీరనున్నాయి. గాజువాక నియోజకవర్గంలోని బి.హెచ్.పి.వి గ్లోబెక్స్ సమీపం వద్ద, లంకా మైదానం వద్ద ఏర్పాటు చేసిన ఈ భారీ ఎత్తు గణపతి విగ్రహాలు ఒకటి 117అడుగులు కాగా, మరోకటి 112 అడుగులుగా నిర్వాహాకులు చెబుతున్నారు. బి.హెచ్ .పి.వి సమీపం గ్లోబెక్స్ వద్ద శ్రీశ్రీశ్రీ మహాగణపతి యువజన సేవాసంఘం ఆద్వర్యంలో 112 అడుగుల ఆయుష్ గణపతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని, 21రోజులుపాటు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహాకులు తెలిపారు. ప్రతీరోజు విఘ్నేశ్వరునికి స్మార్త పురోహితులు చండి ఉపాసకులు మంగిపూడి లక్ష్మణశాస్త్రి చేతులుమీదుగా హోమాలు,ప్రత్యేక పూజలు జరుగుతాయని నిర్వాహాకులు తెలిపారు. ఈనెల 18వ తేదీ సోమవారం సాయంత్రం5గం.లకు విగ్రహ్ ప్రతిష్టతో మొదలై వచ్చే నెల అక్టోబర్ 7వతేదీవరకు ప్రత్యేక పూజలతో ఆరాధించి అనంతరం 8వతేదీన పసుపు కుంకుమ, పాలతో విగ్రహ్ నిమజ్జనం జరుగుతుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని, స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు ఉత్సవ కమిటీ చైర్మన్ బచ్చుల త్రిమూర్తులు తెలిపారు. ఇది ఇలా ఉండగా..........భారీ ఎత్తు విగ్రహం ఏర్పాటు వలన భక్తులకు ఒరిగిందేమిటి అని కొంతమంది అస్తికుల ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం భక్తి ముసుగులో, దేవుడి పేరుతో భక్తజనాన్ని దోచుకోవడానికేనని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఏడాది అధికారులను తప్పుదారి పట్టించి, నిబంధనలను తుంగలోతొక్కి గాజువాకలో ఇటువంటి భారీ కార్యక్రమాలతో నిర్వాహాకులు లక్షలు నొక్కేస్తున్నారని, అందులో బాగా ఆరితేరిన వ్యక్తి బచ్చుల త్రిమూర్తులు అని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. నిబంధనలను బేకాతరు చేస్తూ వినాయక చవితి పేరుతో ప్రాంగణమంతా వందల సంఖ్యలో పలు స్టాల్స్, ఎగ్జిబీషన్, ఫుడ్ కోర్ట్సు ఏర్పాటు చేసి అధిక ధరలతో భక్త జనం జేబులకు చిల్లులు పెట్టి అందినకాడికి దోచుకోవడానికే ఈ విగ్రహ ప్రతిష్ట అని కొంతమంది భక్తులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైన నిర్వాహాకులు నిజస్వరూపం మరికొద్దిరోజులలో బయటపడడం ఖాయం అని పలు ప్రజా సంఘాలు అభిప్రాయాన్ని వ్యక్తం చేసాయి.

## కొనుగోలుదారులతో కిటకిటలాడిన మార్కెట్



గాజువాక,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

హిందువుల తొలి పండగ వినాయక చవితి సందర్భంగా ఆదివారం కొనుగోలుదారులు అమ్మకందారులతో గాజువాక మార్కెట్ కిటికిటలాడింది. తెల్లవారు జామునుంచే మొదలైన అమ్మకాల సందడి అర్ధరాత్రి వరకు కొనసాగింది. గాజువాక మార్కెట్తో పాటు ప్రధాన రహదరికి ఇరువైపుల పూజా సామగ్రి, వినాయక ప్రతిమలు అమ్మకాలతో గాజువాక మార్కెట్ అంతా ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. . అయితే చవితికి అవసరమగు పూజా సామగ్రి ధరలు మాత్రం సామాన్యులకు అందని ఎత్తులో ఉండడంతో కొనుగోలుదారులు పెదవి విరిచారు. ధరలు నియంత్రణ లేకపోవడంతో అమ్మకం దారులు అడిందే ఆట..పాడిందే పాటల సాగింది. ఎంతచెబితే అంత కొనే పరిస్థితి నెలకొనడంతో అమ్మకం దారులకు మేలు...కొనుగోలుదారుల జేబులకు చిల్లులు అన్నట్లు సాగింది. టెంకాయ ఒకటి 50రూ.కాగా డజను పువ్వులు 30నుంచి 40రూ.ధర పలికింది. ప్రతీ పండగకు అమ్మకం దారులు కొనుగోలుదారులను నిలువు దోపిడి చేస్తున్నారని, దీనిని నియంత్రించాలని, సాదారణ రోజులలో ఉండే ధరలకే పండగ రోజులలో కూడా పూజా సామగ్రి అందుబాటులో ఉండేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భక్త జనం కోరుతున్నారు.

## చంద్రబాబు జైలు నుంచి బయటకు రావాలని జుబా నమాజ్




చోడవరం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు గురై జైలులో వున్నారు. జైలు నుంచి త్వరగా విడుదల కావాలని మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పదంలో నడపాలని కోరుకుంటూ వడ్డాది మసీదులో జుబా నమాజ్ నిర్వహించారు. చోడవరం నియోజకవర్గం టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్రాజు నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్యబాబు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లునాయుడు బొండా జగన్నాధం అనకాపల్లి జిల్లా తెలుగు యువత సిరిగిరిశెట్టి శ్రీరామ్మూర్తి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వల్లి మరియు జనసేన మండల అధ్యక్షుడు పీఎస్నాయుడు, తుంపాల రమేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమూల్ డెయిరీ ఆధ్వర్యంలో జగనన్న పాలవెల్లువ



చోడవరం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త

జగనన్న పాలవెల్లువలో భాగంగా అమూల్ డెయిరీకి పాలు పోసిన వారికి ఒక్కొక్కరికి రూ.45వేల చొప్పున రుణం కోఆపరేటివ్ బ్యాంకు నుంచి మంజూరు చేశారు. పాలు పోస్తూ అమూల్ డెయిరీకి పేమెంట్లో రికవరీ చేసుకోవడానికి ఒప్పందంతో ఈ రుణాలు మంజూరు చేయడం జరుగుతోంది. కావున రైతులంతా కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రుణ డబ్బులును మూడెడ్ల మహాలక్ష్మీ శంకరరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ సెక్రటరీ చినబాబు, అమూల్ డెయిరీ సెక్రటరీ కంఠంరెడ్డి రమాదేవి, వైసీపీ నాయకులు సచివాలయ కన్వీనర్ జంపా నగేష్, కంఠంరెడ్డి అంజి, మజ్జి వెంకటరమణ, చింతల గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## మండల వైసిపి నూతన అధ్యక్షుడు శ్రీనువాసు సత్కారం



మాకవరపాలెం సెప్టెంబరు 17 ప్రభాతవార్త

మాకవరపాలెం మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులుగా రుత్తల శ్రీనివాసు నియమించడపట్ల సర్వత్రా హర్షం వ్యక్తపరుస్తున్నారు. ఈమేరకు అదివారం స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సత్యన్నారాయణ తన చాంబరులో నూతనంగా అధ్యక్షులుగా నియామకం అయిన శ్రీనివాసును అభినందించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో గత కొంతకాలంగా మాకవరపాలెం మండలపార్టీ అధ్యక్షులుగా పనిచేసిన శ్రీనివాసు పార్టీ ప్రతిష్టకు ఎంతో కృషిచేసారని ఎంపిపి తెలిపారు. రెండవపారి పార్టీఅధ్యక్షునిగా ఎంపికయిన వాసు మండలంలోని వైసిపి నాయకులందరికి కలుపుకొని మరింత పార్టీ అభివృద్ధి చేస్తారని అశిస్తున్నట్లు ఎంపిపి తెలిపారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షునిగా నియామకం అయిన వాసు మాట్లాడుతూ మండల వైఎస్సార్పార్టీ అధ్యక్షులుగా తనకు భాధ్యతలు అప్పగించిన జిల్లాపార్టీ నాయకత్వానికి అభినందనలు తెలిపారు. మరి ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే పెట్లఉమాశంకర్ గణేష్గారి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తనపై పార్టీ నమ్మకంతో అప్పడించిన భాధ్యతన త్రికరణ సుద్ధిగా పనిచేస్తాన్నారు. గౌరవ ఎమ్మెల్యేగారి సహకారంతో మండంలోని అన్ని గ్రామాలు నుంచి వైసిపి బలోపేతానికి తనవంతుగా శక్తివంచనల ఏకుండా కృషిచేస్తాన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసును ఎంపిపి,వైసిపి సీనియర్ నాయకులు శాలువ ఘణంగా సత్కరించారు.

## చేతివృత్తులవారికి ప్రధానిమోదీ అండ



పాయకరావుపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

విశ్వకర్మ జయంతి సంధర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రంలో వివిధరకాల చేతివృత్తి పనివారికి 18రకాల స్కీములు ప్రవేశపెట్టి ఉచితంగా డబ్బులు ఇచ్చే ప్రక్రియకు ఈరోజు నాంది పలికారని బిజెపిమాజీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు తోటనగేష్ అన్నారు.ప్రతిఒక్కరూ ఈసదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఎవరికైనా ఆన్లైన్లో ధరకాస్తు చేయడం చేతకాకపోతే తన ఇంటివద్ద ఆన్లైన్లో అప్లోడ్ చేయడం కోసం ఒకవ్యక్తిని ఏర్పాటుచేసామని ఆయనను సంప్రదించాలని కోరారు. మోదీ పుట్టినరోజుసంధర్భంగా తోటనగేష్ నివాసంలో ఆదివారం నిరుపేదలకు నిత్యావసర సరుకులు నగేష్ పంపిణీచేసారు. అనంతరం అనేకమంది చేతివృత్తులవారికి సన్మానం చేసారు.ఈసంధర్భంగా నగేష్ మాట్లాడుతూ దేశంలో అయోధ్యనగరాన్ని పెద్దనగరంగా మోదీ తీర్చిదిద్దుతున్నారని ఏడాదికి 5కోట్లమంది అయోధ్యను సందర్శించే విధంగా మోదీ ఏర్పాటు చేయడం గర్వించతగ్గ విషయంగా అన్నారు. దేశంలో ఇప్పటివరకూ మనరాష్ట్రంలో తిరుపతి ఉందని అంతకన్నా పెద్ద అయోధ్య ఆలయాన్ని ప్రధానమంత్రి మోదీ తీర్చిదిద్దడం ప్రతి హిందువు హర్షించతగ్గ విషయంగా చెప్పారు. కార్పెంటర్సు రాష్ట్రనాయకులు నర్సింహమూర్తి మాట్లాడుతూ చేతివృత్తుల వారికి ఈస్థాయిలో గుర్తింపు ఇచ్చిన ఏకైక వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తోటనగేష్ చేతివృత్తులవారికి అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణులు చేతివృత్తుల పనివార్లు తోటనగేష్ను సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు రవిరాజు, మంచాలగాంధీ, శ్రీరంగంరమేష్, ఇంజరపుసూరిబాబు, దేవాదిమంగాదేవి, కేశనకుర్తిసత్తిబాబు, పెంకేశ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



పాడేరు,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

విశ్వకర్మ జయంతి పురష్కరించుకుని పాడేరు పట్టణంలో విశ్వబ్రహ్మణి సంఘం ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో స్వామి వారి పల్లకీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ ఊరేగింపు స్థానిక ఆలయం నుంచి పాడేరు పట్టణ పురవీధులు గుండా పల్లకీ ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణీ సంఘం పాడేరు అధ్యక్షులు కొమ్మోజి వెంకటరమణ,గౌరవ అధ్యక్షులు సున్న సత్తిబాబు,దిమిలిఅప్పారావు రమణ,సురేష్,నానాజీ,"నకరాజు,సంతోష్,మధు,రాజు,ఆచారీ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అలాగే విశ్వకర్మ జయంతి సందర్భ ంగా బుజ్జి ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధ కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఘనంగా వీఎస్ఎస్‌హెచ్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమావేశం



విశాఖపట్నం. సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

నగరంలోని రాంనగర్ దగ్గర విశాఖ సేవా సదన్ హైస్కూల్ కి చెందిన పూర్వ విద్యార్థుల సమావేశం నగరంలోని ఓ హోటల్లో ఘనంగా నిర్వహించారు ఆ పాఠశాలలో 1992-93 సంవత్సరములో పదో తరగతి చదవుకున్న విద్యార్థులంతా గేట్ టుగేదర్ పేరుతో ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారంతా ఆడుతూ పాడుతూ రోజంతా సరదాగా గడిపారు. తామంతా పదో తరగతి చదివి 30సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నట్లు ఆ విద్యార్థుల సంఘం అధ్యక్షులు స్థానిక వైసీపీ నేత సంపంగి సురేష్ బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏయమూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె శ్రీనివాసరావు ఆ పాఠశాల అప్పటి ప్రధానోపాధ్యాయులు వి వి రమణ మూర్తి ఇతర అధ్యాపకులు జి నరసింహ వివి రమణ బి కృష్ణవేణి, బి వి శారదా సాయిలక్ష్మీలతో పాటూ పూర్వ విద్యార్థులు బాలాజీ చంటి మహేష్ సూర్యం సీతయ్య, రవిశేఖర్ , రాజయరెడ్డి అజయ్ రాజ్, కుమార్‌రాజా పీకే ఎం లక్ష్మి, కె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీ విశ్వకర్మ భగవానుల జయంతి పంచరాత్రి మహోత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



విశాఖ నగర విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘాల సహాయ సహకారాలతో ఈనెల 17వ తేదీ నుంచి 23 వ తేదీ వరకూ జరిగే శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుల జయంతి పంచరాత్రి మహోత్సవాలు ఆదివారం అతి వైభవంగా ప్రారంభించారు. తొలుత స్థానిక శ్రీ వీరబ్రహేంద్ర స్వామి వారి ఆలయంలో విశ్వకర్మ భగవానుని పంచలోహ ఉత్సవ విగ్రహానికి విగ్రహ దాతలైన కోసూరి పాపారావు దంపతులచే విశేష పూజలు నిర్వమించారు. టౌన్ హాల్ రోడ్డులో నిర్మించిన ఉత్సవ మండపం వరకూ సంఘ పెద్దలందరూ పంచలోహ ఉత్సవ విగ్రహంతో ఊరేగింపుగా వచ్చారు. తదుపరి గొడి నరసింహాచారి గొడి విజయలక్ష్మీ దంపతులచే పతాకావిష్కరణను గావించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చేతుల మీదుగా విశ్వకర్మ భగవానుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుని విగ్రహాన్ని ఆవిష్కరించడం తాను చేసుకున్న పూర్వజన్మసుకృతమని తెలిపారు. ఏపీ మాజీ ఫెడరేషన్ డైరెక్టర్ గొడి నరసింహాచారి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుగుతున్న విశ్వకర్మ 18వృత్తుల వారిని ఆదుకుని జీవనోపాధి కల్పించే దిశగా పూర్తి సహాయ సహకారాలను అందించిన స్థానిక సంఘాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గురజాపు రవి, పందారి శేఖర్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పర్కి కొండబాబు రామోజు చినబాబు, ఉడిలాడ శివ టీమ్ పాఠోజు ప్రసాదు మండపాక రవి, రామోజు పెదబాబు,పేడగాడ గోపి టీమ్, అలమండ శ్రీనివాసరావు పెదగాడ బాబ్జి ధర్మవడ్డు వరం బాబు, కుప్పిలి మణి ఈర్ని ప్రకాశ్ బొదిలపాటి ఉమామహేశ్వరరావు కడియం ప్రసాద్, కర్రి విశ్వం, మురళి, వాసు గురజాపు శివ, త్రినాధ్, స్థానికసంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వైశాఖి స్పోర్ట్స్‌పార్క్‌లో ఉత్సాహంగా ఈత పోటీలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో వైశాఖి స్పోర్ట్స్ పార్క్ మరియు డెకతలాన్ వారు సంయుక్తంగా స్పోర్ట్స్ ఉత్సవ్-2023లో భాగంగా ఆదివారం నాడు వైశాఖి స్పోర్ట్స్ పార్క్ వద్ద గల ఈత కొలనులో ఈత పోటీలు నిర్వహించారు ఈకార్యక్రమం నకు ముఖ్య అతిథిగా వైయస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ చైర్మన్ రొంగలి జగన్నాథం వైశాఖి స్పోర్ట్స్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ పాల్గొని ఈత పోటీలు ప్రారంభించారు. ఈత పోటీలు బాలబాలికలు యువకులు పలు విభాగంలో ఆదివారం హోరాహోరిగా కొనసాగాయి. నువ్వా నేనా అన్నట్లుగా క్రీడకారులు గెలుపు కోసం తలపడ్డారు ఈసందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఈత ఒక రకమైన వ్యాయామ క్రీడ అని దీని వల్ల బహుళ ప్రయోజనాలున్నాయని ఈత ఒంటికి మంచి వ్యాయామాన్నిస్తుంది శరీరాన్ని చల్లబరుస్తుంది ప్రమాదవశాత్తూ నీటిలో పడిపోతే ఆత్మ రక్షణ చేసుకోవచ్చని అన్నారు. మంచినీటిలో ఈత కొట్టడం ఎంతో ఆనందంగా ఉందని క్రీడకారులు చెబుతున్నారు. ఈ పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని నిర్వాహకులు చెప్పారు. స్విమ్మర్ స్‌కు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గెలపొందిన క్రీడాకారులు ముఖ్య అతిధులు చేతుల మీదుగా బహుమతులు అందజేసారు అకార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పొట్నూరు నాగరాజు, ఉపాధ్యక్షులు బోయిపాటి శ్రీనివాస్, వైశాకి ఈత కొలను ఇంచార్జి సురేష్ కృష్ణన్, డెకతలాన్ మేనేజర్ జయరాం రెడ్డి, స్థానికులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి అందుకోసం ఈ ఏడాది అందరూ మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజకు వినియోగించాలని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఇక్కడ సంపత్ వినాయక ఆలయం వద్ద తెలుగు సంస్కృతిక సామాజిక సేవా సంస్థ అధ్యక్షురాలు దువ్వాడ లక్ష్మీభార్గవి నేతృత్వంలో మట్టి వినాయక విగ్రహాలు పూజా సామాగ్రి ఉచితంగా పంపినీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎకో వైజాగ్ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారం అందిసతు_న్నారన్నారు. తెలుగు సంస్కృతి సంస్థ నిర్వహిస్తు సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. సంస్థ నిర్వాహకులు లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ ప్రతి ఏటా అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు అన్నదానం వస్త్రదానం కార్యక్రమాలు చేస్తూ ఉంటాం అన్నారు. ఈ ఏడాది పలు ప్రాంతాల్లో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో త్రివేణి తోపాటు సంస్థ సభ్యులు చేతుల మీదుగా పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

## ఎంవోపీ వర్క్స్ కమిటీల్లో బీఎంఎస్ ఘన విజయం

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



తూర్పు నావికాదళం పరిధిలోని మెటీరియల్ ఆర్గనైజేషన్ వర్క్స్ కమిటీ ఎన్నికల్లో బీఎంఎస్ అనుబంధ ఇండియన్ నేవీ సివిల్‌యన్ మజ్దూర్ సంఘం ఘణ విజయం సాధించింది శనివారం ఎంవోపీలో జరిగిన ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్ని ఐఎన్‌సీఎంఎస్ గెల్చుకుంది ఎంవోపీ చరిత్రలోనే తొలిసారిగా బీఎంఎస్ నాలుగు స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. అదే విధంగా ఐఎఐటీయూసీ అనుబంధం ఐఎన్‌టీయుసీఈ యూనియన్ మూడు స్థానాల్లోనూ సిఐటియూ అనుబంధం ఎన్‌సీయూ యూనియన్ ఒక్కస్థానంతోనే సరిపెట్టుకున్నాయి. క్యాంటీన్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల్లో ఐఎన్‌సీఈ యూనియన్ ఎన్‌సీఈ యునియన్లు కైవసం చేసుకున్నాయి. బీఎంఎస్ నుంచి వర్క్స్ కమిటీ సభ్యులుగా ఎ సురేష్ వి మోహన్‌కుమార్, పి కృష్ణకుమార్ పూడి శ్రీనుబాబునాయుడు, ఎన్నికలయ్యారు అదేవిధంగా ఐఎన్‌సీఈ యూనియన్ తరపున ఆర్ శ్రీనివాస్ సీవీఎస్ అప్పారావు బి అప్పలరాజు ఎన్‌సీఈ యూనియన్, నుంచి పి.క్రాంతి కిరణ్ ఎన్నికయ్యారు క్యాంటీన్ ఎన్నికల్లో ఐఎన్‌సీఈ యూనియన్ చెందిన బి రాజేష్ ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

## 12వ వార్డులో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

ఆరిలోవ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డులో తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త ఎంవీవీ సత్యనారాయణ ఆదేశాలు మేరకు వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు.పార్టీ సీనియర్ నాయకులు కన్నేటి సుబ్బారెడ్డి తో పాటు వాసు, సింహాచలం, కిషోర్‌కలిసి వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, విగ్రహాల తయారీలో రంగుల ఉపయోగించడం వలన పర్యావరణం దెబ్బతింటుందని కనుక మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు.

## వినాయక పూజతో సర్వం శుభకరం

### -జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ : నగర మేయర్ గొలగాని



విశాఖపట్నం,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ఆదిదేవుడైన వినాయకుడిని పూజిస్తే సర్వం శుభకరమని విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు ఆదివారం ఇక్కడ వేమన మందిరంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్లు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మేయర్ చేతులు మీదుగా పలువురు జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహాలు వ్రతకల్పాలు పుస్తకాలు పూల పండ్లు మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు పండగ శుభాకాంఒలు తెలియజేశారు. నగరాభివృద్ధికి విశేషంగా తమవంతు కృషి చేస్తున్నామని అందులో జర్నలిస్టు లు పాత్ర ప్రసంశనీయం అని కొనియాడారు. భవష్యత్తులో కూడా ఆ వినాయకుడు ఇచ్చే ఆశీసు స్‌లతో విశాఖలో ప్రజలను మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జాతీయ జర్నలిస్టులు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులకి వినాయక విగ్రహాలు పంపిణీ చేశామన్నారు. జర్నలిస్టులందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు కె మురళికృష్ణ కోశాధికారి సీతారామమూర్తి నాయుడు, కామన్న కార్ యవర్గ సభ్యులు చింతా ప్రభాకర్ రావు సుజాతా మూర్తి పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ కోసం సింహాచలం పాదయాత్ర

అగనంపూడి సెప్టెంబర్ 17, ప్రభాతవార్త





జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆదివారం సిబిఎన్ మిత్రమండలి గాజువాక నియోజకవర్గం వారి ఆధ్వర్యంలో జీవీఎంసీ 85వ వార్డు పెద్దమడక ఎన్టీఆర్ విగ్రహం నుంచి సింహాచలం దేవస్థానానికి పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్ర కార్యక్రమం అగనంపూడి మెయిన్ రోడ్డు మీదగా దిబ్బపాలెం రాజీవ్ నగర్ మీదుగా జగరాజుపేట రైల్వే ట్రాక్ దగ్గరలో దువ్వాడ పోలీసులు నాయకులను అరెస్ట్ చేసి దువ్వాడ పోలీసు స్టేషన్ తరలించి అనంతరం విడిచిపెట్టారు. ఈకార్యక్రమంలో నెల్లి శ్రీనివాసరావు, మామిడి నరసింగరావు పాండ్రంగి జయరాజునాయుడు, బంధం అప్పలరాజు బలిరెడ్డి సత్యనారాయణ, గల్లా రాజు పసుపులేటి శ్రీనివాస్ వంకరరాము సీతారాం గురుమూర్తి శాంతి స్వాతి మామిడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాన్ని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి



అగనంపూడి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా పర్వాదినం 85/79 వార్డులో పరియవరణం కలుసుతం కాకుండా గెంజి సురేష్ ఆధ్వర్యంలో మట్టివిగ్రహాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎక్స్ సర్పంచ్ పెదబాబు ఎక్స్ ఎంపీటీసీ సుందరపు అప్పారావు 79వ వార్డు ఇంచార్జి అప్పికొండ మహాలక్ష్మీ నాయుడు పాల్గొన్నారు. పెదబాబు మాట్లాడుతూ చెట్లులు నరకుతూ మొక్కల నాటకున్న పరియావరణానికి భంగం కలిగిస్తున్న ఈరోజుల్లో మట్టి తో చేసినటువంటి విగ్రహాలను పూజించటం చాలా మంచిది అని తెలుసుకొని 500మట్టి విగ్రహాలు పంచుతున్న సురేష్ ని అభినందించారు ఈకార్యక్రమంలో సచివాలయం కన్వీనరుల వై వి వెంకట్రావు ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్ కోటి యూత్ లీడర్ నర్సింగ్ దాసరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ



అనకాపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

విజయరామరాజుపేటలో వినాయక మందిరం వద్ద అనకాపల్లి వినాయక సామూహిక నిమజ్జనోత్సవం కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఆడారి కుమారుస్వామి మల్ల సురేంద్ర చేతుల మీదుగా మట్టి వినాయకులు పంపిణీ కార యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పర్యావరణంలో భాగంగా ప్రతి కుటుంబం మట్టి వినాయకుని పూజించాలని ప్రజలందరికీ ఆవిఠఘ్నేశ్వరుడు ఆశీసు స్‌లు ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు ఆళ్ల శివరామకృష్ణ బొబ్బిలి అప్పారావు, పిట్ల బుడిస్ పలకరాము, పలక సత్యనారాయణ, పోలవరపు త్రినాధ్, బొద్దపు ప్రసాద్ పట్నాయక్, రేపాక మధు, కొయిలాడ గణేష్ దాడి జగన్ పిట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌ఐజీ నగర్‌లో విశ్వకర్మ జయంతి వేడుక

ఆరిలోవ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఎస్ఐజీ నగర్‌లో విశ్వకర్మ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు హాజరయ్యారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు వైకాపా నాయకులు వైదా నారాయణరావు, కంటుబోతు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.


## మట్టి వినాయక విగ్రహాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి

జగదాంబ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త



స్వామివివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే వాసుపల్లిగణేష్‌కుమార్ హాజరై మట్టి వినాయక విగ్రహాలను పంపిణిచేసారు.మట్టి విగ్రహాలను పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం సంకల్పంతో మూడరోజుల నుండి దాతల సహకారంతో మట్టివిగ్రహాల్ని పంపిణిచేస్తున్న స్వామివివేకానంద స్వచ్ఛద సంస్థవారని ఎమ్మెల్యే ఈసందర్భంగాఅభినందించారు. ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సభ్యులు ఎస్.అప్పారావు, పి.నల్లరాజు, ఎస్ఎస్‌రవాప్రియ,వి.శ్రీను,విద్యార్థులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి కుస్తీ పోటీలు



కొయ్యూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖపట్నంజిల్లా పరిధిలోని ప్రస్తుత అల్లూరిసీతారామరాజు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల కుస్తీపోటీలు శనివారం మండలకేంద్రంలోని గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాల-1 కేంద్రంగా ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు ఎంపిపి బడుగురమేష్, స్థానిక సర్పంచ్ మాకాడబాలరాజు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌బివి మూర్తి, మరియు పాఠశాల సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన పిడి,పిఇటిలు, కుస్తీశిక్షకులు అతిధులుగా హాజరవగా, బాలురు 74మంది,బాలికలు 76మంది పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందినవారు ఎన్టీఆర్‌జిల్లా, రూరల్‌మండలంలోని విజయవాడ జెడ్పీహైస్కూల్లో ఈనెల21నుండి 23వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయిపోటీల్లో పాల్గొననున్నారని నిర్వాహకులు రెజ్లింగ్‌కోచ్ అంబటినూకరాజు ఒకప్రకటనలో తెలిపారు.

## పూజలందుకోవడానికి సిద్ధం అయిన శ్రీబొజ్జగణపయ్య

### వినాయకుని ఉత్సవాలకు సిద్ధం అయిన మండపాలు..పందిళ్లు

పాడేరు,సెప్టెంబర్17,ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి పూజలు చేయడానికి అన్ని మండపాలు,పందెళ్లు నిర్వాహకులు సిద్ధం చేసారు.ఈనెల 18వ తేదీన వినాయక చవితి సందర్భంగా పాడేరు పట్టణంలో ఉన్న అంబేద్కర్ జంక్షన్,సుంద్రుపుట్టు సాయిబాబా ఆలయం వద్ద ,సినిమా హాలు సెంటర్,లోచలిపుట్టు,తలారిసింగి ఇలా పాడేరు పట్టణ వీధుల్లో వినాయక ఉత్సవాలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు నిర్వాహకులు పూర్తి చేసారు.సోమవారం ఉదయం వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ప్రతిమలు ప్రతిష్ఠంచడానికి అన్ని ఏర్పాట్లు చేసారు.దీంతో పూజలు అందుకోవడానికి బొజ్జగణపయ్య సిద్ధం అయ్యారు.వినాయకుని ఉత్సవాలు నిర్వహాణకు మండపాలను ఆకర్షణీయంగా తయారు చేసారు.అలాగే అల్లూరి జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా వినాయక చవితి పండుగను జరుపుకోవడానికి సిద్దంగా ఉన్నారు.వినాయక చవితి పండుగకు కావలసిన వినాయకుని ప్రతిమ,పూజా సామాగ్రి,కొబ్బరికాయలు,అరటిపండ్లు తదితర పండ్లను అలాగే విగ్రహానికి పూలదండలు వేయడానికి పూలను,డెకరేషన్ సామాన్లను అలాగే నిత్యవసర సామాగ్రి కొనుగోలు చేయడానికి జిల్లా కేంద్రం పాడేరు ప్రాంతానికి అధిక సంఖ్యలో మారుమూల ప్రాంతాల నుంచి రావడంతో పాడేరు పట్టణం ప్రజలతో కిక్కిరిసిపోయింది. వినాయక చవితి పండగ ప్రతీ వీదిలో ఏర్పాటు చేస్తుండటంతో అన్ని వీధుల్లో సందడిగా మారనుంది.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

### -మట్టి వినాయక ప్రతిమలు పంపిణి



జగదాంబ,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని శృంగవరపు కోట నియోజకవర్గం, కొత్తవలస మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో జన్మదినవేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం కొత్తవలసలో గల విశ్వకర్మ ధ్యాన మందిరంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేరున ప్రత్యేక పూజలు చేయంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థన చేయడం జరిగింది.కొత్తవలస, గొల్లలపాలెం, సీతంపేట, పెరావుపల్లిగ్రామాలలో వినాయకమట్టి ప్రతిమలను ఉచితంగాపంపిణి చేసారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాన్యం దేముదు, మండల ప్రధాన కార్యదర్శి వెంపలి గోవింద, యువమోర్చా అధ్యక్షులు పొలిపర్తి శివకుమార్,రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ అధినేత వెన్నుకోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన సంప్రదాయాలను ఆచరించండి : ఏసిపి వెంకట్రావు



జగదాంబ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

రాంనగర్ మెయిన్ రోడ్లో గల ప్రముఖ వ్యాపాం సంస్థ న్యూభారత్ సప్లయర్స్ అనుబంధ సేవా సంస్థ చిల్లూరి భరతలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సనాతనసాంప్రదాయానికి ప్రాధాన్యతనిస్తు పర్యావరణహితాన్ని కోరుతూ గత 20 సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను, తులసి మొక్కలను,వినాయకవ్రతకల్పం పుస్తకాలను అందచేసామని తెలిపారు. ఇదే విధంగా శనివారం వినాయకచవితి సందర్భంగా ప్రేత్యేకంగా ఏర్పాటు చేసినవేదికపై ముఖ్యఅతిధిగా విచ్చేసిన అసిస్టెంట్‌కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకట్రావు చేతులమీదుగా భక్తులకు మట్టివినాయక ప్రతిమలు, తులసిమొక్కలు, వినాయకవ్రతకల్పం పుస్తకాలు మూడు వేల మందికి అందచేసారు. ఈ సందర్భంగా ఎసిపి వెంకట్రావు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలను అనుసరిస్తూ పర్యావరణ హితాన్ని కోరుతు వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించడం వల్ల లోకానికి మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని చేపట్టిన ఫౌండేషన్ సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చిట్లూరి గిరిధర్ విజయలక్ష్మి దంపతులు, కల్నల్ రామన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, ం.భీమశంకరశాస్త్రి, ఇంద్రగంటికాళీప్రసాద్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

జగదాంబ, సెప్టెంబర్ 17. ప్రభాతవార్త





ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు సభ్యత్వ దేశాలు ఇండియా సహా ప్రతి ఏడాది సెప్టెంబర్ 21న అంతర్జాతీయ శాంతిదినం జరుపుతుంటారు. ఈ సందర భంగా ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ ఐఎఆర్ఎఫ్ సంస్థ రూపొందించిన గోడపత్రికను ఆదివారం డాక్టర్ వివిఎస్ కృష్ణా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్‌బాబు ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని మానవులు శాంతికాముకులు కాకపోతే సర్వనాశనం తథ్యమని,అందువలన చిన్నతనమునుంచే శాంతి, సామరస్యం ఆవశ్యకత గురించిఅవగాహన కలిగించేలా కార్యక్రమాలు చేపడుతున్నసంస్థను అభినందించారు. సంస్థ చైర్మన్ నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్త ంగా తీవ్రవాదం పెరుగతుంది . ఈనేపథ్యంలో బాలలందరిలో చిన్నతనం నుంచే శాంతి గురించి తెలపాలని 21న సమావేశాలు నిర్వహించి శాంతిపై అవగాహన కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్ నిఖిత..ఎన్‌సిసి విద్యార్థులు, సంస్థ చైర్మన్ నరవప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టిస్తున్న వైసిపి ప్రభుత్వం



జగదాంబ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

తెలుగుజాతి ఆత్మ గౌరవం పేరుతో తాను నిర్వహించాల్సిన సభకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని వైసిపి ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోందని,తెలుగు శక్తి అధ్యక్షుడు బివిరామ్ ఆందోళనవ్యక్తం చేసారు. ఇదేవిషయమై ఆదివాం ఆయన పత్రికా ప్రకటన విడుదలచేసారు. ఈనెల 17వ తేదీ ఆదివాం మధ్యాహ్నం 3 గంటల నుంచి రామకృష్ణబీచ్‌లో బహిరంగ సభ నిర వ్యహించాల్సి ఉందన్నారు. ఈనె ల 13న సభకు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించమని తెలిపారు. అయితే వైసిపిప్రభుత్వం ముఖ్యంగా గుడివాడ అమర్ తనసభకు భయపడి అనుమతులు ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. తను జిల్లా కలెక్టర్‌కువినతిపత్రం సమర్పించినప్పుడే..నిజంగా దమ్ముంటే తనబహిరంగ సభకు అనుమతి ఇప్పించాలని గుడివాడఅమర్నాథ్‌కు సవాల్ చేసామన్నారు. కానీ గుడివాడ అమర్ బహిరంగసభకు అనుమతులు ఇప్పించలేకపోయారన్నారు. చంద్రబాబునాయుడిని విమర్శించడంలో ముందుంటున్నారని ఎద్దేవా చేసారు. వైయస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మంటకలుపుతుంటే..తాను ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడంఎంతవరకు సమంజసం అనిరామ్ ప్రశ్నించారు. ఏది ఏమైనాఎప్పటికైనా ప్రజాస్వామ్యంలో అంతిమ విజయం ప్రజలదేనని.. రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి తగినగుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని స్పష్టం చేసారు.

## పిఎం విశ్వకర్మ పథకం ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

సాంప్రదాయ కళాకారులకు నైపుణ్య శిక్షణ, క్రెడిట్ మద్దతు, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహం, టూల్‌కిట్ ప్రోత్సాహకం, మార్కెటింగ్ మద్దతు అందించడం ద్వారా మద్దతు ఇచ్చే పథకం.భారతదేశంలోని 70 ప్రదేశాలలో నిర్వహించబడిన లాంచ్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ,విజయవాడవేదిక ,సాగరమల్ కన్వెన్షన్స్ ,కైలాసపురం విశాఖపట్నం ,దేవుసింగ్ చౌహాన్,సమాచార ప్రసారశాఖ మంత్రి విశాఖపట్నంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. భారత దేశ సంప్రదాయ కళల యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం , ప్రోత్సహించడం, గ్లోబల్ వాల్యూ చెయిన్‌లలోక అధికారిక ఆర్థిక వ్యవస్థ ఏకీకరణకు మారడంలో కళాకరులకు సహాయంచేయడం కోసం, భారత ప్రధామంత్రి నరేంద్రమోడీ ఆదివారం పిఎం విశ్వకర్మ యోజన నుప్రారంభించారు. విశ్వకర్మ జయంతి శుభదినం. విశాఖపట్నంలోని కైలాసపురంలోనిసాగరమాల కన్వెన్షన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్‌నాథ్,ఎంపి జివిఎల్‌నరసింహారావు,జెడ్ఆర్‌యుసిసి సభ్యుడు సౌరభ్‌ప్రసాద్, డివిజనల్ రైల్వే మేనేజే,వాల్తేరు ,ఎడిఆర్ఎం మనోజ్‌కుమార్ సాహు, సుధీర్‌కుమార్ గుప్తా,ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) గంధం ఆగ్రో అండ్ గంధం ఫ్లోరా సిఇఒ సునీత గాంధ్రమ్‌ఈ కార్యక్రమానిక ఇతర అతిధులుగా హాజరయ్యారు.

## చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ అర్ధనగ్న ప్రదర్శన

గాజువాక, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త



స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, తేదేపా జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గాజువాక కూడలి వద్ద మాజీ ఎమ్మెల్యే,విశాఖ పార్లమెంటరీ తెదేపా అద్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో తెదేపా శ్రేణులు అర్ధనగ్న ప్రదర్శన చేసారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధిస్తుందని, రాబోవు ఎన్నికలలో వైకాపాకు ఓటమి తప్పదనే భయంతోనే నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసారన్నారు. ప్రతి పక్షాలను గొంతునొక్కి పైశాచిన అనందం పొందుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయం అని అన్నారు. త్వరలోనే కడిగిన ముత్యంలా నారా చంద్రబాబు నాయుడు బయటపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్పోరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, నాయకులు గోమాడవాసు, మహిళా నాయకురాలు అనంత్‌లక్ష్మి, వార్డు అద్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కపై వినాయకుని రూపం చిత్రీకరణ

### శిల్పి కళానైపుణ్యం పట్ల ప్రశంసలు

నక్కపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



వినాయక చవితివేడుకలను పురస్కరించుకుని నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లుగ్రామానికి చెందిన శిల్పకళాకారుడు దార్లరవి తన శిల్ప కళానైపుణ్యంతో 3అంగుళాల ఎత్తు 2అంగుళాల వెడల్పుతో చెక్కపై వినాయకుని రూపాన్ని చిత్రీకరించారు. సుమారు 2గంటల సమయం పాటు చెక్కపై చిత్రీకరించిన వినాయకుని రూపకం చూపరులను విశేషంగా ఆకట్టుకోవడంతో దార్లరవిని అంతా ప్రశంసించారు.

**CHANGE OF NAME**

I, **SRIDHARALA KOMALI** (Old Name), resident at Sri Kanya Apartments, Flat No. FA, Nehru Chowk, Anakapalli, PIN-531001. Hence after i shall be called as **SREEDHARALA KOMALI** W/o **SREEDHARALA RAM MOHAN** for all purpose.

**CHANGE OF NAME**

I, **SRIDHARALA RAM MOHAN** (Old Name), resident at Sri Kanya Apartments, Flat No. FA, Nehru Chowk, Anakapalli, PIN-531001. Hence after i shall be called as **SREEDHARALA RAM MOHAN** S/o **SREEDHARALA SURYANARAYANA** for all purpose.


## మీకోసం.......మీ పోలీస్



ముంచంగి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మీకోసం... మీ పోలీస్‌లో భాగంగా....ప్రతి మండపాలను, వీధుల లో తిరుగుతూ మహిళలకు కమిటీ సభ్యులకు తగిన సూచనలు సలహాలను మల్కాపురం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.డి.బాబు ఇవ్వడం జరిగింది. ఆదివారం వినాయక చవితి సందర్భంగా మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే అన్ని మండపాలను విజిట్ చేసి, కమిటీ సభ్యులతోనూ నాయకులతోనూ మీటింగ్‌ను ఏర్పాటు చేసి, నిమజ్జన సమయంలో గానీ, మంటపాల వద్ద గాని ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా తగిన భద్రతా చర్యలను ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు వారు మీకు అన్ని విధాలు గా సహకరిస్తారని.... ప్రతి వీధికి వెళ్లి కరపత్రాలను పంచి వారిలో అవేర్నెస్ కల్పించడం జరిగిందని సిఐ జీడీ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మెదడు వాపుతో ఉపసర్పంచ్ మృతి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉపసర్పంచ్ ముర్ల లక్ష్మి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ శనివారం మరణించారు. మెదడు వాపు వ్యాధితో మరణించినట్లు రిపోర్టులు వచ్చాయని జడ్డంగి పి.హెచ్.సి డా.సుజి తెలిపారు. టైఫాయిడ్‌తో జడ్డంగి పి.హెచ్.సిలో వైద్యసేవలు పొందారన్నారు.14న కాకినాడ రిఫర్ చేశామన్నారు. అంత్యక్రియలు ఊర్లకుంపాడు గ్రామంలో ఆదివారం జరిగాయి. మృతురాలు లక్ష్మికి భర్త లోవరాజు, కుమారుడు భవాని ప్రసాద్ రెడ్డి(13), కుమార్తె భవాని దేవిశ్రీలత రెడ్డి(12) ఉన్నారు. ఉపసర్పంచ్ మృతి పట్ల సర్పంచ్ అదిరాజు, ఎం.పి.టి.సి చిన్నాలమ్మ, ఎంపీపీ.గోము వెంకటలక్ష్మి, వైఎస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్ రాజు, కొంగర మురళికృష్ణ, అవురి వెంకట్రావు, అవురి వెంకటరమణ, జర్తా వెంకయ్యమ్మ, పలువురు సంతాపం తెలిపారు.

## చవితి వేడుకలకు పోలీసు అనుమతితో జాగ్రత్తలు పాటించాలి : సి.ఐ బాజీలాల్



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

వినాయక చవితి వేడుకలకు రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లలో వారి పరిధిలో అనుమతులతో పాటు తగు జాగ్రత్త లను పాటించాలని సి.ఐ షేక్ బాజీలాల్ అన్నారు. మండపాల వద్ద విద్యుత్ జాగ్రత్తలు, నిమజ్జనం సమయంలో వాగుల వద్ద జాగ్రత్తలు వహించాలన్నారు. పండుగ రోజు నుంచి నిమజ్జనం వరకు జరిగే పూజలు ఊరేగింపు సందర్భాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని అన్నారు.

## చెరువులో జారిపడిన వ్యక్తి మృతి...

### కేసు నమోదు... ఎస్‌హెచ్‌ఓ గోపి నరేంద్ర ప్రసాద్

రాజవొమ్మంగి,సెప్టెంబరు 17, ప్రభాతవార్త

కలువపువ్వులు కోసం జీవనోపాధికి వెళ్లి చెరువులో కాలు జారిపడిన వ్యక్తిని బయటకి తీసివైద్యసేవలకు తరలిస్తుండగా మృతి చెందినట్లు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ టి.గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. ఎస్‌హెచ్ఓ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి ఎంకే రైస్ మిల్ సమీపంలో నివసిస్తున్న భీమని రమణ, గ్రామానికి చెందిన పూల వ్యాపారి రాజుతో కూలి పనినిమిత్తం ఆదివారం ఉదయం ఏడు గంటలకు వెళ్లినట్లు భార్య లక్ష్మి తెలిపినట్లు గోపి నరేంద్ర ప్రసాద్ తెలిపారు. వినాయక చవితి నిమిత్తం కలువ పువ్వులు సేకరణలో భాగంగా శరభవరం పంచాయతీ వనకరాయి గ్రామానికి పూల రాజుతో కలిసి వెళ్లి చెరువులోకి దిగుపువ్వులు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో మునిగిపోగా, సంఘటన స్థలంలో ఉన్న పూల వ్యాపారి రాజు అక్కడ గ్రామస్తులకు తెలియపరిచి రమణను ప్రైవేట్ ఆటోలో అడ్డతీగల గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు శరభవరం గ్రామ మాజీ సర్పంచ్ లోత లక్ష్మణరావు రమణ భార్య లక్ష్మి కి తెలిపారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రమణ మృతదేహాన్ని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్‌హెచ్ఓ గోపి నరేంద్ర ప్రసాద్ తెలిపారు.

## ఎంఎల్‌హెచ్‌పీ ఏఎన్ఎంలు ఆరోగ్య సురక్ష సర్వేను కచ్చితంగా నిర్వహించాలి

### దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డీకే హిమబిందు



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలో ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలు ఆరోగ్య సురక్ష సర్వేను కచ్చితంగా నిర్వహించాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమ బిందు అన్నారు. ఆదివారం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఎంఎల్‌హెచ్ పీ, ఏఎన్ఎం, గ్రామ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ నేడు జగనన్నే ఆరోగ్య సురక్ష క్యాంప్‌లకు ప్రభుత్వం తేదీలు కరారు చెయ్యటం జరిగిందని ఈనెల 20వ తేదీ నుండి సర్వే ప్రారంభం అవుతుం దని. ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలకు కేటాయించిన క్లస్టర్ పరిధిలో ప్రతి గృహాన్ని సందర్శించి ప్రజలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలన్నారు. కుటుంబంలో ఉన్న సభ్యులందరి కీ రక్త పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి వారికి ఈ కార్యక్రమం యొక్క ప్రయోజ నాలు తెలిపి అనారోగ్య సమస్యలను నమోదు చేసుకోవాలని ఏ.ఎన్.ఎం. ఆశ, గ్రామ వాలంటీర్లకి సూచించారు. వైద్యానికి దూరంగా ఉన్న మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన వైద్యం అందేలా అందరం కృషి చేద్దామని ఆమె తెలిపారు. దారకొండ గ్రామ సర్పంచ్ ఎస్ రాజు మాట్లాడుతూ ప్రజలందరిని ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో చేపడుతున్న ఈ కార్యక్రమానికి అందరు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దారకొండ వైద్య సిబ్బంది, సర్పంచ్ సడిగిల్ల రాజు, గుమ్మిరేవుల సర్పంచ్ కమలమ్మ, మండల బీసి సెల్ అధ్యక్షులు పిల్ల బుజ్జి, ఎంపిటీసి రామన్న, గ్రామ సచివాలయం సిబ్బంది, గుమ్మిరేవుల, దారకొండ గ్రామవాలంటీర్స్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : డి.ఈ.వో. ఎమ్.వెంకటలక్ష్మి



నక్కపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎమ్. వెంకట లక్ష్మమ్మ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి హాకీ క్రీడాకారుల ఎంపికలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రథమ స్థానంలో విశాఖపట్నం జిల్లా టీంను ఎంపికచే యడం జరిగిందని వీరు త్వరలో అంతర్ జిల్లా హాకీ పోటీలలో ఎంపికైన బాలబాలికల జట్లు పాల్గొం టారని నిర్వాహకులు టి.నాగేశ్వరరావు, ఎమ్.వి.నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల హెచ్.ఎమ్. రాణిలలిత, ఎంపిపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, మాజీ సర్పంచ్ తుమ్మ కల్పన, హాకీ కార్యదర్శి కొల్నాటి నానాజీ తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం కోసం అనిత ప్రత్యేక పూజలు...

### ఉపమాక వెంకన్నను దర్శించుకున్న వంగలపూడి అనిత .....అభివృద్ధి శూన్యం : వంగలపూడి అనిత



నక్కపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు దేవుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని న్యాయం గెలిచి బయటికి రావాలని కోరుతూ టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత శనివారం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రదక్షిణ చేశారు. నారా చంద్రబాబునాయుడు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. జైల్లో చంద్రబాబుకు సంపూర్ణ ఆరోగ్యం దేవుడు ప్రసాదించాలని వేగంగా బయటికి రావాలని పూజలు చేశారు అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు అనేక అసౌకర్యాలకు గురవుతున్నారని దర్శించుకున్న సమయంలో అనేకమంది తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. టిడిపి అధికారం ఉన్నప్పుడు అనేక అభివృద్ధికి పెద్ద ఎత్తున పనిచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, జిల్లా, మండల పార్టీ నాయకులు గింజాల లక్ష్మణరావు, గోసల చిన్న తాతారావు, వైబోయిన రమణ, వెలగా శ్రీనివాసరావు, రామా కుమారి, అల్లు నరసింహమూర్తి, పిక్కి గంగరాజు, కోడందరావ్, అల్లు చంటి, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, విలియం కేరి, తోలేటి శ్రీను, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, సెనిటీ కార్యకర్త అల్లాడ రాము, పెదిరెడ్డి రమేష్, అద్దూరి లోవరాజు, గెల్లం గణేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు...



నక్కపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు స్థానిక బిజెపి కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మోదీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. భారతదేశ ప్రజలు మోదీ లాంటి ప్రధాన మంత్రిని పొందడం మనందరి అదృష్టమని శ్రీను అన్నారు. రానున్న కాలంలో ఈ భారతదేశం ఊహించని విధంగా ప్రపంచంలోనే భారతదేశం వైపు చూసేటట్లు మోదీ అభివృద్ధి చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బిజెపి నాయకులు పాకలపాటి రవిరాజు, పోలినాటి నానాజీ, శ్రీరంగం రమేష్, సేనాపతి సూర్యారావు, పైలా కనకరాజు, జోగినాయుడు మాస్టారు, కొలనాటి అప్పారావు, ఆదారి అప్పారావు, పిక్కి కామేశ్వరరావు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దూలపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సిఎంఆర్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



నర్సీపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడ్ని పూజించాలని నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ నర్సీపట్నం వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి కోరారు. ఆదివారం వినాయక చవితిని పురస్కరించుకొని నర్సీపట్నం సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో 5000 మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణం కాపాడిన వారమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ షాపింగ్ మాల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులతో అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్..



నక్కపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం ప్రాంతంలో రైతులతో కలిసి ఎండిన పొలాల పరిశీలించిన అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో 2023 ఖరీఫ్‌లో 2.04 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు నమోదుకావాల్సి వుండగా, నేటికి 1.13 లక్షల ఎకరాల్లో పంటలు నమోదయ్యాయి. ఇందులో ప్రధానంగా వరి సాగు విస్తీర్ణం 1.36 లక్షల ఎకరాలకు 91,777 వేల ఎకరాల్లో వరి సాగైందని నక్కపల్లి మండలంలో 5,125 ఎకరాల్లో ఈ ఖరీఫ్ సీజన్లో సాగు అవ్వాల్సి ఉండగా, కేవలం 1250 ఎకరాల్లో మాత్రమే పంట వేయడం జరిగిందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులతో సాగైన వరిలో అధికభాగం పంట ఎండిపోతోంది. ఉడుపులకు పనికి రానంతగా వరి ఆకు ఎండిపోయింది. జలాశయాల మరమ్మతులు, నిర్వహణ చేయకపోవడంతో వాటి పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించలేని పరిస్థితివుంది. తాండవ, పెద్దేరు, కోనాం, రైవాడ జలాశయాల కింద 75వేల ఎకరాల వరి ఆయకట్టులో 48,447వేల ఎకరాల్లో వరి సాగైంది. జలాశయాల కింద సాగు పరిస్థితి ఇలావుందంటే, మిగిలిన ప్రాంతాల్లో సాగు పరిస్థితి ఎంత ఘోరంగా వుంటుందో అర్థమవుతోంది. వ్యవసాయ పంపుసెట్లకు 9 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయకపోవంతో బోర్ల కింద వరి, ఇతర వ్యవసాయ పంటలు ఎండిపోతున్నాయి. జిల్లాలో జూన్ ఒకటి నుంచి సెప్టెంబరు 14 వరకు సాధారణ వర్షపాతం 564.5 మిల్లీమీటర్లు నమోదుకావాల్సివుండగా, 489.5 మిల్లీమీటర్లు కురిసింది. 24 మండలాల్లో 10 మండలాల్లో వర్షపాతం లోటువుంది. జిల్లాలో లోటు వర్షపాతం, సాగు నమోదు, పంట నష్టం వంటి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వానికి నివేదించాలని రైతు సంఘం విజ్ఞప్తిచేస్తోంది. కరువు తీవ్రత దృష్ట్యా ఆయా ప్రాంత పరిస్థితులను ఆధారంగా స్వల్ప కాలిక పంటలకు అవసరమైన విత్తనాలు విరివిగా రైతులకు ఉచితంగా అందజేయాలని కోరుతున్నాం. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ పంటలను రైతు సంఘం ప్రతినిధులు పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. సాగైన పంటల దిగుబడి పెట్టుబడులకు కూడా రావని అందోళన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితుల్లో జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి. కరువు సహాయక చర్యలు ఆరంభించాలని జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతులకు పరిహారం అందజేయాలని పంట రుణాలు రద్దు చేయాలని స్వల్పకాలిక పంటలకు అవసరమైన విత్తనాలు ఉచితంగా రైతుకు సరఫరా చేయాలని వ్యవసాయ బోర్లకు 9 గంటలు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని పోలవరం ఎడమకాలువ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు పూర్తిచేసి కరువు నుంచి శాశ్వత విముక్తి కలిగించాలని జలాశయాల పైభాగంలో మైనింగ్ తవ్వకాల అనుమతులు రద్దు చేయాలని కౌలురైతులందరకీ సిసిఆర్సి కార్డులు మంజూరుచేసి కరువు పరిహారం వారికి చేరేలా చర్యలు చేపట్టాలని రైతులకు, కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని గ్రామాన్ని యూనిట్గా తీసుకొని కరువు అంచనా వేయాలని జలాశయాల్లో ఉన్న నీటిని పంటలను రక్షించుకోవడానికి విడుదల చేయాలి. 11) చెక్ డ్యాం లు, గేట్లు మరమ్మత్తులు చేయాలి. కాలువల్లో తుప్పలు, పూడికలు తీయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పి.నానాజీ, టి.లక్ష్మణరావు, ఎం.సాయిబాబు, పి.జమీలు, పి.బాబూరావు, కె.శ్రీను, పి.ఆనందరావు, పి.సూరిబాబు, పి.అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 23న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త

23 తేదీ శనివారం మధ్యాహ్నం రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరుతున్నారు.

## ఘనంగా స్వచ్ఛ సాగర్ గ్రామస్తులకు అవగాహన



నక్కపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ఇంకోయిస్, మత్స్య కార సంక్షేమ సమితి అధ్వర్యంలో శ్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్య క్రమంలో భాగంగా తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవం ఘనంగా శనివారం నిర్వహించారు. మండలంలోని రాజయ్య పేట తీర ప్రాంతంలో పరిశుభ్రంలో భాగంగా సముద్రం చుట్టూ ఉన్న చెత్తను ఎత్తివేసి స్వచ్ఛత ఏ విధంగా ఉంటుందో తెలియజేశారు. ఈ కార్య క్రమానికి ఇంకోయిస్ ప్రతినిధి సైంటిస్ట్ శ్రీను, అనకాపల్లి జిల్లా సంఘ చాలక్ రాపాక సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించి నందుకు పాయక రావు పేట కార్య వాహ ప్రసాద స్వచ్ఛభారత్ విషయాలను మత్స్యకారులు వివరించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ్ చాలక్ మాట్లాడుతూ ప్రతీ మనిషి పంచ భూతాలు చాలా అవసరం అని వాటిని కలుషితం చేయకుండా కాపాడుకోవాలని తెలియ చేసి వాటి విశిష్టతను తెలియ చేయడం జరిగింది. ఇంకొయిస్ ప్రతినిధి మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతంను కలుషితం చేయడం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలను చేపలు తిని అవి నశించి పోతాయని వాటిని మనం తినడం ఆ రోగాలు మనకి కూడా సంక్రమిస్తాయని అందుకు సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలియ చేసారు. రాజయ్య పేట పంచాయతీని ప్లాస్టిక్ రహితంగా మార్చగలిగితే దాని మీద అవగాహన ప్రజల్లో తీసుకొని రాగలిగితే ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలియ చేసారు. జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, సర్పంచ్ పిక్కి అప్పలనరస, పీక్కి కొండల రావు, ఉప సర్పంచ్, మెరైన్ సి.ఐ.నారిమణి,మెరైన్ ఎస్.ఐ.లు రత్న శేఖర, రమణ,పీక్కికామేశ్వర రావు, పీక్కి సత్తియ్య,పంచాయతి సెక్రటరీ రాజశేఖర్, సచివాలయం సిబ్బంది, పీక్కి కోదండరావు సొసైటీ ప్రెసిడెంట్, వాసిపిల్లి రాజు, సొసైటీ ప్రెసిడెంట్, వాసిపిల్లి నూకరాజు, వాసిపిల్లి శివ, పిక్కి రాంబాబు, పీక్కి స్వామి, పీక్కి దేవుడు, సిరిపిల్లి అప్పలరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నక్కపల్లి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమములు ఆదివారం రాత్రి ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా రాత్రి ఆరు గంటలకు దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు సంకర్షణ పల్లిరాజగోపాల కృష్ణమాచార్యులు, పీస పాటి వెంకట శేషాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, భాగవతం గోపాలచార్యులు ఆధ్వర్యంలో కొండ దిగువన గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి సన్నిధిలో వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తుల వద్ద ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, రుత్విక్ వరుణ, కంకణ ధారణ, అంతరాలయ పూజ, జరిగింది. అనంతరం సుదర్శన పెరుమాళ్లను పల్లకిలో వేంచేపు చేసి మృత్సం గ్రహణం (పుట్టమన్ను ) కార్యక్రమం పూర్తిచేసి అనంతరం గ్రామ తిరుగుతి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని అశ్వవాహనము పై వేంచేపు చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం యాగశాల ప్రవేశము చతుస్థాన అర్చనలు విశేష హోమాలు, తదితర విశేష కార్యక్రమములతో మొదటి రోజు కార్యక్రమంలో పూర్తయ్యాయి. శ్రీ స్వామివారి నవానిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే తిరివీధి సేవలలోను, ఆలయం వద్ద భక్తులు భజన కార్యక్రమములు, కోలాటములు తదితర సాంస్కృతిక కార్యక్రములలో పాల్గొనే కళాకారులు ముందుగా ఆలయం సిబ్బందికి తెలియజేయవలసిందిగా వరప్రసాద్ ఆచార్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నందూరి వెంకట రాజగోపాల్ ఆచార్యులు, శివాలయం చైర్మన్ చెరుకూరి వేంకటేశ్వర రావు, రేజేటి సింగరాచార్యులు, యువి రంగనాథస్వామి, డి.వి.సన్యాసి రావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఇద్దరు విద్యార్థినులు ఎంపిక



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా స్కూల్ ఫెడరేషన్ జిల్లా స్థాయి ఆటల పోటీల్లో పాల్గొన్న ఇద్దరు విద్యార్థినులు హాకీలో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయినట్లు వ్యాయామోపాధ్యాయుడు కె.శ్రీనువాసరావు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులకు ఇచ్చిన సమాచారం మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అండర్-17 హాకీ పోటీల విభాగంలో యస్ రాయవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుచున్న ఏ భార్గవి, కె. కావ్య పాల్గొని విశిష్ట ప్రతిభ కనపరచారన్నారు. దీంతో వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఎస్.సత్యన్నారాయణ, వ్యాయామోపాధ్యాయుడు కె.శ్రీనువాసరావు ఉపాధ్యాయబృందం అభినందనలు తెలిపారు.



పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలులో జరిగిన కాపు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసి పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## చంద్రబాబు విడుదల వరకు కలసి పోరాటం చేద్దాం



ఎస్.రాయవరం,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

తెదెపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు విడుదల అయ్యే వరకు శ్రేణులంతా అలు పెరుగని పోరాటం చేయాలని పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పిలు పునిచ్చారు. ఆదివారం మండలంలోని అడ్డురోడ్డు తిమ్మాపురంలో తెదెపా మండల కార్యదర్శి గుర్రం రామకృష్ణ ఇంటి వద్ద బాబుతో మేము సైతం నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తాత రాజారెడ్డి చట్టం అమలులో వుందన్నారు. వైకాపా నాయకులకు చట్టాలు చుట్టాలులా మారాయని, ప్రతిపక్ష నాయకుల పాలిట యమపాశాలు అయ్యాయన్నారు. అగ్నికి వాయువు తోడైనట్లు జనసేన సంఘీబావంతో వైఎస్సార్ నాయకులకు భయం పట్టుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఇరుపార్టీల శ్రేణులు కదం తొక్కితే పోలీసులు ఎక్కడ ఆపగలరన్నారు. నిజనిర్ధారణ లేకుండానే చంద్రబాబును అక్రమంగా నిర్బం దించి, పైశాచికానందం పొందుతున్న జగన్ రెడ్డికి రానున్న రోజుల్లో మన సత్తా చూపించాలన్నారు. చంద్రబాబు విడుదల వరకు అంతా సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెదేపా పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వర్రావు, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మాజీ డైరెక్టర్ మాజీ ఎంపిపి యేజర్ల వినోద్ రాజు నాలుగు మండలశాఖల అధ్యక్షులు అమలకంటి అబద్ధం,జానకి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, పెదిరెడ్డి చిట్టిబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వీసం పుట్టినరోజు వేడుకలు



నక్కపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. రామకృష్ణకు జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, యాదవ సంఘం నాయకులు అప్పలరాజు, మామిడి బాబ్జి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



మాడుగుల, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సంద ర్భంగా అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామంలో శ్రీదేవి ఆల యంలోనూ, విశ్వకర్మ జయంతి సందర్భంగా మాడుగుల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మోడి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా ఈరోజు ప్రారంభం చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సంబందిత సాంప్రదాయ 18కులాలు వినియోగించు కోవాలని తెలిపారు. మండల అధ్యక్షులు ఉండూరు రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మాడుగుల బస్టాండ్ వద్ద మిఠాయిలు పంపిణీ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల సంతోషి సుబ్బలక్ష్మి, విశ్వకర్మ జయంతి సందర్భంగా ఏడుగురు సభ్యులకు సాంప్రదాయం పద్దతిలో వస్త్ర తాంబూలం అందించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుట్టా రాంబాబు, మాడుగుల నియోజకవర్గం కన్వీనర్ మెడపరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వరలక్ష్మీ, మాజీ గ్రామ సర్పంచ్ దంగేటి సూర్యారావు, మాజీ ఎంపీటీసీ జి.జగన్నాధరావు, మాజి మండల అధ్యక్షుడు సాలపు వీరు నాయుడు, సీనియర్ కార్యకర్త ఎస్.వెంకటరావు, మాజి కో-ఆపరేటివ్ డైరెక్టర్ పాతరపిల్లి అప్పారావు, మద్ది కాశీ, మండల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మట్టి విగ్రహాలు పంపిణీ

మాడుగుల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పురస్కరించుకొని ఆదివారం మాడుగు గ్రామంలో సీనియర్ న్యాయవాది ఎస్ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఇంటింటికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు మొత్తం 300 విగ్రహాలను పంపిణీ చేసినట్టు చెప్పారు. వివిధ రకాల రంగులు పాస్టర్ పారిస్తో చేసిన విగ్రహాలు వలన జల కలుషితం తో పాటు వాతావరణం కాలుష్యం అవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని అది సమాజానికి శాంతిని కూడా ఇస్తాదని చెప్పారు.

## బాబు అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యానికే సంకెళ్లు

మాడుగుల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసినట్టే నని ఎమ్మెల్సీ వ్యాపాడ చిరంజీవిరావు అన్నారు. బాబు అరెస్టుగా తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఐదో రోజేనా ఆదివారం మాడుగుల జరుగుతున్న నిరసన దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒక విజన్ ఉన్న నాయకుడిగా నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో రోజు రోజుకి తెలుగుదేశం పార్టీకి లభిస్తున్న ఆదరణ లోకేష్ పాదయాత్రకు చంద్రబాబు బహిరంగ సభలకు వస్తున్న విశేష స్పందన చూసి తట్టుకోలేని జగన్మోహన్ రెడ్డి వాటికి ఎలాగైనా సరే అడ్డుకట్టు వేయాలన్న సంకుచిత ఆలోచనతో ఓ పథకాన్ని రచించి లండన్ వెళ్లి ఈ పని చేయించారని మండి పడ్డారు. మరోపక్క పవన్ కళ్యాణ్ దాటిని కూడా తట్టుకోలేకపోతున్నారని మంత్రులు ఏం మాట్లాడు తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. వినేపద్యంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వానికి అంతిమ ఘడియలు దాపరించాయని 2024 ఎన్నికల్లో వైసీపీ తుడిచిపెట్టుకుపోయి జనసేన టిడిపి కూటమి అఖండ విజయం సాధిస్తుందని చెప్పారు. నియోజవర్గ ఇన్చార్జి కుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు ప్రసాదరావు,పుప్పల రమేష్, పి జగన్నాథరావు, పిఎస్ఎన్ రాజు, ప్రసాదు నియోజకవర్గం నాయకులు జనసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏం.కోడూరులో మట్టి విగ్రహాలు పంపిణీ

మాడుగుల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం కోడూరు గ్రామంలో వినాయక చవితి పరిష్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామ సర్పంచ్ బలవెల్లి సంజీవరావు ప్రభావతి ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రుల గొల్లవిల్లి రామారావు వరహాలమ్మ జ్ఞాపకార్థం ఆదివారం 500 గ్రాములను గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంగ వేసిన విగ్రహాలు పాస్టర్ పారిస్తూ తయారుచేసిన విగ్రహాలు పూజించడం వలన పర్యావరణం దెబ్బతింటుందని జల కాలుష్యం జరుగుతుందని తద్వారా అనే రోగాలు సంభవిస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు.

## మాడుగుల నియోజకవర్గ జనసేన విస్తృతస్థాయి సమావేశం

మాడుగుల సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం ఘాట్ రోడ్ జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం రాయపు రెడ్డి కృష్ణ, కాలింగ బలరాం ఆధ్వర్యంలో మాడుగుల నియోజకవర్గం జనసేన నాయకులు జనసైనికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో పొత్తు విషయంలో తీసుకున్న నిర్ణయంపై చర్చించడం జరిగింది .అధ్యక్షులు నిర్ణయానికి నియోజకవర్గంలో ఉన్న జనసైనికులు జనసేన నాయకులు మద్దతుని తెలియజేయడం జరిగింది. అధ్యక్షులు నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉంటామని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేస్తామని పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ఆంధ్ర రాష్ట్రన్ని అభివృద్ధి చేసుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండ లాల జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు. ఓమ్మలి పంచాయితీకి చెందిన వైసిపి నాయకులు మాజీ స్కూల్ చైర్మన్ తాళ్లపరెడ్డి వెంకటరమణ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వానికి ఆకర్షితులై ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పవన్ కళ్యాణ్ వాళ్లనే సాధ్యమని గ్రహించి రాయపు రెడ్డి కృష్ణ చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా వేసుకొని పార్టీలో చేరడం జరిగింది.

## విద్యుత్ షాక్‌తో ఒకని గాయాలు

మాడుగుల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

విద్యుత్ షాక్కు గురై ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి సంఘటన మాడుగుల మండలం ఎం కోడూరు గ్రామంలో జరిగింది. ఈ మేరకు ఆదివారం గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొర్లె సతీష్ రాజు అనే వ్యక్తి శాఖ నానాజీ ఇంటి వద్ద డకింగ్ పనులు చేస్తుండగా లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు తాగడంతో కిందకి పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే అతడిని మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అత్యవసర చికిచ్చికై విశాఖ కేజిహెచ్ కు తరలించినట్టు చెప్పారు. గాయపడ్డ వ్యక్తికి వెన్నుపూస విరిగిపోవడంతో పాటు కాళ్లు చచ్చిబడిపోవడంతో పరిస్థితి విషమంగా ఉందని కాబట్టి నిరుపేద కుటుంబానికి చెందిన ఆ దినసరి కార్మికుని కుటుంబాన్ని రెవెన్యూ అధికారులు కానీ విద్యుత్ శాఖ అధికారులు కానీ ఆదుకోవాలని కోరుతున్నారు.

## ట్రాఫిక్ రహిత నగరంగా విశాఖ : ట్రాఫిక్ ఏడీసీపీ బి.శ్రీనివాసరావు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ నగరాన్ని ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నామని ట్రాఫిక్ ఏడీసీపీ జీ.శ్రీనివాసరావు తెలిపారు. నగరంలో అధికంగా ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నివారణ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనికి నగర ప్రజలు, వ్యాపారస్తులతో పాటు వాహనదారులంతా సహకరించాలని పిలుపునిచ్చారు. పూర్ణమార్కెట్‌లోని ఆదివారం ఉదయం ట్రాఫిక్ సిబ్బందితో ఏడీసీపీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఫుట్ పాత్, రోడ్డు ఆక్రమణలను గుర్తించి అనుమతులు ఉన్న ప్రాంతాల్లోనే ఏర్పాటు చేసుకోవాలని చిరు వ్యాపారులకు సూచించారు. నగరంలో ఎక్కడైనా ట్రాఫిక్ స్తంభించినట్టు గుర్తించినట్లయితే ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వినాయక చవితి మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చుసుకోవాలని, అదేవిధంగా పోలీస్ శాఖ అందించిన నియమ నిబంధనలను పాటిస్తూ పండుగను జరుపుకోవాలన్నారు. నిమజ్జోత్సవంకు సంబంధించి బీచ్ రోడ్డులోని పలు ప్రాంతాలను ఇప్పటికే పర్యవేక్షించడం జరిగిందని, అక్కడ కూడా ఏర్పాట్లను చేస్తున్నామని చెప్పారు. నగర ప్రజలకు ఈ సందర్భంగా ఏడీసీపీ శ్రీనివాసరావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఏడీసీపీ వెంట జోన్-2 ట్రాఫిక్ ఏసీపీ జీ.రాజీవ్ కుమార్, హార్బర్ సబ్ డివిజన్ ట్రాఫిక్ సీఐ జీ.ఆర్.కె.తులసిదాస్, ఈస్ట్ సర్కిల్ -1 ట్రాఫిక్ సీఐ సి.హెచ్.సూరినాయుడు, వన్ టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ యన్.వి.భాస్కరరావు తదితరులున్నారు.

# గంటా నివాసం వద్ద రిలే నిరాహారదీక్షలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసం వద్ద రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పై నిరసన తెలియజేస్తూ సంఘీభావం తెలిపిన మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఈసందర్భంగా నిరసన కార్యక్రమాల్లో తాము పాల్గొంటున్నామని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర మెగా స్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సదాశివరావు విశాఖ సిటీ ప్రెసిడెంట్ వాసపల్లి శ్రీను శరత్ కుమార్, కంచరపాలెం ప్రెసిడెంట్ వై బాబూరావు, ఎల్లాజీరావు గాజువాక ప్రెసిడెంట్ వెంకటరమణ, ఆనంద్ అనకాపల్లి ప్రెసిడెంట్ కొండలరావు పాయకరావు పేట ప్రెసిడెంట్మీగడ సత్తిబాబు సుమారు 50మంది పాల్గొనడం జరిగింది.

# పొత్తులపై జనసేన దూకుడు..టీడీపీ జోష్...!!

7వ పేజీ తరువాయి..

కళ్యాణ్‌తో జత కట్టడన్నది తప్పు పట్టడం లేదు. పొత్తులపై ప్రకటించిన తీరు మాత్రం ఆలోచించాల్సిన విషయమని టీడీపీ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ పొత్తులపై తీసుకున్న నిర్ణయం వెనుక రాజకీయ వ్యూహం ఏమైనా ఉందాని టీడీపీ ప్రస్తుతం ఆలోచనలో పడింది.టీడీపీ సీనియర్లు మాత్రం పొత్తు ప్రకటనపై బహిరంగంగా ఏమీ మాట్లాడకపోయినప్పటికీ పలు రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషణలు అంటున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో పాటు పలువురు సీనియర్లు తెలియదని, ఒక్కరు ఇద్దరికే మాత్రమే తెలుసునని, జనసేనతో వర్గాలు మాత్రం జరుగుతున్నాయని తెలుసని టీడీపీ వర్గాలు అంటున్నాయి.ప్రస్తుతం టీడీపీలో ఒక వర్గంలో మాత్రం గుంభనంగా ఉన్నట్లు సమాచారం. ఇదే ఇలా ఉండగా, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పొత్తులపై ప్రకటించిన తర్వాత తమ సీట్లకు ఎక్కడ ఎసరు వస్తుందోనని భయం టీడీపీ వర్గాల్లో నెలకొంది. జనసేనతో పొత్తు ఉండడం దాదాపు ఖాయం కావడంతో టీడీపీలో బీసీ నాయకుల్లో అసంతృప్తి నెలకొందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. టీడీపీ బీసీ వర్గాలకు చెందిన పార్టీని మొదట నుంచి ముద్ర పడింది.ఈ బీసీ ముద్ర గత పదేళ్లుగా తగ్గుతోంది. కాపు సామాజిక వర్గానికి చంద్రబాబు అవకాశాలు ఇవ్వడంతో బీసీ వర్గాల్లో లోలోప తీవ్ర అసంతృప్తి నెలకొంది.పార్టీలో బీసీలకు ప్రాధాన్యత తగ్గించి కాపు సామాజిక వర్గాలకు ప్రాధాన్యత పెంచిందని పార్టీ వర్గాలు గుసగుసలా డుకుంటున్నాయి. ఇదీ ఇలా ఉండగా టీడీపీలో కాపు సామాజిక వర్గంలో కూడా అసంతృప్తి ఉందని తెలుస్తోంది. రోజు రోజుకు పవన్ కళ్యాణ్‌తో సఖ్యత పెరగడంతో, పార్టీని మొదట నుంచి నమ్ముకున్న కాపు నాయకులకు గత మాదిరిగా ప్రాధాన్యత లేదని వినికిడి. జనసేన నేత పవన్ కళ్యాణ్ ఒక్కరే ఉంటే చాలని అభిప్రాయంలో చంద్రబాబు ఉన్నారని, మిగిలిన కాపు నాయకులను పట్టించుకోవడం లేదని టీడీపీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ జనసేన, టీడీపీతో పొత్తు కు ఆనడంతో టీడీపీలో జోష్ కనిపిస్తోంది.జనసేన కేడర్‌లో కూడా ఆనందం కనిపిస్తోంది. ఇదీ ఇలా ఉండగా, విశాఖ ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గాల్లో టీడీపీ కాపు నాయకుల్లో ఆందోళన నెలకొంది. పొత్తుల్లో భాగంగా తమ సీట్లు పోతాయేమో తమ పరిస్థితి ఏమిటని ఆందోళన ప్రారంభమైంది. విశాఖ ఉత్తర, భీమిలి, గాజువాక, పెందుర్తి, పాయకరావుపేట, యలమంచిలి నియోజకవర్గాల్లో కాపు సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువ శాతం ఉన్నారు. ఏ రాజకీయ పార్టీయైనా ఈ సామాజిక వర్గానికి చెందిన వారికే ఎక్కువగా సీట్లు కేటాయిస్తాయి. జనసేనతో టీడీపీ పొత్తు ఉండడం దాదాపు ఖాయంకావడంతో కనీసం మూడు స్థానాలను జనసేనకు, ఒక ఎంపీ స్థానం ఇవ్వవచ్చునని తెలుస్తోంది. గాజువాక, పెందుర్తి, యలమంచిలిపోయినా పాయ కరావు పేట జనసేనకు ఇవ్వడానికి పరిశీలనలో ఉంది. అలాగే విశాఖ ఎంపీ స్థానాన్ని, అనకాపల్లి గాని జనసేన అడుగుతున్నట్లు సమాచారం.దీంతో జనసేనలో కాపు సామాజిక వర్గంలోనూ టీడీపీ వర్గాల్లో టిక్కెట్ల విషయంలో పోటాపోటీ నెలకొంది.పొత్తులో భాగంగా టీడీపీ కాపు సామాజికవర్గం నాయకులు జనసేనకు కేటాయించకపోవడంపై తేలడంతో టీడీపీలో కాపు వర్గాల్లో నైరాశ్యం నెలకొంది. ఒక వేళ బీజేపీ పొత్తులో ఉంటే విశాఖ ఎంపీ స్థానం, విశాఖ ఉత్తర నియోజకవర్గం కేటాయించవచ్చునని ప్రచారం జరుగుతోంది.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం!

7వ పేజీ తరువాయి..

నావల్ కమాండింగ్ కెప్టెన్ రిషిరాజ్ కోహ్లీ కమాండింగ్ ఆఫీసర్ ఐఎన్ఎస్ జలశ్వ, కమాండర్ వై.ప్రసాద్ కమాండింగ్ ఆఫీసర్ ఐఎన్ఎస్ కుత్తర్ మాజీ వీసీ బాలమోహన్ దాస్ వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్మన్ చింతలపాటి వంశీకృష్ణవర్మ, మాస్టర్ ఇ కె జనకులు, శ్రీహరి సేవా బృందం కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్‌రావు తదితర నగర ప్రముఖులు జీవీఎంసీ వాలంటీర్స్ పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఈబీచ్‌క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సందడిగా టిఎస్సార్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులు డా.టి.సుబ్బరామిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతీఏటా టిఎస్సార్ తన పుట్టినరోజు వేడుకలను విశాఖపట్నంలో ఈనెల 16, 17, తేదీల్లో నిర్వహించడం ఆనవాయితీ, అయితే ఈ ఏడాది 17వ తేదీన హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశం ఉన్న నేపథ్యంలో ముందస్తుగా 15వ తేదీన విశాఖలో తన అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య సందడిగా జరుపుకున్నారు. వివిధ సంస్థల ప్రతినిధులు హాజరై టిఎస్సార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని టిఎస్సార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.టీఎస్సార్ కుటుంబ బోకేతో ఘనంగా సన్మానించారు. గత 36 ఏళ్ళుగా ప్రతీఏటా మహాశివరాత్రి మహోత్సవాలను విశాఖలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుందన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా సినీ, రాజకీయ, ఆధ్యాత్మిక ప్రముఖులను విశాఖకు తీసుకువచ్చి కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎ.హకీమ్, వైస్ ప్రెసిడెంట్ జిపిఎల్ బి.వెంకటరెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జిపిఎల్ జి వెంకటేశ్వరరావు,టిఎస్సార్ కార్యదర్శి ఎస్.కె.భాషా పాల్గొన్నారు.

# 19 నుండి గోల్ఫ్‌లో పిజిటిఐ టోర్నమెంట్

7వ పేజీ తరువాయి..

విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన పిజిటిఐ టోర్నమెంట్‌కు అవసరమైన విశాల క్రీడా ప్రాంగణంతో పాటు అన్ని హంగులు ఉండటం వలన నిర్వాహకులు అవకాశం లభించిందన్నారు. గతంలో టీడీపీ గవర్నమెంట్ ఈ క్లబ్బుకు అదనంగా సమకూర్చిన 12 ఎకరాల స్థలం క్లబ్బు స్థాయిని పెంచిందన్నారు. మన రాష్ట్రంలో మరేది సాటిరాగా నిర్వహిస్తున్న పిజిటిఐ వల్ల విశాఖ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు వస్తుందన్నారు. గత ఏడాది న్యూఢిల్లీలో అయ్యే జిఎవ సమిట్‌లో ఈ గోల్ఫ్ క్లబ్ బెస్ట్ రినోవేటెడ్ గోల్ఫ్ కోర్స్ - 2022 అవార్డు కైవసం చేసుకుందన్నారు. ఈ నెల 19వ తేదీ నుండి నిర్వహిస్తున్న పిజిటిఐలో పోటీలకు దేశ విదేశాల నుంచి పాల్గొనడానికి 190 మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో 123 మంది నిపుణులు, ముగ్గురు ఔత్సాహితులను ఎంపిక చేస్తామన్నారు. పోటీలు ప్రత్యక్షంగా వీక్షించడానికి ఆసక్తి ఉన్నవారి కోసం నలుగు గ్యాలరీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పోటీలు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుందని క్లబ్ ఉపాధ్యక్షులు వినోద్‌బాబు తెలిపారు. 18వ తేదీన ప్రాక్టీసింగ్ చేసుకోవడానికి అనుమతిస్తామని, 19వ తేదీన ప్రో ఆమ్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రధాన టోర్నమెంట్ నిర్వహిస్తామని, విజేతలకు 23వ తేదీన బహుమతి ప్రధానం చేస్తామన్నారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవన్ జవహర్‌రెడ్డి హాజరవుతారని టోర్నమెంట్ డైరెక్టర్ సంపత్ తెలిపారు.

# వైశాఖీ నృత్యోత్సవానికి....

7వ పేజీ తరువాయి..

మయూర్ భంజ్‌ఛౌ, మోనీ యాట్టం, ఛండాలిక కరాచిపూడి నృత్య నాటిక ప్రదర్శనలు దేనికదే తన విశిష్ట చాటుకన్నాయి. సంస్థవ్యవసాతపక అధ్యక్షుఉ, ద డ్యాన్స్ఇండియా ఆంగ్లమాసపత్రిక సంపాద కులు బత్తి రంగవిక్రమ్‌గౌడ్ నిర్దేశకత్వంలో ఆద్యంతం ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసిన ఈ ఉత్సవ ప్రదర్శనలు ఆదివారంరాత్రితో ముగిశాయి. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రత్వ శాఖ, ఇండియ న్కైన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ (ఐసిసిఆర్) ఒడిషా ప్రభుత్వ ఒడియా భాషా, సాహిత్య సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడెమి తదతర ప్రతిష్టాత్మక సంస్థల సహకారంతో జరిగిన ఈ ప్రతిష్టాత్మక ఉత్సవాల మూడోరోజు ప్రదర్శనలిచ్చి అతిధులు అనకాపల్లి జిల్లా పోలీసు సూపరింటెడెంట్ కెవి మురళీ కృష్ణ,అంతర్జాతీయ స్థాయి లైటింగ్ డిజైనర్ సాయివెంకేష్ (కర్ణాటక) జాతీయనృత్యోత్సవ సంచాలకులు జగబంధు జెనా (ఒడిషా), రైటర్స్అకాడమి చైర్మన్ వివి రమణమూర్తి ప్రభృతులు జ్యోతివెలిగించి లాంఛనంగా ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడెఈ అవార్డుహీత, తెలంగాణకుచెంఇన శాకృష్ణ ఆంధ్రనాట్య ప్రదర్శనలోశ్రీకృష్ణ, సత్యభామల మధ్యప్ర ణయ, విహసన్నివేశాలను రసవత్తరంగా ఆవిష్కరించి రస హృదయాలను కొల్లగొట్టారు. నటరాజరామకృష్ణ నృత్య పరకల్పనక తనదైన అదనపు రసపుష్టిని జోడించి సత్యభామ పారతలోపరకయ ప్రవేశం చేసిన కళాకృష్ణ అభినయ కౌశలానికి జనం ఫిదా ఐపోయారు. ఒడిషాకు చెందిన వర్థఆన మయూర్ భంజ్ ఛౌ నాట్యనిపుణులు యుసి ప్రతిష్టన్‌ను వగన్ సారథ్యంలో అద్భుతంగా నర్తించి ఆబాల గోపాలాన్నిసీట్లఉ అతుక్కుపోయేట్లు చేశారు. తెలం గాణకు చెందిన క్రాంతి కూచిఉడి నాట్యాయ కళాకాఉల బృందం వివిధ ఉత్ర దక్షణాధి రాష్ట్రాల నాట్య ప్రముఖుల సమన్వయతో ఈ ఏడాది ఉత్సవానికే తలమానికంగా చండాలిక కూచిపూడి నృత్య నాటిక ప్రదర్శించారు. నోబెల్ పురస్కార ప్రీత రీధ్రనాధ్‌ఠాగూర్ మాల కథను కథా వస్తువుగా స్వీకరించి కళా 'పద్మభూషణ) డాక్టర్ బోయిభీమన్నపన:సృషి చసిన చండాలికలో వర్ణ వ్యవస్థ వివక్షత పరాకాష్టకు మచ్చు తునుకగా ఉండేమలుపులకుచెంప చెళ్ళుమనిపించేముక్తాయింపు ఇందులో ఉంది. భౌతిక వివక్షల సంగతిపక్కన పెడితే అందులోని బౌద్ధ భిక్షువుల నిబ్ధదత ఆధ్యాత్మికత నేటి సమాఆనికిఅచ్చంగా సరి తూగే నీతిఉంది. ఇందులోచండాలికగా క్రాంతీ నారాయణ్ పాత్రలో లీనమై ప్రేక్షకుల మన్ననలందు కున్నారు. ఆనందుడి దప్పికగొనిన బౌద్ధభిక్షువు పారతకు బతితన రంగ విక్రమ్ (గౌడ్) ప్రాణ ప్రతిష్ట చేసితననట విశ్వరూపాన్ని ప్రదర్శించారు. ఇందులో మాయగామహరాష్ట్ర (పూణే)కుచెందిన ఫెస్టివల్ డైరెక్టర్ కాశ్మీరా త్రివేది పిల్లంరాక్ష సులుగా బత్తన సోదరీమణు తేజశ్రీ, భగ్యశ్రీ వరాహగిరి జుశేయ, సన్నిధిచక్కగా నటించారు.బౌద్ధ భిక్షువు ఆనందుని శిష్యుఉగా జాతీ సాథయిఫెసిటవల్‌డైరెక్టర్లు జగబంధు జనా (ఒడిషా) కేశవ రాజ్‌బాకృష్ణ తమ ప్రతిభ కనబరిచారు. నిత్యసంతోషి సమకూర్చిన సంగీతం,మారుతి ఆహార్య సాయి వెంకటేష్ వెలుతురు నిర్వహణ నృత్య నాటకం స్థాయినిపెంచాయి. ప్రదర్శన ఆద్యంతం కథలో లీనమై భావోద్వేగాలకులోనైన ప్రేక్షకులు చివర్లోచరిచిన చప్పట్లకు ఆడిటోరియం దద్దరిల్లింది. అనంతరం కళాకారులకు ఉత్సవ విజయంలో కీలకపాత్ర పోషించి పలువురు నిష్ణాతులకు సత్కారాలు జరిగాయ. ఉత్సవ నిర్వాహకుల సంప్రదాయం ప్రకారం అతిధుల చేతుల మీదుగా ప్రదర్శనా కళాకారుల స్థాయిలను బట్టి వివిధ బిరుదులతో అతిధులు ఘనంగా సత్కరించారు.

# పర్యావరణహితమైన మట్టి వినాయకునే పూజిద్దాం...

గాజువాక, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

నియోజకవర్గంలోని నడుపూరు గ్రామంలో కమ్యూనిటీ హాల్ వద్ద కాశీ విశ్వనాథ్ అధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక వైఎస్ఆర్సీపీ ఇన్‌ఛార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. రాసాయానాలతో చేసిన వినాయక విగ్రహాల వలన పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమని, మట్టి వినాయకుని పూజించి, పర్యావరణాన్ని రక్షిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 76వార్డ్ పెద్దలు మంత్రి శంకర్ నారాయణ, వైఎస్ఆర్సీపీ నాయుకులు గుడివాడ అమ్మన్న, కతా బాలకృష్ణ, రౌతు గోవింద్, గ్రామ యువకులు, మహిళలు, పాల్గొనడం జరిగింది.

# వినాయక చవితికి పాలవెల్లి ఎందుకు కడతారు

మాడుగుల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

వినాయక చవితి రోజున పాలవెల్లి ఎందుకు కడతారో మనలో చాలా మందికి తెలియదు.మన పెద్దలు కట్టారని మనమూ కడుతున్నాం. వాళ్ళు ఎందుకు కట్టారో, వారిని మనం ఎందుకు అనుకరిస్తున్నామో తెలుసుకుందాం.వినాయక చవితి రోజున సాగే ప్రతి ఆచారమూ ఇతర పండుగలకి భిన్నంగానే సాగుతుంది. వాటిలో పాలవెల్లిని కట్టడం కూడా ఒకటి. పాలవెల్లి లేకపోతే గణేశుని పూజకి ఏదో లోటుగానే కనిపిస్తుంది. ఇంతకీ పాలవెల్లిని ఎందుకు కడతారంటే... అందుకు ఒకటేంటి చాలా కారణాలే కనిపిస్తాయి. ఈ అనంత విశ్వంలో భూమి అణువంతే! ఆ భూమి మీద నిలబడి పైకి చూస్తే సూర్యుడిని తలదన్నే నక్షత్రాలు కోటానుకోట్లు కనిపిస్తాయి. ఒక పాలసముద్రాన్నే తలపిస్తాయి. అందుకే వాటిని పాలపుంత లేదా పాలవెల్లి అని అంటాము. ఆ పాలవెల్లికి సంకేతంగా ఒక చతురస్రాన్ని కడతారు. గణేశుని పూజ అంటే ప్రకృతి ఆరాధనే కదా! ప్రకృతిలో సృష్టి, స్థితి, లయలనే మూడు స్థితులు కనిపిస్తాయి. గణేశుని పూజలో ఈ మూడు స్థితులకూ ప్రతీకలని గమనించవచ్చు. ఈ భూమిని (సృష్టి) సూచించేందుకు మట్టి ప్రతిమను, జీవాన్ని (స్థితి) సూచించేందుకు పత్రినీ, ఆకాశాన్ని (లయం) సూచించేందుకు పాలవెల్లినీ ఉంచి ఆ ఆరాధనకి ఓ పరిపూర్ణతని ఇస్తాము. గణపతి అంటే గణాలకు అధిపతి, తొలిపూజలందుకునే దేవత. మరి ఆ గణపతిని పూజించడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే కదా! ఆ దేవతలందరికీ సూచనగా పాలవెల్లిని నిలబెడుతున్నాం అనుకోవచ్చు. అలా పాలవెల్లిని సమస్త దేవతలకూ ప్రతికగా భావించవచ్చు.పాలవెల్లి అంటే పాలపుంతే అని తేలిపోయింది. మరి అందులో నక్షత్రాలు ఏవి! అందుకే వెలగపండుని కడతాము. దాంతో పాటుగా మొక్కజొన్నపొత్తులు, మామిడిపిందెలు, జామ, దానిమ్మలాంటి పండ్లనీ కడతాము. ఇవన్నీ వివిధ ఖగోళవస్తువులకు సూచన అన్నమాట.ఏ దేవతకైనా షోడశోపచార పూజలో భాగంగా ఛత్రాన్ని సమర్పించడం ఆనవాయితీ. కానీ వినాయకుడంటే సాక్షాత్తు ఓంకార స్వరూపుడు కదా! పైగా గాణపత్యం అనే శాఖ ప్రకారం ఆయనే ఈ ప్రపంచానికి అధిపతి. అలాంటి స్వామికి ఛత్రంగా ఆ పాలవెల్లి కాక మరేముంటుంది. గణపతి పూజ ఆడంబరంగా సాగే క్రతువు కాదు. మనకి అందుబాటులో ఉన్న వస్తువులతో భగవంతుని కొలుచుకునే సందర్భం. బియ్యంతో చేసిన ఉండ్రాళ్లు, చెట్ల మీద పత్రి లాంటి వస్తువులే ఇందులో ప్రధానం. ఏదీ లేకపోతే మట్టి ప్రతిమను చేసి, పైన పాలవెల్లిని వేలాడదీసి, గరికతో పూజిస్తే చాలు.... పండగ అంగరంగవైభవంగా సాగిపోయినట్లే! పసుపు రాసి కుంకుమబొట్లు పెట్టిన పాలవెల్లి గణేశుని పూజకి అద్భుతమైన శోభనిస్తుంది.

# అమర్నాధ్ నువ్వు శాశ్వత మంత్రివి కాదు

విశాఖపట్నం సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

అమర్నాధ్ నువ్వు శాశ్వత మంత్రివి కాదు అని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ పవన్‌కళ్యాణ్ లపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాయలంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో అనంతలక్ష్మి మాట్లాడుతూ స్థాయికి మించి అమర్నాధ్ విమర్శించాడు అని అన్నారు. అమర్నాధ్ ఒక రాష్ట్ర మంత్రిగా వ్యవహరించడం లేదు ఒక జిల్లాకి మంత్రిగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. నేనొక పార్టీ నుంచి తన్నివ తరిమేస్తే నారా చంద్రబాబు నాయుడు నీ కుంటుంబానికి ఆసరా ఇచ్చి కార్పొరేటర్ గా అవకాశం ఇస్తే ఈ రోజు తండ్రి లాంటి చంద్రబాబు ని విమర్శిస్తున్నారు.ఒక్కసారి నీ ఆత్మ సాక్షిగా నువ్వు ప్రశ్నించుకో అది ఎంతవరకు సమంజసమో అని అన్నారు. నువ్వు చంద్రబాబునాయుడు నారా లోకేష్ కాలి గోటికి కూడా సరిపోవు అని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి గా ఒక్క పరిశ్రమల శాఖ మంత్రిగా ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయించగలిగావా అని ప్రశ్నించారు. లోకేష్ బ్రతుకు కోసం మాట్లాడే ముందు నీ స్థాయి ఏంటో నీ పరిస్థితి ఏంటో కూడా ఆలోచించుకుని మాట్లాడు అని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఒక్క పరిశ్రమల శాఖ మంత్రిగా ఒక్క పరిశ్రమ ఏరా ్వటు చేయించగలిగావా అని ప్రశ్నించారు.నీకు పరిశ్రమ శాఖా మంరతిగా ఈ రాష్ట్రంలో ఎవరు గుర్తించలేదని కొడిగుడ్డు మంత్రిగా నామకరణం చేశారని అన్నారు. నారా లోకేష్ పరిశ్రమల శాఖ మంత్రిగా చేసినప్పుడు 24వేల కిలోమీటర్లు రహదారిని నిర్మించారని మంత్రిగా నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో నీవల్ల జరిగింది. ఏంటో కూడా చెప్పాలి అని అన్నారు. నువ్వు చంద్రబాబు లోకేష్ లను స్థాయికి మేమే సరిపోతాం వారు కాదు అని అన్నారు. రాష్ట్ర మంత్రులకు ఆయా శాఖల మీద అవగాహన లేదు అని అన్నారు. జిల్లాకి చెందిన పరిశ్రమల శాఖ మంత్రి అసలు నీకు మీ శాఖ మీద ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్ కోసం నువ్వు మాట్లాడుతున్నావు కాపు కులం కోసం మాట్లాడుతున్నావు అసలు నువ్వు మంత్రిగా కాపు కులానికి ఏమి చేసావో చెప్పాలి అని అన్నారు. పవన్ కళ్యాణ్ చెబితే ఓటుల పడతాయా అని ప్రశ్నిస్తున్నావు నువ్వు ఈసారి ఎన్నికల్లో ఎక్కడి నుంచి అయినా గెలవగలవా అని అన్నారు. పవన్‌కళ్యాణ్ చెబితే ప్రనజలు ఓటుల వేస్తారు ఎందుకంటే అతను మీ నాయకుడి లాగా అవినీతిపరుడు కాదు అరచకాలు చేయలేదు ఎటువంటి అవినీతి చేయలేని పవన్‌కళ్యాణ్ చెబితే ఓట్లు వేస్తారా అని అన్నారు. జగన్‌రోడ్డు సజ్జల మంత్రులు జేబులు నింపుకోవడం వల్లే రాష్ట్రం అప్పుల పాలయిందని ఆరోపించారు. రాష్ట్ర మంత్రులుగా వ్యవహరిస్తున్నా వారికి మీ శాఖలపై ఎటువంటి అవగాహన ఉందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని దీనిపై మీతోమేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. జిల్లా బిసి సెల్ చైర్మన్ తమ్మిన విజయకుమార్ మాట్లాడుతూ అమర్నాధ్ నీకు పరిశ్రమల శాఖపై అసలు పట్టిందా అని అన్నారు. నువ్వు ఏ రోజైతే పర్సనల్ శాఖ మంత్రిగా నియమింపబడ్డావో ఈరోజు నుంచి విశాఖ నుంచి అనేకమంది ఐటీ ఉద్యోగులు ఈ జిల్లా నుంచి రాష్ట్రం నుంచి పక్క రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోతున్నారు. ఏరోజైనా దృష్టి సారించావా ఐటీ శాఖ మంత్రిగా నువ్వు చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదు అని అన్నారు. అనవసరమైన విషయాలపై నువ్వు దృష్టి సారించడం కన్నా మీశాఖపై దృష్టి సారించి పురోగతి సాధించిఅప్పుడు మాట్లాడాలి అని అన్నారు. జగన్‌రెడ్డికి నీకన్నా ఇంకా ఎవరు దొరకకపోవటం చేతే పరిశ్రమల శాఖ మంత్రిగా నిన్ను నియమించాడు అని అన్నారు. నీకేదో పెద్ద అర్హత ఉందని మాత్రం ఆ పధవి ఇవ్వలేదు నీకు పదవి వచ్చింంది దగ్గర నుంచి కూడా జిల్లాలో రాష్ట్రంలో అనేక పరిశ్రమలలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని అని అన్నారు. సమావేశంలో బీసీ సెల్ ప్రాధాన కర్యదర్శి అనసూరి మధుసూధన్‌రావు పాల్గొన్నారు.

# పిఎం విశ్వకర్మ పథకం ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

సాంప్రదాయ కళాకారులకు నైపుణ్య శిక్షణ, క్రెడిట్ మద్దతు, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సా హం, టూల్‌కిట్ ప్రోత్సా హకం,మార్కెటింగ్ మద్దతు అందించడం ద్వారా మదదతు ఇచ్చే పథక. భారత దేశంలోని 70 ప్రదేశాలలో నిర్వహించబడిన లాంచ్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయ వాడవేదిక,సాగరమల్ కన్వెన్షన్స్,కైలాసపురం విశాఖపట్నం,దేవుసింగ్ యౌహాన్,సమాచార ప్రసారశాఖ మంత్రి విశాఖపట్నంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. భారత దేశ సంప్రదాయ కళల యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడం, ప్రోత్స హించడం, గ్లోబల్ వాల్యూ చెయిన్‌లలోక అధికారిక ఆర్థిక వ్యవస్థ ఏకీకరణకు మారడంలో కళాకరులకుసహాయంచేయడం కోసం, భారత ప్రధామంత్రి నరేంద్రమోడీ ఆదివారం పిఎం విశ్వకర్మ యోజన నుప్రారంభించారు. విశ్వకర్మ జయంతి శుభదినం. విశాఖపట్నంలోని కైలాసపురంలోనిసాగరమాల కన్వెన్షన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్య క్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్‌నాధ్,ఎంపి జివిఎల్‌నరసింహారావు, జెడ్ఆర్‌యు సిసి సభ్యుడు సౌరభ్‌ప్రసాద్, డివిజనల్ రైల్వే మేనేజే,వాల్తేరు, ఎడిఆర్ఎం మనోజ్‌కుమార్ సాహు, సుధీర్‌కుమార్ గుప్తా,ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) గంధం ఆగ్రో అండ్ గంధం ఫ్లోరా సిఇఒ సునీత గాంధ్రమ్‌ఈ కార్యక్రమానిక ఇతర అతిధులుగా హాజరయ్యారు.

# పేదల పాలిట సంజీవిని ప్రాథమిక..

7వ పేజీ తరువాయి..

జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు పట్ల ప్రజా సంక్షేమం పట్ల ఎంత శ్రద్ధ బాధ్యత ఉందో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మాణంలోనే ఆర్థం అవుతుందిఅని ఆయన పాలనలో ప్రాముఖ్యంగ విద్య వైద్యం ఈ రెండింటి విషాయల్లో ఒక విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చారని అందులో ఒకటైన వైద్యం గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే నిదర్శనం అని ఉదాహరణకు చెప్పుకుంటే మదురవాడ జోన్ ఎక్కువగా పేద మధ్య తరగతి ప్రజలు నివసించే ప్రాంతం అలాంటి ప్రాంతం లో గత ప్రభుత్వాలు పాలనలో వేల మందికి కేవలం ఒకటై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేది ఈ పేదవారు ఆనారోగ్య కేంద్రం ఉండేది ఈ పేదవారు అనారోగ్యం పాలయ్యే పరిస్థితిలలో కార్పొరేటర్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం చేయించుకునే పరిస్థితి ఉండేది కాదు అలాంటి వారికి జగనన్న పాలనలో ఎనిమిది అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈప్రాథమిక ఆరోగ్య కే ంద్రాలు వలన ఖరీదైన వైద్యం అందని పేదవారికి కూడా సొంత ఊరిలోనే నైపుణ్యం గల వైద్యులును మౌళిక వసతులు కూడిన వైద్య పరికరాలను మందులను ఉంచి డాక్టర్లే రోగుల వద్దకు వెళ్లి చికిత్స అందించడం జరుగుతుందని వైద్యం ఇంటింటికి వైద య అనే వినూత్న విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టడం జరిగింది. గత ప్రభుత్వాలు పారదర్శక పాలన అందిస్తాం అందించాం అని ప్రజలకు మోసం చేశారు. గాని పారదర్శక పాలనకు ఏకోనా న ఎలాంటి తావివ్వలేదని వివక్ష లేని పారదర్శక పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనుక ప్రతీ పేద మధ్యతరగతి వారి మనసుల్లో ముఖ్యమంత్రి జగన్ ఉన్నారని రావబోయేది వైసీపీ ప్రభుత్వం అని మీరంతా బాధ్యతతో పని చేసి గెలిపించాలని పిలుపు నిస్తూ మాట్లాడారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది మండలం వైసీపీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బంగారయ్య ఆధ్వర్యంలో 500 మట్టివినాయక విగ్రహాలు పంపిణీ

నక్కపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

డాక్టర్ బంగారయ్య ఆధ్వర్యంలో 500 మట్టివినాయక విగ్రహాలను ఆదివారం పంపిణీ చేసారు. ఎస్‌రాయవరం మండలం తిమ్మాపురం (అడ్డురోడ్డు')లో డాక్టర్ బిబిఆర్ ప్రజావైద్యశాలవద్ద బంగారయ్య చేతులమీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బంగారయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టివిగ్రహాలనే పూజలకు వినియోగించాలని చెప్పారు. విగ్రహాల తయారీలో రంగులు, ప్లాస్టిక్ ఉపయోగించడం వలన పర్యావరణం దెబ్బతింటుందని తద్వారా తీవ్రకాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. భక్తులు అందరికీ మట్టివినాయకుడు పూజలకు శ్రేయస్కరంగా వీటిని అందచేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వినాయక శుభాకాంక్షలు తెలిపారు.

# 21 నుండి 27 వరకు మావోయిస్టు పార్టీ 19వ వార్షికోత్సవాలు

## ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ గణేష్

పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త

ఈ నెల 21వ తేదీ నుండి 27 తేదీ వరకు మావోయిస్టు పార్టీ 19వ వార్షికోత్సవాలను విప్లవోత్సాహం తో, దృఢసంకల్పంతో నిర్వహిద్దామని, ఏఓబి ఉద్యమంలో అనుకూల పరిస్థితులను ఉపయోగించుకుం టూ వర్గపోరాటాన్ని, ప్రజాయుద్ధాన్ని సంఘటితం చేద్దామని మావోయిస్ట్ పార్టీ ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ గణేష్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బలమైన రహస్య పార్టీని నిర్మిద్దామన్నారు. విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడి పథకాన్ని తిప్పికొడదామని గణేష్ అన్నారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజాన్ని ఓడిద్దామని భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి నాయకత్వం వహిస్తున్న కార్మికవర్గ అగ్రగామి దళమైన మన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఏర్పడి 2023 సెప్టెంబర్ 21 నాటికి 19సం.లు పూర్తవుతాయి. ఈ సందర్భంగా ఎఓబి ఎస్ఎస్‌సి పార్టీ 19వ వార్షికోత్సవాలను జోన్ వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో, దృఢసంకల్పం తో నిర్వహించాల్సిందిగా పార్టీ శ్రేణులను, విప్లవ ప్రజా నిర్మాణాలను, విప్లవ ప్రజలను కోరుతోంది. తాత్కాలిక వెనుకంజలో వున్న జోన్ ఉద్యమంలో అనుకూలతలను ఉపయోగించుకుంటూ వర్గపోరా టాన్ని, ప్రజా యుద్ధాన్ని సంఘటితం చేస్తూ, ప్రజా పునాదిని పెంచుకుంటూ, బలమైన రహస్య పార్టీని నిర్మించాల్సిందిగా, విప్లవ ప్రతీఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడి పథకాన్ని తిప్పికొట్టాల్సిందిగా, బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని ఓడించాల్సిందిగా అయన పిలుపునిచ్చారు. అందులో భాగంగా శత్రువు కొనసాగిస్తున్న మానసిక యుద్ధాన్ని, లొంగుబాటు ఎత్తుగడలను తిప్పికొట్టి పార్టీని, విప్లవ ప్రజా నిర్మాణాలను, పిఎల్ జిఎను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిందిగా గణేష్ కోరారు. భారతదేశంలో దీర్ఘ కాలిక ప్రజా యుద్ధ పంథాలో కుళ్ళిపోయిన అర్థవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసి, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి ప్రపంచవ్యాప్తంగా సోషలిజం, కమ్యూనిజం స్థాపించే మహత్తర లక్ష్యంతోమన పార్టీ కృషి చేస్తున్నది. మన పార్టీని, విప్లవోద్యమాన్ని నిర్మూలించేందుకు శత్రువు అనేక విప్లవ ప్రతిఘాతుక, వ్యూహాత్మక దాడులను కొనసాగిస్తున్నాడు. అందులో భాగంగానే 2022 అక్టోబర్‌లో సూరజ్ కుండ్ చింతన్ శిబిర్‌లో మరో విప్లవ ప్రతిఘాతుక దాడి పథకాన్ని రూపొందించి కొనసాగిస్తున్నారు. ఈ దాడిని ధైర్యసాహసాలతో ఎదుర్కొంటూ ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా 31 మంది మహిళా కామ్రేడ్స్‌తో సహా 90 మంది కామ్రేడ్స్ అమరులైనారు. వీరిలో ప్రియతమ నాయ కుడు, కేంద్రకమిటీ పోలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ కటకం సుదర్శన్ (ఆనంద్, దూల), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి సభ్యుడు కామ్రేడ్ ఎల్.ఎస్.ఎన్.మూర్తి, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చండీ సర్కార్, బీహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యులు కామ్రేడ్స్ గౌతం పాశ్వాన్, చార్లీలు వున్నారు. ఇంకా కొంతమంది డివిస్, సివైపిసి సభ్యులు, ఏసి, పిసిసి సభ్యులు, పార్టీ,పిఎల్ జిఎ సభ్యులు వున్నారు. ఏఓబి జోన్‌లో పార్టీ సభ్యులు కామ్రేడ్ కోవాసి నుంచి, కామ్రేడ్ మంగ్. కామ్రేడ్ ఉమేష్‌లు అనారోగ్యంతో అమరులైనారు. పార్టీ 19వ వార్షికోత్సవం సందర్భంగా ఈ అమరులందరికీ ఏఓబిఎస్ ఆర్‌సి తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిద్దామన్నారు. ఏఓలి ఎస్.జన్‌సి. సభ్యులు కాజరుణ్ (రుబాషి శంకర్), దామోదర్ (బెల్లం నారాయణ), డివిసి సభ్యుడు కామ్రేడ్ డైను (జనుమూరి శీనుబాబు), సీనియర్ మహిళా కామ్రేడ్స్ భవాని (సాకె కళావతి), ఫల్కృత్తి, రామే(వల్సి)తో పాటు అనేకమంది శత్రు వేత చిక్కి చిత్రహింసలకు గురై, తప్పుడు కేసులు మోపబడి సంవత్సరాల తరబడి జైళ్ళలో నిర్బంధాన్ని అనుభవిస్తున్నారని అయన ఆరోపించారు. వీరంతా శత్రువుకు తలవంచక జైలులో సైతం విప్లవ పతాకాన్ని సమున్నతంగా ఎత్తిపట్టారు. వీరందరికీ ఏఓబిఎస్ జన్‌సి విప్లవాభివందనాలను తెలియజేస్తూ, వీరి విడుదల కోసం వీలైన ప్రయత్నాలన్నీ చేస్తామని భరోసా ఇస్తోంది. కేంద్రంలో బ్రాహ్మణీయ హిం దుత్వ ఫాసిస్టు ఆర్.ఎస్.ఎస్ - బీజెపి మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని హిందూ రాజ్యంగా మార్చే కుట్ర లో భాగంగానే దేశం నలుమూలలా మత విద్వేష మంటల్ని రాజేస్తోందన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో మరీ ముఖ్యంగా ఇటీవల మణిపూర్‌లో ఆదివాసీలపై జరిగిన హింసాకాండ, మహిళలపై జరిగిన అత్యా చారాలు, హత్యలు అత్యంత అమానవీయమైనవి. సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు, ఆదాని, అంబాని లాంటి దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల ప్రయోజనాలను ఈడేర్చేందుకు మోదీ ప్రభుత్వం ఎంతకైనా తెగిస్తోందన్నారు. నామమాత్రంగా వున్న భారత రాజ్యాంగాన్ని, చట్ట సభలను, న్యాయస్థానా లను, చివరకు పార్లమెంటులో ప్రతిపక్షాలను సైతం పక్కకు పెట్టి నిరంకుశమైన చట్టాలు తీసుకొచ్చింది. ఇటీవల కాలంలో ఆదివాసుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వన సంరక్షణ చట్టం-2023 ప్రజా జీవితంపై పూర్తి స్థాయి నిఘా పెట్టేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్-2023 తదితర 22 చట్టా లను తీసుకొచ్చింది. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు, బ్రాహ్మణీయ హిందుత్వ పాసిజానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజా ఉద్యమాలు, అందోళనలు. కొనసాగుతున్నాయి. ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాలలోని జగన్, నవీన్ ప్రభుత్వాలు కేంద్ర విధానాలను అమలు చేస్తూ విప్లవోద్యమంపై, పోరాడే ప్రజలపై తీవ్రమైన నిర్బంధాన్ని కొనసగిస్తున్నాయి. అయినప్పటికీ ప్రజలు వాటిని ప్రతిఘటిస్తూ బలమైన ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తున్నారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో బోయ చాల్మికీలను, బొంతు ఒరియాలను ఎస్.టి జాబితాలో కలపాలని చేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా, మన్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుకు, విస్తావనకు వ్యతిరేకంగా ఆదివాసులు పోరాడుతున్నారు. వాకపల్లి ఆదివాసీ మహిళల అత్యాచార కేసులో దోషులైన పోలీసులను కోర్టు సాక్ష్యాలు లేవన్న కారణంగా నిర్దోషులుగా తీర్పు ఇచ్చిన దానిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేసారు. ఒడిసాలోని కోరాపుట్‌లో మాలి, బేవ్ మాలి, నాగేశ్వరి పర్వశాలను రక్షించుకునేందుకు, మల్కనగిరిలో మొదిలిపడలో గ్రానైట్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులివ్వడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు ఉద్యమిస్తున్నారు. మొత్తంగా రెండు రాష్ట్రాల లోనూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రైతాంగం, కార్మికులు, మహిళలు, ఆదివాసులు ఇలా అన్ని సెక్షన్ల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం సమరశీల పోరాటాలను కొన సాగిస్తున్నారు. నాలుగు దశాబ్దాల ఏఓ విప్లవోద్యమం అనేక ఆటుపోట్లను గెలుపు ఓటములను చవి చూస్తూ ఎన్నో విప్లవ ప్రతిఘాతుక దాడులను ఎదుర్కొంటూ నేడు తాత్కాలిక వెనుకంజ స్థితిలో వుంది. పార్టీ, విప్లవోద్యం కరమైన నిర్బంధాన్ని ఎదుర్కొంటున్నది. అయినప్పటికీ పార్టీ ఇచ్చిన చైతన్యంతో, అను భవంతో ప్రజలు పోరాడుతున్నారు. ఈ అనుకూల పరిస్థితిని ఉపయోగించుకుని వర్గపోరాటాన్ని, ప్రజా యుద్ధాన్ని సంఘటితం చేస్తూ బలమైన రహస్య పార్టీని నిర్మిద్దాం, మారుతున్న పరిస్థితులకు అనుగుణం గా గెరిల్లా యుద్ధ నియమాలను, ప్రజా యుద్ధ ఎత్తుగడలను అభివృద్ధి చేసి అమలు చేద్దాం. విప్లవ ప్రతి ఘాతుక సూరజ్ కుండ్ దాడి పథకాన్ని ఓడిద్దాం. తాత్కాలిక వెనుకంజను అధిగమించి ఏఓ విప్లవోద్య మాన్ని పురోగమింపచేద్దాం. విజయవంతం చేసి ప్రపంచవ్యాప్తంగా సోషలిజం, కమ్యూనిజం స్థాపించే మహత్తర లక్ష్యంతో మన పార్టీ కృషి చేస్తున్నది. మన పార్టీని, విప్లవోద్యమాన్ని (నిర్మూలించేందుకు శత్రువు అనేక విజ్ఞాన ప్రతిపనంత వ్యూహాత్మక వాదులను కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా 2022 అక్టోబర్‌లో సూరజ్ కుండ్ చింతన్ - మరో 6:02 మావాగా పొండించి సాగిస్తున్నారు. ఈ కెబి/ఎస్ లెబ్ 20 దేశవ్యాప్తంగా 11 మంది మహిళాతో సహా 90 మంది కాలే వీలైనారు. వీరిలో మన ప్రియతమ నాయకుడు, కేంద్రకమిటీ పోలిట్ బ్యూరో కామ్రేడ్ కటకం సుదర్శన్(ఆనంద్, దూల), ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటి సభ్యుడు కామ్రేడ్ ఎల్.ఎస్.ఎస్.మూర్తి, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చండీ సర్కార్, బీహార్-ఝూర?ండ్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యులు కామ్రేడ్య గౌతం పాశ్వాన్, టార్లీ లు వున్నారు. ఇంకా కొంతమంది డివిసి సివైపిసి సభ్యులు. ఏసి/పిపిసి సభ్యులు, పార్టీ/పిఎల్ జిఎ సభ్యులు వున్నారు. ఎ.బి. జోన్‌లో పార్టీ సభ్యులు కామ్రేడ్ కోవాసి నుండి, కామ్రేడ్ మంగ్, కామ్రేడ్ ఉమేష్‌లు అనారోగ్యంతో అమరులైనారు. పార్టీ 19వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఆమదులందరికీ ఏఓబిఎన్ జడ్‌సి తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నది. ఎఓబి ఎస్‌జడ్‌సి సభ్యులు డా.కరుణ్ (దుబాషి శంకర్), దామోదర్ (బెల్లం నారాయణ), డివిసి సభ్యుడు కామ్రేడ్ రైను (జనుమూరి శీను బాబు), సీనియర్ మహిళా కామ్రేడ్స్ భవాని(సాకి కళావతి), పూల్కృత్తి, రామే(వల్సి)తో పాటు అనేకమంది శత్రు చేత చిక్కి చిత్రహింసలకు గురై, గప్పుడు కేసులు మోపబడి సంవత్సరాల తరబడి జైళ్ళలో నిర్బం ధాన్ని అనుభవిస్తున్నారు. వీరంతా శత్రువుకు తలవంచక జైలులో సైతం విప్లవ పతాకాన్ని సమున్నతం గా ఎత్తిపట్టారు. వీరందరికీ ఎఓబిఎస్‌సి విప్లవాభివందనాలను తెలియజేస్తూ, వీరి విడుదల కోసం వీలైన ప్రయత్నాలన్నీ చేస్తామని భరోసా ఇస్తోంది. ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాలలోని జగన్, నవీన్ ప్రభుత్వాలు కేంద్ర విధానాలను అమలు చేస్తూ విప్లవోద్యమంపై పోరాడే ప్రజలపై తీవ్రమైన నిర్బంధాన్ని కొనసగిస్తు న్నాయి. అయినప్పటికీ ప్రజలు వాటిని ప్రతిఘటిస్తూ బలమైన ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో బోయ - వాల్మికీలను, బొంతు ఒరియాలను ఎస్.టి జాబితాలో కలపాలని చేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా, మన్యంలో హైడ్రోపవర్ ప్రాజెక్టుకు, విస్తాపనకు వ్యతిరేకంగా ఆదివాసులు పోరాడుతున్నారు. వాకపల్లి అదివాసీ మహిళల అత్యాచార కేసులో దోషులైన పోలీసులను కోర్టు సాక్ష్యాలు లేవన్న కారణంగా నిర్దోషులుగా తీర్పు ఇచ్చిన దానిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేసారు. ఒడిసాలోని కోరాపుట్‌లో మాలి, దేవ్ మాలి, నాగేశ్వరి పర్వతాలను రక్షించుకునేందుకు, మల్కనగిరిలో మొదిలిపడలో గ్రానైట్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులివ్వడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు ఉద్యమిస్తున్నారు. మొత్తంగా రెండు రాష్ట్రాల లోనూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రైతాంగం, కార్మికులు, మహిళలు, ఆదివాసులు ఇలా అన్ని సెక్షన్ల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం సమరశీల పోరాటాలను కొనసాగిస్తున్నారు. నాలుగు దశాబ్దాలు ఏవి విప్లవోద్యమం అనేక ఆటుపోట్లను గెలుపు ఓటములను చవిచూస్తూ ఎన్నో విప్లవ ప్రతిఘాతుక దాడు లను ఎదుర్కొంటూ నేడు తాత్కాలిక వెనుకంజ స్థితిలో వుంది. పార్టీ, విప్లవోద్యమం కరమైన నిర్బంధాన్ని ఎదుర్కొంటున్నది. అయినప్పటికీ పార్టీ ఇచ్చిన చైతన్యంతో, అనుభవంతో ప్రజలణ పోరాడుతున్నారు. ఈ అనుకూల పరిస్థితిని ఉపయోగించుకుని వర్గపోరాటాన్ని, ప్రజా యుద్ధాన్ని సంఘటితం చేస్తూ బలమైన రహస్య పార్టీని నిర్మిద్దాం. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గెరిల్లా యుద్ధ నియమాలను, ప్రజా యుద్ధ ఎత్తుగడలను అభివృద్ధి చేసి అమలు వేద్దాం. విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ దాడిపథకాన్ని ఓడిద్దాం. తాత్కాలిక వెనుకంజను అధిగమించి ఏఓబి విప్లవోద్యమాన్ని పురోగమింపచేద్దామని ఆంధ్ర-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ గణేష్ పిలుపు నిచ్చారు.

# పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

## ద్వారకా, వన్ టౌన్ పరిధిలలో 15 మంది అరెస్ట్

## -రూ.1,27,410 లు, 15 సెల్ ఫోన్లు స్వాధీనం

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యర్, ఎసిబి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాలు మేరకు ఆదివారం టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాథరావు నేతృత్వంలోని సిటిఎఫ్ సిబ్బంది ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో సీతంపేట, మధురానగర్, సాయి బాబా గుడి ఎదురుగా ఉన్న ఓ ఇంటిపై దాడి చేసారు. ఈ మేరకు ఆ ఇంటి టెర్రస్ మీద పేకాట అడుతున్న 9 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.85,510లు, 9సెల్ ఫోన్లను స్వాధీనపరచు కున్నారు. తదుపరి చర్య నిమిత్తం వారిని ద్వారకా పోలీసులకు అప్పగించారు

**వన్ టౌన్ పరిధిలో 6 గురు అరెస్ట్ ..**

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, టౌన్ కొత్త రోడ్, శ్రీ కనకమహా లక్ష్మి టిఫిన్స్ పైన ఉన్న రూమ్‌లో పేకాట అడుతున్న6 గురుని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి నగదు రూ.41,900లు, 6 సెల్ ఫోన్లు స్వాధీనపరచుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం వారిని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.



## విశ్వ కర్మ సకల కళలకు ఆదిదేవుడు...

ఎటపాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

విశ్వ కర్మ సకల కళలకు ఆదిదేవుడు అధిపతి అని విశ్వ బ్రాహ్మణ సంఘం చింతూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి రామకృష్ణ ఎటపాక మండల కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు అమరవరపు రాము అన్నారు. మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో ఆదివారం చీరాల వీరయ్య అధ్వర్యంలో జరిగిన విశ్వ కర్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విశ్వ కర్మ బ్రహ్మ దేవుణ్ణి కుమారునిగా పురాణాలు చెబుతున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల పదిహేడు నా దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల వారు విశ్వ కర్మ జయంతి వేడుకలను ఘనంగా జరుపుతారు అని పేర్కొన్నారు. విశ్వకర్మ దైవ యాంత్రికుడు కావడం వలన భక్తి సూచికంగా ఈ రోజున సాంకేతిక లోకం వివిధ వృత్తుల వారు పరిశ్రమల వారు విశ్వకర్మ పేరునా వారి వారి పరికరాలను పనిముట్లను శాస్త్రోక్తంగా పూజిస్తారని అన్నారు. విశ్వ కర్మ జయంతి రోజున కర్మాగా రాల్లో విధిగా కార్మికులు విశ్వ కర్మను కొలిచి తమ పరికరాలను పనిముట్లను పూజిస్తారు అని తెలిపారు. కృషివలులు విశ్వ కర్మను భక్తితో కొలిచి తమ నాగళ్లను ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని సూచించారు. కొన్ని ప్రాంతాల లో సంతోష సుచికంగా ఆనందంగా గాలి పటాలు ఎగుర వేస్తారు అని అన్నారు. ఈ జయంతి వేడుకలను దేశంలో అన్ని రాష్ట్రాల వారు ఘనంగా జరుపుకుంటారు. ముఖ్యంగా అస్సాం పశ్చిమ బెంగాల్ ఉత్తరాఖండ్, రాజస్థాన్, డెహ్రాడూన్ వంటి రాష్ట్రాలలో అత్యంత ఘనంగా జరుపుకుంటారని అన్నారు. విశ్వ కర్మ భక్తి సూచికగా కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతి ఏటా అత్యున్నత ఉన్నత విశ్వ కర్మ పుర్కరాలను ప్రతిభ కనబర్చిన కంపెనీలకు అందజేస్తుందఅని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ, గుంటుపల్లి రామ కృష్ణ, గాజె భద్రం, శేఖర్, నరసింహారావు, అప్పాల స్వామి, కిరణ్, రవి, వెంకటేష్, లక్ష్మణ్ రావు, తంగిళ్ళ పల్లి నరసింహారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## అధికలోడు తీసుకు వెళ్ళుతున్న 8 వాహనాలపై కేసులు నమోదు



మాధవధార, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

వాహనాలను అధిక లోడుతో నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని డి.టి.సి రాజరత్నం తెలియజేశారు. నిన్న జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అధికలోడుతో తిరుగుతున్న వాహనాలను తనిఖీ చేసి నిబంధనలకు విరుద్దంగా తిరుగుతున్న 8 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు జె రాంకుమార్, ఐ వేణుగోపాలరావు, ఎం.బుచ్చిరాజు, కె ప్రవీణ్ కుమార్, బి.బాలాజీ రావు, మన్మోహన్, కె.శ్రీనివాస్, ఆర్.సుధీర్, బి.రాజ రావు, గణేష్ రెడ్డి, హరి ప్రసాద్, సహాయక మోటారు వాహన తనిఖీ అధికార్లు, శిరీష, శిరీష దేవి, లలితా, సృజన పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలియజేయడమైనది.

## తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని పూజలు

పీఎం పాలెం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అన్యాయంగా తప్పుడు కేసు పెట్టి రిమాండ్ విధించడం వల్లన జైలులో అనేకమైన ఇబ్బందులు పెడుతున్న కారణంగా నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలుగా సుఖంగా ఉండాలని 16న నగరంపాలెం రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి 7వ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ ఆదేశాల మేరకు 7వ వార్డ్ అధ్యక్షులు పిల్లా నరసింగరావు ఆధ్వర్యంలో ఉదయం సుమారు 9గం.లకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు ప్రధాన కార్యదర్శి కానూరి అచ్యుతరావు పార్లమెంటరీ కార్యదర్శి ఆగోతి సూర్యప్రకాశ్ యువత అధ్యక్షులు మామిడి దుర్గారావు బీసీ సెల్ అధ్యక్షులు పోతిన బుజ్జి మహిళా అధ్యక్షురాలు లోడగల భవాని సీనియర్ నాయకులు కొల్లు చిరంజీవి సీనియర్ నాయకులు పోతిన నాయుడు సీనియర్ నాయకులు పిల్లా రాము సీనియర్ నాయకులు పోతిన ప్రసాదు ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్వేల్పు సూరిబాబు సీనియర్ నాయకులు టిడిపి శంకర్ నాగేశ్వరరావు కిషోర్ లావణ్య సురేష్ శ్రీను శ్రీరామ్ మూర్తి పోతున శ్రీనివాస్ జెపి రాజు తెలుగుదేశం కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రధమ వర్ధంతి వ్యవస్థాపకులు మల్లవలస జగదీశ్వర్ రావు



పీఎం పాలెం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు మల్లవలస జగదీశ్వర్ రావు ప్రధమ వర్ధంతి సం దర్భంగా గౌరవ అధ్యక్షులు ఎల్ఎస్.నాయుడు, అధ్యక్షులు నాగోతి సూర్య ప్రకాష్, పూలమాల వేసి నివా ళులు అర్పించారు. కోశాధికారి జగన్మోహన్ చౌదరి, బెల్లపు పాపారావు, ఎన్.బాబ్జి, పోలిశెట్టి నాగేశ్వర రావు, మామిడి సతీష్, బైపిల్లి సతీష్, తోట ఆశ స్వరూప్, వై. శంకర్రావు, డి.శ్రీనివాస్ రెడ్డి, డి.కావ్యరెడ్డి, కాకి నాగేశ్వరరావు, ఆశ జ్యోతి, సత్యం, నూకరాజు, మామిడి వరలక్ష్మి, తోట సూరి ప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పౌర సంక్షేమ సంఘం సభ్యులందరూ జగదీశ్వరరావు ఆశయాలన్నీ కొనియాడారు.

## జీవ వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత : పర్యావరణ శాస్త్రవేత్త శ్రీనివాస్

పీఎం పాలెం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



జీవులన్నింటి మధ్యన పరస్పర సంబంధం ఉంటుందని, వీటిలో ఏ జీవికి హాని కలిగినా దాని ప్రభావం మొత్తం జీవావరణంపైన పడుతుందని శాస్త్రవేత్త శ్రీనివాస్ అన్నారు. కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయలో శనివారం ఉదయం మూడు గంటల పాటు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో సెంటర్ ఫర్ కోస్టల్ ఎకో సిస్టమ్ బృంద సభ్యులు పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ టి.అనూష మాట్లాడుతూ జీవావరణ వ్యవస్థలో విద్యార్థులకు మధ్య పరస్పర సంబంధం నెలకొల్పుతూ వారిలో అవగాహన కలిగించడం కోసం ప్రకృతి కార్యక్రమాన్ని రూపొందించారని, దీనికోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ కేంద్రీయ విద్యాలయ, నవోదయ విద్యాలయ సంస్థలతో 2018లో ఎమ్ఓయూ కుదుర్చుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, అడవులు, అంతరించిపోతున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అనూష వివరించారు. అనంతరం విద్యార్థులకు స్నేక్స్ అండ్ లేడర్స్ ఆట ఆడిస్తూ పలు విషయాలను వివరించారు. ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు ద్వారా విద్యార్థులకు తరగతి గదుల బయట అనుభవం ద్వారా చైతన్యాన్ని కలిగించి వచ్చని ప్రిన్సిపాల్ కే.సంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు ఎం.గణేష్, దేవరాజ్, నవోదయ వైస్ ప్రిన్సిపాల్ కీర్తి, ఉపాధ్యాయులు జి.నరసయ్య, గరిమెళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## అతి వేగం, మద్యం సేవించి నడపడం ప్రమాదాలకు కారణం : ఎస్సై నాగార్జున

దేవీపట్నం, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త



మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారిన పడే పరిస్థితి ఉందని ఎస్సై నాగార్జున అన్నారు. ఆదివారం సాయంత్రం దేవీపట్నం మండలంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, కార్లు తనిఖీ చేశారు. ఏ వాహనాలు ఎక్కడ నుండి వస్తున్నాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయా లేదో అని పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ప్రత్యేకంగా సూచనలు చేశారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని అన్నారు. ప్రయాణాలు సురక్షితంగా ఉండాలని, జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. తొందరగా వెళ్లాలనే ఆలోచనలో వేగంగా వెళ్తు ప్రమాదాలకు గురి కావొద్దని కోరారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



యలమంచిలి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను స్థానిక గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ ఆడారి పూరి జగన్నాథం, విశ్రాంత ఉపాధ్యాయులు అప్పారావు విశ్వకర్మ వేద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విశ్రాంత ప్రిన్సిపాల్ ఆడారి పూరి జగన్నాథం మాట్లాడుతూ బ్రహ్మదేవుడికి ఒక్కడైన బ్రహ్మదేవుడి కుమారుడు విశ్వకర్మ అని ఈయన వాహనాలు ఆయుధాలను అధిపతిని హిందూ దేవుళ్లకు దేవతలకు సృష్టికర్తని సూర్యుడు సింహరాశి నుండి కన్య రాశిలోకి ప్రవేశించే సమయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి.ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం నిర్దోషిగా బయటకు రావాలని ప్రార్థనలు

యలమంచిలి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి నిర్దోషిగా బయటకు రావాలని స్థానిక ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి నందు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు యలమంచిలి తెలుగుదేశం నియోజకవర్గ నాగేశ్వరరావు మండల అధ్యక్షులు రాజు పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ దొడ్డి శ్రీనివాసరావు రాష్ట్ర అంగన్వాడీ సంఘ ఉపాధ్యక్షులు రాజన్న నారాయణమ్మ పట్టణ కార్యదర్శి రమణబాబు క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీనివాసరావు పాస్టర్ జాన్సన్ ఇస్రాయిల్, చిన్నారావు, కరణం రవి కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారు....



యలమంచిలి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పత్రిక సమాసం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ సెక్రటరీ ఆడారి రమణబాబు మాట్లాడుతూ పట్టణంలోని రామ్ నగర్ సమీపంలోని ఎన్హెచ్ దగ్గరలో ఉన్న అప్పటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మించబడినవి అప్పటి పురపాలక సంఘం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి తర్వాత పత్రాలను అందజేశారు. ప్రభుత్వం మారిన తర్వాత పత్రికల ద్వారా ఎమ్మెల్యే సమీక్షలో పురపాలక సంఘం కార్యాలయంలో జరిగిన మీటింగ్లో రికార్డులు కనిపించడం లేదని అధికారులు చెప్పడం జరిగింది. దానివల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారన్నారు. దీనికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 600 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జగదీష్ పాత్రో

అరకులోయ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయ పట్టణంలో శ్రీ బాలాజీ సెల్ పాయింట్ యజమాని, జర్నలిస్ట్ జగదీష్ పాత్రో కుటుంబం ఆదివారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహ ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ పాత్రో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలు. ఎంతగానో దోహద పడతాయన్నారు. ప్లాస్టిక్ పారిస్ వ్యర్థాలతో రూపొందించిన గణపతి విగ్రహాల వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, జల వనరులు కలుషితమవుతున్నాయని ఆయన అన్నారు. గత రెండేళ్లుగా వినాయక చవితి ముందు రోజు అరకు లోయలో పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా భావించి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది వివిధ కళాకృతలతో కూడిన 600 గణపతి మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. కాగా పర్యావరణ పరిరక్షణకై జగదీష్ తలపెట్టిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం పై సర్వత్ర అభినందనలు వెల్లి వెతుతున్నాయి.

## స్టీల్ ప్లాంట్ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయండి

### సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పిలుపు

పాడేరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



విశాఖ ఉక్కు పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నర్స పిలుపు నిచ్చా రు. పాడేరు సి.పి.ఎం కార్యాలయంలో ఉక్కు రక్షణ యాత్ర పోస్టర్ను పార్టీ మండల కార్యదర్శి ఎల్.సుందర రావు, పి.లక్కుతో కలిసి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స ఆవిష్కరించారు. అనంతరం పి.అప్పల నర్స మాట్లా డుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ను అమ్మేయాలని నిర్ణయించిన విషయం విదితమే. దీనికి వ్యతిరేకంగా స్టీల్ప్లాంట్ కార్మికులు గత వెయ్యి రోజులుగా పోరాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బందులతో సహా వివిధ రూపాలలో జరిగిన పోరాటాలలో రాష్ట్ర ప్రజానీకం విశాల మద్దతు లభిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసింది. అయితే రాష్ట్ర ప్రజల విశాల మద్దతు కూడగట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలేదు. రాష్ట్ర ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం, జనసేన పార్టీలు రాష్ట్ర అధికార పార్టీని విమర్శిస్తున్నాయి తప్ప ప్లాంట్ను అమ్మేయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వాన్ని పల్లెత్తుమాట కూడా అనడంలేదు. దీనిని అదునుగా తీసుకొని నరేంద్రమోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ను బలహీనపరిచేలా అష్టదిగ్బంధనం చేస్తోంది. ప్లాంట్ను పూర్తి సామర్థ్యంతో నడపడం లేదు. మూడవ బ్లాస్ట్ ఫర్నేస్ను మూసివేసింది. ఆక్సిజన్ ప్లాంట్ను ప్రైవేటీ సంస్థలకు అప్పజెప్పుతోంది. సొంత గనులను కేటాయించడం లేదు. దిగుమతి చేసుకున్న ముడి సరుకును అన్లోడ్ చేసి స్టీల్ప్లాంటు ఇవ్వడానికి గంగవరం పోర్టు ఉద్దేశ్య పూర్వకంగానే ఇబ్బందులు పెడుతోంది. ఇప్పటికే 1400 ఎకరాల స్టీల్ ప్లాంట్ జోన్ను గంగవరం పోర్టుకు ఇచ్చారు. మరిన్ని స్టీల్ ప్లాంట్ భూములను ధారదత్తం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా స్టీల్ ప్లాంట్ కార్మికుల తమ పోరాటాన్ని పట్టుదలతో కొనసాగిస్తున్నారు. తెలుగు ప్రజలు పోరాడి 32 మంది బలిదానం, 16వేల మంది రైతుల త్యాగఫలంగా సాధించుకున్న ఈ ప్లాంట్ ఆంధ్రరాష్ట్రం, ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర అభివృద్ధిలో విశేషమైన పాత్ర పోషిస్తున్న విషయం విధి తమే. దీని కాపాడుకునే బాధ్యత నేడు ఈ ప్రాంతంలోని మేధావులు, విద్యావేత్తలు, యువకులు, సాధారణ ప్రజలపైనే ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రజానీకాన్ని చైతన్య పరచాలనే ఉద్దేశ్యంతో సిపిఎం పార్టీ ఈ నెల 20 నుండి 29 వరకు 10 రోజులు ఉత్తరాంధ్ర 6 జిల్లాల్లో మోటార్ సైకిలాయాత్ర చేపట్టింది. అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలోక్ 25న అరకు, పాడేరు 26న చింతపల్లి మీదగా నర్సీపట్నంకు యాత్ర సాగుతుందని అన్నారు. ఈ యాత్రకు సహకరించాలని, ప్రజలను జాగృతులను చేసే కృషిలో విద్యావంతులైన ప్రజలు, విద్యార్థులు, మేధావుల భాగస్వాములు కావాలని సి.పి.ఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం నాయకులు బత్తిరి నరేష్, మత్య రాజు, సింహాద్రి, పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కొరకు 25 లోగా దరఖాస్తు చేసుకోండి

పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త



పెండింగ్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి రెండవ విడత అక్రిడిటేషన్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి పి.గోవింద రాజులు తెలిపారు. మొదటి విడతలో 120 మంది అర్హులకు కార్డులు జారీ చేయటం జరిగిందని, ఆన్లైన్లో ఇంకనూ ఉన్న దరఖాస్తులు పరిశీలించటం జరుగుతోందని వివరించారు. అందులో భాగంగా ఇంకా అర్హతలు కలిగి ఉండి దరఖాస్తు చేసుకోలేని వారు, వారి అర్హతల మేరకు ఈ నెల 25వ తేదీ లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని డిపిఆర్ఓ సూచించారు. అదేవిధంగా ఇప్పటికే ఆన్లైన్ చేసిన వారు మరొకసారి వారి దరఖాస్తులు పరిశీలించుకొని సంబంధిత డాక్యుమెంట్లను కూడా అప్లోడ్ చేయాలని కోరారు. అదేవిధంగా ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా అర్హత గల వారు కూడా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని హార్డ్ కాపి అందజేయాలన్నారు. 25వ తేదీ లోగా ఆన్లైన్ చేయటంతో పాటు హార్డ్ కాపీని సంబంధిత డాక్యుమెంట్లు, మూడు పాస్పోర్ట్ సైజ్ పొటోలు, వ్యక్తిగత ధృవీకరణ పత్రం జత చేసి కలక్టరేట్లో గల డిపిఆర్ఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఆయా దరఖాస్తులు పరిశీలించి అక్టోబర్ మొదటి వారంలో కార్డులు జారీకి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.

### వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ...

జిల్లాలో పనిచేయుచున్న వర్కింగ్ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంకు దరఖాస్తు చేసుకోవచ్చని డిపిఆర్ఓ తెలిపారు. ఇప్పటికే హెల్త్ కార్డు పొందిన వారు నవీకరంకు దరఖాస్తు చోసుకోవాలని కోరారు. అందుకు అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులు రూ.1250లు ట్రజరీ చలాన ద్వారా చెల్లిస్తే, మిగిలిన రూ.1250లు ప్రభుత్వం తరుపున సమాచార శాఖ చెల్లిస్తుందని వివరించారు.


## పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతుల మీదుగా శ్రీ గణేష్ మట్టి విగ్రహాల పంపిణి



పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త

పవిత్ర వినాయకచవితి పండగ సందర్భంగా పర్యావరణ సహిత పండగలు జరుపుకోవాలని ఉచిత మట్టివిగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయకమిటీ ఛైర్పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం, ఆధ్యాత్మిక సేవబృంద సభ్యులు, శ్రీ మోదమాని కంతా కిరణ్ అన్నదాన ట్రస్ట్ ప్రతినిధులు శివరాత్రి శ్రీనివాస్ బొడ్డుముకుందరావు, ఉప్పలవెంకటరత్నం, కారం దేముడు, పాలసీ బాలన్న, కిషోర్, అల్లాడ నగేష్ పాల్గొన్నారు. అనంతరం పాడేరు శ్రీ ఉమనీలకంటేశ్వరస్వామివారి ఆలయం వద్ద ఉచిత శ్రీ గణేశా మట్టివిగ్రహాల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజించాలి...



పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త

మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి.. పర్యావరణాన్ని కాపాడాలని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వనం చిట్టి అబ్బాయి పిలుపు నిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పాదరసం సీసము రసాయన రంగులు ధర్మకోల్ వంటివి వాడి తయారుచేసిన వినాయక ప్రతిమల వలన పర్యావరణము కలుషితమవుతుందన్నారు. పర్యావరణ హితమైన మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే పూజకు వినియోగించాలని సూచించారు. కళాశాల ఆక్యువేసి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ కుమార్, జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ మట్టి గణేష్ ప్రతిమను నిమజ్జనం చేసినప్పుడు గడ్డలలో పోనీ నీరు కలుస్తము కాదని ప్రతిమ నీటిలో కలిసిపోతుం దనివారన్నారు. ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామాలైన సుంద్రుపుట్టు, లోచలి పుట్టు, గుడివాడలో మట్టి వినాయక ప్రతిమలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్ చంద్రకళ ఎం.అశ్విని రెడ్డి కుమారి, సిహెచ్ అనిత, జి జగదీష్ బాబు, కే.అప్పల నాయుడు, శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్డు మధ్యలో గుంతలు పూడ్చిన అడ్డతీగల సిఐ వై.రాంబాబు

అడ్డతీగల, సెప్టెంబరు17, ప్రభాతవార్త



అడ్డతీగల మండల కేంద్రం నుండి వేటమామిడి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో గుంతలు ఏర్పడడంతో తరచూ ప్రమాదాల సంభవిస్తున్నా విషయం తెలిసిందే. ఈ ప్రమాదాలను నివారించ డానికి అడ్డతీగల సిఐ వై.రాంబాబు ఆధ్వర్యంలో ఎస్సై అప్పల రాజు, వారి సిబ్బంది మూర్తి, సత్తిబాబు, హెూంగార్డు కోటి అడ్డతీగల సీతపల్లి జంక్షన్ నుండి వేటమామిడి వరకు రోడ్లపై పడిన గుంతలను సిమెంట్ కాంక్రీట్ వేసి పూడ్చారు. ఈ కార్యక్రమానికి తాపీ మేస్త్రి దాకమూరి శ్రీను తదతరులు సహకరించారు. పోలీస్ వారు మానవత దృక్పథంతో చేసిన ఈ పనికి వాహనదారులు మండలంలో ప్రజలు అభినందనలు తెలిపి సిఐ రాంబాబు, ఎస్ఐ అప్పలరాజులను పలువురు ప్రశంసించారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



పాడేరు,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోడీ 73వ జన్మదిన వేడుకలు పాడేరులో బిజెపి నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాడేరు శ్రీ మోద కొండమ్మ వారి దేవాలయం వద్ద మోదీకి అన్నీ మంచి జరగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు పాల్గొనీ మాట్లాడుతూ ప్రధాని మోదీ పాలనలో దేశం అన్నీ విధాలా అభివృద్ధి సాధించిందని అన్నారు. ఇటీవలే జరిగిన చంద్రయాన్-3 విజయవంతం, మిషన్ ఆదిత్య సురక్షితంగా సూర్యుని కక్ష్యకు చేరు కోవటం వంటి విషయాల వల్ల ప్రపంచ దేశాలు సైతం మన భారత దేశం వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. ఇవే కాక దేశంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కె రాఘవేంద్ర రావు, ఇకా బుల్లి కొండయ్య, పూర్వ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుములు గోపాల్ పాత్రుడు, జిల్లా ఉపాధ్యక్షులు వేమన, బజ్జు రెడ్డి, జిల్లా కార్యదర్శులు స్వప్న కుమారి, చిన్న తల్లి, పార్వతమ్మ, సుబ్బారావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు, అరకు అసెంబ్లీ కన్వీనర్ ధర్మరాజు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు జైతి ప్రభాకర్,జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు టి సత్యవతి, అరకు అసెంబ్లీ కో కన్వీనర్ శెట్టి రాజు, బీజేపీ సీనియర్ నేతలు కురుస రాజారావు, పెనుమాక రవికుమార్, కొర్ర ఆనంద్, బలరాం, సద్దు, సత్తి బాబు, అనంతయ్య, కార్యాలయ ఇంచార్జ్ త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## 22న దొంగ ఎస్టీ ధృవపత్రాల రద్దుకై ఐటిడిఎ వద్ద ధర్నా

పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త

దొంగ ఎస్టీ ధృవపత్రాల రద్దుకు ఈనెల 22న పాడేరు ఐటిడిఏ వద్ద ధర్నా నిర్వహించనునట్టు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ ఆక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రామారావు దొర పిలుపునిచ్చారు. ఈరోజు పాడేరు గిరిజన భవనం నందు జరిగిన జిల్లా జెఎసి విస్తృత సమావేశంలో మాట్లాడుతూ గత 13న జరగవలసిన ధర్నా తుఫాను కారణంగా రద్దయ్యిందని వచ్చే శుక్రవారం జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. దొంగ ఎస్టీ సర్టిఫికెట్లు వలన ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల లో తీవ్రంగా నష్టపోతున్న యువత ఉద్యమాల ద్వారా సాధించుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లా కన్వీనర్ రామారావు దొర, రాష్ట్ర కార్యదర్శి సునాయి గంగరాజు, బూడిద మాధవరావు, జవ్వాది సూర్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి, బురుగు వెంకట్రావు, రాష్ట్ర కమిటీ కిలో రాజు, మత్యకొండమ్మ, సంజీవరావు, దేముడు, పాంగి రవి, సంతోష్, నాయకులు పాల్గొన్నారు.


## బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త



పాడేరు జిల్లా కేంద్రం పాడేరులో నక్కలపుట్టు సమీపంలో చెక్ పోస్ట్ వద్ద వెలిసిన మన్యం ప్రాంత ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసనగా గిరిజన అర్చకులతో కలిసి వేద మంత్రాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు అధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని, త్వరగా జైలు నుంచి బయటకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు, మణి, శ్రీనివాస రావు, చిట్టెమ్మ, గిరిజన అర్చకులు, ఆలయ ధర్మకర్త తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైలో 19,20,21 తేదీల్లో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ 4వ మహాసభలు



పాడేరు,సెప్టెంబర్17,ప్రభాతవార్త

ఈ నెల 19,20,21 తేదీల్లో చెన్నైలో ఆదివాసీ హక్కులు, చట్టాలు పరిరక్షణే ధ్యేయంగా ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ 4వ మహాసభను తమిళనాడు నమ్మకల్ ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహిస్తున్నామని జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నర్స తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నుండి 34 మంది ప్రతినిధులు పాల్గొన్నారని, దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రల నుండి 400 మంది ఆదివాసీ ఉద్యమ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. విశాఖపట్నంలో 3వ మహాసభను నిర్వహించామని, నాటి నుండి నేటి వరకు ఆదివాసీ హక్కులు, చట్టాలపై కేంద్ర ప్రభుత్వ దాడులు వాటిని ప్రతిఘటిస్తూ నిర్వహించిన ఉద్యమం, పోరాటంపై సమీక్షించి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ఆదివాసీలను అడవులు నుండి తరిమి వెయ్యాలని మోడీ ప్రభుత్వం సవరించిన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి ఆదివాసీ ప్రతినిధి బృందం ప్రాతినిధ్యం చేస్తామని అన్నారు. ఆంధ్రా ప్రాంతంలో స్థానిక ఆదివాసీ యువతకు ఉపాధి, ఉద్యోగం నియామక ప్రమోషన్లో వంద శాతం రిజర్వేషన్ను సుప్రీం కోర్టులో రద్దు చేయడం, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం, 5వ షెడ్యూల్డ్ ఏరియాలో నాన్ షెడ్యూల్డ్ ఏరియా ఆదివాసీ గ్రామాలను చేర్చడం, బోయవాల్మీకిను ఎస్టీ జాబితాలో చేర్చడాని వ్యతిరేఖంగా తీర్మానం చేసి రాష్ట పతికి సిఫర్స్ చేయడం, నకిలీ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు జారీ ఆదివాసీ లకు జరిగే నష్టం, హైడ్రో పవర్ ప్రాజెక్టు, మైనింగ్ కంపెనీలకు లిజ్కి ఇవ్వడం ఆదివాసీల హక్కుల ఉల్లంఘనలు మొదలగు సమస్యలపై జాతీయ మహాసభలో చర్చిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత రాంబాబు, ప్రధాన కార్యదర్శికి సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాగిని ధర్మన్న పడల్, పొద్దు బాల్దేవ్ తదితరుల పాల్గొన్నారు.

## చంద్రబాబు, అయ్యన్నలను తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయి ..



### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు, అయ్యన్నపాత్రుడు వంటి దోపిడీ దొంగలను, దుర్మార్గులను రాష్ట్ర ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. స్కిల్ డెవలప్మెంట్లో రూ.371 కోట్లను దోచేసిన దోపిడిదారు చంద్రబాబు అని, నేరం చేయకపోతే ఢిల్లీ నుంచి లాయర్ను ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. రెండెకరాల నుంచి 2లక్షల కోట్ల రూపాయలు చంద్రబాబు అక్రమంగా సంపాదించారన్నారు. చంద్రబాబు రానున్న రోజుల్లో జీవితాంతం జైల్లో ఉంటారని, రాష్ట్ర ప్రజలు చంద్రబాబును, అయ్యన్నలను రాజకీయ సమాధి చేస్తారన్నారు. అనాడు ఎన్టీఆర్ను వెన్నుపోటు పొడిచింది చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు అన్నారన్నారు. టీడీపీకి ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదని, అందులో పొత్తులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పోటీ చేసే దమ్మున్న నాయకుడు ఒక్క జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబు చేసిన స్కామ్లన్ని రాబోయే రోజుల్లో బయటకు వస్తాయన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు, అయ్యన్నలను ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరో 30సం.ల పాటు జగన్ మాత్రమే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు.

## సహాయం కోసం జీవీఎంసీ ఉద్యోగి రామారావు ఎదురు చూపులు

### రోడ్డు ప్రమాద బాధితుని పట్టించుకొని తోటి సిబ్బంది అధికారులు

ములగాడ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త



గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో వారం రోజుల క్రితం గాజువాక డిపో వద్ద రోడ్ ప్రమాదానికి గురై తీవ్రగాయలతో నగరంలోని కేజీహెచ్లో చికిత్స పొందుతున్న జీవీఎంసీ జోన్ -5 వాటర్ సప్లై విభాగం అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పేడాడ రామారావు సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. గాజువాక జింక్ ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న వాటర్ సప్లై కార్యాలయంలో నైట్ డ్యూటీ జీవీఎంసీ వాటర్ సప్లయర్ గా విధులు నిర్వహిస్తున్న రామారావు భార్య ముగ్గురు పిల్లలతో నివసిస్తున్నాడు. విధులలో భాగంగా ఈ నెల 8వ తేదీన గాజువాక బస్సు డిపో వద్ద మంచినీటి సరఫరా వాల్వు తెరిచే పనిలోఉండగా గుర్తు తెలియని వ్యక్తి వాహనం ఢీ కొట్టడంతో ప్రమాదానికి గురై అయ్యాడు. సమాచారం తెలుసుకొని సంఘటనా స్థలానికి చేరుకున్న గాజువాక పోలీసులు రామారావు చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా కేజీహెచ్కు తరలించారు. అయితే చికిత్స పొందుతున్న రామారావుని ఇంతవరకు తోటి సిబ్బందిగాని, అధికారులుగాని పరామర్శించలేదు. ఎటువంటి ఆర్థిక సహాయం అందకపోవడం కుటుంబం రోడ్డున పడిందని రామారావు కన్నీటి పర్వంతమయ్యాడు. కొన్నేళ్లుగా వాటర్ సప్లై విభాగంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నానని, తాను ప్రమాదానికి గురై కుడి కాలు, కుడి చెయ్యి, ముఖం పై గాయాలు పాలై నడవలేని పరిస్థితిలో ఉన్న ఎవరు సహాయం అందించక పోవడం బాధాకరంగా ఉందని, ఇప్పటికైనా తోటి సిబ్బంది, అధికారులు స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని రామారావు వేడుకుంటున్నాడు.

## వైభవంగా శ్రీ శ్రీ శ్రీ విశ్వ కర్మ జయంతి వేడుకలు



గాజువాక, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వ కర్మ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని విశ్వకర్మ పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేసి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పంచామృతభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డు ఇన్చార్జ్ కోమటి శ్రీనివాస్, అధ్యక్షులు బొడ్డ గోవిందా, జిల్లా కార్యదర్శి ప్రగడవేణుబాబు, ముద్దపు దామోదర్, చిత్రాడ రమణ, దుగ్గపు దానప్పలు, కోమటి రమాదేవి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బొబ్బిలి నుంచి సింహాచలంకు కాలినడకను వెళ్ళొస్తా

బొబ్బిలి, సెప్టెంబర్17ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ను అక్రమంగా అరెస్ట్‌చేసి నందుకు నిరసనగా బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆర్‌విఎస్‌కెకె రంగారావు, అన్నారు. ఆదివారం స్థానిక నిరసన శిబిరంనుంచి ఆయన ప్రజలతో మాట్లాడుతూ ఈనెల 22న చంద్ర బాబునాయుడుకు మద్దత్‌గా నియోజకవర్గం నుంచి కాలినడకన బైయిలు దేరి శ్రీవరహాలక్ష్మీనరశింహాస్వామికి మొక్కు చెల్లించు కొంటానిని వెల్లడించారు. ముందుగా ధీక్ష శిభిరంకు సంఘీబావం తెలియజేసారు. నిన్న జరగిన కాగడాలు రాష్ట్రస్థాయిలో మంచి స్పందన లబించిందని అన్నారు.

## పర్యావరణ పరిరక్షణకోసం మట్టివినాయకుని పూజించండి

బొబ్బిలి, సెప్టెంబర్17ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం మట్టివినాకుని విగ్రహాలను పూజించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. గ్రీన్‌బెల్ట్ సోసైటీ ఆద్వర్యంలో మట్టివినాయకుని ప్రతి మలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంకు ఎమ్మెల్యే ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ప్రజలందరకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పంపీణీ చేసారు. ఏటా ప్రతీ మంచి కార్యక్రమంలో గ్రీన్ బెల్ట్ కార్యక్రమం లు చేయడం చాలా అనందంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రీన్ బెల్ట్‌అద్యక్షుడు మూర్తి మాష్టరును అబినందించారు.

## ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

గజపతినగరం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని శిష్టకరణ సంక్షేమ సంఘం ఆదివారం మట్టి వినాయకుని ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక కరూర్ వైశ్యబ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన ఈ పంపిణీ కార్యక్రమంలో వైకాపా నాయకులు, పురిటిపెంట ఉపసర్పంచ్ మండల సురేష్, సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి రేగ సురేష్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సుధాకర్ పట్నాయక్, బెహరా నాగభూషణరావు, ఎంపిటిసి రేగ లత, తదితరులు పాల్గొన్నారు.

## టీ-20 ఎంపికైన క్రీడాకారునికి అభినందన

భోగాపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ డెప్ క్రికెట్ అసోసియేషన్ ఏడవ టీ-20 క్రికెట్ చాంపియన్‌షిప్‌కు విజయనగరం జిల్లా నుంచి భోగాపురం మండలం సుందరపేట గ్రామానికి చెందిన కట్టిరిశెట్టి లికిత్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే బడు ్డకొండ అప్పలనాయుడు అభినందించి వారికి క్రికెట్ కిట్, కొంత నగదు బహకరించారు. ఈ కార్యక్రమంలో సుందర హరీష్, పడాల శ్రీను, గోపి, సుందర వెంకన్న, ఎంపిటిసి బంగార్రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెబ్బులిపులిలా బయటకు వస్తారు : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



చంద్రబాబు నిర్దోషని బెబ్బులిపులి లా బయటకు వస్తారని ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై పోలీసులు దాడులు అరెస్టులను ఖండిస్తూ ఎస్.కోట గాంధీ బొమ్మ జంక్షన్ సమీపంలో దారంగమ్మ పంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న శిబిరం వద్ద నిరసనలు రిలే నిరాహారదీక్షలు అయిదవ రోజు ఆదివారం కూడా కొనసాగాయి. ముందుగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ ఆర్సీఎం స్కూల్లోని చర్చిలో క్రిస్టియన్ మత పెద్దలు రె.వ ఫాదర్ వర్గీస్ సిస్టర్ విజయమేరీ, సిస్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రిలే నిరాహారదీక్షలు శిబిరం వద్ద ఈ సందర్బంగా కోళ్ల మాట్లాడుతూ బెయిల్‌పై వచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించడం మన దురదృష్టకరమని గత నాలుగున్నరేళ్ళుగా సైకో సీఎం జగన్ ప్రజల సంక్షేమం అభివృద్ధిని పక్కన పెట్టి రాష్ట్రంలో అవినీతి అరాచకాలకు పాల్పడుతున్నాడని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపిపి రమాణాజీ, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, టిడిపి నేతలు ఇందుకూరి శ్రీనువాసరాజు, కోణదం మల్లేశ ్వరరావు, కాపుగంటి శ్రీనివాసరావు, అనకాపల్లి చెల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర నిరసనల నడుమ శివరామకృష్ణ అరెస్టు .. పాదయాత్ర భగ్నం

గజపతినగరం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



టీడీపీ శ్రేణుల తీవ్ర నిరసనల నడుమ ఆ పార్టీ రారష్ట కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణను ఆదివారం గజపతినగరం పోలీసులు అరెస్టు చేశారు. దీంతో శివరామకృష్ణ తలపెట్టిన పాదయాత్ర భగ్నమైంది. తమ నిరసనలో భాగంగా కరణం శివరామకృష్ణ గజపతినగరం నుంచి విజయనగరం పైడితల్లి అమ్మవారి దేవాలయం వరకు పాదయాత్రకు సిద్ధమయ్యారు. పోలీసులు అక్కడికి చేరుకుని శివరామకృష్ణను అదుపు లోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ సమయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నుంచి పోలీసులకు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. అరెస్టు చేసిన శివరామకృష్ణను ఆంద్ర పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శివరామకృష్ణ అరెస్టుకు నిరసనగా రోడ్డెక్కి ర్యాలీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నాయకుడు శివరామకృష్ణను అరెస్టు చేయడం అన్యాయమని, పోలీసు వైఖరిని తప్పుబట్టారు. అనంతరం రిలే నిరాహారదీక్షలు యధావిధిగా పాల్గొన్నారు

## ముందుంగానే బిల్లులు తరువాత పనులు

మక్కువ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



అధికారులకు కాంట్రాక్టర్లకు సంబంధాలు బలంగా ఉన్నట్లయితే బిల్లులు ముందు చేసుకుని తరువాతే పనులు చేసుకోవచ్చనేది విద్యుత్‌శాఖలో ఆలస్యంగా వెలుగుజూసింది. ఏడాది క్రితం ప్రతిపాదన చేసిన పనులకు ఈ ఏడాది మే నెలలో పనులు జరగకుండానే బిల్లులు చెల్లించి వైనం బయటకు రానప్పటికీ పనుల పెండింగ్‌లో పేరుతో ఇటీవలే వారం రోజుల క్రితం పనులు పూర్తి చేసిన ఘనత సంబంధిత కాంట్రాక్టర్‌కే చెల్లింది. అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కైతే ఏ విధంగా ప్రభుత్వ ధనాన్ని దోచుకోచ్చనేది మార్కొండపుట్టి గ్రామంలో విద్యుత్ లైన్‌లో లోవోల్టేజి సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్‌శాఖ చేపట్టిన పనులు ఒక ఉదాహరణ. వివరాల్లోకి వెళితే మండలంలోని మార్కొండపుట్టి గ్రామంలో లోవోల్టేజి సమస్య పట్టిపీడిస్తోంది. దీనిపై పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారి దృష్టికి స్థానికులు తీసుకెళ్ళారు. లోవోల్టేజి సమస్యను తీర్చేందుకు అదనంగా 40 కె.వివ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేశారు. ఈ ఏడాది ఐదవ నెలలోనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చకుండానే బిఉల్లలను సంబంధిత కాంట్రాక్టర్లు చెల్లింపులు చేపట్టినట్లు తెలిసింది. ఇటీవలే ఈ పని పెండింగ్‌లో ఉండటం రికార్డుల్లో పూర్తి చేసినట్లు ఉండటంతో ఆదరబాదరాగా ఈ నెలలో సంబందిత పనిని కానిచ్చారు. సుమారు యాభై వేలు రూపాయలు పని కాకుండానే చెల్లింపులు చేయడం ఇటీవలే విద్యుత్‌శాఖలో నెలకొన్న కొనిన పరిణామాల నేపథ్యంలో ఈ విషయం వెలుగుజూసింది. దీంతో సంబందిత కాంట్రాక్టర్ ఉన్నతాధికారులు ఆదేశాలతో సెప్టెంబర్ నెల రెండవ వారంలో పనులు పూర్తి చేయడం గమనార్హం. పనులు కాకుండా కాంట్రాక్టర్లు విద్యుత్‌శాఖాధికారులు ముందే బిఉల్లలు చెల్లింపుతో సంబంధిత కాంట్రాక్టర్లు విద్యుత్‌శాఖ అధికారులకు ఉన్న బందం ఏటన్నది ఇట్టే అవగతమవుతోంది. ఉన్నతాదికారులు కాంట్రాక్టర్ చేతులు కలిపితే ఇలాంటి అ క్రమాలు ఎన్నో జరిగి ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్‌శాఖ, విజిలెన్స్ అధికారులు ఈ విసయంపై ఆరా తీస్తే మరింత అవినీతి వెలుగుజూసే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రూ.68 కోట్లతో ఐదు బిటి రోడ్లకు శంకుస్థాపన

కురుపాం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గం కురుపాం మండలం మారుమూల ఐదు గిరిజన గ్రామాల్లో బిటి రోడ్లను ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గిరిజన మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించాలనేది తన లక్ష్యమని ఆ దిశగానే పని చేస్తున్నామన్నారు. ఐదు గ్రామాల్లో 68 కోట్ల రూపాయలతో బిటి రోడ్లను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కురుపాం మండలంలో జి.సివడ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో మంజూరైనటువంటి ఐదు బిటి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. జి.శివడ బిటి రోడ్డు నుంచి మద్దుగూడ గ్రామం వరకు 1.60 కోట్లు, మద్దుగూడ నుంచి నంద్ర గండ గ్రామం వరకు 40 లక్షలు, జి.సివడ బిటి రోడ్డు నుంచి రాముడు గూడ గ్రామం వరకు 90 లక్షల రాముడు గూడ నుంచి కడవై గ్రామం వరకు 200 కోట్లు, కోటకొండ రోడ్ నుంచి వేపమానుగూడ గ్రామం వరకు 78 లక్షలు రూపాయలతో రోడ్ల నిర్మానానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, మాజీ ఎంపిపి ఇందిర కుమారి, వాణిజ్య విభాగం మన్యం జిల్లా అధ్యక్షుడు, మాజీ జడీపటీసీ అంధవరపు కోటేశ్వరరావు, పార్టీ జిల్లా నాయకులు శెట్టి నాగేశ్వరరావు, వెంకటరావు, మండల కన్వీనర్ గౌరీ శంకరరావు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు వీరాభిమాని అరగుండు

సాలూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆదివారం ఉదయం టీడీపీ పోలీట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పట్టణంలో ఉన్న చర్చికి వెళ్ళి ప్రార్థనలు చేశారు. అనంతరం వేణుగోపాల స్వామి గుడి ఎదురుగా ఉన్న రిలే నిరాహారదీక్ష శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్టకు నిరసనగా టీడీపీ కార్యకర్త వీరాభిమాని చోడిపల్లి మాలతి దొర అరగుండు చేయించుకుని తన అభిమానాన్ని చాటుకున్నారు. సంధ్యారాణి మాట్లాడుతూ సీఎం జగన్ రడెఢ్డి కక్ష సాధింపు చర్యలో భాగంగా చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేశారని ఇది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌పార్టీకి తగిన బుద్ధి చెబుతారని తెలియజేశారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్ హర్షవర్ణన్, అల్లు అప్పలమ్మ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక ప్రతిమలు పంపిణీ

గరివిడి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



స్థానిక శిష్టకరణ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం జరిగింఇ. సరపంచ్ పి.ప్రమీల విగ్రహాలను పంపిణీ చేసి మట్టి వినాయకుడుని పూజించాలన్నారు. శిష్టకరణ సభ్యులను ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో శిష్టకరణ సేవా సమితి ప్రతినిధులు కొట్టు ఉమామహేశ్వరరావు, ఎల్.వి జగన్నాథరావు, పి.రవికుమార్. వెంకటేష్, వాంద్రంగి గణేష్, కుప్పిలి నాగేశ్వరరావు, పి.రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో ...

ఆర్యవైశ్యసేవా సంఘ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎన్.గుప్తా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన అరబిందో ఫార్మా ఫౌండేషన్

విజయనగరం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



నిరుపేదల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు కొనియాడారు. శనివారం పేదలకు ఉపయుక్తంగా ఉండే విధంగా చింతపల్లిలో సమీకృత సామాజిక భవనాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. చట్టుప్రక్కల నాలుగు గ్రామాలకు చెందిన తొమ్మిది వేల మంది ప్రజల అవసరాలకు తగ్గట్టుగా సామాజిక భవనాన్ని తీర్చిదిద్దారు. సామాజిక భవన ప్రారంభోత్సవ అనంతరం శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ అరబిందో ఫార్మా ఫౌండేషన్ జనహితం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సువిశాల ప్రాంతంలో బహుముఖ వేదికగా నిలిచే సామాజిక భవనాన్ని నిర్మించడం చుట్టుప్రక్కల గ్రామస్తుల అదృష్టమన్నారు. విభిన్న సామాజిక కులాల వారు పరస్పర సహకారంతో బలోపేతం చేసుకునేందుకు సామాజిక భవనం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.జనార్ధనరావు, ఎంపీటీసీలు దేవుడమ్మ, తాత, సర్పంచ్ బి.చిన్నప్పన్న, ఉపసర్పంచ్ ఎం.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని మోడీ జన్మదిన వేడకలు

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



భారతదేశ ప్రధానిమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా విజయనగరం కోట జంక్షన్ వద్ద మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రమోడీ జీవితంలో సాధించిన విజ యాలను భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులందరూ కోట వద్ద నుంచి ర్యాలీగా వెళ్ళి శ్రీ పైడితల్లమ్మవారి ఆలయంలో నరేంద్రమోడీ గోత్రనామాలతో అర్చన జరిపారు. అదే క్రమంలో విశ్వకర్మ జయంతి కూడా కావడంతో విశ్వకర్మ కౌసల్య యోజన పథకాన్ని లాంఛనంగా ఎల్ఈడీ స్క్రీన్‌లో వీక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, అభిమానులకు మోడీ జన్మదినం సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, విజయనగరం నియోజకవర్గం కన్వీనర్ భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, కో కన్వీనర్ బొబ్బిలి శ్రీనివాసరావు, కుసుమంచి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ అఖిలపక్ష ఆధ్వర్యంలో

## స్థానిక అమర్‌భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అకారణంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ స్థానిక సిపిఐ అమర్‌భవన్‌లో అఖిల పక్షం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం, సిపిఐ, తెలుగు దేశం, కాంగ్రెస్, అమ్ ఆద్మీ, మహిళా సమాఖ్య పార్టీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ముందస్తు సమాచారం లేకుండా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం అన్యాయమని పలువురు వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ఎంతటివారినైనా అరెస్టులు చేయవచ్చుగాని, ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేయడమనేది రాజ్యాంగ విరుద్ధమని పలువురు ముక్తకంఠంగా తెగేసి చెబుతున్నారు. ఈ విధానాలు భారతరాజ్యాంగంలో ఎక్కడా లేవని కావాలనే చంద్రబాబునాయుడుని అవస్థలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తప్పు నిరూపించి ఎంతటి వారికైనా శిక్ష విధించవచ్చు గాని ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవిని వెలగబెట్టి ఐటి రంగాన్ని ఒకింత తారాస్థాయికి తీసుకెళ్ళిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని అన్నారు. ఈ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందే తప్ప అబివృద్ధి సంక్షేమం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధానాన్ని కొనసాగితే ఈ పార్టీ బంగాళాఖాతంలో కలవడం తప్పదని పలువురు వక్తలు స్పష్టం చేశారు. ఇప్పటికైనా పాలకపక్షం ప్రతిపక్షం చేసినటువంటి తప్పులను ఎత్తి చూపి వారి విక్షార్పులైతే తప్పనిసరిగా శిక్షించాలని అంతే తప్ప కక్షిసాధింపు చర్యలకు పూనుకోరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కామేశ్వరరావు, సిపిఎం నాయకులు రెడ్డి శంకరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అద యక్షుడు కిమిడి నాగార్జున, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు దయానంద్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## నగర అభివృద్దే ధ్యేయం! : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



నగరఅభివృద్దే ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేశామని, దీనిలో భాగంగా ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు. నగరంలోని రెండవ డివిజన్ పూల్‌బాగ్ ప్రాంతంలోని హాజీ ఆలీ నగర్‌పార్క్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ స్థానికులకు ఉపయుక్తంగా ఉండే విధంగా పార్క్‌చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించామన్నారు. వార్డు పర్యటనలో స్థానికులు చెప్పిన అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెలే ్యగా అవకాశం కల్పించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. గత పాలకులు అభివృద్ధి నిర్లక్ష్యం చేశారన్నారు. తాను అభివృద్దే లక్ష్యంగా ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. నగర మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో సమస్యలు పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి.రాజేష్, కార్పొరేటర్ బండారు ఆనందరావు, వైసిపి నాయకుడు ముద్దాడ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



నగరంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక రామానాయుడు రోడ్డులో నిర్వహించిన విశ్వకర్మ జయంతోత్సవాలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నాల్గవ డివిజన్‌లో బదిరి పాఠశాల ప్రాంతంలో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్‌కౌశిక్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా నాల్గవ వార్డు కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సృష్టికి మూలమైన విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 24జీవోను విడుదల చేసి అధికారికంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానా ప్రసాద్, ముక్కామల శ్రీనివాసరావు, వరహాచారి, పెదకాడ ప్రసాద్, బొండపల్లి అప్పారావు, బంగారు దేముడు, ఎ.రవి, మానేపల్లి భవాని, కె.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ప్రత్యేక ప్రార్థనలు

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ అభియోగాల నుంచి త్వరగా బయటకు రావాలని ఆదివారం నగరంలోని సెయింట్‌పాల్ లోదరన్ చర్చి, ఆర్‌సీఎం చర్చిలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్బంగా గీత మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం అన్యాయమన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుల నుంచి త్వరగా బెయిల్ మంజూరు చేసి బయటకు రావాలని ఆయనకు మనోధైర్యంతో కూడిన సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కిసాన్ శ్రామిక సత్సంగ్ ఆధ్వర్యంలో పనిమట్లు పంపిణీ

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

గ్రామస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని బాపట్ల జిల్లాకు చెందిన వ్యవసాయరంగ నిపుణులు కె.లక్ష్మి నరసింహం అన్నారు. కిసాన్ శ్రామిక సత్సంగ్‌ఆధ్వర్యంలో నగరంలోని తోటపాలెంలోని ఒక కల్యాణ మండపంలో 72 మంది రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించడమే కాకుండా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహం మాట్లాడుతూ అరుగాలం కష్టించి పనిచేసిన రైతాంగాన్ని ఆదుకోవాడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో మొండివైఖరి అవలంభిస్తున్నాయని ఆరోపించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రామరావు కోరారు. వ్యవసాయశాస్త్రవేత్త విశాలాక్షి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్దతులను రైతులు అవలంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి మురళీమోహన్, డాక్టర త్రినాథ్, డాక్టర్ మహేంద్రగిరి, డాక్టర్ స్వామి, ప్రొఫెసర్ హనుమంతురావు, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని మజ్జి గురునాయుడు ఆధ్వర్యంలో సభ్యులు పామోటి చిన్నంనాయుడు, సైలాడ ఈశ్వరరావు, కంది వెంకటరమణ, అర్లె కృష్ణారావు సంయుక్తంగా నిర్వహించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) కుమార్తె మజ్జి శిరిసహస్ర అన్నారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక కోట వద్ద పట్టణ ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలు పూజ సామాగ్రి (అటుకులు, బెల్లం, శనగలు వినాయక శ్రతకల్ప పుస్తకం) ఆమె పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసేటప్పుడు నీటిలోని కరగకపోవడమేకాక దానివల్ల నీటిలో నివసించే జీవరాశులు చనిపోయే ప్రమాదం ఉందని, అలాగే మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు నిమజ్జన సమయంలో అతి సలువుగా నీటిలో కలిస్తాయి కాబట్టి ప్రతీ ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మట్టి వినాయకులను పూజించాలని ప్రజలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మజ్జి మోహిత్, చిన్నశ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## దీక్ష విరమణ

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



తెలుగుపార్టీ జాతీయ అద్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో స్థానిక అశోక్‌బంగ్లావద్ద ఐదవ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు యువత సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నాయకుని అక్రమ అరెస్టును నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను బేషరుతుగా వదలాలని అకారణంగా అరెస్టు చేసిన తమ నాయకుడుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో తెలుగు యువత ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన తప్పదని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం దీక్షలో పాల్గొన్న సభ్యులకు మాజీ కేంద్ర మంత్రి తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ దీక్షలో పాల్గొన్నవారు గంటారవి, మాతా బుజ్జి, గొలగాని సురేంద్ర తదిరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, Indian Navy No.217490-Y, Rank - Petty Officer, Name - SANTHOSHKUMAR SURADA S/o Pentayya declare that my name had been wrongly printed as SANTOSH KUMAR SURADA S/o SURADA PENTAYYA in my service documents, but the correct name of mine is SANTHOSHKUMAR SURADA and my father name is PENTAYYA vide gazette No. G.927 dated 05 September 2023.

18–9Pg 9cheli :Layout 1 1/1/02 6:15 AM Page 1



## మడత పెట్టే పాలవెల్లులు







**రానున్నవన్నీ పండగలే!** మండపాలను సిద్ధం చేసుకోవడానికే ఎక్కువ సమయం పడుతుంది కదూ! వినాయక చవితి వస్తోంది పాలవెల్లి తప్పనిసరి. దాన్ని అమర్చడానికి ఇబ్బందులు పడుతుంటాం. ఈ సమస్యల్లేకుండా రెడీమేడ్ మండపాలు వస్తున్నాయి. కొన్నింటిని పూజయ్యాక ఇలా మడత పెట్టేయొచ్చు. మరొకొన్నింటిని చక్కగా విడదీసి, దాచేసుకోవచు . అవసరమైన ప్పుడు బిగించుకుంటే సరిపోతుంది. పండగల వేళ పని సులువు చేస్తూ భలేగున్నాయి కదూ. కావాలనుకుంటే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. ❑

**అమ్మయిలకి నెలసరి మొదలైనప్పటి నుంచీ బోలెడు సందేహాలు. తల్లిని అడగడానికేమో మెహమాటం. దాంతో నెట్‌లో సమాచారం వెదుకుతోంది. ఇలాంటి సందర్భం ప్రతి టీనేజ్ అమ్మాయికి ఎదురవుతుంది. ఆడపిల్లల సందేహాలను అమ్మే తీర్చాలి. ఆ స్వేచ్ఛను వారికి ఇవ్వాలంటున్నారు మానసిక నిపుణులు.**

## అమ్మే తీర్చాలి..


**ప్రేమగా...** ఎదిగే క్రమంలో ఆగపిల్లకు శరీరంలో కలిగే మార్పులను తల్లి ఎప్పటికప్పుడు చెప్పాలి. టీనేజ్‌లోకి అడుగుపెట్టడం నుంచి హార్మోన్ల మార్పుల వరకు వివరించాలి. చదువుకునే వయసులో ఇలాంటి విషయాలెందుకని భావించొద్దు. అలా చేస్తే వారి భవిష్యత్తుకు ఆటంకంగా మారే ప్రమాదం ఉంది. ఆడపిల్లగా నాకే శరీరంలో ఇన్ని మార్పులెందుకు అని భావించే ఆడపిల్లలకు ఇది ప్రకృతి సిద్ధమైందని అర్థమయ్యేలా చెప్పే బాధ్యత తల్లిదే. ప్రేమగా, మృదువుగా వివరిస్తే పిల్లలకు తమ శరీరం గురించి తెలుసుకునే అవకాశం ఉంటుంది. నెలసరిలో వచ్చే నొప్పివంటి అసౌకర్యాలను ఎదుర్కోవడానికి వారు సిద్ధపడతారు.



**తప్పించుకోవద్దు. ..** పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి కొందరు తల్లులు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇది చాలా తప్పు. ఏ అంశమైనా వారు అడిగినప్పుడు పూర్తిగా వివరించాలి. అలాకాకుండా 'అలాంటి సందేహాలు అడగొద్దు తప్పు. ఇంకెప్పుడూ ఇలా మాట్లాడకు' అని ఆదిలోనే ఆపేస్తే, వారు అయోమయంలోకి జారిపోతారు. మనసునిండా ఎన్నో ప్రశ్నలున్నా.. పైకి అడగలేక లోలోపల సతమతమవుతారు. అది వారి కెరీర్‌పైనా ప్రభావం చూపుతుంది. అందుకే అప్పుడే వారి సందేహాలకు సమాధానా లను చెబితే చిన్నారి మనసు తేలికవుతుంది.

**వాస్తవం ...**

నెలసరి ప్రారంభమవడం, ఆ సమయంలో శరీరంలో జరిగే మార్పులు, వ్యక్తిగత శుభ్రత.. ఇలా అన్నింటి గరించివిడమరచి చెప్పాలి. యుక్తవయసులోకి అడుగుపెడుతున్న అమ్మాయికి లైంగిక విజ్ఞానం గురించి మెల్లిమెల్లిగా చెప్పాలి. శరీరంలో జరిగే జీవక్రియలతోపాటు ఎదుర్కొవాల్సి న సవాళ్లనూ అనుభవాలతో కలిపి వివరించగలిగితే చాలు. నిర్భయంగా ముందుకు అడుగేస్తారు. ❑



'వక్రతుండ మహాకాయా కోటిసూర్య సమప్రభా. నిర్విఘ్నం కురమే దేవా.. సర్వ కార్యేషు సర్వదా..' అన్న శ్లోకంలో లాగా కోటి సూర్యులతో సమానమైన వినాయకుడు విఘ్నాలను తొలగిస్తూ సర్వదా శుభములను కలుగజేసే గణనాధుని పండుగంటే ప్రతి భారతీయుని గృహం మామిడి తోరణాలతో గడపలకి పసుపు, బొట్టుతో, వాకిళ్ల రంగురంగుల రంగవల్లులతో దగదగా మెరిసిపోతుంటాయి. అందునా వినాయక చవితి పండుగ అంటే ప్రతి ఇంట సందడే సందడి.

ఈ పండుగని పిల్లలు, పెద్దలు అందరూ కూడా ఎంతో ఆనందోత్సాహాలతో కోలాహలంగా జరుపుకుంటారు. అలాగే ఊరు వాడ రోడ్లన్ని వినాయకుడికి గొడుగు, పందిళ్ళతో కలకలాడుతూ ఓ పెళ్లి వాతావరణాన్ని తలపింపజేస్తాయి. పురవీధుల్లో భక్తులంతా భారీ నుంచి అతి భారీ విగ్రహాలతో వినాయకుడిని అంగరంగ వైభవంగా ఆలంకారం చేసే పూజలకు సిద్ధం చేస్తారు. ఇక ఇళ్లల్లో అయితే పిల్లలు, పెద్దలు కొత్త అల్లుళ్లతో సందడే సందడి.

ఈ వినాయక చవితి పండుగ ప్రతి సంవత్సరం భద్రపద మాసంలో శుక్లపక్షంలో చవితి రోజున వస్తుంది. పార్వతీపరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజు ఈ రోజు. ఇలా మొదలై నవరాత్రులుగా కొనసాగుతూ చతుర్థినాడు ముగుస్తుంది. భారతీయ సంప్రదాయంలో వినాయకుడు సకల దేవతలకు అధిపతి. అన్ని కార్యక్రమాలకు అన్ని పూజలకు ముందుగా పూజలు అందుకునే దైవం వినాయకుడే. ఇంకా చదువులకు, జ్ఞానానికి, విజయానికి అన్నింట అండగా నిలబడేది గణేశుడే. హిందూమతంలో మొదటి మంత్రమైన 'ఓంకార' స్వరూపమే వినాయకుడు అంటారు. అందుకే వినాయకుని స్వరూపం కూడా ఓంకారంలా ఉంటుంది. వినాయకుడు కొలువై ఉన్నచోట సకల కార్యములు సిద్ధిస్తాయి. జ్ఞానము, బుద్ధి వికసిస్తుంది.

అందువల్లనే మనం ఏ పూజ చేసినా మొట్టమొదట వినాయకుని పూజతోనే మొదలుపెడతాము. అంటే ప్రధమంగా గణనాథుడు భక్తుల పూజలు అందుకుంటాడు.

మనుషులకే కాదు దేవతలకి, దేవుళ్లకి కూడా కష్టాలు, బాధలు ఉంటాయి. ఒకసారి పరమశివుడు కైలాసాన్ని వదిలివెళ్లవలసి వచ్చింది. అటువంటి సమయంలో తనకు ఏదైనా ఆపద వస్తే తనికి అండగా రక్షణగా ఎవరైనా ఉండాలి అనుకుంది పార్వతీదేవి. అతను ఎంతో తెలివైనవాడుగా, శక్తివంతమైన వాడుగా ఉండి తనకి రక్షణ కల్పించాలి అని అమె అనుకుంది. ఒకరోజు పార్వతీదేవి స్నానానికి వెళుతూ పసుపు ముద్దతో, గంధంతో ఒక బాలుడి బొమ్మను తయారు చేసి ప్రాణం పోసింది. అతనికి గణపతి అని పేరు పెట్టింది. గణపతిని తనకు రక్షకుడిగా ఏర్పాటు చేసుకొని ఎవరిని లోపలికి పంపవద్దని ఆదేశించింది. గణపతి రక్షణగా ఉన్న మందిరంలోకి ఎవరు ప్రవేశించలేకపోయారు. పార్వతిదేవి స్నానానికి వెళ్ళగానే పరమశివుడు కైలాసం నుంచి వచ్చి తన గణాలతో వెళ్లడానికి ప్రయత్నించినప్పుడు గణపతి వారందరిని అడ్డుకొని లోపలికి వెళ్లకుండా వారించాడు. శివుని గణాలన్నీ గణపతి బలం ముందు ఓడిపోయాయి. పరమశివుడు మాత్రం ,తాను పార్వతి దేవి భర్తని లోనికి వెళతానని' చెప్పినా కూడా గణపతి అడ్డుకోవడంతో పరమశివునికి కోపం వచ్చింది. ఇహ శివుడు కోపంతో గణపతిని అక్కడ నుంచి తొలగించాలని గణాలను ఆదేశించాడు. కాని గణాలు పోరాటం చేయలేక పారిపోయాయి. ఇహ ఏమి చేయలేక శివుడు తానే నేరుగా రంగంలోకి దూకి గణపతి తలను ఖండించాడు. అప్పుడే అక్కడికీ వచ్చిన పార్వతీదేవి గణపతి తల తెగిపడి ఉండటానికి చూసి దిగ్భ్రాంతి చెందింది. గణపతిని తానే స్వయంగా సృష్టించి ప్రాణప్రతిష్ట చేసానని లోనికి ఎవరిని పంపవద్దని ఆదేశించాని అందువల్ల తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడని పరమశివునికి వివరించింది. గణేషుడు చేష్టలకి ముందు కోపగించుకున్నా ఆ తర్వాత శాంతించిన శివుడు గణనాథునికి తిరిగి ప్రాణం పోయాలనుకున్నాడు. దానికి పరిష్కార మార్గం సృష్టికర్తబ్రహ్మని అడగగా అందుకు బ్రహ్మ ఉత్తరం వైపు తలపెట్టి పడుకొని ఉన్న జీవి యొక్క తలను తీసుకొచ్చి గణపతికి అతికించమని సలహా ఇచ్చాడు. అప్పుడు శివుని గణాలు ఉత్తరం వైపు తలపెట్టుకొని పడుకొని ఉన్న జీవి గురించి అంతటా వెతక సాగారు. ఇలా వెతకగా వారికి ఉత్తరం వైపు తలపెట్టిపడుకొని ఉన్న ఏనుగు ఒకటి కనిపించింది. వారు దానిని పట్టి తీసుకొచ్చి శివునికి ఇచ్చారు. పరమశివుడు ఆ తలను బాలునికి పెట్టి పునర్జన్మని ఇచ్చాడు. ఈ విధంగాగణపతికి గజ ముఖం సంప్రాప్తించింది. ఆ దంపతులు ఈ బాలుడిని కుమారునిగా స్వీకరించారు. అతనికి ఎలుకని వాహనంగా ఇచ్చారు. వినాయకుడు, విఘ్నేశ్వరుడు, గణేశుడు గణాధిపతి, గణనాథుడు ఇలా ఎన్నో పేర్లతో గణపతి మహారాజ్‌ని ఆరాధిస్తారు భక్తులు. ఆ తర్వాత ఆది దంపతులకు కుమారస్వామి పుట్టాడు. ఇతని వాహనం నెమలి. ఒకరోజు మునులు దేవతలు శివుని వద్దకు వెళ్లి మేమంతా ఏ పని చేసినా విఘ్నాలు రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుణ్ణి కనికరించమని కోరారు. ఆ పదవికి కుమారస్వామి, విఘ్నేశ్వరుడు ఇద్దరూ పోటీపడ్డారు. ఈ సమస్యని పరిష్కరించడానికి శివుడు ఇలా చెప్పాడు. మీలో ఎవరైతే ముల్లోకాల్లోని అన్ని పుణ్యానదులు స్నానమాచరించి ముందుగా వస్తారో వాళ్లని గణాధిపతిగా నియమిస్తానని చెప్తాడు శివుడు. దానికి అంగీకరించిన కుమారస్వామి తన వాహనమైన నెమలిపై ఎక్కి భూప్రదక్షిణకు బయలుదేరాడు. విఘ్నేశ్వరుడు మాత్రం ఒకింత

# 'గణనాయక మా పూజలందుకో'



బాధపడుతూ తండ్రి శివునితో ఇలా అంటాడు. 'నాయనా నా బలాబలాలు తెలిసి కూడా ఇంత క్లిష్టమైన షరతు విధించడం న్యాయమైనా, నేను మీ పాద సేవకుణ్ణి. నా మీద కాస్త దయ ఉంచి తరుణోపాయం చెప్పండి అని వేడుకుంటాడు. అందుకు శివుడు కుమారుని మీద దయాతో నారాయణ మంత్రం జపించమని చెప్తాడు. ఈ మంత్రం ఒకసారి జపిస్తే మూల్లోకల్లో పుణ్య నదుల్లో స్నానం చేసిన ఫలితం దక్కుతుంది అని చెప్తాడు. తరుణోపాయం చెప్పింది తండ్రి కాబట్టి ధైర్యం కూడగట్టుకుని ఆ మంత్రం భక్తిశ్రద్ధలతో జపిస్తూ విశ్వానికీ అధిపతులైన తల్లిదండ్రులకు ప్రదక్షిణం చేసి కైలాసంలోనే ఉంటాడు. ముల్లోకాలు చుట్టి రావడానికి వెళ్ళిన కుమారస్వామి మూడు కోట్ల నదుల్లో ఏ నదికి వెళ్లినా గజాననుడు ఆ నదుల్లో స్నానమాచరించి తనకి ఎదురు వస్తున్నట్లుగా కనిపించేవాడు. అన్ని నదులు తిరిగి కైలాసానికి వచ్చే సరికి అన్నయ్య గణేషుడు అక్కడ ఎంటాడె, గణేషుడు తల్లిదండ్రుల చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేయడం వల్ల కుమార స్వామి కన్నా గణేషుడే ముందు వచ్చినట్లయింది. అప్పుడు శివుడు సంతోషించి గణేశుని సర్వగణాలకు అధిపతిని చేస్తాడు. ఆ విధంగా భాద్రపద చవితి రోజున గజాననుడు విఘ్నేశ్వరుడైనాడు. ఈ రోజు భక్తులందరూ అనేక రకాలైన పిండివంటలు పెడతారు. విఘ్నేశ్వరుడు తిన్నంత తిని తన ఎలుక వాహనానికి కొంచెం పెట్టే మిగిలినవి ఇంటికి తీసుకెవెళతాడు. భుక్తాయాసంతో కైలాసం చేరుకొని తల్లిదండ్రులకు నమస్కారం చేయబోతే శరీరం సహకరించలేదు. శివుని తలపైనే ఉన్న చంద్రుడు గణేశుడి అవస్థలను చూసి పకపక నవ్వాడు. చంద్రుని చూపుకి వినాయకుని పొట్ట పగిలి కుడుములు దొర్లుకుంటూ బయటకు వచ్చేశాయి. ఇందుకు పార్వతీదేవి బాధపడుతూ కుడుములు దొర్లుకుంట బయటకు వచ్చేశాయి. ఇందుకు పార్వతిదేవి బాధపడూ ఈ రోజు నిన్ను చూపిన వాళ్ళు నీలాపనిందలకు గురవుతారని శపించింది చంద్రుణ్ణి. ఈ శాపాన్ని ఉపసంహారించుకోమని బ్రహ్మ చెపుతాడు. ఏ రోజున వినాయకుని చూసి చంద్రుడు నవ్వాడో ఆరోజు చంద్రున్ని చూడరాదని శాప విమోచనం కలగజేసింది. ఒకవేళ చూస్తే నీలాపనిందలకు గురికావాల్సి వస్తుందని చెప్పింది. ఇలా గురైన వాళ్లలో శ్రీకృష్ణుడు కూడా ఉన్నాడు. అనుకున్నట్లుగానే కృష్ణుడి పైన నింద పడుతుంది. అప్పుడు శ్రీకృష్ణుడు ఇలా చెప్తాడు. ఎవరైతే వినాయక చవితి రోజున భక్తితో పూజలు చేసి గణేషుని ఆశీర్వచనాలు అందుకుంటో వారికి చంద్రుడిని చూసిన ఏమీ అవదంటాడు. అందుకే వినాయక చవితి రోజు ఉదయాన్నే లేచి తలస్నానంచేసి ఇంటిని శోభాయమానంగా అలంకరించి మామిడి తోరడాలు కడతారు. పీటకు పసుపు రాసి కుంకుమతో బోట్లు పెట్టి వినాయకుని పెడతారు. దానిపై వెదురు పుల్లతో ఏర్పాటు చేసిన పాలవెల్లిని కడతారు. పాలవెల్లికి రకరకాల పూలు, పళ్ళు, పత్రాలని అమరుస్తారు. పూజలకు 21 రకాల పత్రిని సిద్ధం చేస్తారు. అవి మాచిపత్రి, ఆకుడాకు, మారేడు, రెండు గరికలు, ఉమ్మెత ఆకు, రేగు ఆకు ఉత్తరేణి, తులసి, మామిడాకు, గన్నేరు విష్ణుకాంతపు ఆకు, దానిమ్మ, దేవదారు, మరువం, వావిలాకు, జాజిపువ్వుఆకు, ఏనుగు చెవి ఆకారం ఆకు, జమ్మిరావి, మద్ది జిల్లేడు ఆకులు.. ఇలా 21 పత్రాలతో పూజ చేస్తారు వీటన్నింటిలో ఆయుర్వేద వైద్య విధానంలో మంచి ఔషధ గుణాలు ఉన్నాయి. అలాగే పిండి వంటలైన కుడుములు, టెంకాయ, పాలు, తేనె, అరటి పళ్ల, ఉండ్రాళ్లు, పానకం, వడపప్పు నివేదన సమర్పిస్తారు. పిల్లలు వాళ్ళు చదువుకునే పుస్తకాలు వినాయకుడు ముందు పెట్టి తమకు బాగా చదువు రావాలని ప్రార్థిస్తారు. ఈ రోజు ఉదయం, సాయంత్రం కూడా పూజ చేస్తారు. వినాయకుని జన్మవృతాంతానికి సంబంధించిన కథ చెప్పుకొని భక్తులు అక్షింతలు తలపై వేసుకుంటారు. ఇలా మూడు రోజులు కానీ తొమ్మిదిరోజులు కానీ పూజలు చేసి తర్వాత జై బోలో! గణేష్ మహరాజ్‌కి అంటూ పత్రిని నదుల్లోకానీ చెరువుల్లోకానీ నిమర్జనం చేస్తారు. అలాగే పురవీధుల్లో కూడా వినాయక పందిళ్ళలో ఘనంగా వినాయకుడు పపూజలు అందుకుంటాడు. అందరూ కూడా నీలాపనిందలు పాలు కాకుండా భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజిస్తారని ఆశిస్తూ.. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# నిమిషంలో మండపం అలంకరణ !











చిన్నా, పెద్దా మెచ్చే వినాయకచవితి పండగలో గణేశుడి ఆసనం..అలంకరణది ప్రత్యేక స్థానం. ఇతరుల కంటే వైవిధ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడానికి పోటీలు పడుతుంటారు. అయితే ఈసారి మీకంత శ్రమ అక్కర్లేకుండా రెడీమేడ్‌గా దొరుకుతున్నాయివి. కోరుకున్నట్లు కస్టమైజ్డ్ చేసే ఈ డెకార్ స్టాండులనీ, అలంకరుణ సామగ్రిని అందిస్తున్నారు వెండార్లు. వీటితో క్షణాల్లో విఘ్నేశ్వరుడి కోసం వేదికను తీర్చిదిద్దొచ్చు. అంతేకాదు, తర్వాత వాటిని జాగ్రత్తగా విడదీసి, మడతబెట్టి భద్రపరుచుకుని తర్వాత వాడుకోవచ్చు. వాటినోసారి మీరూ చూసేయండి.







## తేనెతో జుట్టు ఒత్తుగా..

**తేనె వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్న విషయం తెలిసిందే. ఆరోగ్యానికే కాదు. సౌందర్య పరిరక్షణలోనూ తేనె ఎంతగానో ఉపయోగపడుతుంది. మరి అదెలాగో తెలుసుకోఆలనుకుంటున్నారా?**

- కాలిక గాయాల పైన తేనెను పూయడం వల్ల మచ్చలు పడవు
- మొటిమల మీద తేనెను రాయడం వల్ల అవి త్వరగా తగ్గుతాయి.
- తేనె రాయడం వల్ల మొటిమల మచ్చలు చర్మపు రంగులో కలిసిపోతాయి. తేనె పూయడం వల్ల పెదాలు పొడిబార కుండా ఉంటాయి.
- తేనె చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుంది. అంటే చక్కటి యాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుందన్నమాట.
- మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం నల్లగా మారిందా? తేనెను పూయడం వల్ల ఈ నలుపు తగ్గి మృదువుగా మారుతుంది.
- పరగడుపున తేనె, నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల త్వరగా సన్నబడే అవకాశాలు ఎక్కువ.
- రోజూ తేనెను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరిగి చర్మం కాంతులీనుతుంది.



**ఇవి కూడా..**

- తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.
- తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తల స్నానం చేయడం వల్ల జుట్టు పట్టులా మెరుస్తుంది. తలస్నానం చేసేముందు తేనె, పాలు కలిపి తలకు పట్టిస్తే జుట్టు, ఒత్తుగా, ఆరోగ్యంగా తయారవుతుంది.
- టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, సలాడ్స్‌లో చక్కెరకు బదులుగా తేనెను వాడొచ్చు. దీనివల్ల త్వరగా సన్నబడే అవకాశా లుంటాయి. ❑

## చర్మానికి సరిపడేలా..

జిడ్డు చర్మనికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది చర్మానికి సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం.

ముల్తానీ మట్టి - కప్పు, బార్లీ పొడి- కప్పు, పెసర పిండి - కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు - కప్పు, శనగపప్పు-కప్పు, పసుపు - 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయార వుతుంది. దీన్ని రోజూ ఉపయోగిం చడం వల్ల చర్మ కాంతి వంతంగా తయార వుతుంది. జిడ్డు చర్మానికి సున్ని పిండి .. జిడ్డు చర్మనికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది ఎ చర్మానికి



సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం. ముల్తానీ మట్టి - కప్పు, బార్లీ పొడి- కప్పు, పెసర పిండి - కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు - కప్పు, శనగపప్పు-కప్పు, పసుపు - 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయారవుతుంది. దీన్ని రోజూ ఉపయోగించడం వల్ల చర్మ కాంతివంతంగా తయారవుతుంది. ❑

## తీపి ఉండ్రాళ్లు

**కావలసిన పదార్థాలు**

బియ్యప్పిండి : 1 కప్పు నెయ్యి: కొద్దిగా
ఉప్పు: చిటికెడునీళ్ల : 1 కప్పు

**ఉండ్రాళ్లలో నింపడానికి..**

పచ్చికొబ్బరి కోరు: 1 కప్పుకొబ్బరి పొడి: 1/2 కప్పు
వేయించిన గసాలు: 1 కొద్దిగాయాలకుడి పొడి : 



1/2 స్పూను

**తయారు చేసే విధానం:** కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడి చెయ్యాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యేవరకు ఉంచి దించాలి.

ఒక గిన్నెల్లో నీళ్ల తీసుకుని వేడి చెయ్యాలి. ఉప్పు, నెయ్యి వేసి మరిగిన తరువాత బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. తక్కువ మంట పైన పిండిని ఉడికించి గట్టిపడిన తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని బౌల్‌లాగా తయారు చేసి అందులో కొబ్బరి పాకాన్ని కొద్దిగా ఉంచి మూసి వేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి.

వీటిని వేడిగా/చల్లారాక నేతితో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

## కుడుములు

**కావలసిన పదార్థాలు:** నానబెట్టిన మినప్పప్పు : 1 కప్పుఇడ్లీరవ్వ: 2 కప్పులుఉప్పు: తగినంతపనస ఆకులు : కొన్ని

**తయారు చేసే విధానం :** మినప్పప్పును ఇడ్లీ పిండిలా తయారు చేసుకోవాలి. పనస ఆకులను చీపురు పుల్లలతో దొన్నెల్లా చేసి, వీటిలో ఇడ్లీ పిండిని కొద్ది వేసి దొన్నెలతో సహా ఆవిరి మీద ఉడికించాలి. ఈ కుడుములను కొబ్బరిచట్నీ లేదా నువ్వుల చట్నీతో తినవచ్చు. పనస దొన్నెలతో ఉడికించిన ఈ కుడుములు ఆరోగ్యానికి చాలా మంచిది.



# ఆడియెన్స్‌కు ధన్యవాదాలు: మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టి టీం

హీరో నవీన్ పోలిశెట్టి, అనుష్క శెట్టి జంటగా నటించిన చిత్రం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'... ఇటీవల విడుదలైన తెలుగు రాష్ట్రాలతోపాటు, యుఎస్‌లో మంచి వసూళ్లు రాబట్టింది.. ఈ మూవీకి ఆడియెన్స్ తోపాటు సెలబ్రిటీలు అభినందనలు తెలుపుతున్నారు. ఈనేపథ్యంలో బ్లాక్ బస్టర్ వేడుకలను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. దర్శకుడు మారుతి, నాగ్‌అశ్విన్, అనుదీప్ కేవీ,నందినీరెడ్డి, బుచ్చిబాబు, మేర్లపాక గాంధీ, నిర్మాతలు అభిషేక్ అగర్వాల్, ఎస్కేఎన్ తదితరులు పాల్గొన్నారు.. దర్శకురాలు నందినీరెడ్డి మాట్లాడుతూ, ఇది బ్యూటిఫుల్ మూవీ అని, టీం అందరికీ కంగ్రాట్స్ అని అన్నారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, మౌత్ టాక్‌తో మా సినిమాకు సక్సెస్




అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. నాకు వచ్చిన ఐడియాను నవీన్, యూవీ, అనుష్క గారు నమ్మకంటు ఈ సినిమా ఇవాళ రూపొంది ఇంత సక్సెస్ అయ్యేది కాదన్నారు. ఈ జర్నీలో నా టెక్నీషియన్లు అంతా నా వెంట ఉండి సపోర్ట్‌చేశారన్నారు. వారందరికీ థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో మేర్లపాక గాంధీ, రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు గోపీసుందర్, అనంత శ్రీరామ్, డైరెక్టర్ బుచ్చిబాబు , డైరెక్టర్ అనుదీప్ కేవీ, నిర్మాత ఎస్కేఎన్, డైరెక్టర్ నాగ్‌అశ్విన్, డైరెక్టర్ మారుతి మాట్లాడారు. హీరో నవీన్ పోలిశెట్టి మాట్లాడుతూ ఒక మంచి సినిమాను ఎంకరేజ్ చేసినందుకు ధన్యవాదాల అన్నారు. అనేక ఇబ్బందుల మధ్య మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. మంచి లవ్‌స్టోరీని చూపించారనే ప్రశంసలు వస్తున్నాయన్నారు..

# మోనికారెడ్డి ప్రధాన పాత్రలో కొత్త చిత్రం

భీమ్లానాయక్ చిత్రంతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మోనికరెడ్డి ప్రధాన పాత్రలో సుధా క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబ1గా ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రం రూపొందుతోంది. ఈచిత్రం ద్వారా రాకేష్‌రెడ్డి యాన దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా భాస్కర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.. తాజాగా ఈచిత్రంపూజా కార్యక్రమాలతోప్రారంభమైంది.. ముఖ్య అతిథిగా షేడ్స్ స్టూడియో ఫౌండర్ దేవి ప్రసాద్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. మరో అతిథి అంజిరెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు.. దేవి ప్రసాద్ మాట్లాడుతూ, ఒక మంచి కాన్సెప్ట్‌తో యంగ్ టీం అంతా కలిసి చేస్తున్న చిత్రమన్నారు. మోనిక రెడ్డి ఇప్పటికే పలు చిత్రాల్లో నటించి మంచిపేరు




తెచ్చుకుందని తెలిపారు. లేడీ ఓరియెంటెడ్ మూవీగా రూపొందుతున్న ఈచిత్రంతో ఆమె మంచి నటిగా మరింత పేరుతెచ్చుకుంటుదని అన్నారు. హీరోయిన్ మోనిక రెడ్డి మాట్లాడుతూ, నేను ఇప్పటి వరకు చాలా చిత్రాల్లో నటించానని, ఈసినిమా నాకు ఎంతో ప్రత్యేకం అన్నారు. స్టోరీ మొత్తం నా మీదే నడిచే లేడీ ఓరియెంటెడ్ ఫిలింలో నటించటం సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు కథచెప్పిన విధానం నాకు చాలా నచ్చిందన్నారు. నా క్యారెక్టర్‌ను చాలా డిఫరెంట్‌గా డిజైన్ చేశారని అన్నారు. అందరూ కొత్తవారైనా ఎంతో అనుభవం టాలెంట్ ఉన్న టీంతో పనిచేయటం హ్యాపీగాఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇదొక పీరియాడిక్‌మైథలాజికల్ మూవీ అన్నారు. ఒక లేడీ ధైర్యసాహసాలతో రాజ్యం కోసం పోరాడితే ఎలా ఉంటుందో తెలిపే చిత్రమన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ భాస్కర్‌రెడ్డి,సుమన్, భాను ప్రశాంత్, హారిక, అశిక్ తదితరులు పాల్గొన్నారు.

# పాన్‌ఇండియా మూవీలో హనీరోజ్


హీరోయిన్ హనీరోజ్.. వీరసింహారెడ్డి సినిమాతో హాట్ బ్యూటీగా గుర్తింపు పొందింది.. అంతే కాకుండా గతంలో ఇన్‌స్టాలో హాట్‌రీల్స్ లో సంచలనం రేపింది.. గతంలో ఆమె ఆలయం, ఈ వర్షం సాక్షిగా చిత్రాల్లో నటించింది.. ప్రస్తుతం సోషల్‌మీడియాలో అమ్మడు తెగరెచ్చిపోతోంది.. ఈ నేపథ్యంలో ఓ పాన్ ఇండియా మూవీకి సైన్ చేసినట్టు తెలిసింది. రాహేలు అనే మూవీతో



ప్రేక్షకులను అలరించబోతోంది.. ఆనంది బాల తెరకెక్కిస్తున్నారు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.. ఈసందర్భంగా ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేసింది.. ఈసినిమా నా జీవితంలో ఓమైలురాయిగా నిలిచిపోతుందని, ప్రేక్షకులు అందించేప్రేమ, మద్దతు అభిమానం నన్ను ఈస్థాయికి తీసుకెళ్తాయని భావిస్తున్నానని తెలిపింది.. మీ నమ్మకాన్ని నిలబెట్టుకోవటానికి తన వంతు కృషిచేస్తానని తెలిపింది..

# 'భ్రమయుగం' షూటింగ్ పూర్తిచేసిన మమ్ముట్టి

మలయాళ స్టార్ మమ్ముట్టి తాజాగా పాలక్కాడ్ జిల్లా ఒట్టపాలెంలో భ్రమయుగం చిత్రీకరణను పూర్తిచేసిన విషయ్నా నైట్‌షిఫ్ట్ స్టూడియోస్‌కి ఎంతో సంతోషంగా పంచుకుంది.. ఈఏడాది ఆగస్టు 17న ప్రధాన సన్నివేశాల చిత్రీకరణ ప్రారంభమైంది.. కొచ్చి, ఒట్టపాలెంలో భారీస్థాయిలో చిత్రీకరణ జరిగింది. మిగిలిన షెడ్యూల్ నటులు అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లీజ్‌లతో కొనసాగుంది.. చిత్రీకరణ అక్టోబర్ మధ్యలో పూర్తవుతుందని తెలిపారు. చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జాన్ చిత్రాలను నిర్మించటంతో ప్రత్యేకత కలిగిన నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.. ఇందులో మమ్ముట్టి ప్రధానపాత్రలో నటిస్తున్నారు. వచ్చే ఏడాది ఆరంభంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



న్యూ ఫొటో షూట్
శోభిత ధూళిపాళ్ల

# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనింగ్‌గా.. 'ప్రేమ విమానం'

భారీ బడ్జెట్‌తో వైవిధ్యమైన సినిమాలనునిర్మిస్తున్న అభిషేక్ పిక్చర్స్, జీ5 బ్యానర్లు రూపొందిస్తున్న 'ప్రేమ విమానం' అనే వెబ్‌సిరీస్ అక్టోబర్ 13న ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైంది.. ఈ ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనింగ్ వెబ్‌ఫిల్మ్ రిలీజ్ డేట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనను మేకర్స్ విడుదల చేశారు.. విమానం ఎక్కాలని కలలుకనే ఇద్దరు చిన్నపిల్లలు, కొత్త జీవితం కోసం విమానం ఎక్కి ఎక్కిడికైనా వెళ్లిపోవా లను కునే ప్రేమ జంట. . వీరితో ముడి పడిన జీవితాల్లో జరిగిన ఘట నలు, వారి ప్రయాణంలో వచ్చే మలుపులు, సంతోషాలు, బాధ లు, నవ్వులు ఇలా అన్నీకూడా ప్రేక్షకులను మెప్పిం చేలా ఉంటా యన్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ సినిమాపై ఆసక్తిని పెంచేసింది.. సంగీత్ శోభన్, శాన్వీ మేఘన హీరోహీరోయిన్లుగా నటించారు. చిన్నపిల్లలుగా నిర్మాత అభిషేక్ నామా తనయులు దేవాన్ష్ నామా, అనిరుధ్ నామా నటించారు .వెన్నెల కిశోర్, అనసూయ భరద్వాజ్ ఇతర కీలకపాత్రల్లో నటించారు. ఈవెబ్‌ఫిల్మ్‌కి సంతోష్ కటా దర్శ కత్వం వహించారు.



# నేటియువతకు చరిత్ర గురించి చెప్పాల్సిన బాధ్యతగా.. 'రజాకార్'

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రం రజాకార్. ఆదివారం ఈచిత్రం టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది. సినిమాను అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు నిర్మాత గూడూరు సత్యనారాయణ . ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, దర్శకుడు యాటా సత్యనారాయణ , ఎమెమల్యే రాజా సింగ్, హీరోయిన్ అనుష్య త్రిపాఠి పాల్గొన్నారు. రాజాసింగ్ మాట్లాడుతూ, నేటి యువతకు సందేశం




ఇవ్వటానికి ఈసినిమాతీశారని అన్నారు .మనకు స్వాతంత్ర్యం ఎలా వచ్చింది. అనేది చెప్పేందుకు ఈ మూవీని తీశామన్నారు. ఎంతోమంది ప్రాణాలుకోల్పోయారని, కాశీర్‌ఫైల్స్, కేరళ ఫైల్స్‌ను ఆపేందుకు చాలా మంది యత్నించారన్నారు. నేటియువతకు మంచి సందేశం ఇచ్చేలా సినిమా ఉంటుందన్నారు.. కార్యక్రమంలో అనుష్య త్రిపాఠి, చిత్ర దర్శకుడు యాటా సత్యనారాయణ, నిర్మాత గూడూరు నారాయణరెడ్డి తదితరులుమాట్లాడారు.




# హర్షసాయి పాన్‌ఇండియా మూవీ 'మెగా'

మిలియన్ల మంది ఫాలోవర్లు కలిగిన పాపులర్ యూట్యూబర్ హర్షసాయి పాన్‌ఇండియా స్థాయిలో రూపొందతున్న ఈచిత్రంతో బిగ్‌స్క్రీన్‌పై కన్పించనున్నారు. స్వయగా ఆయన రచన, దర్శకత్వం వహించిన ఈచిత్రాని శ్రీ పిక్చర్స్ బ్యానర్‌పై మిత్ర నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో మిత్ర హీరోయిన్‌గా కూడ నటిస్తున్నారు.. కల్వకుంట్ల వంశీధర్‌రావు సమర్పిస్తున్నారు. పడవల బాలచంద్ర సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఆదివారం యూనిట్ గ్రాంట్ ఈవెంట్ టీజర్ ద్వారా సినిమా టైటిల్‌ను ప్రకటించారు.. పాన్‌ఇండియా స్థాయిలో భారీగా రూపొందుతున్న ఈచిత్రానికి 'మెగా' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు.. టీజర్ సినిమా ప్రిమైజ్‌ను పరిచయంచేస్తుంది. వేలాడుతున్న భారీ గంటల ఎంత ప్రమాదకరమో డాక్టర్ తన డ్రైవర్‌కు వివరించటంతో టీజర్ ప్రారంభమవుతుంది.. అతని చుట్టూ భారీ గుంపుతో హీరోని తాళ్లతో కట్టివేశారు.. టీజర్‌లో హర్షసాయి కావాల్సినంత ఎలివేషన్స్ ఇచ్చారు.. దీని ద్వారా పాత్ర పవర్‌ను ఊహించుకోవచ్చు.. ఓవరాల్‌గా టీజర్ కాన్సెప్ట్, ప్రెజెంటేషన్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది.. నిర్మాతమిత్ర మాట్లాడుతూ, కల్వకుంట్ల వంశీధర్‌రావు చాలా సపోర్ట్‌చేశారన్నారు. ఆయన సపోర్ట్ లేకుండా ఇది జరిగేది కాదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా చాలా నేర్చుకున్నానని, చిన్న ఆలోచనగా వచ్చిన ఈ ప్రాజెక్టు భారీస్థాయిలోకి వెళ్లిందన్నారు. మంచి టీం పనిచేస్తోందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. హీరో,దర్శకుడు హర్షసాయి మాట్లాడుతూ ఈచిత్రం చేయటానికి కారణం యువప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యమన్నారు. టీజర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నానని అన్నారు. వచ్చే ఏడాదలో విడుదల కానుందని తెలిపారు.




# రీరిలీజ్‌లో కూడ పెద్దహిట్ సాధిస్తుంది: త్వరలో 7జి బృందావన్ కాలనీ-2స్టార్ట్

ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణంలో క్రియేటివ్ డైరెక్టర్ సెల్వరాఘవన్ వెండితెరపై ఆవిష్కరించిన ఆల్‌టైమ్ కల్ట్ క్లాసిక్ 7జి బృందావన్ కాలనీ.. రవికృష్ణ, సోనియా అగర్వాల్ నటించారు. ఎవర్‌గ్రీన్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈసినిమా మరోసారి ప్రేక్షకులను అలరించబోతోంది.. నిర్మాతలు ఉదయ్, యతి ఏయు సినిమాస్ అండ్ వివై ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా సెప్టెంబర్ 20న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా రీరిలీజ్ చేస్తున్నారు. ఈసందర్భంగా



రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం నిర్మాత ఏఎం రత్నం మీడియాతో మాట్లాడారు.. తానుచేసిన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో ఇదొకటని అన్నారు. ఈసినిమాకు చాలా మంచిపేరు వచ్చిందని తెలిపారు. తెలుగు, తమిళంలో పెద్ద విజయం సాధించిందని తెలిపారు. ఇపుడు రీరిలీజ్ కూడ పెద్ద సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. రవితో మళ్లీ రీ ఎంట్రీలా 6జీ బృందావన్ కాలనీ పార్ట్2ను వచ్చేనెల నుంచి స్టార్ట్‌చేయబోతున్నామని తెలిపారు. సెల్వరాఘవన్ దర్శకత్వం వహిస్తారని, స్క్రిప్టు అద్భుతంగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో రవికృష్ణ, సోనియా అగర్వాల్, ఉదయ్ మాట్లాడారు.

# 'పెదకాపు-1' నుంచి జాతర సాంగ్

దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల రూరల్ న్యూఏజ్ పొలిటికల్ యాక్షనర్ పెదకాపు-1.. ఇంటెన్స్, గ్రిప్పిం గ్ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలను పెంచేసింద.. ఫస్ట్‌సింగిల్ రొమాంటిక్ మెలోడీ సంచలనంగా మారింది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ సెకండ్ సింగిల్ జాతర పాటను విడుదల చేశారు. మిక్కీజే.మేయర్ సంగీతం అందిం చారు.. టెంపుల్ బ్యాక్‌డ్రాప్‌లో సాంప్రదాయ దుస్తుల్లో ఉన్న వ్యక్తులతో జాతర వాతావరణం నిండుగా కన్పించింది.. అనురాగ్ కులకర్ణి,. తన పవర్‌ఫుల్ వాయిస్‌తో మరింత ఉత్సాహాన్ని అందించారు. రాజుసుందర్ కొరియోగ్రఫీ అందించారు.విరాట్ కర్ణ వండర్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌చేశారు. పాటలో ఇంటెన్స్‌గా కన్పించారు. ఈచిత్రంఈనెల 29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



# సో కూల్.. సో హాట్...!



సోనాల్ చౌహాన్... ఈ ముద్దుగుమ్మ అభిమానులకు వీలైనంత అందాల విందు వడ్డిస్తూనే ఉంటుంది.. ఇటీవల ఈ వేగం మరింత పెంచిందని తెలుస్తోంది.. సునామీలా వచ్చి ఎప్పటికపుడు బికినీ ట్రీట్ ఇస్తోంది.. తాజాగా ఈ భామ కొత్త ఫొటోలను ఇంటర్నెట్‌లో షేర్ చేసింది..బీచ్ రిసార్ట్స్ లో సేదతీరుతూ కన్పించింది.. వైల్ కలర్, బీచ్ కంఫర్ట్ డ్రెస్సులో విశ్రాంతి తీసుకుంటూ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది.. ప్రస్తుతం ఈఫొటోలు వైరల్ అవుతున్నాయి.. హిట్స్‌తో సంబంధం లేకుండా పలు చిత్రాల్లో ఆఫర్లు దక్కించుకుంటోంది. కెరీర్ పరంగా చూస్తే నాగార్జున దిఘోస్ట్, ప్రభాస్ ఆదిపురుష్‌చిత్రాల్లో మెప్పించింది.

18-09Pg10exHMNWJQEBPR:Layout 1 1/1/02 6:20 AM Page 1



# శ్రీలంకపై భారత్ ఘన విజయం

## ఆసియాకప్ విజేతగా టీమిండియా

## ఆరువికెట్లు తీసి మహ్మద్ సిరాజ్ దూకుడు



**కొలంబో:** ఆసియాకప్ ట్రోఫీని భారత్ అత్యంత సులువుగాచేజిక్కించుకుంది. పది వికెట్ల తేడాతో 51 పరుగుల లక్ష్యాన్ని కేవలం 6.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సొంతంచేసకుంది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఆనిర్ణయం ఎంత తప్పో మ్యాచ్‌ప్రారంభం అయిన కొద్దిసేపటికే టీమ్‌కనఉ అర్థం అయింది. భారత బౌలర్లను ఎదుర్కొనడంలో శ్రీలంక బ్యాటర్లు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. పరుగులుచేయడం సంగతి పక్కనపెడితే వికెట్లు కాపాడుకోడానికే తాపత్రయపడ్డారు. తొలి ఓవర్‌లో బుమ్రా, కుశాల్‌పెరీరాను పెవిలియన్‌చేర్చాడు. కుశాల్ పెరీరా, సదీరా సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ, దసున్‌శనక, పతిరన పరుగులేమీ లేకుండానే ఔట్ అయ్యారు. మిగిలిన వారిలో పాథుమ్ నిస్సంక రెండు, ధనంజయ డిసిల్వా నాలుగు, దునిత్ వెల్లలాగే ఎనిమిది పరుగులతో సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. చివరిలో దుషాన్ హేమంత 13 పరుగులుతో కొంత స్కోరును మెరుగు పరిచాడు. ఇక అప్పటినుంచి హైదరాబాద్‌ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజహ మియా హవా ప్రారంభం అయింది. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో నాలుగు వికెట్లు తీసాడు. బంతి పడటమే ఆలశ్యం వికెట్ వస్తుందా అనేంతగా సిరాజ్ బౌలింగ్‌కొనసాగింది. దీనితో మియా బౌలింగ్‌కు శ్రీలంక బ్యాటర్లు వణికిపోయారు. 12 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన శ్రీలంక ఏమాత్రం కోలుకోలేకపోయింది. హార్ధిక్ పాండ్యా కూడా మూడు వికెట్లు తీయడంలో 15.2 ఓవర్లలోనే 50 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు శుభ్‌మన్‌గిల్ 19 బంతుల్లో ఆరుఫోర్లతో 26 పరుగులుచేస్తే ఇషాన్‌కిషన్ 18 బంతుల్లో మూడు ఫోర్లతో 18 పరుగులుచేసి వికెట్ కోల్పోకుండా భారత్‌కు విజయం తెచ్చారు. రోహిత్‌శర్మ కెప్టెన్సీలో భారత్‌కు రెండో టైటిల్. 2018 లోనూ హిట్‌మాన్ కెప్టెన్సీలో టీమిండియా బంగ్లాదేశ్‌పై ఆసియాకప్ సాధించింది. భారత్ నుంచి అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదుచేసిననాలుగో బౌలర్ సిరాజ్. ఆతడికంటే ముందు స్టువర్ట్‌బిన్నీ 6/4, అనిల్‌కుంబ్లే 6/12, బుమ్రా 6/19 ఉన్నారు. వన్డే ఫైనల్‌మ్యాచ్‌లో అత్యంత తక్కువస్కోరు నమోదుచేసిన జట్టుగా శ్రీలంక చెత్తరికార్డుసాధించింది. గతంలో షార్జావేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లోనే భారత్ 54 పరుగులకే ఆలౌఐట్‌కాగా ఇపుడా రికార్డును శ్రీలంక తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో శ్రీలంకకు ఇది రెండో అత్యల్ప స్కోరు. ఇపుడు భారత్‌పై 59 పరుగులకు ఆలౌట్ అయిన లంక 2012లో దక్షిణాఫ్రికాపై 43 పరుగులకే కుప్పకూలింది. ఇక భారత్‌మీద త్రివేంద్రంలో జరిగిన మ్యాచ్‌లో 73 పరుగులేచేసింది. ఇక వన్డే కెరీర్‌లోనే మంచి రికార్డుసాధించిన సిరాజ్ ఆసియా కప్‌లో కూడా రెండో బెస్ట్‌ప్రదర్శన ఇచ్చాడు. శ్రీలంక మాజీ బౌలర్ అజంత మెండిస్ 13 పరుగులిచ్చి ఆరువికెట్లు తీస్తే తర్వాత సిరాజ్ 21 పరుగులిచ్చి ఆరువికెట్లు తీసి రెండోస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం పది వికెట్లు భారత్ టీమ్ పేసర్లే కూలగొట్టడం విశేషం.




# శ్రీలంకపై చెలరేగిన హైదరాబాదీ పేసర్

## ఆరు వికెట్లు కూల్చి భారత్ విజయంలో కీలకం

**కొలంబో:** ఆసియాకప్ టోర్నీలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ పేసర్ మహ్మద్‌సిరాజ్ సంచలన రికార్డుసాధించాడు. క్రికెట్ లెజెండ్ రికార్డును సమంచేసాడు. ఆసియా భారత్ జట్లమధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లతో శ్రీలంక జట్టు పతనం శాసించాడు. ఆతర్వాత ఓవర్‌లో కూడా మరో రెండు వికెట్లుతీసినసిరాజ్ శ్రీలంక బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరిచేసాడు. ఒకవిధంగా చెప్పాలంటే శ్రీలంక బ్యాటర్లు సిరాజ్ ఫాస్ట్ బౌలింగ్‌కు వణికిపోయారనే చెప్పాలి. ఆ తర్వాత హార్ధిక్ పాండ్యా మూడు వికెట్లతెఓ చెలరేగాడు. బుమ్రాకు ఒక వికెట్ లభించింది. ఫలితంగా శ్రీలంక 15.2 ఓవర్లలోనే 50 పరుగులకు కుప్పకూలింది. ఈమ్యాచ్‌లో ఏడు ఓవర్లు వేసిన సిరాజ్ 21 పరుగులు ఇచ్చి ఆరువికెట్లు సాధించాడు. ఐదు వికెట్లను సాధించేందుకు కేవలం 16 బంతులు మాత్రమే అవసరం అయ్యాయి. ఈక్రమంలో శ్రీలంక లెజెండ్ చమిందా వాస్ రికార్డును సమంచేసాడు. చమింద వాస్ 2003లో కేవలం 16 బంతుల్లోనేఐదు వికెట్లను సాధించాడు. ఇప్పటివరకూ వన్డేల్లో అత్యంత వేగంగా ఐదు వికెట్లుతీసిన బౌలర్‌గా వాస్ నిలిచాడు. ఇపుడు ఆరికార్డును సిరాజ్‌సమంచేసాడు. తొలి ఓవర్‌లో వికెట్ తీయలేకపోయిన సిరాజ్ రెండో ఓవర్‌లో నాలుగు వికెట్లుతీసాడు. మూడో ఓవర్‌లో మరో వికెట్‌సాధించాడు. ఆ విధంగా పది బంతుల వ్యవధిలోనే ఐదు వికెట్లు సాధించి కొత్తరికార్డు సృష్టించాడు.

# వన్డే వరల్డ్‌కప్ ఫేవరేట్ టీమిండియానే!




**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌టోర్నీలో శ్రీలంకపై భారత్ అలవోకగా విజయం సాధించడంతో ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌కు ఏకైక ఫేవరేట్ జట్టుగా భారత్ మారిపోయింది. ఫ్యాన్స్ అంచనాలు కూడా భారీగానే పెరిగిపోయాయి. బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్ ఇలా అన్ని విభాగాల్లోను సూపర్‌స్ట్రాంగ్‌గా మారిన భారత్ జట్టుపై క్రికెట్‌ఫ్యాన్స్‌తోపాటు బిసిసిఐ కూడా ఎంతో ధీమాతో ఉంది. అక్టోబరు ఐదునుంచి నవంబరు 19 వరకూ ప్రారంభం అయ్యే ఈ మెగా ఈవెంట్‌లో హేమా హామీలు బరిలో ఉన్నారు. అయితే ఈసారి ఫేవరేట్ మాత్రం టీమిండియాయయే అన్న ధీమా వచ్చేసింది. ఆసియాకప్ టోర్నీ విజయం తర్వాత టీమిండియా వన్డే వరల్డ్‌కప్‌లో ఓన్లీ ఫేవరేట్‌గా మారిపోయింది. ముందెన్నడూ లేనివిధంగా టీమిండియా బౌలింగ్‌లో అత్యంత శక్తివంతంగా కనిపిస్తోంది. బుమ్రా రాకపతో మన పేస్‌దళం బలంగా మారింది. సిరాజ్ బుమ్రాలు ప్రధాన పేసర్లుగా మారారు. హార్ధిక్ పాండ్య రూపంలో మరో పేసర్ జట్టుకు ఉండనే ఉన్నాడు. ఇక షమీ, శార్దూల్‌ఠాకూర్‌లు ఛాన్స్ ఇస్తే చెలరేగిపోతారు. మొన్నటివరకూ పాకిస్థాన్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా బౌలింగ్ బలంగా ఉర్దనుకుంటే ఆసియాకప్‌తో మన పేసర్లప్రదర్శనతో ఇపుడు వీరికి టీమిండియా గట్టిపోటీ ఇస్తుందనిపిస్తోంది. ఈజట్లకంటే మనటీమ్ మరింత ముందంజలో ఉన్నట్లు పేస్ దళం తీరు కనిపించింది. స్పిన్ పరంగాచూస్తే కుల్దీప్ యాదవ్, జడేజా, అక్షర్‌పటేల్‌లరూపంలో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. అయితే ఈవిభాగంలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్‌నుంచి కూడా మంచి స్పిన్నర్లు ఉన్నారు. ఇక బ్యాటింగ్‌పరంగా టీమిండియాకు తిరుగులేదు. టాప్ మూడు అయిన రోహిత్, గిల్, కోహ్లీలు సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. బలహీనం అనుకనఉన్న మిడిలార్డర్‌కూడా ఇపుడు బలంగా మారింది. కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌ల రాకతో మిడిలార్డర్ బలం అయింది. హార్ధిక్ పాండ్యా ఎలాగూ ఉన్నాడు. లోయర్ ఆర్డర్ ఇంకాస్త మెరుగ్గా ఆడాలి. జడేజా బ్యాట్‌తోకూడా ఫామ్‌లోకి వస్తే టీమిండియాకు తిరుగే ఉండదు. ప్రపంచకప్‌లో ఆడే జట్లపరంగాచూస్తే భారత్‌తోపాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికాలు సెమీస్‌రేసులో కనిపిస్తున్నాయి. అయితే ఆస్ట్రేలియాను గాయాల సమస్య వేధిస్తోంది. ఇంగ్లండ్ స్పిన్ ఎలా ఉంటుందన్నదానిపైనే ప్రపంచ కప్‌లో ఆజట్టు ఆశలుంటాయి. న్యూజిలాండ్‌ను కూడా తక్కువ అంచనావేయడానికి వీల్లేదు. ఐసిసిట్రోఫీల్లో సింహాల్లా చెలరేగిపోయారు. పాకిస్తాన్ ఫేవరేట్‌గా కనిపించినా ఆసియాకప్ తర్వాత సెమీస్ చేరే అవకాశం ఉందా అనిపిస్తుంది. దక్షిణాఫ్రికాపరంగాచూస్తే అంచనాలు పెద్దగా లేవు. ఇకశ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్‌లు ఒకటో రెండో సంచలనాలుచేసేలా ఉన్నా సెమీస్ ఛాన్స్ తక్కువే.






# ఎల్ఐసి నుంచి 'న్యూ జీవన్ శాంతి'



**ముంబై, సెప్టెంబరు 17:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త కొత్త పాలసీలను తీసుకొస్తూ ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది. పదవీ విరమణ తర్వాత కూడా ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి ఈ మధ్య కొత్తగా 'ఎల్ఐసి న్యూ జీవన్ శాంతి' అనే పాలసీని తీసుకొచ్చింది. ఇది పెన్షన్ అందించే స్కీమ్. దీనిలో చేరిన వారు ప్రతి నెలా పెన్షన్ పొందవచ్చు. ఒక్కసారి పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టి పెన్షన్ రూపంలో తిరిగి ఆ డబ్బులు తీసు కోవచ్చు. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటెడ్ ప్లాన్. పాలసీ కొనుగోలు చేసే సమయంలోనే మీకు ఎంత పెన్షన్ లభిస్తుందో తెలిసిపోతుంది. పాలసీ తీసుకునే అమౌంట్‌ను బట్టి పెన్షన్ డిసైడ్ అవుతుంది. ఈపాలసీలో రెండు యాన్యుటీ ఆప్షన్లు ఉంటాయి. అవి డిఫర్డ్ యాన్యుటీ ఫర్ సింగ్ లైఫ్, డిఫర్డ్ యాన్యుటీ ఫర్ జాయింట్ లైఫ్. వీటిలో ఏదో ఒకదాన్ని సెలెక్ట్ చేసుకోవాలి. ఒక్క సారి ఆప్షన్ ఎంచు కుంటే తర్వాత దీన్ని మార్చుకోవ డం కుదరదు. పాలసీ కొనుగోలు చేసిన వెంటనే పెన్షన్ రావాలనుకుంటే ఇమ్మీడియేట్ యాన్యుటీ ప్లాన్ తీసుకోవాలి. ఒకవేళ కొంతకాలం తర్వాత పెన్షన్ రావాల నుకుంటే డిలేయిడ్ యాన్యుటీ ప్లాన్ ఎంచుకోవ చ్చు. 30యేళ్లకు పైన వయసు కలిగిన వారు ఈ ప్లాన్ కొను గోలు చేయవచ్చు. గరి ష్టంగా 79యేళ్ల వయసు కలిగిన వారు కూడా చేర వచ్చు. పాలసీ కనీస కొనుగోలు ధర రూ.1.5లక్షలు. గరిష్ట పరిమితిలేదు. పెన్షన్ చెల్లింపును 12యేళ్ల వయసు వాయిదా వేసుకోవచ్చు. ఆ తర్వాత పెన్షన్ చెల్లిస్తారు. ఉదాహరణకు మీ వయసు 30 యేళ్ల అను కుంటే రూ.10 లక్షల మొత్తానికి జీవన్ శాంతి పాలపసీ కొనుగోలు చేస్తే 5 సంవత్సరాల తర్వా త పెన్షన్ రావాలనుకుంటే మీకు 35యేళ్లు వచ్చి న తర్వాత ప్రతి యేడాది రూ.86 వేలకుపైగా పెన్షన్ పొందవచ్చు. అదే 12యేళ్ల తర్వాత పెన్షన్ కావాలనుకుంటే మీకు 42యేళ్లు వచ్చాక ప్రతి యేటా రూ.1.32 లక్షలకుపైగా పెన్షన్ లభిస్తుంది. అదే 45యేళ్లు ఉన్నప్పుడు 10లక్షల రూపాయలతో ప్లాన్ కొనుగోలు చేసిన 12 యేళ్ల తర్వాత పెన్షన్ రావాలనుకుంటే అప్పు డు మీకు 1.42 లక్షల రూపాయలకు పైగా వస్తాయి.

# టెస్లాకు భారత్ ఆటో స్పేర్స్

**వాషింగ్టన్, సెప్టెంబరు 17:** చాలా కాలంగా అమెరికా ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజ తయారీదారు ఇండియా లోకి అడుగు పెట్టాలని చూస్తోం ది. అయితే 100 శాతం దిగుమతి సుంకం పెద్ద అవరోధంగా ఉందని మస్క్ వెల్లడించారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వెహికల్ కంపెనీ టెస్లా ఈ యేడాది భారతీయ ఆటో విడిభాగాల తయారీ కంపెనీల నుంచి 1.7-1.9 బిలియన్ డాలర్ల విలువైన భాగాలను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోం దని వాణిజ్య, ఆహార సరఫరా శాఖ మంత్రి పీయూష్‌గోయల్ తెలిపారు. గత యేడాది టెస్లా ఇండియా నుం చి సుమారు ఒక బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను దిగు మతి చేసుకుంది. ఆటోమోటివ్ కాంపోనెంట్




మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఎసిఎంఎ) వార్షిక సమావేశంలో పీయూష్ గోయల్ ప్రసంగిస్తూ టెస్లా దిగుమతులు గతయేడాది తో పోలిస్తే రెట్టింపు కానున్నాయని వెల్లడిం చారు. ఎలక్ట్రిక్ వాహనాలే భవిష్యత్తు అని నమ్ముతున్నానని పీయూష్ గోయల్ అన్నా రు. దేశ జిడిపిలో స్థానిక ఆటో విడిభాగాల పరిశ్రమ 2.3శాతం వాటాను కలిగి ఉందని వెల్లడించారు. 2025 నాటికి ఆటో కాంపో నెంట్స్‌లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. టెస్లా దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకుం టోంది. కానీ ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహ నాల దిగుమతులపై 100శాతం పన్నును భార త ప్రభుత్వంవిధిస్తోంది. టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టే ముందు దీనిని తగ్గించాలని డిమాం డ్ చేస్తోంది. అయితే ఎలక్ట్రిక్ వాహనా లపై దిగు మతి సుంకాన్ని తగ్గించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే ఇటీవల జూన్‌లో ప్రధాని మోడీ అమెరికా పర్య టన సందర్భంగా టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ కలిశారు. టెస్లా భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారని సమావేశం అనంతరం ఎలాన్ మస్క్ ఇచ్చిన ప్రకటనలో తెలిపారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.